
కీర్తనలు

# రాకమచర్ల వెంకట దాసు గారి కీర్తనలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఙవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః

# రాకమచర్ల

# వెంకటదాసుగారి కీర్తనలు

గ్రంథకర్త:

రాకమచర్ల గ్రామ కాపురస్థుడగు

## వెంకటదాసుగారు



ప్రకాశకుడు:

## సి. యస్. శెట్టి
## బుక్ సెల్లర్ - అ - పబ్లిషర్
బార్కమాన్ హైద్రాబాద్ (దక్కన్)

ది. నేషనల్ ఫైన్ ప్రింటింగ్ ప్రెస్ వల్లబ్ దాసు బిల్డింగ్,

చార్కమాన్ హైద్రాబాదు దక్కన్.

టు) ౧౯౪౯ వెల ౧-౦-

# అక్షరక్రమ పట్టిక


శ్రీపతిదాసుల 1
శ్రీవేంకటేశా 8
శ్రీవాసుదేవ 8
శ్రీరామచంద్రుల 18
శ్రీవాసుదేవహరె 37
శ్రీవాసుదేవుని 64
శ్రీరఘునందరారా 91
శ్రీరామజయరామ 103
శ్రీరామశ్రీరామసీతా 114
శ్రీరమామనోహర 127
శ్రీవేంకటరమణా 130
శ్రీమద్రమారమణ 146
శ్రీపాండురంగవిఠల 149
శ్రీకరాకార శ్రీకృష్ణా 164
శ్రీపతిసత్కృప 171
శ్రీకందదానవశేకర 18[illegible]
శ్రీహరిని సేవజేసెదరావె 199
శ్రీహరినామమె మానసమా 200
శ్రీరామచంద్రుడు తేగతి 201
అప్పవోయి 8
అతడు చుద్దనవాని 14
అకొవ్యాకయుణగాదు 1[illegible]
అంబుజదళలోచనా 19
ఆరసించనేల 23
అన్నన్నయిద్ధి 24
అపురవాసుదేవ 25
అప్పనేకరుణ 28
అనయానవములిత్తునయ్యా 4[illegible]
ఆభివస్త్రములిచ్చెనయ్యా 42
ఆర్తరక్షణ 56
ఆనందమొందావే 62
అప్పానే నెవరితో జెప్పరా 78
అప్పా రామప్పా దయగనప్ప 82
అపరుజెందిబుద్ధికనుమాన 87
అయ్యో మోహనందగోపాల 90
అబ్బబ్బా నాయందుదయ 93
అన్న వచ్చునో నాయన్న 101
అన్నిటనీదే భారము 108
అద్యేటిపనియేమొ 113
అప్పా రామప్ప 115
ఆయా హీ గోపాల 121
అబ్బబ్బనీకింత 126
అంచితపరితాప 132
అభిమానమేసిది 146
[illegible]గదిదెమది 152
అయ్యయ్యో నేనోపజాల 162
అన్నన్నా చిన్నికృష్ణా 170
అప్పా రామేలారా 188
[illegible]న్నకారశ్రీకృష్ణా 193
ఆ[illegible]చినా నాన్న నరా 196
కనుగొంటినయ్యా 6
కృపాకరగోప 8
కరుణించినన జోగ్రము 16
కృష్ణా పాండవ 24
కృపగనిగితె 27
కదలనివ్వను చూటరా 33
కంటిరేమి లోన 35
కర్పూరగంధము 43

కరుణతోజూడరా 42
కమలాక్షసద్గుణ 90
కృష్ణరావోయినిను 116
కృష్ణ రాం రాంగోవింద 121
కానికానికృష్ణకానివ్వరా 127
కృష్ణరామకృష్ణ 144
కనకాంబరయిందురారా 161
కేశవవైకుంఠవాసా 163
కరుణించుశ్రీపాండు 164
కోరీనాచిత్తతెల్ల 165
కరుణించవేరంగధామ 145
కరుణాపయోనిధే 177
కరుణజూడవేమి 183
కొంగుబంగారముగదురా 191
కేశవనారాయణహరి 194
కైలాసవాసాగౌరివిలాస 197
గురుమహారాజు 1
గోవిందరాంరాం 6
గోపాలమాధవ 16
ఘనుడననుచువందన 35
గురుదేవతానంద 51
గోపాలకపాపము 57
గిరిజానాయకపరమ 89
ఘనమోహాసాకార 102
ఘనులెదక్రైతేమి 118
గిరిజజీవనా 123
గిరిధరగోపాలకా 131
గోవిందరామగోపాల 159
గణినీవెరఘుపతిరావె 161
గోవిందగోవిందశౌరి 163
గర్వించకుగర్వించకు 173
గోపాలశేఖరగోవింద 174
గోవిందగోవిందహరి 178
గుర్రమెక్కడబోయె 183
గోపాలకృష్ణపాలబాల 184
గురుడుమానవుడు 198
గదరించవలదూరనన్ను 200
చెలియారావో 4
చూడరమ్మా 14
చిన్నికృష్ణరానయ్యా 28
చూడుచూడుహరిని 32
చెలియాజీవునిలోని 37
చూడబోదమురావె 39
చింతామణిరానీనామము 71
చలియూవేగమెపోవె 74
చక్కనిశ్రీకృష్ణరారా 98
చిత్తామునీకప్పగింతునా 145
చిన్నకృష్ణనాచిన్ని 150
చిత్తముసదామెనయ్యా 153
చిత్తముశౌరినిబిలువ 167
చలమేలనన్నుబ్రోవరా 17[illegible]
చిత్తామహరిజేరుకుందమా 18[illegible]
చనుదెంచెనమ్మలార 19[illegible]
జయనందకంద 36
జాలిజెందితినికతాళజాల 77
జయజయగిరిధర 89
జయజయరామ 143
జగన్నాధహరిజానకి 173
డాయవేదయశాయవే 169
తాళజాలనే 25[illegible]

| | | | |
|---|---|---|---|
| తరమానిమమది | 53 | దొరవానినమిన్మానరా | 169 |
| తలతునయ్యనిను | 63 | దేవానిజసేవకజనసంజీవ | 177 |
| తడవైననిన్నుజూడకా | 67 | దండముదండమునీకు | 193 |
| తాళలేనుపోవె | 68 | దేవనిన్నుజూడకా | 195 |
| తలచగసుజ్ఞాన | 71 | దేవదేవానన్నుబ్రోవలేవా | 190 |
| తనువునీదనుకున్నరావె | 75 | దీనరక్షకవాసుదేవా | 192 |
| తారంగంతారంగం | 76 | దేవానినుజూడక | 195 |
| తారకనామ దలుతాం | 77 | దేవకినందనవసుదేవ | 195 |
| తరమానీదయదాచ | 134 | నారాయణవాసుదేవా | 5 |
| తాళజాలకున్ననే | 147 | నేజూచినానె | 7 |
| తరళాక్షీగురుడెంతో | 163 | నివైనదయజూడ | 9 |
| తలకునసీదయజూపి | 165 | నీకన్నఘనులెవ్వరయ్యా | 12 |
| తమితరొట్టెతాపాము | 181 | నమ్మితినోరామ | 15 |
| తాత్తానుజూపావుగా | 188 | నమామివెంకట | 15 |
| తరమానీదయదాచ | 191 | నీపాదంబులు | 21 |
| దేహిశ్రీవాసు | 9 | నారాయణునిపేరు | 32 |
| దేవానీచిత్తము | 11 | నందసనిమనమ్మిన | 34 |
| దయశాయరా | 23 | నందనందనయాదవ | 35 |
| ధానాపారీణ | 40 | నందానందముకుంద | 36 |
| ధూపమాగ్రాపయామి | 44 | నిదురించవేరాఘవా | 49 |
| దొరలకెల్లదొరగదవమ్మ | 48 | నందానందనకృష్ణ | 57 |
| దండములిదిగోరామ | 70 | నందనందనూని | 60 |
| దినమణికులజల | 77 | నాముద్దురంగా | 61 |
| దండముబెట్టెనురా | 88 | నారాయణాచ్యుత | 63 |
| దాతావునేతావు | 92 | నమిన్నమ్మితిగదరారామయ్య | 69 |
| దశరథరామరాజేంద్ర | 96 | నారాయణకేశవా | 73 |
| దేవకినందనశౌరి | 112 | నినునమ్మించినవాడుని | 74 |
| దేవామాంపాహి | 130 | నందతనయరారా | 74 |
| దొరవేనిమూడగవే | 159 | నందనందనకృష్ణ | 76 |
| దేవతాసార్వభౌమ | 166 | నీదాసుడనన్నుబ్రోవవే | 82 |

| | |
|---|---|
| నారాయణ వాసుదేవ | 89 |
| నారాయణనన్నుగ | 91 |
| నరనాయక శ్రీధర | 94 |
| నీవాడనుజపకినందన | 94 |
| నోటిమాటకయినగాని | 97 |
| నగుమొగమికజూపు | 100 |
| నందందనవావనంద | 105 |
| నల్లనయ్యాచిన్నికృష్ణ | 109 |
| నాచిన్నికృష్ణనినుజూచి | 110 |
| నన్నుగన్నదొరవైన | 111 |
| నాయన్న రారా | 113 |
| నీవేనాశ్రీదేవుడననుచూ | 115 |
| నీపాటిదాతాలెవరయ్యా | 117 |
| నినుజూడక | 119 |
| నందబాలకృష్ణ | 124 |
| నమోనమోనారాయణ | 126 |
| నారాయణరంగశౌరి | 128 |
| నందయశోదకందా | 128 |
| నారాయణనమోస్తుతే | 129 |
| నిన్నుమానలేను | 133 |
| నాయన్న నాచిన్నికృష్ణ | 135 |
| నారాయణన్ననామము నామది | 139 |
| నమ్మితినమ్మితినమ్మి | 140 |
| నందకుమారనవనీతచోర | 140 |
| ననుజేరగదే క్రిష్ణా క్రిష్ణా | 151 |
| నిన్నునమ్మియున్నాను | 155 |
| నిన్నువిడచియెన్నాడైన | 156 |
| నాయన్నవోయిననుబ్రోవ | 157 |
| నమ్మరాదెగోపమ్మ | 158 |
| నారాయణవాసుదేవా | 158 |
| నాయన్ననీకుమ్రొక్కెదరా | 165 |
| నగుబాటుశాయక | 157 |
| ఎన్నాళ్లనినాస్వామి | 170 |
| నాతోడవాదా | 175 |
| ననుగన్నవాడవునీవె | 179 |
| నందానందయిందురారా | 180 |
| నేడునాచిన్నికృష్ణజోడు | 183 |
| ఇపుబోవకున్న | 193 |
| నందతనయగోవింద | 186 |
| నారాయణయనియనరే | 188 |
| నన్నంటకైసెపాదుమననూ | 189 |
| నారత్నానజేసిదచూడు | 189 |
| నేరాములేదేనీదయ | 191 |
| నాయరా రామకృష్ణ | 193 |
| నందకుమారారాగదే | 196 |
| ననుబ్రోవమనసైతేరారా | 177 |
| నందనందనముచుకుంద | 197 |
| పతితపావనా | 3 |
| పాహిశ్రీమణి | 5 |
| పాహిరామచంద్ర | 9 |
| పాహికోదండపాణి | 12 |
| పలుకారించిప్రేమాడ | 20 |
| పూలబసంతము | 21 |
| పాండురంగహరె | 22 |
| వక్కవేమయ్యా | 25 |
| పూజశాయతే | 28 |
| పాద్యంబిచ్చెదరామ | 41 |
| పూజసేతునయ్యా | 44 |
| పలుకరాదయ్యా | 61 |
| పరమానంతోషమాయ | 82 |

| | | | |
|---|---|---|---|
| పలుకావదేలగోపాలనాతో | 89 | భవసాగరముదాటనేరా | 79 |
| పాహిపాహి వెంకటేశ | 90 | భామనిలోడితేవే | 104 |
| రదముగంటగదరా | 97 | బహుపరాకురామచంద్ర | 129 |
| పదముమదిలోదలచెద | 98 | భక్తలోలసుందరా | 134 |
| పంకజారిధరమహేశ | 99 | బెదిరేనచిత్తము | 155 |
| పావనమైవున్నదయ్యా | 100 | బహుదినములాయెరా | 178 |
| పదంబుగందునుకృష్ణ | 101 | మనసాశ్రీహరి | 2 |
| పుండరీకాక్ష శ్రీపాండురంగ | 103 | ముద్దుముద్దుగ | 4 |
| పుండరీకలోచన | 104 | మురళీధరాదామోదరా | 13 |
| పుండరీకవరద | 119 | మూడుదినములాయె | 18 |
| పంకజాక్ష దేవదేవ | 120 | ముచ్చటాడరనీదు | 19 |
| పాలయమాంగోపాల | 125 | మీదావునకుకరుణ | 29 |
| పాపములారానాపాలసుందర | 147 | మదిలోనసేవింప | 29 |
| పనిబూనిపిలచినరా | 154 | మాటాలాడినముక్తి | 32 |
| పతితుడవనుచునీమది | 155 | మంగళానందతనయ | 38 |
| పాహిపాహి పాండురంగ | 160 | మజ్జనమొనరింపవె | 42 |
| పిలచినరావుగదే | 161 | మొక్కెదనయ్యారాఘవ | 46 |
| పతితపావన పాండురంగా | 170 | మేలుదొరకినట్లు | 64 |
| పలుకానదేల | 177 | మనసాహరినిజేరబోయి | 85 |
| పన్నగశయనాప్రసన్న | 179 | ముద్దులక్రిష్ణానావద్దికి | 85 |
| పిలచినరావూగదె | 181 | మురళీధరాదామోదరా | 93 |
| పార్వతీశపరమప్రకాశ | 181 | మంగళంపాండురంగ | 94 |
| పార్వతీనాయకమంగళం | 202 | మోహనరూపకరావోయి | 105 |
| భామినిపిలువావమ్మ | 3 | మబ్బుదోచెనీమాయ | 107 |
| భవసాగరము | 27 | ముద్దులరామచిల్కనె | 108 |
| బిరానరారకరివరదా | 34 | మహారాజరఘునందనా | 114 |
| భజనశాయగబూనినాను | 35 | ముద్దులకృష్ణానావద్దికి | 118 |
| బాలముకుందం | 37 | మురళీనాదవినోద | 135 |
| బాలంముకుందం | 54 | మాయసాగరమెడబాయ | 137 |
| బహుదినములాయె | 65 | మంగళంపాండురంగ | 148 |

| | |
|---|---|
| మంచిదిరా రామాటాడరా | 157 |
| మనమున సందేహించనేల | 160 |
| మాటాడవేళాయెరా | 167 |
| మహారాజశ్రీ రామచంద్రా | 177 |
| మరుగూబెట్టకనేలరా | 183 |
| మాటలాడితేచాలు | 194 |
| మనసా శ్రీహరినిదలుపవమ్మా | 195 |
| మనసింతలేదుగదె | 198 |
| మంకలించకున్నమానే | 201 |
| యెక్కాడినంసార | 4 |
| యేకాంతసమయామూ | 4 |
| యేమిశాయదలచి | 19 |
| యింతబలవంతమా | 20 |
| యెన్నిదినములాయె | 20 |
| యెంతవేడినదయ | 23 |
| యెవరినివేడుదు | 26 |
| యింతచలమేల శ్రీరామ | 33 |
| యెందుకనుచుమాటలాడ | 34 |
| యిదుగో అర్ఘ్యము | 41 |
| యెంతచక్కని దేవుఁడో | 48 |
| యెంతకానివేడుకుందునూ | 66 |
| యెందాకతాళుదురా | 6[illegible] |
| యితడేనామానందానం | 70 |
| యెడబాయనయ శ్రీరఘు | 71 |
| యేలరాగోపాలయీచలమూ | 72 |
| యిందీవరేక్షణరావోయి | 73 |
| యిటురారనేనుతి | 78 |
| యెన్నడేనని న్నుకన్నులజూడక | 78 |
| యెన్నడేనీకరుణజూచు | 79 |
| యిందిరేశయాదవా | 80 |
| యోగానందమనోజ్ఞ | 81 |
| యేలమాటాడవే | 109 |
| యెంతమాత్రమును | 117 |
| యెప్పటికొకరీతిజూడు | 122 |
| యెలరామనీదయా | 123 |
| యేదయారామనీదయా | 137 |
| యేరీతిజేసిననీవె | 145 |
| యెన్నాండ్లకోనీదయ | 146 |
| యెందులకుదయరాదు | 155 |
| యిందిరేశభక్తలోక | 159 |
| యించుకైనదయజూడవు | 169 |
| యెన్నటికినినుగందు | 172 |
| యిందురాకలోకసుందరా | 176 |
| యింతకేనామీదకోపమా | 178 |
| యికజూడుమనిసరద్దిజేసెద | 179 |
| యేలకరుణరాదయా | 184 |
| యేలరావురామహరి | 186 |
| యిప్పుడెనీదయజూపు | 187 |
| యెందనిర్దయవాడవయ్యా | 190 |
| యేహిదేహివైదేహీ | 198 |
| యెంతోమరులాయెనే | 200 |
| రారవోరామ | 2 |
| రామరామరాజల | 6 |
| రారారారారారఘు | 10 |
| రానికారణమేమిరా | 10 |
| రామామాంపాహి | 13 |
| రావయ్యాదశరథ | 13 |
| రాజీవలోచన | 14 |
| రారాచంద్రశేఖరి | 14 |
| రామనందబాల | 15 |

రామభూపతే 16
రారానందకుమార 17
రామచంద్ర 18
రామా నెనరుంచవె 21
రంగనాయకా 27
రామతారకనామ 39
రారాగోపాలబాల 40
రాజోపచారములొనరించెద 47
రామకృష్ణ జోజో 50
రామప్పరారా 52
రామనారాయణ 54
రామరారనాస్వామి 64
రామానీనగుమోముజూపు 66
రావయ్యశ్రీవాసుదేవ 68
రామహరేయాత్మారామ 72
రామామాంపాహి 73
రామయ్యనీవాడనయ్యా 75
రామరామరామనీదుమోము 78
రామదశరథరామ 80
రాదమనోహరరావేమిరా 81
రామదీనపావనా 84
రాదమనోహరరార 84
రారానాచిన్నికృష్ణయిందు 85
రామతారకనామ 88
రావయ్యరామయ్య 95
రావయ్యశ్రీదేవ 107
రామరారానాస్వామిరారా 110
రామాదయానిధె 111
రంగమాంపాహీంపాండు 117
రావెరావెదయాభు 124
రామమాంపాహి 125
రామాసార్వభౌమ 132
రామారారానాస్వామి 133
రామాదణీమహారాజ 136
రాగదేశ్రీరామచంద్ర 144
రారమురారెరారాశౌరె 150
రామామాంపాహి 158
రావయ్యనాచిన్నికృష్ణ 162
రంగకలుషవిభంగ 166
రామరామగుణధామ 166
రావేశ్రీవెంకటరమణా 168
రారాహరిశ్రీకృష్ణ 168
రామయానీతరామయా 170
రారాప్రాణనాదరామచంద్ర 172
రామచంద్రనన్నుబ్రోవవే 174
రామయ్యనీవాడనూ 174
రారనీజాడగంటి 176
రామరామదివరాజకులాంబుధి 176
రామనేరమానాతో 184
రంజితమైవున్నతయ్యా 187
రాపులేలరాజగోపాల 192
రావోయిరక్షించవోయి 193
రంగానను బ్రోవరా 194
రామకోదండరామ 199
రామయ్యరామయ్య 199
రామవరసరశ్రీరామ 201
నందనమయ్యారామ 5
వాసుదెవశౌరి 17
వసుదేవనందన 24
వున్నదెమువున్నది 26

వందనమొనరింతునయ్యా 34
వందేహంగోపాలకకిశోరం 36
విడెములర్పించెదనయ్యా 45
శ్రీరామునమ్మినవాడ 53
శ్రీరఘునాయక 58
శ్రీరామయ్యా 65
శ్రీకముచ్చటాడగ 75
వాసుదేవవారిజలోచన 84
వాసుదేవదయావిధే 86
విన్నపములాలగించవే 87
బృందావనగోవింద 91
వాసుదేవశ్రీవైకుంఠ 94
వనజాక్షనేడు 95
వసుమతిశనవ 99
వాసుదేవనీవాడను 102
శ్రీరఘునందన 166
వాసుదేవనందబాల 111
వందనామేనంద 122
వాసుదేవశ్రీముకుంద 131
శ్రీకసారిమాటాడరాదా 132
వారిజాక్షశ్రీగోవింద 136
వామదేవశ్రీముకుంద 138
వాసుదేవనందనశ్రీకృష్ణనారాయణ 135
వాసుదేవమహానుబావా 160
వాసుదేవకృష్ణనారాయణ 161
వాసుదేవవైకుంఠ 163
వదలకననుబ్రోవగదా 164
వెంటరారకృష్ణా 168
వింటిరేమొచలియా 173
శ్రీసారసేక్షణ 182
వసుదేవదేవకి 192
వందానమయ్యా 194
వాసుదేవచిద్విలాస 196
శాయవయ్యాభోజనంబు 45
శరణుశరణురాఘవా 67
శరణార్తినిమీదరిశన 92
శరణుశరణుకేశవా 138
శివదేవమహానుభావ 182
శరణుశ్రీరఘునందనా 186
శంభోమాంపాహిమహా... 192
సదానందమూర్తి 11
సదానందగోవింద 11
సొగసైననగుమోము 54
సుందరాకారగోవింద 83
సీతారామదాసులాను 84
స్వామినిన్నుప్రేమదలంచి... 87
సరసిజాక్షలోచనా 90
సురేంద్రసురయాదరించ 126
సన్నుతనామముకుంద 130
సీతామనోహరనాతండ్రి 159
సురమునిజనమోహనాంగ 161
స్వామిరారాశివలింగా 171
సమయమువెదుకాకురా 172
సన్నుతాంగివినవె 175
సదావిజయరఘునామ 181
హరిచరణ 2 హరినిదుదేవమ్మ 22
హరతులిచ్చేద 48
హట్టుజేసినిన్నుగందునా 93
హరిధ్యానంబెవరమపదము 98
హరిహరిదురిత 120



శ్రీరాధా రుక్మిణీ సత్యభామా సమేత
గోపాలకృష్ణ పరబ్రహ్మణేనమః

# రాకమచర్ల వెంకటదాసుగారి

## కీర్తనలు

### గురుస్తవ కీర్తన ఆటతాళం.

గురుమహారాజ గురుమహారాజ పరబ్రహ్మ సద్గురుమహారాజ ॥ప॥
పరతత్వాశ్రిత సరసిజసంభవ హరిహరరూపక గురుమహారాజ ॥గు॥ తార
కసాంఖ్యవిచారత్రికూట విహారకారణా గురుమహారాజ ॥గు॥ మహావా
క్యార్థసమన్వితమానస సహిత యోగ సద్గురుమహారాజ ॥గు॥ మండలత్రి
యాఖండతేజహృత్పుండరీక సద్గురుమహారాజ ॥గు॥ అంతర్లక్ష్య నిరంతరని
శ్చల స్వాంతమహోన్నత గురుమహారాజ ॥గు॥ ద్వైతాద్వైతాదానవిశి
ష్టాద్వైతవిచక్షణ గురుమహారాజ ॥గు॥ రంజితపరమనిరంజనదోష విభం
జనరూపకగురుమహారాజ ॥గు॥ భేదవివర్జితబిందుకళాంచిత నాదాతీతాగు
రుమహారాజ ॥గు॥ హంసాక్షరబ్రహ్మైక్యతత్వనిస్సంశయకారణగురుమహా
రాజ ॥గు॥ రాజితనిర్గుణ రాజయోగిజన పూజితమృదుపద గురుమహారాజ॥
గు॥ భక్తఫలప్రద పరమదయాకర ముక్తిదాయకా గురుమహారాజ ॥గు॥
నిజపాదాంబుజ రజవిభ్రాజిత త్రిజగత్పావనగురుమహారాజ ॥గు॥ లింగ
దేహ భంగాంగమహామునిపుంగవసన్నుత గురుమహారాజ ॥గు॥ ధ్యానా
జ్ఞానవిధానసమాహిత శ్రీవరనాయక గురుమహారాజ ॥గు॥ సతతానంద
ప్రీతసంయుతమన్నుత సమ్మతసద్గురుమహారాజ ॥గు॥ అంగసంగపరిత్యా
గసుఖాస్పద మంగళకరసద్గురుమహారాజ ॥గు॥ సాకారాత్మాదిరాకారాంత

కళీకరనిర్గుణగురుమహారాజ ॥గు॥ రాకమచర్లధరాధముంచెదర కాకటవైభవ గురుమహారాజ ॥గు॥ ధారుణివెంకటదాసహృదయసంచారవీర సద్గురుమహారాజ ॥గురుమహారాజ॥

## 2. నామం—ఏకతాళము.

హరిచరణంభజనసనం సద్గురుచరణం భవహరణం ॥ప॥ శరణంభువనోద్ధరణంభవనిధి తరణంత్రిదశాహరణంఘనశ్రీ ॥హరి॥ ఆంగందుష్కృతభంగంరుచిరోత్తుంగంవతమాతంగంజయశ్రీ ॥హరి॥ కందంసేవకబృందంపరమానందంపరిణతసవంగంజయశ్రీ ॥హ॥ కరుణాం రుజభయ హరణంబుధనం స్మరణం కమలాభగణంవరశ్రీ ॥హ॥ సుఖతారకరుచి నఖయుతమమలం అఖిలాగమవిధి మఖినుతవిమలం ॥హ॥ గురుతరసంచిత హరణ సుకరణం సురంపుసంఘుతి మిరరవికిరణం ॥హ॥ సూరినివహహృత్సారసభృంగం శ్రీరమణీమణి చిత్తకురంగం ॥హ॥ భవ్యమణిప్రభ పాదుకసహితం సేవ్యఫలదమంజీరసుమహితం ॥హ॥ రాకమచర్ల వరాద్రివిహరణం ప్రకటబుధజనబహుళశుభకరణం ॥హరిచరణం॥

## 3. మనోబోధ—కీర్తన—ఆటతాళం.

మనసా శ్రీహరినిబేలువమ్మ - మనవిచేకొమ్మా ॥మన॥ ప॥ అనువయిరాగంబునమోదింపుచు వనజదళాక్షుని వశముగజేసుక ॥మ॥ హరితోడానాదుమనవిదుల్పు - నామాటనిలుపు - కరిరాజవరదునన్ను వలుపుస్థిరచిత్తంబున బారయుచుసరగున సరహరినిప్పుడు దరిశనమిమ్మని ॥మన॥ యితరసంకల్పములులేక-నీవెందబోక - హితవుచేనాతో వేరుగాక - క్షితిలోపలసద్గతిజెందుటకై - పతితపావనుని మదిలోనమ్మక ॥మన॥ శరణన్నజనులాబ్రోచివాడు - రాకమచర్లగిరియందు స్థిరమైనిలచినాడు - వెరువకుమనుచును వెంకటదాసుని కరుణించిన మురహరుసనుతింపుడు ॥మ॥

## 4. నామం—ఏకతాళము.

రార వో రామకృష్ణరార ॥ప॥ రారమనవిగైకోర మొక్కెదనుసారసాక్షనిస్సారముసేయక ॥రా॥ హెచ్చుగనురమును లచ్చిరువందగ నిచ్చలిడినను మచ్చికజూపక ॥రా॥ యుగడలును శ్రీతరుణిమహిళలును ముదమొప్పు వింజామరలుపీఛనిట్టు ॥రా॥ గరుడవాహనము వరసుందరమును

పరమునైపథము ప్రస్తుతిజేసెద ॥రా॥ సురబ్రహ్మాదులు స్తుతులుజేయుచును మురియుచుమన్నీపై విరులుగురియనిటు ॥రా॥ తుంబురునారదు లంబరవీధిని సంబరముననిను సన్నుతిసేయగ ॥రా॥ దినమణికాంతులు తేజరిల్లగను అనుభవతేజంబై చలునందుచు ॥రా॥ సకలజనంబులు సన్నుతి సేయగానిఖిల పాలవరసుకృతరూపయిటు ॥రా॥ ప్రసన్నమపందురుబోలు మోముగలవన్ని కాడ నాకన్నురజూచెద ॥రా॥ ముక్కనచక్కని ముత్యముమెరయగ – చక్కనయ్యనన్నుక్కరజూడగ ॥రా॥ స్థిరముగరాకమచర్లస్వామివని -ధరణిలో వెంకటదాసుభజింపగ ॥రారవో రామ॥

## 5. మనోబోధ కీర్తన—ఆటతాళం.

భామినీపిలువవమ్మ–నాస్వామినీపిలువవమ్మ ॥భామిని నీకొక్కపనివిన్నవించెద – నామనోహరుడయిన నారాయణునిదేవే ॥భా॥ మందయారోహాని మరులొందియున్నాను – కందర్పజనకుని కన్నులజూపావె ॥భా॥ మనసువానిదాయె మాయదెలియదాయె - వనజాక్షి మును(బహ్మవ్రా)సినఫలమేమొ ॥భా॥ సరసరాకమచర్ల హరినన్నుమరుపించి—ధరణిలోవెంకటదాసుని మరిగెనె ॥భామినీపిలువ॥

## 6. కీర్తననామం—ఆదితాళం.

పతీతపావనగోవిందా – నవపద్మదళాక్ష సదానంద ॥ప॥ సతీపతీమతిసార్వభౌమసువ్రితా చరణఘనరాజితసుందర ॥ప॥ విరించిసుతనిన్ను స్మరించితి – మద్గురుండవనియును సరించితి – వరంబొసగినను తరింపజేయవె కరీంద్రనుత సత్పదంబొసంగవె ॥ప॥ సరాననా మొర సహించవె - కనికరాససత్కృపవహించవె - సరోజాక్షుయువ సరావబిలిచితె - నిరాకరించక నీరానరాగలే ॥ప॥ ఘనుండవయి కనుంగొసంగదె – యాచనంబు సేయుట వినంగదె – మనంబులోయను దినంబుబహు వందనంబుజేసితి అనంగసుందర ॥ప॥ సతంబునీవనినుతించితీ _ మతిదలంచి బహు సమ్మతించితి – మితంబునను స్త్రవతుండవని సంతతంబువిని యభిమతంబాయెగదె ॥ప॥ సరాన దీనునిబ్రోవగదె - యికపరాకుసేయక కావగదె _ నరానాథభూసురాధార శ్రీకరాకలిత రాకమచర్లాధిప ॥పతీతపావన॥

## 7. కీర్తన మనోబోధ—ఆటతాళం.

చెలియాకోపావే - శ్రీహరిసందుపిలుచుకరావె ॥ప॥ పలుమారుహరి పాదజలజాతయుగళాము తలచితేనాబుద్ధి తాళవశముగాదు ॥చెలి॥ రక్షించునమ్మా భక్తులనేలె రాజుగదమ్మా - కుక్షిలోజగములు కుదురుగజేసుక సాక్షియైసద్ధర్మదీక్షచేనుండును ॥చెలి॥ ఆలసించకువే — శ్రీహరికథలాలించినవె పాలుమాలిన వట్టిభ్రమల జెందగనేల-మేలయిన హరిదయమెచ్చి నుతించుము ॥చెలి॥ భాసురముగనూ - మోములపట్టెనామనిక్రుపనూ — దాసభావము నొందితాపత్రయముమాని - వాసికెక్కిన వెంకటేశుని రమ్మానె ॥చెలియా॥

## 8. కీర్తన నామం—ఆదితాళం.

ముద్దుముద్దుగా ముచ్చటాడు - నావద్దకి రారహరినేడు ॥ప॥ దద్దారమొందిపోదావు జేరితితండ్రి - రద్దిశాయకు నాముద్దులచిన్నికృష్ణ ॥ము॥ యెప్పాటికయినాను మెప్పులోడుతనాపై గుప్పరనీదయ అప్పరామేశహరే ॥ము॥ జిట్టాముతోనుండె చుట్టావశ్యాలాను - వట్టివారలాని ఘట్టిగనమ్మినాను ॥ము॥ సుందారరూపనాయందునీదుపొందు మందామొదుకుదోచె యిందీవరేక్షణ ॥ము॥ సంకటపడుచుండె వెంకటదాసునిక చంకనేసుకోవు యింకేమిరాతండ్రి ॥ము॥

## 9. కీర్తన మనోబోధ - ఆటతాళం.

ఎక్కడిసంసారమెడబాయజాలదు రామచంద్రా - మంచికర్మములో బద్ధజీవముకవిధంబాయె రామచంద్రా ॥ప॥ ఎంచగరాని ప్రపంచమార్గమునందు రామచంద్రా - మేలుకొంచమైనలేదు కుజనసమ్మతికాని రామచంద్రా ॥ఎ॥ ఇలలోననాడంటి హీనులెవ్వరులేరు రామచంద్రా - నిన్ను దెలియనయితినిగదె దీనదయాపర రామచంద్రా ॥ఎ॥ మాటికినీనామమంత్రమేనమ్మితి రామచంద్రా - యేనాటికిమీయాజ్ఞ దాటగలేనయ్య రామచంద్రా ॥ఎ॥ సిరిగలుగురాకమచర్లగిరీశ శ్రీరామచంద్రా - ధర్మనిరత వెంకటదాస వందమహాప్రభో రామచంద్రా ॥ఎ॥

## 10. కీర్తన నామం—ఏకతాళం.

యేకాంతసమయాముర - మనకిదేమంచిదైయుందిరా ॥ప॥ నీకాశ

జెందీనరా - నిజముగనినుమానరా - లోకాద్యక్ష వివేజగుణోన్నత-చేకొనినాకువశీకరమగుటకు ।ప। పరులెవ్వరున్నారురా — యీపరులెల్లనీవారురా—గురుతరమగునొకగోప్యముజెప్పెద — స్థిరముగనామొర చెవినాటక యిక ॥ ప ॥ అరలేనిదయాబూనరా—నికరామునాశరమానరా— స్థిరముగ రాకమచర్లస్వామివని — ధరణిలో వెంకటదాసుని నేలుట ॥ కేశాంతసమ॥

## 11. కీర్తన మనోబోధ—అటతాళం.

సాహిశ్రీమణినాయకా— వాసుదేవపరమసౌఖ్యదాయకా ॥ప॥ పాహిపాహిముకుందకేశవ పద్మనాభమహాత్మమురహర దేహిదేహిసదాముద నిదదీనమానస కమలమధుకర ॥పా॥ పరమసుందరరూపా - వాసుదేవభవ్యయాదవభూపా నిరుపమానని తాడవైభవ - నిగమసన్నుత పాదసరసిజ-నరదయారస భరితమానస వాసుదేవముకుందకేశవ ॥పా॥ఘనయోగిజనమోహనా- వాసుదేవ - కలితశ్రీఖగవాహనా - సనకసాదిమునీంద్ర వందిత సార్వభౌమ మహాత్మగిరిధర - వినుతరాకమచర్ల మందిరవిశ్వకారణ చదితసుందర ॥సాహి॥

## 12. కీర్తన నామం-ఆటతాళం

వందనమయ్యా రామ-వందితసూత్రామ -చందనచర్చితాంగ- సజ్జనభవభంగ ॥ప॥ నీరదనిభగాత్ర నిఖిలమానిపాత్రే - సరసధళనేత్రజనకజకళత్ర ॥వరి॥ భూసురభక్తపాల పావనపుణ్యశీరా- భూసురచిత్తలోల పూజితమునిజాల ॥వం॥ పండితకల్పభూజ - దండితదైత్యరాజ - మ్యడితభాను తేజ-మానితధీనమాజ ॥వం॥ రకమ చర్లవాస-రాజత్రధరహాసా- శ్రీకరసుప్రకాశ-సేవితవెంకటదాస ॥వందనమయ్యా॥

## 13. కీర్తన—జంపె తాళం.

నారాయణావాసుదేవా - రమానాధసుజనానుసంజీవా ॥ప॥ దారిద్రిదోశాంధకార దినకరశుభాకార రఘువీరసువిచారనిస్తార శ్రీ ॥నా॥దానమానస కమలభృంగా- చిద్విలాసభాసురఖగతురంగా - శ్రీనమించితభక్త సేవ్యమానపదాబ్జ కేశవాచ్యుతభవవినాశలోకేశహంది ॥నారా॥ అక్షుణశౌర్యవ్రతాపా-సర్వలక్షణోన్నతసత్కలాపా - రక్షితాఖిలధర్మదీక్ష రిపుశిక్ష పరమోక్షప్రదాయ కాధోక్షజాసర్వేశ ॥నా॥ దూరీకృతాశేషదోషా-భ

వ్యబాహుపరాక్రమ మకుటభూషా -ఘోరదనుజవిదార గురుయోగివరివార కారణకార రాకమచర్లసంచార ॥నా రా॥

## 14. నామం—ఏకతాళం.

రామరామరాజలలామ-సోమవదనసునామమునిజన కామసద్గుణ ధామసరవర- శ్రీమన్ జేశ్వరసీతామణిహృల్లోలామల కయిరవసోమ ఘోత్తమ ॥రామ॥ దేవదేవాదివ్యప్రభావా- పావనాంగసుభావబుధసంజీవనపవ రాజీవలోచన - భావజసుందర పరమదయాకర -కోవిదసన్నుత కువలయపోషణ ॥లా॥ చారుకరుణా - పారవితరణా -నీరదాభశరీరవరశృంగారశరధిగంభీరసరవర - కారణవేదోద్ధారక వరసుకుమార భవాంబుధి తారకజగదధి ॥రా॥ దీనపోషదివ్యవిశేష - మానవేంద్రసమానవర్జిత - దానవాంతకతాపరావన - వాసరవల్లభవరదాయక సుజ్ఞానప్రదరాకమచర్లాధిప ॥రా॥

## 15. కీర్తన—ఆటతాళం.

కనుగొందునయ్యా మీపదసేవా— శ్రీవాసుదేవ కనుగొందు ॥ప॥ కనుగొందును యాకలిదీరననామనను సంతసముజెందగనిను ॥కను॥ అంగూంగమిమ్మమదిధ్యానించి - మోహామెడలించి-ఆనందమునభక్తివహించి యింగితమతినుప్పొంగుచు వేడుకతోంగలింప మీసంగతిమనమున ॥కను॥ అనురాగమునమిమ్ముజేరి- కృపజూడుమనుచు-చనుదెంచి మీచెంగటనొకసారి-వినుతిజేసి రఘువీరహరేయాని ఘనముగబాగడుచు తనువుమరచినను॥ కను॥ కంటిచూపునమనసునిలపి - ఆలజ్యోతిర్మణి మయమంటపమున ముమ్మూలదలచి – జంటమండలము లంటనివ్వకను మింటితుదనునయికుంతము కన్నుల ॥కను॥ పరమవైరాగ్యమూననిలిచి - రాకామచర్లహరినిందూరమ్మానుచుబిలిచి- స్థిరమతిమదిసంబరమునబొరయుచు -పరమ పురుషిమూపదసుందరమును ॥కనుగొందునయ్యా॥

## 16. కీర్తన—నామం—ఏకతాళం.

గోవిందరాంరాంగోవిందా హరి – గోవిందరాంరాంగోవిందా॥ప॥ సీతామనోహర శ్రీరఘునాయక పాతకహరశ్రీ గోవిందా ॥గో॥ కేశవవామనభూసుతనాయక- వాసవవందితగోవిందా ॥గో॥ మండితకాంచన మణిమయభూషణ కుండలిశయనా గోవిందా ॥గో॥ పతీపతీసుత సత్యవిచారణ

పతీతపావనగోవిందా ॥గో॥ నారాయణకరుణారస మానస - సారసేక్షణా గోవిందా ॥గో॥ పక్షివాహనా పాపవిమోచన లక్ష్మీవల్లభగోవిందా ॥గో॥ దీనపాలనా- గానలోలశ్రీ కారుణ్యాత్మక గోవిందా ॥గో॥ అండజవాహన అనురవితాశన- పండితపాలనగోవిందా ॥గో॥ వెంకటదాసవశంకర పాపభయంకర శ్రీహరిగోవిందా ॥గో॥ రాకమచర్లనివాసా హరిసుశ్లోకవందితా గోవిందా ॥గో॥

## 17. కీర్తన—ఆటతాళం.

నేజూచినానే-అంతర్లక్ష్యం నేజూచినానె ॥ప॥ నేజూచినానమ్మవెలతరో తారకరాజయోగి యున్నరమ్యమైనచోటు ॥నే॥ కన్నులనడుమను సన్నంపుదిడ్డిలో తిన్నాగవెలిగేటి వున్నామచంద్రుని ॥నే॥ ఫాలభాగమునందులీలజ్యోతులనందు వాలలాడుచున్న వరసింగమూతికని ॥నే॥ చందమామకునడుమకుందాదకృతిహేమబిందు పీఠమునందుపొంది వెలగినగురుని॥ స్థిరమానసమునాను వరమభక్తులబోధిన సిరిగల రాకమచర్లగిరీశుని ॥నే॥

## 18. కీర్తన_నామం___ఆటతాళం.

శ్రీపతిదాసులచేపట్టగలడానివిన్నా - నమ్మకున్నా- దాపువానిదాని వోపిచిత్తమునందుజూడు _ యికనేడు ॥ప॥ రేపుమాపులయందు లోపలిచూపులనుప్రత్యక్షమైతనప్రాపుజేరిన భక్తజనముల -పాపములబోదోలినిరతము ॥శ్రీ॥ మన్నించగలడాని మనసునాతోదెల్పెగగవె – బుద్ధిపదవె - ననూన్నతీశాయగసమ్మాతితోదయజూచు నన్నుబోధించు -వున్నమాటకికేమి సంశయమెన్న కొలుతమువానిచరితము కన్నులకుప్రత్యక్షమై హరి గానుపించుననిశ్చయముగ ॥శ్రీ॥ వలనొప్పగావాని వలువరించితె తెలినిడాసె మాయరోసె - కలనయినహరిరూపువలన మరులుజెందినిలచే – భక్తిగెలిచె సలనితంబుగనిజము దెలుసుకసరసమగు విహితార్థభావము - వనయోగము చక్కగనునిశ్చలవిరక్తినభావమందగ ॥శ్రీ॥ తనుతాపములుమానిధయిర్యంబులో బూనమనవె - యాటవినవె। అసయామునద్వైతామునుజెందు తెరువీరెసుమ్మి - మేలుకొమ్మి - కనికరంబునజూచి శౌరినిగలసి పరవశముల్లమానవె – వసరరాకచర్లనిలయుని వశరహాస్యమునందుగనవె ॥శ్రీ॥

### 19. కీర్తన నామం—అటతాళం.

శ్రీవెంకటేశా - మజ్జగధీశ - శ్రీవెంకటేశా దేవదేవసర్వదీనదయాపర కేవల సజ్జనపావనపరగుణ ॥శ్రీ॥ సర్వేందువదన శ్రీప్రాణనాయక దైత్యగర్వహరణ భవ్యనిర్వాణదాయక ॥శ్రీ॥ సుచరితసద్భక్తనిచయమనోహర- అచలాజాదీపనుత ఖచరవందితనామ ॥శ్రీ॥ దానకల్ప - భూజతాపనమందార భూసురసముదయ పూజితమృదుపద ॥శ్రీ॥ నలినదళాక్షమోముల పట్టణేశ్వర - కలుషవిదూర వెంకటదాసపరిపాల ॥శ్రీవెంక॥

### 20. కీర్తన నామం—ఏకతాళం.

కృపాకరగోవర్ధనధారహరి కృపాకర ॥ప॥ కృపాకరయేయుపాయమెరుగను—అపారగుణసన్మానదరించవె ॥కృప॥ నీలాంగదాసునిపాలించిబ్రోవవె—బాలేందుముఖనాప్రాణవల్లభా ॥కృ॥ వచనంబుగామీపదంబుమరువకమదిందలంచెద మానుతసద్గుణ ॥కృ॥దీనదయాపర దేవ దేవసుజ్ఞానరూపరాకమచర్లాధిప ॥కృ॥

### 21. కీర్తన—ఆదితాళం

అప్పవోయిరామప్పవోయి —అన్నవోయినీదుకరుణదప్పకు నీవాడనయితిని — చెప్పరాదొకమాటనీకు చిత్తమురంజిల్లగను ॥అ॥ విన్నవోయీశరణన్నవోయి— యెన్నడురక్షించువాడవు యేమిశాయదలంచినాడవు — కొన్నిముచ్చటలయిననాతో తిన్నగావినిపింపరాద ॥అ॥ అన్నవోయి — నన్నుగన్నవోయి—నన్నుతించితి మాటిమాటికి చక్కగాబహుదాత వచుచును— కన్నతండ్రివిశాలలోచన కలితరాకలిమచర్లమందిర ॥అప్పవోయి॥

### 22. కీర్తన నామం —ఏకతాళం.

శ్రీవాసుదేవచిన్మయప్రభావ ॥ప॥ పావనరూపక పంకజలోచనభానిజజనకవర్ణవాహన ॥శ్రీ॥ శరధిశయనకరివరదమురాంతక — పరమపురుషసుందరవరనగధర॥శ్రీ॥ సదయహృదయవిధుపదనకదనజయసదమలదాసాస్వాదమృదుపదయుగ ॥శ్రీ॥ భుజబలతల్పగోవ్రజపరిపాలన అజహర సురనుతసుజనమనోహర ॥శ్రీ॥ సవనఫలదకేశవదామోదర కవినుతరాకమచర్లాధిప ॥శ్రీ॥ చటులనిశాచరపటలవిఖండన పటుతరబలవెంకటదాసార్చిత॥శ్రీవాసుదేవ॥

## 23. కీర్తన — ఆటతాళం.

శ్రీవైనతేయుజూడవమ్మ లోకపావనీనను బ్రోవవమ్మా ॥ప॥ నీవేళ మీకథ సేవజేసినవారి కావరించి బ్రోవవమ్మ దయాంబుధి ॥శ్రీ॥ తల్లికెనమిక్కిలేరీ - కల్పవల్లివిధర్మానుసారి - ముల్లోకములవారు మునిజనాదులెల్ల - కొల్లలుగా నిన్ను కొనియాడుచుందురు ॥శ్రీ॥ రామునిపట్టంపురాణీ - వర రాక్షసఘనసీల సేసి - నీమాయ తెలియ నేనెంతటివాడను భామలలామునా నోముఫలము నీవె ॥శ్రీ॥ శరణుజేసెద భూమితనయా - భక్తవరదాయివమ్మ సద్వినయా - తరుణీమోములస్ఫూరి ధామునీసతివయ్యా - ధరణిలో వెంకటదాసునేలవమ్మ ॥శ్రీవయిన॥

## 24. కీర్తనామం — ఏకతాళము.

పాహిరామచంద్ర - సదామాంపాహి రామచంద్ర ॥ప॥ పాహి పాహి పరమేశబుధావన మోహనరూపక మునిజనసేవిత ॥పా॥ ధరణిజహృదయేశా - రాఘువతరణిసుప్రకాశా - పరమాదర భూసురపరిపాలక శరణాగత జనదురితవిదూర ॥పా॥ బోధసహితరూపా - ధార్మికపుణ్యసత్యభూపా - గాధిసుతాధ్వరకలితసుబోధ విరోధకహర ఘనరమ్యశరీరా ॥పా॥ దీనశివహాపోషా - రాఘువ దీపితసంతోషా - వానరనాయక వరదాయక ఘన - మానితసుందర మానసవల్లభ ॥పాహి॥ పురహరసుతనామా - రాఘువ - పుణ్యసార్వభౌమా - కరుణాకరరాకమచర్లాధిప - పరహితకారణ దురిత విదూర ॥పా॥

## 25. కీర్తన — ఆటతాళం.

దేహి శ్రీవాసుదేవమాంపాహి ॥ప॥ దేహి మెతవనామదివ్యసంకీర్తనయేహి యేహిఘన మోహనరూపక ॥దే॥ యితరేతరసంగతపరివారికసతతసేవక జనవ్రతపరిపాలక ॥దే॥ చింతితజనదోషశమననిరంతర సంతోషచరిత విశ్రాంతముకాంతక ॥దే॥ ప్రత్యక్షమక్షీణపద్మాకర సత్యానుసారసనిత్యానందరూప ॥దే॥ అస్మిన్మనోరాధ ఆశ్రితరక్షణకాస్మీరపంకజన కలితముఖాంబుజ ॥దే॥ సుచిరనిరుపమ సుందరరూపక [illegible] రాకమచర్ల స్వామిమోగానంద ॥దే॥

## 26. కీర్తన నామం—ఏకతాళం.

రారరారఘువీరవరగుణనిధి చారుమకుటమణి హారక్షురాంతక॥రా॥ ప॥ సువిచారమేరునగధీరప్రతాపక - సారసాక్షసాసారక్షయావహా - కాంచనకోత్తమకలుషవిఖండన నీరదాభసుకుమారశరీర-శ్రీరమ్యాంచిత సుందర విగ్రహా ॥రా॥ నిన్నుగన్న భవపన్నమునకొలగును—మొన్న రానివ్యథ లెల్లనుదొలగిక - కన్నతండ్రిసురసన్నుత వనజా పన్నశరణ్యసువర్ణ వాహానా క్రొన్ననవిలుతుని గన్నమురారి మన్నించరయా పన్నుడనంటిని ॥రా॥ జాఅమికేలవిశాలదయాలసునీలశరీర బుధాలివినుతమునిలోల మహాత్మకశ్రీలలనామణి లోలకరుణాలో ॥రా॥ శరణుశరణుమస్త్రభవతారక - నరివరరూపక నారాయణహరి - మునమున్దనసమ్మోహానరూపక - గరుడగమనసదర కంటువిలుంటన - చిరతనరాకమచర్లశైలహారి ॥రా॥

## 27. కీర్తన—ఆటతాళం.

రానికారణమేమిరా - నేబిలచితెరానికారణమేమిరా ॥ప॥ రానికారణమేమి రాజీవలోచన పూని నామనసందు పొందుగదెల్పావె - దీనులను రక్షించుదొరవని తెలిశినానుదిమకులు కెందెను యేనిమిత్తమునన్ను బోనవు యెరుకబలుకవు మహాత్మకేశవ ॥రా॥ తలచుటనయమాయెను - దాసులబోచెధర్మము లేదాయెను - పిలచినపలుకవు ప్రేమలేశములేదు - కలుమరహాణ నీలోకపటామునోచెను - సులభముగయిముజూతమనుచును - నలువరికచితి మానసంబున నలినలోచన నీసహాయము నాటనేటికి సాక్షిదోచెను ॥రా॥ పేడానుదయశాయరా - దీనులనుకొనియాడనననుడాయూరా - నేడునిన్ను కన్లజూడగదలచితి వేడుకతో కృపజూడు మ్రొక్కెదనింక - లోడునీడని నమ్మియుండగ నోచదాయెను నీప్రభావము - వాడవాడలనిన్నుపొగడెద వాసునేవముకుందమాధవ ॥రా॥ అపరాధీననీతోచెనా - నీచిత్తాముకనుమానమనిపించెనా - కృపదోచదెందుకు కాదువయేమిటనీకు నిపుణూడవనివిన్న నిన్ను మానవన్న - అపరిమితముగు నీచరిత్రము లనుధిపంబును పొగడవలిసెను - కపటమాయసుదినదింబును కలితరాకమచర్లమందిర ॥రా॥

## 28. కీర్తన—ఆటతాళం.

సదానందమూర్తి - రామస్వామి చక్రవర్తి - సదానంద నారదా
మలును మీపదారవింద మేకదా భజింతురు ॥స॥ శతానంతసన్నుతార్య సేవి
తిరతీపతీ శతరాజితసుందర ॥స॥ శ్రీమగుణోన్నత సమాసవర్జిత హిమాద్రి
జానుతకుదూరశౌర్య ॥స॥ ఘనుడవై పంచసంబు సేయక వినంగదె మొర
మనంములోపల ॥స॥ సురేంద్ర సేవిత సుందరరూపక కరీంద్రనుత రామచ
ర్లాధిప ॥స॥

## 29. కీర్తన—ఆటతాళం.

దేవనీతము దెలసివచ్చితె మంచి తోవజూచుకుందునూ — కృష్ణా
మంచితోవజూచుకుందునూ ॥ప॥ ఆదరించువాడవయ్యునమ్మినవారి బ్రో
వవేమి సేతునూ—నిక్కముగాను - కేవలంబుగ సకలసుజనులు భావమున
నినునమ్మిపొగడగ—జీవసంఘనిమీపదాబ్జము సేవజేసిన తిరిగిచూడవు ॥దే॥
కపటజ్ఞులకునెల్ల కారణమైనీవు వుపమజూపుచుందువూ — మొక్కినగాని
కృపతోడదయజూడవూ - అపరిమితసద్వర్తనములను నిపుణాలయినినుగొ
ల్చువారల నెపములెన్నుచు సంచితంబుల నెరిజరింపగ జేయుచుందువు ॥దే॥
పరవేళ్ళకైనాను వరములిచ్చేటిదాతవనుచు సన్నుతిశాయనూ నీకృప
క్కనికరంబు లేదాయెనూ - ప్రకటముగ నీనామమెప్పుడు భజనసేయుచు
నుండువారల - అకటతక్కువజేసిచూచెద వయ్యనీమర్మంబుగంటి ॥దే॥ నే
రానిసరులాను నెరిభాగ్యవంతుల నూరాకచేరెదవూ - నీవారాంనూరాక
చేరెదవూ — కోరిమిమ్ముల జేరుకొని పరుమారు వేడిన వారలను మరిగార
వించవుగదవె మెచ్చితీ కలితరామచర్ల మందిర ॥దే॥

## 30. కీర్తన—నామం—ఏకతాళం.

సదానందగోవిందా - రిపుమదాపహారమునికందా ॥ప॥ సదానంద
నిజపదాశ్రితాద్భుత ముదప్రదాయక మోహనరూపక ॥స॥ విరించిమునివర
సురేంద్రసేవిత నరేంద్రవల్లభ నారాయణశ్రీ ॥స॥ నగాత్మజప్రియవం
దితసద్గుణ ఖగరాడ్వాహన కలుషనివారణ ॥స॥ అనంగసుందర ఘనంగశ్యా
మల నసందసార్చితసారసనయనా ॥స॥ జనాధార భాస్వరాశూర శ్రీకరా

శరీత రాకమచర్లాధీశ ॥శ॥

31. కీర్తన —ఆటతాళం.

నీకన్న ఘను లెవ్వరయ్యా—అట్లగాకున్న ననుబ్రోవవయ్యా ॥ప॥ శ్రీకాంత నాథనీచిత్తమందున యాదిరాకున్న దోషమేమొ రాణించి పిలిచితే—నీకభీష్టము గాదనెన్నిటికో - నా ప్రారబ్ధవశమున ప్రకటంబుగ బలుకువెన్నటికో - వక నెపమైనను— లోకమందున నీదుభక్తుల లోపలనునను జేర్చి సుజనానీక ములు గనిపెంప నుండుటనీకరాని యిసారికజేయుగ ॥నీ॥ సర్వజ్ఞుడను మాటనమ్మి నిను సన్నుతిజేసితిని సుమ్మి - సర్వహింసకుపుట్టినవము లెన్నుచునున్న గర్వపరుండవిక సలుము దలతువా - సర్వలక్షణ శాంతసంపన్నా -నీదాన దాసుని సమ్మతంబుగ బ్రోవగదవన్నా - పరసుపరిసన్న -సద్విహీనముగ వదన శ్రీకర పద్మ నయన మకరందహారి సకలలోకపాలక దేవరవిశశిలోచనాశ్రిత పారిజాత ॥నీ॥ శరణంటిమనవిచేకొన వే—నట్టిపరులవేడ లేదు వినవె - అరమరశాయకత్వరగా సేవకులను పరగ బ్రోచెదనని బిరుదుపూనినవాడ —పరగనామొరగలుగకున్నావో - నీవాడనై తే ప్రాప్తమైనను బాయకున్నాదో - నీతరముగాదో మొరుగజెప్ప వెజాగుశాయక యిందిరాధిపనీక్రమొక్కెద సరమ రాకమచర్ల మందిర స్వామి వెంకటదాసపాలన ॥నీ॥

32. కీర్తన సామంతం—ఏకతాళం.

పాహి - కోదండపాణి - పాహి ॥ప॥ దేహీ దేహీ దేవ దేహీ నాథఖగ వాహనసురవర వారిజలోచన ॥పా॥ సదమల సుజనాప్పదవరమృదుపద మదనజనకపవమానతనయనుతి ॥పా॥ జనకజాతహృద్వనరుహమధుకర వినతాసుత వాహననరనాయక ॥పా॥ గాధిసుతాధ్వరబాధనివారక బోధరూప సంపూర్ణప్రభావ ॥పా॥ తాటకగర్వోత్పాటన బహుబల హాటకమణిమయ కోటీరామా ॥పా॥ వరవితరణ భాస్కరకులదీపక - పరమపురుషభూపాలోత్తమమా ॥పా॥ హరిహరబ్రహ్మాత్మకభువపావన - గిరసుతవందనకీశరఘు రామం ॥పా॥ కపిరాట్సుఖధర్మపరాయణ సత్కృపవనమానన సత్కులదీపక - మాంపాహి బంధురకీర్తి ధురంధర ఘనతరసింధుబంధనా సేనకజీవన - పా॥ దశకంధరముఖ దైత్యహారణ దరహాసితముఖాంబుజ హాసిసర్వోత్త

మ ॥చ॥ కామజనక రామచర్లాధిప-రామరామరఘు రామచంద్రమాం పాహి సీతాసమేతపాహి ॥

33 కీర్తన మనోబోధ – ఆదితాళం.

మురళీధరా దామోదరా ॥ప॥ తరళవిచిత్ర పతంగవాహనాస్ఫురిద యాకరపూర్ణసాత్త్విక ॥ను॥ కరుణాకరా అరిభీకరా దురితహరణపద నర సిజలోచన సురివరసన్నుతవరదాయక ॥ము॥ యదుభూషణా – మృదుభా షణా—సదయహృదయముని సన్నుతపదయుగ మదనజనకశ్రీ మాధవహ రి ॥ము॥ గోపాలా శ్రీలోలా – శ్రీపరమేశ్వర సేవకసముదయ పాపహరణ చిద్రూపహరే ॥ము॥ వరసుందరా – ధృవమందారా- గరుడగమనరామ చర్లాధిప – సరసిజభవభవ సన్నుతవర ॥ము॥

34. కీర్తన నామం—అటతాళం.

రామా మాంపాహి తారకనామ ॥ప॥ సోమదనగుణధామమహా ముని కామితఫలశ్యామమే దేహిశ్రీ ॥రా॥ శూరా నిజదాసహృదయసంచా ర – శ్రీరంజితశృంగారశరీరవికారదూరసువిచారవిచక్షణ ॥రా॥ శీలాజనపా లన కరుణవిశాలా – శ్రీలలనామణిలోల వరవంకరుణాలవాల సురజాలకే లహరి ॥రా॥ ధీరా పరతత్త్వవిచారవిహార—ధారాధరగంభీ సురార్చితకారణ వరరామచర్లాధిప ॥ రా॥

35. కీర్తన—ఆదితాళం

రావయ్యాదశరథనందనా – నన్నురక్షించుమన్మునిబృందనా ॥ప॥ రా వయ్యానినుమహా రాజపనుచునిన్ను సేవించగోరితి చిత్తమందుననిన్ను ॥రా అపచారములు పెక్కు జేసితి – నాఅప్తుడవనినిన్ను డాసితి-కృపణచిత్తునినాదు కోదువలెన్నగబోకు నిపుణత్వమెరుగాను నీచునిసన్నేలు ॥రా॥ గ్రక్కునసీ రూపుజూపవె – చాలమ్రొక్కెదనాచింతబాపవె – అక్కరతోడ నిన్నును సరించితిని–దిక్కునీవనుకున్న దీనదయావర ॥రా॥ శరణంటినామాటకావ రా- నీచిత్తమున్నమాటచెప్పరా – హరిసాక్షి నాకోపతరముగాకున్నాది సరవరామచర్ల స్వామియోగానంద ॥రావయ్యా॥

36. కీర్తననామం—ఆదితాళం.

రాజీవలోచన రావైభవమోచనా - రాజకులభూషణా రాజీతవిశేషణ ॥రా॥ దాతవనివింటిని - దావుజేరుంటినీ -పాతకునిబ్రోవప్రఖ్యాతి నీదంటినీ ॥రా॥ నా నేరములుయెన్నకె - నన్ను యేమారకె- వారివలె వీరివలె కారడముళాయకె ॥రా॥ యెంచగలవాడవు- యేలదయజూడవు -కొంచగాడానురక్షించుమహారాజావు ॥రా॥ రాకమచర్లమందిరా నీకెశరణందురా చేకొనవేమిరా - సేవకుడవిదుర ॥రా॥

## 37. కీర్తన—ఏకతాళం

చూడరమ్మ రాములగూడరమ్మా ॥ప॥ చూడచూడమీ చూడ్కులలర్ధరితోడత్రికూటముజాడదెలసిమరి ॥చూ॥ దండిదమ్మ - హారికథనిండెనమ్మ—కుండలినడుమ అఖండతేజమున-నిండి వెలుగు చిన్మండలమూర్తిని ॥చూ॥ పట్టరమ్మ చిత్తముగట్టరమ్మ - గట్టుదెలసిగురు గోవ్యమందియే పట్టుతేకకనిపెట్టితిరుగుసట ॥చూ॥ చోపరమ్మ - సత్యముజూపరమ్మ - రేవుమాపులను వ్యాపకమాచిదూ్రివువెలసిమరి ఆపోజ్యోతిని ॥చూ॥ చింతమాని—మదిలో శాంతమూని-సంతత రాకమచర్లనివాసుని — అంతరంగమర అనుభవమొందుచు ॥చూ॥

## 38. కీర్తన నామం-ఆదితాళం

రామచంద్రశౌరె - బుధజనరంజితదురితారె ॥ప॥ శ్రీమానినిసంసేవితమృదుపదకోమల మేఘశ్యామసరాధిన ॥రా॥ దశరథవరబాలా -రాఘవధార్మికజనలోలా - వసుమతీశ శ్రీవైకుంఠాధిప రసికమనోహర కుశలగుణాఢ్యా ॥రా॥ సురచిరసుస్వాంతా - రాఘువవంహితభూకాంతా—పరశుభకరశ్రీవాసుదేవవారి కరుణాకరరాకమచర్లాధిన ॥రా॥

## 39. కీర్తన—ఆటతాళం.

అక్షయధనమానినమ్మితి— కమలేక్షణ నేడునీనమ్మితి ॥ప॥ దీక్షచేజగములరక్షించినావట- పక్షివాహననాతో-కక్షయేటికినీకు ॥అ॥పరభావములు గోరకున్ననూ—నీవుదారవానిధరణీలోవిన్ననూ — నిరహేతుకునినన్ను కరుణించిబ్రోచుట - బరువుగాదునీకు కరుణాపయోనిధీ ॥అ॥ నీచగుణంబు

లుమానితి—భవమోచనసీభక్తి బూనితి - ఏచింతలనుబోకనీచెంతజేరితి - శా చకునీకృపఛగాన్మాత్ముడవుగావె ||అ|| యితరాముసేరకయున్ననూ—నాహితు డావునీవనుకున్ననూ - క్షితిలోను మీసేవ నరమానింమ్మితి -సతతరాకమ చర్ల స్వామి యోగానంద ||అక్షయ||

40 కీర్తన నామం—ఏకతాళం.

రాకనందబాల - బుధజనరంజితవరశీలా ||ప|| రారరార నవనీరజ లోచన నాకసుందరాకాంజనార్దన ||రా|| నిన్నుజూడగందు - యికనానేర మెన్నకందూ—పన్నగమీపద పంకజయుగళము సన్నుతింతు అసన్నశర ణ్య |రా|| పరమశాంతరూపా— యాదవపావనకులదీపా—నిరతిశయనఘన నిగమవిహారా - పురుషోత్తమ పరిపూర్ణ పరిభావ |రా|| అనుపమానసుగు ణాహార బ్రహ్మాదిదేవశరణా — వినతాసుతవాహన భువనపావన ఘననిభాంగ రాకమచర్లాధిప ||రా||

41 కీర్తన—ఆటతాళం.

నమ్మితినోరామకృష్ణా — నన్నునమ్మతించవె రామకృష్ణా ||ప|| న మ్మితినేడునా నేరములెన్నక నమ్మతించినిక రమ్మనకదయజూడు |న| నే రానివరుడానకృష్ణానిన్నెకోరియున్న రామకృష్ణా -సారెసారెకునిన్నుకోరి వేడితి నద్విచారకృపాకరసారాచలోచన ||న|| పరుడానుగానుశ్రీకృష్ణా-నన్ను పలుకరించరాదకృష్ణా —కరుణించిబ్రోవనీకన్న మిక్కిలి లేరు— తరుచుగమీ కథధరణిలోచాటెద ||న|| రక్షించుధీనునికృష్ణా —మహారాజపుగద రామకృ ష్ణా - పక్షివాహన నీవుబంటునయ్యున్నాను కక్షయెందుకురా రాకమచర్ల సంచార ||న||

42 కీర్తన నామం—ఆదితాళం.

నమామివెంకటరమణా - సురనారదవందితచరణా ||న|| సుమాస్త్ర ధరవరసమానను వరజహిమాద్రిజాతసుతకుమారశౌర్య |న| సారంగలక్షణ సారలలోచన - తురంగధరప్రియ శ్రీరంగనాయక |న| సర్వాధిపాశ్రిత వర ప్రదాయక - సురేశమోముల పురీవిహారవి ||న||

43 కీర్తన—ఆటతాళం.

గోపాలమాధవగోవిందశ్రీకృష్ణ నాపాలికలిగున్న నారాయణా॥ని॥ చూపరిసికరుణా నాపై కోపగించకు నీచుడనుచును - నీపదాబ్జమునమ్మితిని చిదానందపయోదపభూపశ్రీపతే ।గో। మానితకుమారమానవాంగవేణుగా నరసాస్వదకలితాధరా—శ్రీనికేతనవిమలశాంతని ధ్యానమానసదానవాంతక భానుశతసంకాశవర సుజ్ఞానదీనజనానుమోద ।గో। చిన్నిముద్దులరంగ శ్రీవాసుదేవయాపన్నప్రసన్న నాప్రాణేశ్వరా — యెన్నివిధమునకయిన మీకృపకన్న మిక్కిలిలేదటనుచును విన్నమదిగురిగన్న సజ్జనునిన్న వాక్యములన్నివిధముల ।గో। వరలక్ష్మీనాయక వైకుంఠసంచార స్థిరభాగ్యదాత నాచిత్తప్రియా —గురుతరాద్భుత చరితగిరిధర పరమపావన భవ్యసుందర రసరాకమచర్లమందిర స్వామివెంకటదాసపాలన ॥గో॥

44. కీర్తన నామం—జల్వాతాళం -

రామభూపతే - మహారాజశ్రీపతే - రామభూపతే ॥ప॥ కామజనక సార్వభౌమ _ కలితసుగుణరఘువీరామ - శ్యామసుందరభవ్యనామ సరస వైకుంఠధామ ॥రా॥ జనకజాధిపా - సద్గుణసత్ప్రతాపా - జనక అనుపమాన పరమపుణ్య ఆర్యవినుతమునిశరణ్య-జనకసనాదిమునిగణ్య - స్వామిసకల ప్రావీణ్య ॥రా॥ పరమసుందరా - నిరతప్రణుతసింధురా - పరమపురుష సజ్జనపాల - భక్తమానసాబ్జఖేల - సరసరాకమచర్లలోల - స్వామివెంకటదాసపాల ॥రామభూపతే॥

45. కీర్తన—ఆటతాళం.

కరుణించినన్నుబ్రోవుటెన్నడో - నన్ను చారావము నజూచుటెన్నడో వరులనమ్మగలేదు భావమెక్కడబోదు - హరిసాక్షి నిన్నునే నమ్మితినిజముగ ॥క॥ సంతోషమొందుటయెన్నడో - పాపంతమీడేరుటయెన్నడో - మంత్రానమున నిన్ను మరిగినమాటకు-కొంతకయినన్ను గురుతింతువో లేదో ॥క॥ నాకష్టములు బాయుటెన్నడో - కరుణాకరనీదయయెన్నడో - శ్రీకరచరితనీ సేవనమ్మితి నన్ను చేకొనిరక్షించు ఆకలిదీరగ ॥క॥ ఆనందమొందుటయెన్నడో - [illegible]నిన్నేలుటయెన్నడో - మానాముదేవాభిమానమునీవని—

ధ్యానింపుచున్న సద్ధర్మపరాయణ ॥క॥ నేకమైయుండుట యెన్నఁడో - వేరు లేకజతగూడుకొన్నఁడో - లోకాధినాథుని రాకరించకుమిఁక శ్రీకర రాకమచర్లవిహారక ॥కరుణించు॥

### 46. కీర్తన నామం—ఏకతాళం.

రారసంకటకుమార - నాకోరిక తీరకదీర - రారమునవి గయికోర మొక్కెదను శిరజాడు నానేరములెన్నకు ॥ర॥ పంపుమరునీతకబాడ - నాబావంబుననొనగూడ - సలినసయనా నావలనకరుణతో వెలయగనందెలు ఘలుఘలుఘలుమన ॥ర॥ ఘుమఘుమగనినజూడా - నీకథలింపుగనేబాడా - అభయమునీవద వనజముఖ మ్మితి- కనికరమునయిటుగునగునగునగున॥ర॥ నిరతమునన్నిటు నేలినామరితంబుగంబోలి - సిరిగల రాకమచర్లస్వామి నైవగదయిభవమున బిరబిరబిరబిర ॥ర॥

### 47. కీర్తన—ఆదితాళం.

అయ్యోకరుణరాదుగా - నీకభిమానమేలేదుగా ॥అ॥ వెయ్యావిధంబుల వేడుకున్నదయ సెయ్యవేమునీగుణములు తెలసెను ॥అ॥ యెంతోమోసమాయెను - నేనరి తప్రేకపోయెనా సంతసించినీవింతవాడవని కొంతకైవనీ గుణములెంచనని ॥అ॥ తిరిగివేసటనొందితి - ఒహుదీనత్వంబున జెందితి - బిరచుటకేరణ మొరయిడినను తామరయున్న వ్రజవాసమరియాదా యెను ॥అ॥ తలచగనను యెంచకూ - నీధర్మగుణము జూచకూ పలుమరునిన్నే పలుకరించినను - కల్లనైనమనిచెలిమిజూపవిక ॥అ॥ శరణుజేయుచున్నరా నీజాడతెల్లగన్నరా - స్థిరముగ రాకమచర్లస్వామివని ధరణిలో వెంకటదాసు భజింపగ ॥అయ్యోకరుణరాదుగా॥

### 48. కీర్తన నామం—ఏకతాళం.

వాసుదేవశౌరి బుధజనవర్ణితచరితారి॥ప॥ దాసమనోబ్జవికాసరమాధిప - భాసురవరదరహాసముఖాంబుజ ॥వా॥ నందగోపబాలా- బ్రహ్మానందపుణ్యశీలా- మందరధరముచుకుందవరదరాకేందువదన గోవిందదయాళో॥ వా॥ పరమసుందరాంగ- సంతతభక్తభయవిభంగా - నిరుపమశోభితసరజలోచన - కరుణాకర రాకమచర్లాధిప ॥వాసు॥

### 49. కీర్తన—అటతాళం.

శ్రీరామచంద్రులరమ్మనె - చెలియారొనన్నేలుకొమ్మనె ॥సి॥ సారములేని సంసారమునందుజిక్కి - దారిద్య్రచక్రభారమాయనె - నన్ను జేరకున్నాడు యేమిసేయనె ॥శ్రీ॥ దినదినమువ్యర్థమాయనే - వానిమనసందు దయబుట్టదాయనె - అనసూయామువారి పాదవనజాతయుగళాము-ధనమాన నేసన్నుతించితి - వానిదలచితలచిపలవరించితి ॥శ్రీ॥ ఘడియైన యుగము య్యాలోచనే - లక్ష్మీకాంతుడు నిర్దయజూచెనె - పణతిరోయికవాని బాసి తాళజాల -తడవేలవేడిందురమ్మనె- నాతనువు మనమువానిసొమ్మనె ॥శ్రీ॥ శరణన్న నన్ను బ్రోవకున్నడె - యెంత మొఱజేసిన వినకున్నడె - రివరివిధముల భావముహరియందు - మరులొందిపరమ మొందునె- నాతరముగాదు యేమనందెనే ॥శ్రీ॥ సులభంబుగావానిజూపవె - బుద్ధిచలనాములెల్లాను బాపవె - కలితరాకమచర్ల నిలయూడునామాట దెలిపికెసత్కృపజూచునె వా సుదేవుడె నిజమటదోచునె ॥శ్రీరామచంద్రుల॥

### 50. కీర్తన నామం—ఏకతాళం.

రామచంద్రా - దశరథరాఘవేంద్రా ॥ప॥ కోమలాంగసుర కోటిబి సంగ్రామభీమనత తామరసేక్షణ ॥రా॥ వనరుహాక్షా - రాఘవ—వయిరిశిక్షా—దినకరవంశజదివ్య తేజసజ్జనపరిపాలన జానకీమనరణా ।రా। పరమశాంతా—రాఘవదురితహాంతా— గురుతరసంపత్కరనిజసేవక — దురితవారణవర చరితదయానిధే ।రా। పరమపుణ్యా— రాఘవ సురవరేణ్యా — నిరతశయన భాస్వరసుగణోదయ — కరుణాకరరాకమచర్లాధిప ॥ రామ॥

### 51. కీర్తన—అటతాళం

మూడుదివసములాయె ముద్దులకృష్ణనాతోడ మాటాడకనూ —నేడు యేరీతిగగూడెదవోనన్ను వేడుకతోదయజూడకనాతండ్రి— వాడవాడలనీ చరిత్రము వాంచదీరగ సన్నుతింపుచు—కూడుచుడుచుట వీడెరానీతోడు రా నామానసంబున ।మూ। నినుమానిచిత్తాము నిముషమోర్వలేదుకను గొనవేళాయెను—మనసందుసంకల్పమునుమానమాను మున్నిక్కడ తనయుని నిర్దయ దలంచకారణమేమి—పనికిమాలిన నరుడనముచును పలుకకున్నవా

దేమి చోద్యము—వినయమునని నుపలుకరించగ వేసటాయెను చిత్తమందున |మూ| సరగునదయరాదు సమ్మతించలేదు నెరి నేను మొరసేయగా—స్థిరము గ రాకమచర్లస్వామివని మనసున జేరితె మనసందుదయరాదు—ధరణి వెంక టదాసునేలిన దాతవనుచును తెలిసి వాడను—కుంచుమాటలింకేల నీదయ ధర్మసాక్షి గదలచివాడను |మూడు|

52 కీర్తన నామం—అట తాళం.

అరవిందదళలోచనా—వాసుదేవ దురితసంచయమోచనా |ప| పు రుషోత్తమాచ్యుత భువనమోహనవేష— కరిరాజవినుత శ్రీకాంతామనో హార |అ| నిపదానవపరిపాలనా — వాసుదేవ—నిఖిలసజ్జనఖిలనా — భుజగేంద్రతల్పక పుణ్యావర్ధననామ — సుజనమనోహర సుందరపాదాబ్జ |అ| వా రివాహగాత్రా—వాసుదేవ వరయోగిహృన్మిత్రా— మారకోటిసుకుమార పరాత్పర—కారుణ్యవిస్తార కమలభవార్చిత |అ| పాతకహరసుగుణా— వా సుదేవ పావనఘనసద్గుణా—దాతదైవరాయ ధర్మరక్షణ సారి— గౌతమని నుతరాకమచర్లసంచార |అర|

53, కీర్తన—అట తాళం

ముచ్చటాడరనీదు ముల్లేమిపోదు — మచ్చికనాడవుమరియాద గాను |ప| నిచ్చనిచ్చలబోత్రితువనుచును నేటిదనుకను కాచియుండితి—అచ్చముగని కరుణదెలిపెను అవనిలోచాటించవలెనను |ము| దయగలిగితేనేడు దగ్గర రార — దాసులబోత్రిచెటిసాక్షిదోచెనురా—భయముజెందిన వేళనాతోపలు కకున్నవిదేమిచిత్రిము—నయగుణంబులుగలుగువారలు నవ్వరానీకథ లు జూచి |ము| యింతమాటకునాతో పంతముదగునా — కొంతకయిననీదుగుణము మెప్పొన — చింతలేక నిరంతమునీచెంతజేరిన పలుకరించవు —శాంత మాయనునమయమిప్పుడు నరసరాకమచర్లమందిర |ముచ్చటాడర|

54.కీర్తన నామం—ఆదితాళం,

యేమిశాయదలచినావురా—నీమానసమున యేమిశాయదలచినా వురా |ప| యేమిశాయదలచినావు మెరుగనయితినీదుమహిమ— రామరా మయింతగనను రాపుసేయనాయ్యమగున |యే| కోరినిన్ను జేరి వేమారు వే

డుకున్న గాని గాత్రంబుజెసిన్న నన్ను జేరరావి కేమి సందు ।యే। కక్షశాకయ
నుచు యెంతగనము బ్రొచుచున్నజూచి డీడ జేసినీకు కరుణ సాక్షిజూప
కున్న వేల ।యే। సరసమౌ రాకమచర్ల ప్రైలనిలయు జేసుకున్న — పరుసివలెనె
చూచినాతో పలుకరించకున్న నిబ్బుహు ।యేమి శాయ।

౫౫. కీర్తన—ఆటతాళం.

యింతబలవంతమూ — యేమిరా తొందంతమూ — మునిజనముస శాంత
మూమర్రిశ్రీమంతమూ ॥యి॥ విన్నహముగన్నవా — విన్నప్రాయమున్నవా — ము
న్ననునుగన్నవా — మూండసుకున్నవా ।యి। సారెకును తిప్పకు — సాక్షిద
యదప్పకు — నేరమేమి చెప్పకు — నిష్ఠూరముకొప్పకు ।యి। ఆన్న మొక్కె
నురా — ఆదరముశాయరా — సన్నుత రాకమచర్ల స్వామినను డాయరా ॥యిం॥

౫౬. కీర్తన—ఆటతాళం.

పలుకరించితేమాట బంగారమవ్వునా — నిలిచితెగసుగాందు నీకుని
యాన ।ప। తొలంగదయ్యాగాని పాయులసాలిశంబుగ సంచరింపుచు
నళినలోచన వోపననుచును నమ్మియున్న మనంబుచుండగ ॥ప॥ అందారివలె
నీకు అనుమానమేమి — సందేహ బ్రోవవెందుకు స్వామి — ముందుగనుతు
దమొరలెరుంగకయుందిరా నాచిత్తమందు — కంసు రానిదుడల చుమోహము
జెందియున్నది నిశ్చయముగ ।ప। గొప్పవారలంపరులగుణమెన్న నేమి — త
ప్పరుధర్మముతడపయునస్వామి — యెన్నిజన్మమానసంబున మెప్పుకైనను
గావబూనుట — చెప్పరాముదినాట రాకమచర్లసుందిర వాసుదేవ ।ప।

57.—కీర్తన ఆటతాళం.

యెన్నిదినములాయెనయ్య నిన్ను జూడక — సన్నుతించిపోగడ
మంచిసమయమువనగూడక ।ప। యెదురు చూచియెదురుచూచి యెటుల
దోచకున్నరా — నిదురకంటికి రాకయున్నది నిన్నెనమ్మియున్నారా ॥యె॥ చి
త్త మొప్పగించినీదు సేవజేయుచున్నారా — తత్తరంబుజెందిమదిలో తాళజా
లకున్నారా ॥యె॥ ఘడియలేవత్సరములాయె కావవేనసుబ్రోవవే — విడున
జాలనిన్ను మదిలో శేడుకున్నగావవే ॥యె॥ సరసరాకమచర్లభవన స్వామిని
వాడరా — శరణివెంకటదాసవరద దాతవైదయజూదరా ॥యెన్ని॥

58. కీర్తన—ఆటతాళం.

రామనెవరుంచవె పావననామ - రామనెనరుంచవె ।ప। రామజగదభిరామరాజలలామ సద్గుణధామ - తారకనామ భాస్కరవంశసాగరసోమదనుజ విరామసీతా ।రా। దేవశరణంటిని - యెన్నటికైన నీవెదొరవంటిని - కేవలంబుగదీనజనముల పావనంబుగ జేసిసుజనుల - భావమందు ననంచరింపుడు పరమసంపదలొసగుసీతా ।రా। నిన్నెజపగోడితి - బ్రోచెదవాని మున్నెకొనియాడితి - పన్నగశాపాదకీమలము కన్నులకునంతోషమొదపగ- యెన్నటికి కనుగొందునో యాపన్నరక్షక దేవసీతా ।రా। యేరినీసాటిగా - యెవ్వరైనలేరు మొరచాటగా - కోరికలు జేకూరనాజతచేర బ్రోవవె సారెసారెకు - నేరమెన్నకు మాతృపట్టణనిలయ శ్రీరఘువీరసీతా। రామనెనరుంచవె।

59. కీర్తన—ఏకతాళము.

పూలవసంతములాడుదమా - గోపాలునిలీలలంబాడుదమా ।ప। నీలవర్ణముని జాలసుజనవ్రాత్యేలయహిత కరుణాలవాలహరి ।పూ। నందాత్మజరమ్యానందామ - ముచుకుందవరదునిటుగందామ కుందరదన రాకేందువదనసురబృంద గోవిందాయనుచును ।పూ। మాధవరమ్మని పిలుతాము- మారాధమనోహరు గొలుతాము - శ్రీధరహరిదామోదరయనుచును సాధుసజ్జనులసంగతిజేసుక ।పూ। రంగాయనిమదిదలుతాము - నుప్పొంగుచు గంతులువేతాము - రింగురింగుమనిపుంగిలిపూయుచు సంగడికాండ్రతో సరసత్వంబున ।పూ। హరిదాసులకొనియాడుదమా - పరమానందంబున గూడదమా - స్థిరముగ రాకమర్ల నివాసునిధరణిలో వెంకటదాసుని పొగడగ॥ పూలవసంతము॥

60. కీర్తన—ఆటతాళం.

నీపాదంబులుచూడగలిగె - దేవ నిఖిలపాపములెల్లదొలగె ।ప। శ్రీపరాత్పరనీదునామము చిత్తమునదర్శించువారల - యాపదలను బోదోలి సత్కృపజూచి భాగ్యములొసగుచుండెడి ॥నీ॥ కన్నుల పండుగైతోచె-నీసన్నిధిచిత్తముగాచె- వున్నతంబుగ సురలు మునులు పరిసన్నులై తగు

ప్రస్తుతించగ - నెన్నరాని సుఖంబులొసగి ప్రసన్నభావము నొందజేసెటి ॥సీ॥ ఘనమైన ఆనందమబ్బె॥ నా మనసు సంతసమునను బ్బె - అనుదినంబున సకల జనములు వినయముగ గొనియాడుచుండగ - తనగుణంబులదోలి నిశ్చలతత్వమారంభమునొందజేసెట ॥సీ॥ పరములుందర లోకచరితా- శ్రీ ప్రాణనాయక భవ్యచరితా - గురజనస్తుత కువలయేశ్వర కోవిదావన ధర్మ రక్షణ ధరణివెంకటదాసపూజిత చరణమోముల పురవరాధిప ॥సీ॥

61. కీర్తన_ఆటతాళం.

హరించు దేవమ్మ మనసా- శ్రీహరినిందు దేవమ్మమనసా ॥ప॥ సరసీజనయనాని చక్కదనముజూచి। మరులొంది చిత్తము పరవశమాయెను॥ హరి॥ గక్కునశౌరికి మొక్కావె। వానికనుగొని సేవాకుదక్కవే। నిక్కముగ బుద్ధినిలచిన వేళాలో అక్కువ జేర్చుక ఆదరింపుచునున్న ॥హరి॥ తలచినంతలో తాళజాలవె। వానిదాముజేరక నోపజాలనే। చెలిమిజ్యాపి నన్నుగలసి వేరుజెంది। చులుకదనముజేసి పలుకరించడాయె ॥హరి॥ నేరనప్పుడేనన్నుజేరు నే। భక్తినిల్కడ భావముగోరెనె। సారెసారెకునన్ను నన్నుతిశాయగ మారుబల్కి ముందె మనవిశాయనైతి ॥హరి॥ నీకు సంతోషము దోచునె। స్వామియేకాంతమున దయజూచునె। శ్రీకర రాకమచర్ల నివాసుడు లోకమెన్నగ భక్తలోలుడై చరియించు ॥హరినించు॥

62. కీర్తన—ఆటతాళం.

పాండురంగహరె శ్రీవాసుదేవా। పాండురంగహరే ॥ప॥ పాండుసూతానన భాసురసుమశరకాండ జనకసవ కంజదళేక్షణ। నిందువేడ్క నీదండజేరితిని దండిదాతవై యొందుదలంచకె ॥పా॥ నిన్నెమదినమ్మి। యున్నాను సుమ్మి। నెనరుజూడరమ్మి। దొన్నగ మొక్కితకన్న ధనములేకన్న। నిజంబనుకున్న మనంబున। నన్నుతి/సాగు:వన్నుడవయినను మన్నించరయావన్న రక్షక ॥పా॥ యేలదయరాదు। దీనునితోటి యేమి యీ వాదు। నీలోపల యేనెపముబోచెనో వాలాయంబుగ వకమాటలాడర। శ్రీలలనామణిలోల జగజ్జనపాల భక్తజనలోలదయాళో ॥పా॥ కోరియున్నాను నీవారిలోన జేరియున్నాను। నేరమెన్నకను సారెకువేడితి కూరిమితోనను॥ గారవించగదె। కారుణి వెంకటదాస వశీకర కారణాత్మ రాకమచర్లాధిప ॥పాండు॥

63. కీర్తన—అటతాళం.

ఎంత వేడిన దయరాదనీకూ— యేమొరా మయ్య యింత పరాకు ॥ప॥ చింత జేసిన గురిలేదనికూ- సేవ జేసెద నీవెంబడి బోతు ॥యెం॥ గాసి జెందిన కావవిదేమి- మోసపుచ్చెదవే మొనా స్వామి- దాసదాసుని పాలించవేమి- తావసాచ్చిత దయజూడు స్వామి ॥యెం॥ పలు కారించావు నా(ప్రా)తఫలమా- భారకస్తావు కికింకచలమా — చులకదనమింత జేయుట చలమా సుందరాకార నికీర్తి వినమా ॥యెం॥ సరస రాకమచర్ల నివాసా — పరమశోభిత వరదరహాసా కరుణాసాగర కమలావిలాసా వరద మాధవ వైకుంఠవాసా ॥యెంత॥

64. కీర్తన—ఏకతాళం

దయశాయర నీదరిశనమొసగితె ధనముదొరికినట్లు। నయగుణాయుత నీనామము మదిలో నమ్మికయున్నట్లు ॥ప॥ సదయహృదయ నీసంగతి దెలిసితె నమలు ఫ్రంకినట్లు। కదలని భాగ్యము ఘనముగ నిరతము గలిగియున్నయట్లు ॥ద॥ ముచ్చటాడుమరి ముదమున యాత్రీలు హెచ్చు జేసినట్లు। నిచ్చనిచ్చలును నిఖిలము నీలో। హెచ్చుగయున్నట్లు ॥ద॥ కమలనయన నిను గనుగొనుటను మరి అమృతమబ్బినట్లు। విమలతేజముల వైకుంఠంబున వెలసి తిరిగినట్లు ॥ద॥ స్థిరముగ మీపద సేవగలిగితె సిద్ధించినట్లు। సిరిగల రాకమచర్లని వాసుని కరుణగలిగినట్లు ॥దయశాయ॥

65. కీర్తన—ఆటతాళం.

ఆలసించనేల। నేబిలచితె ఆలసించనేలా ।ప॥ ఆలసించనేల బాలగోపాలక। నీలోనను బ్రోవనెంత రుచిలేదేమొ। మేలుమేలని తలచి మరి వేవేలు మ్రొక్కిన గాని నాపతకేల రావు విశాలలోచన యేమికపటముదోచె నాయెడ ॥ఆ॥ మొరచేయ వినరావ। కొంచమైన కరుణ నాయెడ లేదా। వరములిచ్చేటి దాతవని నమ్మియుండగ పరునిగ జూచేటి భావముదోచెను। నరుడ మూర్ఖుడ క్రిముడను మీచనిత మెమరి నమ్మినాడను వరద మాపరుడనుచు మదిలో వాంఛ జెందితి నిశ్చయంబుగ ॥ఆ॥ సమయము సరాదు నేశరణన్న సాక్షి జూడరాదా। కమలలోచన సర్వకారణరూపక। విమలశాంతుడవని విన్నపించగనాయె। అమరులు నిన్నెన్ని కొలువగ భ్రమజనించెను నామనంబున। నమలవిజయ ముకుంద మాధవ శంఖచక్రగదాదిసాధన ॥ఆ॥ మనము

నగురిలేదా। లేశమైనను సహితజూడగాద॥ వనజాక్షధరణిలావంటి నీచులు లేరు నిను మ్మినానయ్య నన్నుబ్రోవవే। నినుతరాకమచర్లమందిర వేదవేద్య ముకుంద గిరిధర। తనయుడను మొక్కెదనురాగదేధరణి వెంకటదాస పాలన ॥ఆలకించ॥

౬౬. కీర్తన —ఆటతాళం.

కృష్ణాతాండవకృష్ణా। కృష్ణామురహర కేశవగిరిధర వైష్ణవసాగర వరహిమకరశ్రీ ॥కృ॥ మురధరభాసురవరశోభిత కరుణారససుందరదరహాసా ॥కృ॥ రంజితమణిమయ మంజీరాశ్రిత పుంజహృదయ సంభృపపాదాబ్జ ॥కృ॥ సంచితహారణ విరించివినుతగుణ। అంచితవరశిఖిపించకలాప ॥కృ॥ మారజనక యదువీరసముంచిత చారునిరనాకారాశకిరా ॥కృ॥ పాపనాంగనవపద్మదళాక్షణ దేవదేవవసుదేవకుమారా ॥క॥ ప్రాకటగుణగణ భక్తనశీకర। శ్రీకర రాకమచర్ల విహారా ॥కృ॥

67. కీర్తన—ఆటతాళం

వసుదేవనందన వారిజలోచనవాసుదేవా - రసికమనోహర రాజనన్నిభ తేజవాసుదేవ ॥వ॥ సరసిజోద్ధరదాసదురితవిదూరశ్రీ వాసుదేవా కరిరాజవరదశ్రీ కాంతమనోహర వాసుదేవా ॥వ॥ మునిజనమానస వనరుహమధుకరవాసుదేవా - సనకాదియోగీంద్రసన్నుతపదయుగవాసుదేవా॥ వ॥ అసురహరణశరణాగతరక్షణ వాసుదేవా - నిత్యపశుపతివందన పాపవిమోచన వాసుదేవా ॥వ॥ వసుధేశవల్లభ వైకుంఠమందిర వాసుదేవా - అసమానశౌర్య బ్రహ్మానందరూపక వాసుదేవా ॥వ॥ పోషితామరసురఘురజరంజితనామ వాసుదేవా-శేషశయనసత్యభామ జగన్నుతవాసుదేవా ॥వ॥ మారసన్నిభ సుకుమారజనార్దన వాసుదేవా - ధారాధరాధిరదానవమర్దన వాసుదేవా ॥వ॥ పరమపావననామభక్తసంరక్షణా వాసుదేవా - సరసరాకమచర్లస్వామియోగానంద వాసుదేవా ॥వ॥నారాయణజగన్నాథసద్గుణశీలా వాసుదేవా - కారుణ్యహృదయ వెంకటదాసపరిపాలవాసుదేవా ॥వ॥

68 కీర్తన — ఆటతాళం.

అన్నన్నయిదియేమిచిత్రిమూ - నన్నాదరించ యింతమాత్రమూ ॥అ॥ వన్నగనేనింత బ్రతిమిలాడినగాని పున్నామవెన్నెలబోదవినట్లాయెను॥

॥అ॥ నీయందులేదువకారమూ - తెలిసినిజముగబలుకుటెనేరమూ - నాయ కనేనెంతప్రణుతిచేసినగాని - కాయానితరుపున కాశించువిధమాయే ॥అ॥ ఫలమేమినిన్నన్నదానమా - వాంఛితఫలమానవలెయేమి సేయనూ - పలు మారునిన్నెంతో పలుకరించినగాని - కలలోనిధనము న కాశించువిధమా యె ॥అ॥ దండికార్యముగాదుబోధించితే - నీకుదాసుడనై చెయ్యిజాచితె ఖండేందువదన రాకమచర్ల హరినీకు దండాములొనరింతు దయనేడు తెల పెను ॥అన్న॥

69. కీర్తన—ఆటతాళం

పల్కవేమయ్యా - రామయ్య నీబంటానోయయ్యా॥ప॥ పల్కవేమి రనాతో ముల్కనవ్వులజిగిగుల్క నాముద్దుచిల్కయనగా ॥ప॥ దండిగ నిన్నె - మరులుదలచీమున్నె-అండబాయక గోరుచుండెద మిగుల నీదండా బంగారుకొండా యనగానె ॥ప॥ వేడుకతోను - నీపదము నేవిడువగ లేను నేడునాతో జతగూడావె నీకునీతోడె చిన్నారికోడె యనగానె ॥ప॥ మరు లొందియున్నా - రాకమచర్ల హరివావినిన్నా। శరణంటి కరుణించు ధరణి వెంకటదాస వరదాయింకేమి యరుదానాతోడ ॥పల్క వేమయ్య॥

70. కీర్తన—ఆటతాళం

అపురవాసుదేవ - నీదయదెలసె అపురవాసుదేవ ॥ప॥ అపురవాసు దేవ అధికుడవనుచు టి నవనీతచోరనీ నాతొమెల్లనగంటి ॥అ॥ కతయేమి హేతువు - నమ్మినవారి బిక్షమెత్తజూతువు। పాతకులాను అత్యాయముగజేతు వూ - పక్షివాహననీదు లక్షణమెల్లాను సాక్షిబెట్టుకలెస్స చాటించవలె గాదె ॥అ॥ శరణన్నగురిజూడవు । మూర్ఖుల నెల్ల నిరతము కరుణింతువు-నీ వారాల పిరికితనము జేతువూ-మరిమరినీలోన మర్మము కేమందు సరసులె న్నినగాని తిరిగిచూడవదేమి ॥అ॥ పతితులనే మానవూ - నిరతమునిన్నుభ క్తులెన్నుటగానవూ-లోభాత్ములీక్షితి బెంచుటలుమానవూ - సతతరాకమ చర్ల స్వామి నీమతమేమొ తెలియుదాయె నీచతుకత్వమేమందు ॥అ॥

71. కీర్తన—ఆటతాళము.

తాళజాలనే బాలనోనామది జాగిచీర్చవమ్మా। బాలామణిగోపాలు

దుమరినా జోలిసైపడమ్మా ॥ప॥ ఏలనోకమనుజుడివిధమందగ వ్రాసెసేమొ సుమ్మీ- నేరలతిరుగాగ నిరహేతుకమున చేరెను ననువాడూ - నేరములే దిక చేరువరమ్మని చేరదీసినాడూ - మారులేవి తన భారమె నిజమని మరు లుకొలిపెనేడూ ॥తా॥ ముఖముగ గురునన్న దమ్ములతుదితనవదముజూపగద వె-ఆదికాదవినుమది చెదరనివ్వకను కుదురుచేసెవినవె- నిధులలే నిసంపద దోచెను నాహృదయ మే మొపదవె ॥తా॥ హరిసాక్షిగ కరివరదుని రూప ము అరులుకొన్ననిండూ స్థిరముగ రాకమచర్ల నివాసుని కరుణ క్షేమనందు ధరణీలో వెంకటదాసుని భావము కరుగజేసె నిందూ ॥తా॥

72 కీర్తన—ఆటతాళం.

ఉన్నదేమొవున్నదీ। గురునాజ్ఞ వున్నదేమొవున్నదీ ॥ప॥ వేదుశానా రాధారి యేడుమేడలూను దాటి॥ జోడులేక చిత్కళాలతోడు తానయి వె లుగుచోట ॥వు॥ తిన్నగ నాసాగ్రమున దృష్టినిల్పిసాధకమున। కన్నవారిక న్న తెలియకున్న దివ్యతేజముతో ॥వు॥ నీలతో యదమధ్యమాన లీలవిద్యు ల్లేఖబోలు। స్థూలసూక్ష్మ కారణాదుల గేలిసేయనట్టి చోట ॥వు॥ పామునె త్తిమీదనొక్క కోమలీతోగూడుకొని - నామరూపులేక బ్రహ్మనాలమావ లైనచోట ॥వు॥ యెన్నగ వెంకటదాసు కున్నచోటుదెల్పిముక్తిచెన్నుమీ రగన్నయట్టి శేషగురుని మహిమచేత ॥వు॥

73. కీర్తన—ఆటతాళం

ఎవరీనివేడుదువివరింపురాతోడ యిందిరమణినాయకా ॥ఎ॥ అవశ మాయెను మీపదాబ్జములాశ్రయించిన పలుకకున్నవు విశదమొందితిమా ననంబున వేరుజూతువో బ్రోతువోనను ॥ఎ॥ అలువులగొలువనీ - కభిమా నమును గాదా చులుకజేసుటవాదా-తొలుగదొబ్బకరాశబలసియున్నదిమా యతలచుటఖ్యాతిలేదా—బలుదయాపరుడనుచును సుజనులుప్రస్తుతించుట లెల్లగన్గొనితలచగను నీమనసుకరుగదుధర్మమా నాకర్మమా ॥ఎ॥ యెన్న యినగాని నావిన్నసమాలించకున్న కారణమేమిరా- కన్నతల్లివిషముగల్పిం చచను చాలలున్న మందునజూతురా—యెన్నడెన్నడటంచు మీకృపకెదు రచూడగనాయె పూరుకెవున్నవేమిర నీదుచిత్తమునకున్న కపటము దెలువు

నాతో ॥ఎ॥ కోరగానిసరుజానుకోపముజేసితె తరమామెప్పింపాగను – నె రినిన్నునమ్మిన నరులబ్రోచువాని గురిగంటినికార్యముగా – సరసరాకమచ ర్లహరివని మరుగుజేరితినిశ్చయంబుగ – కరుణజూచితెజూడువేగమే ధరణి వెంకటదాస పోషక ॥ఎ॥

## 74. కీర్తన—ఏకతాళం

రంగనాయకా కస్తురిరంగనాయకా ॥ప॥ రంగత్తుంగవిహంగగమన ముని పుంగవనుతశ్రీరంగవిహార ॥రం॥ భవవిమోచనా– భాసురపద్మలోచ నా – శివకమలాసన సేవిమృదుపద–సవిశేషాంచిత చారుశరీరా ॥రం॥ పరమశోభనా – సంతతభక్తపాలనా–కరివరనుతశ్రీకాంతామణిహృత్సర సిజదినకరజగదానన్దశ్రీ ॥రం॥ వారిజోదరా – వరగుణవర్ణితామరా – సారదాదినుత నారాయణవర – సీరదాభగంభీరకృపాలో ॥రం॥ కౌతుకో న్నతా–వరసుజ్ఞానసమ్మతా – కేతకినగరనికేతనచిరవిఖ్యాతచరిత ఘనకౌ స్తుభశ్రీధర ॥రంగ॥

## 75. కీర్తన—ఆటతాళం.

భవసాగరము జట్టుకునెరా–నాప్రాణేశ్వరై బట్టుకునరా ॥ప॥ అవశ మాయెను బుద్ధికనుమానమైతోచె–వివరించనీకన్న విశ్వాసపరులేరి ॥భ॥ భయమొందియున్న దోచెదురా–నీభావము నేడుదాచకురా–జయమాని నిన్నుతిసేయబూని నానుతరుచుగబ్రోవరదయశాలివయ్యండి ॥భ॥ తడ వేలదగ్గరరారా – వక్కఘుటియైన నే నోసకదరా – పడిపడినేనిన్ను బతిమి లాడిసగాని చేదనాడనేమకుసారసలోచన ॥భ॥ వెరచితినను పూరడించూ దురితవారాధి నిన్నుదాటించూ స్థిరముగరాకమచర్లస్వామివని . ధరణివెం కటదాసు మొరసేయుచున్నాడు ॥భవసాగర॥

## 76. కీర్తన—ఆటతాళం.

కృపగలిగితె బ్రోవవయ్యా–వేరేవృపముగల్గితె దెలుపవయ్యా॥ప॥ అపరాదిననుచును అనుమానమునుజెందివిపరీతుడనిచూచి వేరుదలచినావు నిపుణమేమిదలంచిచూడను – నీపదాబ్జమెతలచినాడను – అపరిమితుడవు నీమహాత్మ్యము అధికముగచాటించవలసెను ॥కృ॥ తరతీ ఫురదయదాచక

య్యా - నీదాసుడననిచూడవయ్యా - వరమిచ్చెదోరవని వర్ణింపుచుండగ పరునివలెనెజూచె పంతమెందుకునీకు - వరుసతోడుతనీచరిత్రము వాంచదీరగనన్నుత్రించెద-మురిసిపొగడుచున్న నీయెడముదమునిశ్చలంబయినగలుగదు ||కృ|| సరిలేరుమీకన్న-ధరణీదండినెరిదాతలేడుమీకరణీ — శరణన్నవారల కరుణింతువనినమ్మి స్థిరముగనీసేవజేయబూనినాను - సరసరాకమచర్లమందిర హరివటంచును దలచుచుండగ తిరిగిచూడవదేమిచిత్రము దేవనీగుణమెల్ల తెలిసెను ||కృ||

77 కీర్తన — ఆటతాళం.

చిన్నకృష్ణరావయా-సేవజేసెదనోయయా-ముద్దులకృష్ణరావయా మోహనాంగరావయా ||ప|| నన్నుగమీపాదకమలముకన్నులకు సంతోషముందగతిన్నగానదర్శించి మొక్కెదనన్ను మన్నన సేయవేమి ||చి|| దొరవటనుచును వేడితి - మరుపజాలనుశ్రీపతీ _ నిరతమును నిమరుగొల్చిన సరసులనుపాలించినావనీ చరితమెల్లను వింటినీదయ స్థిరముగానేడిందుజూపవె చి|| సంచితంబునుదోలవె - నాస్వామివైననన్నేలవె - కొంచగాడవటంచు జూడకు కుటిలమేమిదలంచియుండకు కాంచనాంబరపరమసుందర కలితరాకమచర్లమందిర ||చిన్న||

78. కీర్తన—చాపుతాళం.

పూజశాయరె - మానసపూజశాయరె ||ప|| పూజశాయరయ్య భక్తిబూనియోగమ నను రాజతేజుడయిన శ్రీరామచంద్రునిపదము మదిలోకి పూ|| స్నానసంధ్యసిలజలము దానధర్మక్రతువ్రతమువూని నలువునుకృతమేమిగానసగును దీనివలన ||పూ|| చెడుగుమంత్రయంత్రతంత్ర జ్వరపిశాచయులబాధ - బడుగురోగఘోరశత్రుబంధనములదోలగచేయు ||పూ|| బలుధనంబు భాగ్యమాయువు - చెలగుకీర్తిపలమసుఖముకెలయనొసగిరాకమచర్లనిలయుడెవుడు బ్రోచుచుండు ||పూ|| వెరపుమరపులేకమనసు హరికివరవశముగజేసి గురుతికృపను వెంకటదాసుడరసిమీకు సేవజేయు ||పూజ||

79. కీర్తన —ఆటతాళం.

అప్పవె కరుణగుప్పవే - రఘురామప్పవే ||ప|| తప్పలెన్నకమనము

మిమ్ములగొప్పగానుతిజేసినాను । చెప్పరావక మాటనాతో చిత్తమురంజిల్లగాను ॥అ॥ కందునే మొక్కుచుందునే - నాకన్నులను నినుకందునే - పొందుగా మీపాదపద్మములందు బహుమరులొందియున్నదినందియుంబుడలంచనేటితి నందనందననిదుసత్కృప ॥అ॥ నేరనేపరుల జేరనే -నామననుకేమి- శ్రీరమాధిపచిన్మయాత్మక మారసుందరవాసుదేవా కారణాత్మకదేవ దేవ కలిత రాకమచర్లసుందిర ॥అప్పవె॥

80 కీర్తన—ఆటతాళం.

మాధవునకు కరుణరాదుమనసయేమిసేతువె - రావుద్రోచెలోకములకు వానియెవ్వడుజూతునె ॥ప॥ కానిపోనిపనులుమాని వానిగానబోదమా - మానవుండుకాడుఘనుడు మనకువానికిభేదమా ॥మా॥ నేడుభక్తితోడవానిగూడి మందలింతమా -వేడుకంరధరణి లుగువ్యధలువిన్న వింతమా ॥మా॥ సారెకు రాకమచర్లస్వామినీ భజియింతమా-మనభారమెల్ల వానిజేర్చినంతమే సాధింతమా ॥మాధవునకు॥

81. కీర్తన—ఆటతాళం.

మదిలోనసేవింపరాదా - స్వామిపదములుభజింపరాదా ॥ప॥ మునమ్ములోదుతభక్తివదలానిం మీద సదయుడై వెలసిన సరసిజనయనారదాదినుత నారాయణవర - నీరదాభగంభీరకృపాలో ॥రం॥ కౌతుకోన్నతా_ వరసుజ్ఞానసమ్మతా - కేశికినగరనికేతన చిరవిఖ్యాతచరితఘనకౌస్తుభ శ్రీధర ॥రకగ॥

82. కీర్తన—ఆటతాళం.

భవసాగరము జట్టుకునెరా - నా ప్రాణేశచైబట్టుకునరా ॥ప॥ అవళమాయెను బుద్ధికనుమానమైతోచే వివరించనికన్న విశ్వాసపరులేరి ॥భ॥ భయమొందియున దోచెదురా - నీభావము నేడుదాచకురా—జయమానినిన్నుతీసేయబూని నానుతరుచుగబోవపర దయశాలివయ్యుండి ॥భ॥ తడవేలదగ్గరరార్రా—వక్కఘడియయైననే నోపగదరా -వడిపడినేనిన్ను బతిమిలాడినగాని చేకొనాడనేయకుసారసలోచన ॥భ॥ వెరచితినసువ్రారడించుచూదురితవారాధి నిన్నుదాటించుచూ -స్థిరముగరాకమచెర్లస్వామివని-ధరణివెం

కటదాసు మొరసేయుచున్నాడు ॥భవసాగర॥

83 కీర్తన—ఆటతాళం.

కృపగలిగి తెబ్రోవవయ్యా- వేరేవుపముగల్గితె దెలుపవయ్యా ॥ప॥ అపరాధినను మచుఅనుమానమును జెందివిపరీతుడని చూచి వేరుదలచిన నావు నిపుణ మేమిదలంచిచూడను - నీవదాబ్బమెతలచినాడను - అపరిమితుడవు నీమహాత్మ్యము అధికముగచాటించవలసెను ॥కృ॥ తరతీపురదయదాచక య్యా - నీదాసుడవని చూడయ్యా - పరమిచ్చెదొరవని వర్ణింపుచుండగ పరుని వలెనేజూచే పంతమెందుకునీకు-వరుసతోడుతనీ చరిత్రము వాంచదీ రగసన్నుతి చెద-మరిచిపొగడుచున్న నీయెడమదమునిశ్చలంబయినగలు గదు॥కృ॥ సరిలేరుమీకన్న ధరణిదండి నేరిదాతలేదుమీకరణి-శరణన్నవా రల కరుణింతుదనినమ్మి స్థిరముగనీసేవ జేయబూనినాను- సరసరాకమచర్ల మిందిర హరివటంచును దలచుచుండగ తిరిగిచూడవ దేమి చిత్రము దేవనీ గుణమెల్ల తెలిసెను ॥కృ॥

84 కీర్తన—ఆటతాళం,

చిన్నకృష్ణరావయా-సేవజేసెదనోయయా-ముద్దులకృష్ణరావయా మోహనాంగరావయా ॥ప॥ పన్నగమీపాదకమలముకన్నులకునంతోష మందగలిన్నగానరీశించి మొ్రక్కెద నన్నుమన్నన సేయవేమిక॥చి॥ దొర వటనుచును వేడితీ-చరువజాలను శ్రీపతి నిరతమును నీమరుగుజేరిన సరో నులనుపాలించినావని-చరితమెల్లను వింటినిదయస్థిరముగా నేడిందుజూపవు చి॥ పంచితంబును దోలవె — నాస్వామి నైనెన్నలవె - కొంచగాడనటంచు జూడకు కుటిలమేమిదలంచియుండకు కాంచనాంబరధరమసుందరి కలితరా కమచర్ల మందిర ॥చిన్న॥

85 కీర్తన—చావుతాళం.

పూజశాయరె-మానసపూజశాయరె ॥ప॥ పూజశాయరయ్యా భక్తిబూనియోగమునను రాజతేజుడయిన శ్రీరామచంద్రునిపదముమదిలోకి పూ॥ స్నానసంధ్యసలిలజలము దానధర్మక్రతువువ్రతముపూని నలుపుసుకృత

మేమి గానవగును దీనివలన ॥పూ॥ చెడుగుమంత్రయంత్రతంత్ర జ్వరపిశాచరులబాధ - బహురోగచోరశత్రుబంధనములదొలగజేయు॥పూ॥ బలుధనంబుభాగ్యమాయువు – చెలగుకీర్తిపలమసుఖము వెలయనొసగిరాకమచర్లనిలయుడెపుడుబ్రోచుచుండు ॥పూ॥ వెరపునురవులేకమనసు హరికిపరవశముగజేసి గురుతికృపను వెంకటదాసుడరసిమీకు సేవజేయ ॥పూజ॥

## 86. కీర్తన—ఆదితాళం.

అప్పవె కరుణగువ్వవె - రఘురామప్పవె॥ప॥ తప్పులెన్నకుమనుచు మిమ్ములగొప్పగానుతిజేసినాను - చెప్పరావక మాటనాతో చిత్తమురంజిల్లగాను ॥అ॥ కందునె మొక్కుచుందునే - నాకన్నులను నినుకందునె - పొందుగామీపాదపద్మములందు బహుమరులొందియున్న దినందియుంబుదలంచనేటికి నందనందననీదుసత్కృప ॥అ॥ నేరనేపరులజేరనే-నామసనుకేమీ-శ్రీరమాధవచిన్మయాత్మక మారసుందరవాసుదేవా కారణాత్మకదేవదేవ కలితరాకమచర్లమందిర ॥ అప్పవె ॥

## 87. కీర్తన—ఆటతాళం.

మాధవునకు కరుణరాదుమనసయేమిసేతునె - రావుదోచెలోకములకు వానియెప్పుడుజూతునె ॥ప॥ కానిపోనిపనులుమాని వానిగానబోదమా - మానవుండుకాడుగనుడు మనకువానికిభేదమా ॥మా॥ నేడుభక్తితోడవానికూడి మందలింతమా - వేడుకలరదరణిగలుగువ్యదలువిన్నవింతమా ॥మా॥ సారెకురాకమచర్లస్వామిని భజియింతమా- మనభారమెల్లవానిజేర్చిపంతమె సాధింతమా ॥మాధవునకు॥

## 88 కీర్తన—ఆటతాళం.

మదిలోనసేవింపరాదా - స్వామిపదములుభజియింపరాదా ॥ప॥ ముదముతోడుతభక్తిపడలానికి మీద సదయుడై వెలసిన సరసీజనయమాని ॥మ॥ చంచలమనుమానరాదా । పూర్వసంచితములదోలరాదా పంచభూతేంద్రియ భ్రమలెల్లదిగనాడి మంచివైరాగ్యము మమతరంజిల్లగ ॥మ॥ పరమానందముజెందరాదా ॥ దేహపరవశమునొందరాదా

కరమొప్ప వైకుంటపురమందు శేషుని పరియంకముననుండు పద్మదళాక్షు ని ॥మ॥ వరమార్గములజెందబోకా ॥ మోహపరతంత్రమున వేరుగాక ॥స్థి రముగా రాకమచర్లనివాసుని వరసుందరజూచి మురిసివేడుకతోడ ॥మ॥

89 కీర్తన—ఆటతాలం.

మాటలాడినముక్తి రాదూ । బుద్ధిపాటిదప్పిన భక్తిపదమేమిగాదు ప॥ బూటకములనేమిలేదు । చూడనేర్పైనచిత్తాముసిలువాకవాదు ॥మా॥ ముద్రాలుబుట్టిటివారూ ॥ యోగనిద్రాలోనెవాని నేమించువారూ । చి ద్రూపమనుచుజెప్పేరు । రామభద్రమూర్తినిమదిలోనభావించలేరూ ॥మా॥పర తత్వమునవదలి చిందేహపాత్రబద్ధమనినోటబల్కివహించి । గురునికటాక్ష ముదొంచి । ఆశకొరకయ్యీనరులాను పరిగిశోధించి ॥మా॥ పరమసంతో షముగాదూ । యీధరణిలో వెంకటదాసుతీరు । కరమొప్పజూచినవ్వేరు మెచ్చి సరసరాకమచర్ల హరిసైనగనరూ ॥మాటలాడి॥

90. కీర్తన—ఆటతాలం.

నారాయణునిపేరు తారకమూరా । తారకమా భవతారకమార మేరమీరిపరులజేరనెందుకురా ।యేరీతినయిన పన్నేలుచుందునురా ॥నా॥ ముందుబ్రహ్మాకు చిత్తమందుజెందెనురా । పొందుగసురలాను పోషించిన దిరా । యిందుదరుడుచిత్తమందు మెచ్చెనురా ॥ సుందరగిరిజకుసులబంబు గదరా ॥నా॥ పరమయోగులకెల్ల భాగ్యమైనదిరా ॥ గురుజనముల బుద్ధి గూడియున్నదిరా . దసణివిప్రులకెల్ల దవమైయున్నదిరా । పరమబక్తుల యందు ప్రబలియున్నదిరా ॥నా॥ గొప్పగొంచమాని చెప్పరానిదిరా। తొ ప్పుడెన్నిసగాని ముప్పులేనిదిరా। తప్పుగలిగియున్న తగనేలగదరాగొప్ప వారలెల్ల గూగియున్నదిరా ॥నా॥ పరమానందమునొంది భజియించవలె రా ॥ దరణిలోవెంకట దాసుడన్నదిరా ॥సరసరాకమచర్లస్వామికున్నదిరా మరిగినవారికి మనసుకొచ్చునురా ॥నారాయణ॥

91 కీర్తన—అదితాలం.

చూడుచూడుహరినిగూడునేడూ ॥ప॥ చూడుచూడునీచూపుమన సునొనగూడిజేసికడువేడుకతోమరి ॥చూ॥ తిన్నగాను । సరసులెన్నగాను

సన్నుతించవా సాంద్రదృష్టిచే కన్నులనడుమను నున్న యా చంద్రుని ॥చూ॥ చూపులిలచి సాక్షిజూపనిలచి — [illegible]పుసూపులను వ్యాపకమా చిద్రవ్య దెలిసిన ఆపోజ్యోతిని ॥చూ॥ మేటిగాను గురునిచేలుతోనూ — బాలా యంబుగ నిలజ్యోతులను — ఫాలభాగమున పరిశోత్థంబున ॥చూ॥ మురి యుచూను — [illegible] యురవితోనూ స్థిరముగ రామచర్ల నివాసుని కరుణ తోడను స్థిరముచెందుచు ॥చూడు॥

## 92 కీర్తన—అటతాళం.

కదలనివ్వనుచూడరా — రాఘవనిన్ను కదలనివ్వను చూడగా॥ప॥ కదలనివ్వను యెంతగనము చెప్పినగాని — మదిలోన నీవెంతో మరుగుపెట్టిన గాని ॥క॥ కోపమురానివ్వకూ — నీలోధర్మగుణ మెందుపోనివ్వకూ — పా పిష్టినైనాను పోవలేను సుమ్మి నీపాదములసాక్షి చేపట్టితినునిన్ను ॥క॥ మం చి చెప్పిన వినను — నాలోనయిన మర్యాదకై బూననూ। నిందనొందితివని సుదేశామి। యేమి కాదన్నజనక నిన్నింతైనను కట్టి ॥క॥ నీ తా చెప్పినవి నూ నాలో వక్క నీతిలేశము బూననూ — రాతిరిపగలొక్క [illegible] తుమాయె రామచర్ల సంచార ॥కదలనివ్వను॥

## 93 కీర్తన—జంపెతాళం.

ఇంతచలమేల శ్రీరామా—నాతో వంత మొందుటకు ఘనశ్యామా ॥ప॥ నుంతసంబుననన్ను మదినన్న మాటలకు సంతోషమునన్ను సంతసించవదే మి ॥యి॥ పలుకరించవు యింతచలమా నీ ప్రాపు జేరిన ప్రాప్తిఫలమా — అలుక జేసితెనాను తెలియజెప్పగరాద సులభంబుగానీవుజూడగానెరిగింతు ॥యి॥ రానికపటము జేసినావా — యేమిగాని వాడని దాగినావా—పోనివ్వరా నిన్ను పొందుగోరగయున్న మానాభిమానసంబు మరినీవె యనుకున్న ॥యి॥ వింతజేసితె వేసటాయెగా లక్ష్మీకాంతనీదయ దెలియదాయా — చింతతీర నిన్ను సేవింతుననుకున్న మంతనముగలుగదిక యెంతనుచు వేదుదును ॥యి॥ పరమయోగీంద్రపరిపాలా నీకుబంటునయ్యెద భక్తలోలా నెరినన్ను బ్రో చుటకు కరుణలేశమురాదా గురువుసాక్షిగనీదుకుటిలమెల్లనుగంటి ॥యి॥ నరసరామచర్లనిలయా దేవసురవినుత విమలసద్వినయా పరమపావననా

మ భవ్యసద్గుణధామా ధరణి వెంకటదాస దురితపరిహారక ॥ యింతచల॥

94 కీర్తన—ఆదితాళం.

బిరానరార కరివరదకృష్ణ ॥ప॥ బిరానరాగ దెసరోజలోచనమొరా లకించవే నరాధిపాచ్యుత ॥బి॥ ఉరమున భాసుర సరములు మెరయగ - శి రిమెరయగ శ్రీకర తేజమునను ॥బి॥ స్థిరముగ రాకమచర్లస్వామివని ధరణి లో వెంకటదాసు బాగడగ ॥బిరాన॥

95 కీర్తన—ఏకతాళం

నందన నినునమ్మిన - దేవకీనందనా ॥ప యిందిర హృదయానంద సకలసుర బృందవినుత గోవిందా హావభ్రో ॥నం॥ వరగుణా-బుధవర్ణితచ రణా - వరగుణా-పురహరనుతసంపూర్ణ శాంత శ్రీకరసుందర ఘరాభరజగ దీశ్వర ॥నం॥ పరహితా - స్థిరభాగ్యసమేతా పరహితా - నరహరికేశవ నగసుతవందన గరుడధ్వజసంకలిత దేవకీనందనా ॥నం॥ తారకా- సంచిత భవగుణాపహారకా- మారజనక సుకుమార నిరవాకార సరసరాకమచర్లా ధిప ॥నంద॥

96 కీర్తన—ఏకతాళం

వందనమొనరింతునయ్యా నందకందా - దేవచందన చర్చితహావశ్రీ ముకుందా ॥ప॥ మొర్రిక్కెదామన్నించవయ్యామోహనాంగా-నేనుగ్రక్కున దయజూడవయ్యాభగతునంగా ॥వం॥ శరణవివేడితినిన్ను శ్రీనివాసా - నేను స్థిరముగదయజూడవయ్య చిద్విలాస ॥వం॥ శ్రీరాకమచర్లవాసకేశవా- వాసవసన్నుత-వెంకటదాసజీవనా ॥వం॥

97. కీర్తన—చాపుతాళం.

యెందుకనుచుమాటలాడ విందిరామనోహరా॥యిందిరామనోహ ర నేనేమిసేతు శ్రీనరా॥ప॥నన్ను బ్రోవకున్న నీకున్యాయమేమి తెల్పరా- మన్నింపగలిగితె నీమమతనెడుగొల్పరా ॥యెం॥ తిరిగితిరిగి వేసటాయె దేవ నీకుమరిపెమా-శరణటన్న బ్రోవవు నీకరుణకేమిలోపమా ॥యెం॥ సతతరా కమచర్ల సుందిర స్వామిలోకసుందరా - ధరణివెంకటదాసవరద ధర్మమెనీ-

ఎందురా యెందుకనుచు॥

98 కీర్తన—ఆటతాళం.

నందానందన యాదవకులజా - పాహిగోవిందా ॥నం॥ వందితభూ సురబృందనిరంతర బృందావనగోవిందవిహార ॥నం॥ నేడునీవాడనాజతగూడు - నీకునీతోడు - నిన్నెనమ్మినకరుణజూడు - వేడుకలోనివాడననుకొని యాడిన్నదయజూడవదేమి ॥నం॥ నిన్నెశరణానివేడుకున్న - ఘనసుప్రసన్న నేనెమెన్నకబోవున్న - యెన్నడైననిను సమ్మతిలోవేరున్నదె చిత్తము పురగారిధ్వజ ॥నం॥ దీనిసముదయచిత్తలోల-సుగుణవిశాల - దివ్యాసుంద రగోపబాల - భానుకోటిసముభవ్యతేజసుర గానలోలరాకమచర్లాధిప ॥నం॥

99 కీర్తన—ఏకతాళం.

ఘనుడనుచు వందనమొనరించితి మనమునదయజూడు - దినదిన మును పంచనశాయకుమనిఅనయము నేడితినిమదిని ॥ఘ॥ యితరమెరుగ సు వర్తితుడవనుచు నామతిలోదలచిన సతతమునామొర సమ్మతించ్చివతిదయ తోజూడునేడూ ॥ఘ॥ గొప్పదొరవుదయగుప్పితె యెవరికిజెప్పనుదీతోడూ దప్పిజెందినినుదలచినమాటకు యిప్పుడుచేకొమ్మికమ్మి ॥ఘ॥ వరమపురుష నీచరణసరోజము మనసునజేర్చితిని - స్థిరముగరాకమచర్లస్వామివన ధరణి లోచాటింతూ భజింతు ॥ఘనుడను॥

100 కీర్తన—ఆటతాళం.

కంటిరెమీరాలోనకమలాక్షుడున్నాడు కాంతలార-వింటిరెగురువాజ్ఞ విధమంత దెలియాగ వెలదులారా ॥ప॥ చూపుమనుచు వక్కరూపుగచూడరే సుదతులారా - అందు వ్యాపించివెలగు చిద్రూపమై యుండూనుచే డెలారా ॥కం॥ కుండలినడుమ యాఖండమయియుండూను కొమ్మలారా- అందుదండిగ శ్రీహరివుండజూడరెమీరు జాణలారా ॥కం॥ వరభక్తితోడు తయిరవందియుండారా కొమ్మలారా - సిరిగుల్కు రాకమచర్ల గిరీశుడా చేడెలారా ॥కం॥

101 కీర్తన—ఆటతాళం.

భవనాశాయగబూనినాను శ్రీరామనామభజన॥భవ॥ భజియించె

దదుర్భవనమున దోఁచగా సుజనసంఘములు సంతసము వహింపగ ॥భజ॥ విష్ణు దేవుడై వమానిదలచి - సద్గురు గొలచి - విమలా వైరాగ్యమూనసిలచి - తత్త్వ తీరవవల యుజలోచన - కృష్ణకృష్ణ శ్రీకృష్ణాయనినే ॥భ॥ కామాదిగు ణములెల్లవిడచి - మోహముముడచి - పామరమార్గములవిడచి వేమరునా మదిప్రేమవహింపగ - రామరామ శ్రీరామాయనినే ॥భ॥ అరలేనిభక్తి నావరించి - పరిపూర్ణనిశ్చలపరతత్వయోగమెసాధించి - పరిపరివిధముల తే పులకరుగక నిరతము శ్రీహరి హరిహరియనుచును ॥బజ॥ దాసాభావము మదిలోననమ్మి - రాకామచర్లవాసూనియందు మనసుగుమ్మి - వాసిగన ను దయజేసిబ్రోవగల వాసుదేవ శ్రీవాసుదేవయని ॥బ॥

102 కీర్తన—జంపెతాలం

జయసందకందా - జయతుగోవిందా భయనాశనస్వామి పాలితన నందా ॥జయ॥ భానుప్రకాశా - బవ్యదరహాసా - మానితవిలాసా మహి తలోకేశా ॥జయ॥ నిరుపమాధ్యక్షా - నీరజాతాక్షా - కరిరాజసంరక్ష కరుణాకటాక్షా ॥జయ॥ సరసవిస్తారా - సాగరవిహారా పరమపావననామ భక్తమందారా ॥జయ॥ పరమగంభీరా - పాపసంహారా - సరసరాకమచ ర్లస్వామియదువీరా ॥జయ॥

103 కీర్తన—అటతాలం

వందేహంగోపాలకిశోరం వాసుదేవం ॥వ॥ వంశీకృతసురబృందసరం తర - కందర్పాంచిత ఘనసుకుమారం ॥వం॥ మలాలయహృత్పంకజదివా కర - మమహిత వైభవ శోభనచరితం ॥వం॥ వంశధరార్చిత వైకుంఠా ధిప - కంసహరణసంకటపరిహారం ॥వం॥ ఘనమోహనవరకౌస్తుభభూషణ వనరుహతుబుధపరిశీలితమృదుపద ॥వం॥ చారునీరదాకారశరీరవికార దూర రాకమచర్లాధిప ॥వందేహం॥

104 కీర్తన—ఆదితాలం

నందానందముకుంద జయనందా ॥నం॥ యిందీవరపూర్ణేందుని భావన మందరధరగోవిందయాళో ॥నం॥ పరిశోభకర శ్రీవాసుదేవభూసు రజనసేవితసుందరరూపక ॥నం॥ దర్వీకరవరతల్పకదితిసుత దర్పహరణ శ్రీకర

కరఫలదాయక ॥వం॥ నిఖిలాగమనుతయఖిలజనావన సుఖదాయకషణ్ముఖ
శైలాగ్ర్యోన్నత ॥వం॥ పురుషోత్తమ సంపూర్ణవిభవ దుస్తరభయహరభా
స్కరసమతేజ ॥వం॥ విలసితధార్మికవిమలచరిత సత్కలితశాంత రాకమచ
ర్లాధీశ ॥వం॥

105 కీర్తన—ఆటతాళం.

శ్రీవాసుదేవహరే మాంపాహిశౌరే-శ్రీవాసుదేవహరే ॥ప॥ దేవదేవ
మహాత్మ సజ్జనపావనానిజసేవకావన - కేశవానందైకవైభవ గిరిజస
న్నుతనామమురహర ॥శ్రీ॥ పరహితవరశాంతా-వరలక్ష్మీకాంతయదూ
త్తమస్వాంతా - గురుగంభీరసురారిభంజన కువలయేశ్వరదయాకర-కరుణా
సాగర సర్వరక్షణకవిత సుందరపాదసరసిజ ॥శ్రీ॥ మందారనగధరా - లో
కోపకార మహాన్వయపరివారా - యిందుబింబసమానవదన పురందరార్చిత
నందనందన-మందహాసముకుందమాధవ వందితామర బృందసంతత ॥శ్రీ॥
సలలిత ఫలదాయకా-కోదండనాయకసరస పావనాయకా-నలిననాభ
సదాముదప్రదా నారదాది మునీంద్రసేవిత-కలితరాకమచర్ల మందిర లలి
త వెంకటదాసపోషణా ॥శ్రీ॥

106 కీర్తన—జంపెతాళం.

బాలముకుందంపాహిగోవిందం - పాలితసుశీలమునిజాల నానందం
ప్రభానుని తేజం భక్తసురభూజం-జ్ఞానవిజ్ఞానప్రజ్ఞానావిరాజం ॥బాలం॥
కరుణాకటాక్షం - కలుషజనశిక్షం - గురువినుత వరచరితసురచిరాధ్యక్షం॥
బా॥ సలలితవిలాసం సజ్జననివాసం - కలితరాకమచర్లనిలయలక్ష్మీశం ॥బా॥

107 కీర్తన—ఆదితాళం

చెలియా జీవునిలోనిదేవుడేఅక్కరో - వెలయామ్రుక్కుటూనవున్న
డవోచెల్లెలా॥ వున్నచోటచిన్నెలన్ని కన్నవేమొఅక్కరో - పన్నుగాగురు
మంత్రార్థభావమేవోచెల్లెలా ॥భావమాత్మ గన్నయట్టి పాడమెవ్వారెఅ
క్కరో - ఆవలీవలసంచరించెటి ॥అంతరాత్మచెల్లెలా॥ అంతరాత్మకావలై
న ఆతడెవ్వడెఅక్కరో-సంతతాబ్రహ్మానందసాక్షి భూతుడెచెల్లెలా॥సా
క్షియేమిటజూడనోపును చక్కదెల్పవెఅక్కరో - దక్షుడయిగురుదీక్షజెంది

నస్వానుభావమె చెల్లెలా ॥ స్వానుభావంబను మాటజాడయేదెఅక్కరో - మానకచేతనమూర్తి మర్మమేవో చెల్లెలా॥ మర్మకర్మములన్ని అంతటనివ్వ శంబగు అక్కరో-ధర్మమార్గముసంచరించెటి దారిజేరునె చెల్లెలా- యెన్న రానివందు వెన్నెల వున్న దేమెఅక్కరో -కన్న వారలకెల్ల శ్రీహరి కాంతుడె వో చెల్లెలా॥ వున్న భావముకన్న మిక్కిలివున్న దేమెఅక్కరో-నన్ను తారా కమచర్లస్వామిసత్యమె చెల్లెలా -

మంగళహారతి—చాపుతాలం

మంగళంనందతనయుతె - వాసుదేవమంగళాయానుమోదతె ॥వ॥ యింగితప్రసంగబవిబంగమాని వుంగవార్చితాంగ ఖగతురంగ సమరసం గరామరారిబంగ ॥మంగ॥ భూరికలుషచయనిమోచనా - దేవాదిదేవ - పుణ్యగణవిధునిభావనా - సూరి జనవిహారయదుకుమార మారకోటిసా కుమారనిర్వికార నిలనిరదాబవశరీర ॥మం॥ సురచిరాశ్రిత ప్రపోషణా - సద్విశేషుగురుతరాపశ్రేశ్యశస్సద్గుణా - శరజసంబవాదివినుతచరితజలధిశయన సకలదురితహరణద్విరదరాజపరిదసత్కృపాకలాప॥మం॥ పండితాంతరంగఖేల నా - పుణ్యశీలబక్తసముదయాను పాలనా - కుండలీశశయన రత్నకుండలా బరాణవికచ - పుండరీకనయన ప్రివపాండజనక పరమపురుష ॥మం॥ ప్ర కటనిపుణసుజనపాలనా - రాకమచర్లబవన వెంకటదాస జీవనా-సకలసు కవినికరవినుతచరణసరసిజ ప్రభావ - అకుటిలాత్మయోగివిమల శుకముఖాబ్జ వరది వేళ ॥మంగళం॥

గద్య.

ఇది శ్రీవత్సకౌస్తుబకటక కేయూర కిరీటకుండల గ్రైవేయక తారాహారా వళినందక కౌమోదక పాంచజన్యసుదర్శనాద్యాయుధదివ్యమంగళ విగ్రహుండును గరుడధ్వజుండును వైకుంటనిలయుండునునగు శ్రీవాసుదేవ పరబ్రహ్మ పాదారవింద సేవాధురీణుండును పరమభాగవతోత్తముండును నగు శ్రీమద్రాకమచర్ల నివాస వెంకటదాసార్యులవారి కీర్తనలు ప్రదమభాగము బగవదర్పితముగాను

లిఖితావ్.

శ్రీమత్సీతాలక్ష్మణ భరతశతృఘ్న హనుమత్స మేత
శ్రీరఘునందన పరబ్రహ్మణేనమః

# రామచర్ల

# వెంకట దాసార్యులవారి

## మానసపూజ ప్రారంభం।

శ్లో॥ నమామి నారాయణ పాదపంకజం
సదామి నారాయణ నామనిర్మలం
భజామి నారాయణ తత్వమవ్యయం
కరోమి నారాయణ పూజనంసదా

శ్లో॥ ఆలోక సర్వశాస్త్రాణి విచార్యచ పునఃపునః
యిదమేకంతునిష్పన్న ధ్యాయేనారాయణంసదా.

### ✓ మనోబోధ కీర్తన—అటతాలం.

చూపబోదమురావెచిత్తమా । హరిని వేడుకదర్శించి వత్తమా॥ప॥ చూడబోదమురావె చూడ్కులకింపుగ । జోడుబాయకలక్ష్మితోడ వెలుగునట్టి ॥చూ॥ యిరివందహరి పేరుదల్తుమా ।వానిచరణయుగంబులుగొల్తుమా కరమొప్పమదిలోన మురిపేముకంజిల్ల సరసిజనయనుని పరసుందరమునేడు ॥చూ॥ నిక్షేపమనినమ్మికుందమా । నమ్మిరక్షింపుమని వేడుచుందమా । అక్షయసదర్మలకుణుడైనట్టి । పక్షివాహననామ భజనజేసినేడు॥చూ॥ తలచివాని రకుండను । హరిదాసులమనిచాటుచుందమా । వలనొప్ప శ్రీహరివలనసెమ్మదిగోరి కలితరామచర్ల నిలయునిమదినేడు ॥చూ॥

క॥ శ్రీకాంతాహృదయేశ్వర - లోకజనస్తుత్య భక్తలోల సుశీలా
నేకాత్మనివహపోషా - రామచర్లాద్రిధామ రాఘవ రామ.

### కీర్తన—ఏకతాళం

రామా తారకనామ - రామ ॥ప॥ రామరాజితకామబుధావనతామరసాక్షసనామతరాత్పర ॥రా॥ జనకజమానస వనరుహ దినకర । సనకసనందన సన్నుతదశరధ ॥రా॥ మానితకౌశికమఖపరిపాలన । దానపహారణ

సమానరహితరఘు ॥రా॥ తాటకగర్వోత్పాటనభూసుర । కోటివినుతనవ
కోమలపదయుగ ॥రా॥ దశముఖకంఠ విదళితశరాసన ।రసికమనోహరరా
జత్తేజజయ ॥రా॥ వాలినిషూదన వారధిబంధన । పాలితమునిజన జాలసు
రార్చిత ॥రా॥ రత్నహార విరాజితభూషణ । కోవిదసన్నుత కువలయపో
షణ ॥రా॥ అమితయోగ గౌతమసతిగణ్య ।కమలనయన రాకమచర్లాధిప॥
రామ॥

కం॥ నానాజన్మఫలంబుల - బూనినకర్మములుబోవ పొందుగమిమ్మున్
ధ్యానించెదనామనమున - మానకదయజూడుమన్న మరువకు రామా

కీర్తన ధ్యానం—అటతాళం

ధ్యానాపాత్రినారాయణ-మాంపాహినిత్యధ్యానాపాత్రినారాయ
ణ ॥ప॥ దీనజనావనమానితసుదర్శన యోగసంధాననిధాన ॥ధ్యా॥ చ
తుశ్శ్రీవణాద్యతిశయసకలకాంతశిక్షిత పక్షివాహన ॥ధ్యా॥ అనులకమల
దళ విమలనయనభవ శమదభక్తహృత్కమలనివాస ॥ధ్యా॥ తారహారనీ
హారకుందమందారకీర్తి విస్తారమేశా ॥ధ్యా॥ లోకపాలసురలోకభేలఘన
శ్రీకరరాకమచర్లవిహార ॥ధ్యానా॥

కం॥ పచ్చలుదాపినపీటము - మెచ్చగమీకిడుదునేను మించినదయచే
మచ్చికతోననుబ్రోవగ - నిచ్చటవసియించికోర్కె లివ్వవెసామీ.

కీర్తన సింహాసనం—ఏకతాళం,

రార । గోపాలబాలరార ॥ప॥ రారమునివినుతకోరమొక్కెదను నీ
రజాక్ష నా నేరములెంచక ॥రా॥ ముజ్జగములుగల్గు బొజ్జ గదలగను గజ్జలప
దములు ఘల్లనిమోయగ ॥రా॥ శృంగార బగు చెలువుమీరగను బంగ
రుచేలము చెంగుజారగ ॥రా॥ ఉరమునముత్యపు సరులు మెరయగను స
రసిజలోచన చిరునవ్వునగుటు ॥రా॥ శంఖముచక్రము శార్ఙ్గపద్మమును పం
కజాక్షుని బాహులనమరగ ॥రా॥ వనమాలాంచితపక్షస్థలిసద్ కౌస్తుభమణితత
లకలమునగను ॥రా॥ కుండలదీపులుగండయుగళముల సెలసడి వెలుగ మూఖండ
తేజరిలుటు ॥రా॥ దీనమణీకాంతుల దివ్యకిరీటము శిరమున మెరయగ చిన్న
వన్నెలుటు ॥రా॥ అచ్చపుభక్తిని అనుసరించితిని పచ్చలపీటము బాగుగ

జెప్పెద ॥రా॥ ధరణిలో వెంకటదాసుబిలువగ సిరిగలరాకమచర్లస్వామి యిటు ॥రా॥

కం॥ సద్భక్తిగనుంగొన - హృదయంబున మీప్రభావ మేర్పడ ప్రజ్ఞా
భేద్యుడవని వర్ణించుచు — పాద్యంబర్పింతునన్ను పాయక రామా.

కీర్తన పాద్యం—ఆటతాళం

పాద్యంబిచ్చెదరామా — నను పాలించ వెగుణధామా ॥ప॥ పాద్యం బిచ్చెద భావ్యముచేతను సద్భక్తి నాసంగెటిదొరవని ॥పా॥ తారకనామము పొగడిన - నీదాసులతో కూడి- నారాయణ శ్రీనరహరియనుచును సాకెతుమిమ్ముల సన్నుతిసేయుచు ॥పా॥ సంసారాంబుధిగడచి- మీచాటు వజేరగదలచి — కంసహారణ ననుగావవె దేవోత్తంసుడవని మీదాస్యము గోరుచు ॥పా॥ బలువైరాగ్యముతోను - మరిసలలితమగు జలములను - చెంగుచు రాకమచర్లస్వామివని పలుమరు మీమృదుపదపద్మములకు ॥పా॥ క॥ ఎంచగనాదగుదుష్కృతి— సంచయములదోలుమనుచు సాష్టాంగముగా । వించినుతించిభజించుచు - కుంచిన వెడుకలనెసర్ఘ్యమిచ్చెదరామ,

కీర్తన అర్ఘ్యం—జంపెతాళం.

ఇదిగో అర్ఘ్యములిత్తువయ్యా — చాలముదమందిగైకొనరయ్యా ॥ ఇ ॥ప॥ యిదిగో అర్ఘ్యములుమీకెలమిసంతసమంద - మదిలోనమీమృదు పదపద్మములునమ్మి ॥యి॥ వరసిజనయనవాసుదేశా - భక్తవరదమాధవచిదిల్వాసా - నిరతిశయవలోకభరితదయాకర - పరమపావనవరద్విరదరక్షక దేవ ॥యి॥ వండితాహృదయానివాసా। మణికుండలాప్రకాశా । దండిగా నేనునీఅండజేరగగోరుచుండెదా । నీవునాయండబాయకుమని।యి। రాకమచర్లవిహారా । సురరాజపూజితమణిహారా । లోకపాలకబక్తలోకమందార క శ్రీకరాచరితసుధాకర రవినేత్ర ॥యిదిగో॥

క॥ గంగాయమున సరస్వతి — రంగుగ కావేరిభీమ రథితోయములన్
బంగారుకళశములనిడి — అంగుగ నర్పింతుజలము లాడవెరామ.

కీర్తన మజ్జనం—ఆటతాళం.

మజ్జనమొనరింపవె । రామయ్య నామనవిచిత్తగింపవె మ॥ మజ్జనమొనరించుమదిసంతసించాగ । ముజ్జగములకెల్ల మూలమైనతండ్రి ।మ। కాంచనకలశముల । నించినమంచిపంచామృతంబుచాల। మంచిశర్కరపాలు మధువుపెరుగునెయ్యి అచింతముగమేళవించి అర్పించెద ।మ॥ వరనాకేళిములూ పెంపయినట్టి గురుకాంతిరత్నములు । అయగపునుగు జవ్వాజికస్తూరియు పరిమెళమునుగలుగు పచ్చకప్పురముచే ।మ। తెలియనైన పన్నీటనూ । తీరుగమంచిశుద్ధోదకముచేతనూ యిలలోనగలుగుసకలనదితోయములు బంగారవు గిండియలనుండినొసగెద ॥మ॥ యింగువతోడుతనూ । నామదిలోకళంకముదీరాగనూ । పొంకాముతో మీకు వెంకటదాసుడుశంఖముతోనభిషేకముసేయగ ।మ। వుల్లాస ముప్పొంగనూ । చాల భక్తులెల్లసేవించగనూ । ముల్లోకములవారు మోదించగను రాకమచర్లవాసుడవయ్యచెలగి జానకిగూడి ॥మ॥

క॥ నీచరితమాత్మబాగడుచు — సూచనజేసితినికరుణ జూడవెమరిసీ
కాచమనంబర్పించెద — నాచిత్తమునందుమిమ్ము నమ్మియురా మా.

కీర్తన ఆచమనీయం—జంపెతాళం.

అచమనములిత్తునయ్యా । నన్నాదరించవె ముద్దులయ్యా ।ప। ఆచమనములిత్తు ఆనందముగకరుణ చేసిబ్రోవవె నేడు నాచిత్తమునమీకు ।ఆ। దాసభావముజెందినాను । నిన్నుదలతునెమ్మదిబక్తితోనూ । వాసిగానను కరుణచేసిబ్రోవుమటంచు । భాసురముగానుశ్రీకేశవాయనిమీకు ।ఆ। యేరీతినైనమీపాదపు । జేరగోరితిని మీదావుజూపూ । ఆరూఢి నాకోర్కెదీరనింపారగను । సారెసారెకును శ్రీనారాయణాయనుచు ।ఆ॥ నీదారితెలియనాతరమా । నన్నునెవరుజూచుటకుదాపరమా । నాదుభాగ్యమటంచు నమ్మియున్నాను బహుసాదరంబుగ జూడుమాధవాయని మీకు ।ఆ। భావించియున్నమీపదమూ । నీకుబంటనయ్యన్నామునిజమూ । కానవెకలిత రాకమచర్లవాస మీసేవజేసెదను శ్రీగోవిందయనిమీకు ।ఆచ।

క॥ రభసంబుతోడ దీనుల
కభయంబొనగూడజూడుమని వేడుచుమీ

కభిలాష మొదవనిచ్చెద
అభివస్త్రముజన్నిదంబు లందవె రామా.

కీర్తన అభివస్త్రం—ఆది తాళం

అభివస్త్రములిచ్చెనయ్య రామయ్య । మీరంగుగ ధరించరయ్య రామయ్య ।ప। ఇభరాజవందిత పాదా రామయ్య ॥ నాయభినుతార్థమివ్వ వయ్య రామయ్య ।అ। చాలగా బంగారు మెరుగు రామయ్య । పట్టుచేలముదరించరయ్య రామయ్య ।అ। మేలైనజల్తారు గలుగు రామయ్య । పచ్చశాలు మేనగప్పరయ్య రామయ్య ।అ। శ్రీకరరూపక సీతారామయ్య । వరరాకమచర్లనివాస రామయ్య ।అభి।

క॥ సుందరమగు మీ మేమన ♦ కందంబుగ గంధమలది అతిపరిమళమా
చందనముబూసి మోమున ♦ పొందుగ కస్తూరి బొట్టుబూచెద రామ.

కీర్తన గంధం—ఆట తాళం.

కర్పూరగంధముబూసెదా । శ్రీకాంత మిమ్ములనుతి జేసెదా ।ప। వొప్పుగ మీ మది మెప్పు రంజిల్లగ గొప్ప పరిమళము లుప్పతిల్లగ మేన ।క। సుమహితమై చాలసొంపుగా । చూడ హిమకర కాంతి వహింపగా । అమరాగపునుగు జవ్వాజి కస్తురిచేత మమఘనుతాపలు గుమ్మరింపగ మేన ।క। పొందుగ మీ సేవసలిపెదా । చూడ ముందాటముకురంబు నిలిపెదా। సుందరమగు మోమునందు కస్తురిబొట్టు పొందువరచి మోద మొంనుచు మీర నేక॥ వాసిగ మిమ్ము దలంచెరా। నాదువాంచ లెల్లను విన్నవించెదా । శ్రీశ రాకమచర్లవాసుడవని నుతి జేసి నే వెంకటదాసుడవని మ్రొక్కి ।కర్పూర।

క। అకలంకమణిమయోంచిత ♦ సకలాబర్ణంబులెల్ల సమకూర్చియునం
దక శంఖ చక్రదర మీ సకలాంగములంకరింతు చెలగుచు రామ.

కీర్తన ఆభరణాని—జుల్వ తాళం.

కరుణతో జూడరా బరణముల్దరించరావా ।ప। సరసిజాక్ష మీ పదముల మెరుగు బంగరు మువ్వలు పాదనరములందెలు బూజించి కన్నులకరువుదీరగగందురా ॥క॥ మొలను పసిడి బిల్లలత్రాడు కలుకు కాంచన చేలముపైన వెలయు కుందనవజ్రకాంతులొలుకు కవచ మొలమిదొడగి ।క। చాలరుచులుగలు

గురత్నమాలికలును మెడను వేసి చేలిమీదను పీతాంబరము మీదకాంతి మెర
యనిడుదు ।క। ఘనముగాను పచ్చలకాంతి తనరు కిరీటయుగములును దోడగి వ
నరు ముద్దుటుంగరములు చెలగి చక్కని వేళ్ళబూన్చి ।క। దండికుండలములు
వీనులందునుండగాధరించి భానుమండలాభ వగకికేటము మరశిరమునందునుని
చి ।క చెలగి మంగళాంగములు చెలగను కౌమోదికయును కలితశంఖచ
క్రనందక కార్ముకంబు లెలమిబూని ।క। సరసమైన రాకమచర్ల హరిపటనుచు
మిమ్ముదలచి వరద వెంకటదాసుడిపుడు సుమశిఖామశరణు శాయ ।క।

క। కరవీరజాజిచంపక ♦ వరచామంతులును మల్లె వకుళాబ్జములన్
సురపున్నతులసిదళముల ♦ కర మొప్పగ పూజసేతు గైకొను రామ

కీర్తన పుష్పపూజ—చాపు తాళం.

పూజసేతునయ్య రాఘవా । మహానుభావ ।పూ। పూజసేతునయ్య
భవ్య తేజమీపదాబ్జములకు రాజితంబులైన సత్పుష్ప రాజములను గూర్చిమి
మ్ము ।పూ। చెలువమైన బొడ్డుమల్లెలూ విరజాజులును - చాలపరిమళించు
ముల్లలూ । వెలయ కేశవాది చతుర్వింశతైన నామములను తలచి క్రిమ
ముతోడ తులసిదళములవయము వములందు ।పూ। మెచ్చులలరు చంపకంబు
లూ సాదాబ్జములు— మించుకాంతి పొగడపువ్వులూ — పచ్చచామంతివిరు
లు బాగుమీరకాంచనములు— అచ్చమైన బత్తి చేతమత్స్యకూర్మనామము
లను ।పూ। చెన్నుమిగులవకుళజాజులూ — వరపారుజాత మెన్నగలుగుచున్న
పొన్నలూ—పున్నతంబుగాను మీమనోత్సవంబుగా నొనర్చి సన్నుతంబులైన
నవిరుల సహస్రనామములాదలంచి ।పూ। కోరికలర వెలుగు కేతకలూ —
కరవీరములు నీరు గన్నేరు బిల్వాద ళములూ—సారసాక్ష రాకమచర్లస్వామినన్ను
గాపుమనుచు సారెసారెకరయ ఓంకారముచ్చరించి మిమ్ము ।పూజ।
క। ఘుమ్మనిపరిమళధూపము ♦ గ్రిమ్మగవాసింపమణులుగల సెమ్మెలు తే
జమ్ముగనిరు దెలిసిడిదీ ♦ పమ్ములు వెలిగింపజేతు గైకొను రామ

కీర్తన ధూపదీపం—ఏకతాళం.

ధూపమాఘ్రాపయామి — శ్రీరామనామ దీపందరిశయామి ।ప।
ధూపమాఘ్రాపయామి దీపందరిశయామి రూపించి నీమీదెంతనంత వ్యాపించ

చి దీపించగాను ।ధూ॥ ఎంచగాద శాంగముపసింపజేసి రెండుదిశలకాంచన సన్నిలదీపకాంతులుల్లసిల్లగాను ।ధూ॥ సారమైనశ్రీగంధ ఖచూరసారములునుగమ్మి మేరిపరిమళంబులింపులూరి తేజరిల్లగాను ।ధూ॥ వాసిగరాకమచర్లవాసచిద్విలాస దయచేసి బ్రోవవయ్య వెంకటదాసునిచిత్తాముచాత । ధూప ॥

క॥ పరమాన్నమతిరసంబులు ♦ మదిదధిఘృతసూపసౌఖ్య మగుమధ్యములు
స్వర్ణమైడిపళ్లెరంబున ♦ సరసాన్నము లారగింపు శాయవెరామ ॥

కీర్తన నైవేద్యం—చాపుతాళం.

శాయవయ్యభోజనంబు జానకితోడను । చాయదేరురుచులతోడ లగిబంగరుపళ్ళెరమున ॥శా॥ పంచభక్ష్యములునబూరెలాచితముగఅతిరసములుమెంచగలుగు పంచదారలుంచినట్టి పాయసములు ॥శా॥ పూరణంపుకుడుము లింపులూరితియ్యనిగరిజలిట్లు పూరుగాయలతోను మంచి కూరలాదింపుజేతు ॥శా॥ యింపుతోనుపచ్చడీలు హితముగాను చిత్రాన్నములు సొంపులలరఅప్పడములు చోద్యమైన వడియములును ॥శా॥ మేలిమైన మంచినెయ్యిమీగడపాలుశర్కరలతోనుచాలమిశిమి దేరుచుండుసౌఖ్యమైన ఆవుపెరుగు ॥శా॥ ఉత్తరాపోషనంబు వుచితముగనుమీకునొసగ చిత్తమెప్పగించిమీకుసేవజేయబూనినాను ॥శా॥ తెలవిబంగరుకలశములను వెలయజలములొసగెదాను ఆలరునందుకొనవెయింపుశెలదిరాకమచర్లవాస॥శా కదళిద్రాక్షదాళిమజంబూ బదరిపనసమామిడిపండ్లు మొదలుకొనిన ఫలములెల్ల మొనసివెంకటదాసుడియ్యగ ॥శా॥

క॥ మెప్పుగల జాజికాయలు ♦ గొప్పలవంగములు యాలకులుజాపత్రుల్
కప్పురపువిడియములుమీ ♦ కిప్పుడు మోదంపముప్పులిచ్చెద రామా

కీర్తన తాంబూల —ఆట తాళం

విడెములు బుచ్చెదరామయ్య [illegible] ॥ప॥ విడెములో సంగెద పుడమిజవరము । దడరినమడుపులయొసెనెడము కిదె ॥వి॥ అ గుగజాజికాయలును । మంచిజాపత్రి అరయముత్యాలసున్నమాను । బంగరుచాయల పండుటాకులను రంగుగకర్పూరపుపొకలచే ॥వి॥ సారంబులయు

న లవంగములు । తెల్లనికాచుచాలగ మెప్పుగలయాలకులు । కోరికలలరగ నారికేళరుచులాడగనింపార నొసంగుచు ॥ని॥ తడవులేని వైరాగ్యమొసగి। నామనసులోన యెడలేనిదక్షిణమీకొసగి ॥ బడిబడివచ్చినయెడబాయకుమని కడువేడుచురాకమచర్లాధిప ॥వి॥

క॥ బంగారుపళ్ళెరంబున ♦ రంగుగ మణిదీపికలును రాజిల్లంగా
మంగళహారతి నీకిదె ♦ సంగతిగానిలచి సేవ సలిపెదరామ.

మంగళహారతి—ఆటతాళం.

హారతులిచ్చెదచూడవె। రామయ్యమంగళహారతులిచ్చెదచూడవె ॥ప॥ హారతులిచ్చెదచూడు నీరదాభశరీరజగిబం । గారుపళ్ళెరంబునశృంగా రమానీరాజముల ॥హా॥ దండినామములు మ్రోయగా । పరివారమొప్పుచుండి మీకుసేవజేయగా । పండితులెల్లను జూచుచుండగ యాఖ్యడమైన మండితకర్పూర కాంతినుండి మీరుచుండ మంగళ ।హార। కోరికలెల్లనుదీరగా । బ్రహ్మాదిసురలుజేరిమిమ్ము దేరిచూడగా । శారదాభ్రపటీర వరమందారహీరతుషారమౌక్తిక నారనాథ సా సన్నిభసారకీర్తి విశారదాయని ॥హార॥ ఆంచితాగానము సేయుచు । తాంబూరచే వాయించిమీపాటలుబాడుచు । కాంచనాచేలముగొప్పకన్నులుమీసుందరాముగాంచిఆనందించి సంతోషించుచు మీచెంతనిలచి ॥హా॥ శ్రీరఘునస కాశకేశవ ॥రా. కామచర్లవాస చిద్విలాసమాధవావాసిగా నేత్రోత్సవంబుజేసుక నామానసంచు భాసురంబుగాను వెంకటదాసునిచే బూనిమంగళ ॥హారతు

క॥ నిగమోక్తమంత్రపుష్పము ♦ తగనొసగుచునాత్మలోప్రదక్షిణములుచా
లగజేసిభక్తియుక్తం ♦ బుగనునమస్కృతులుసేయబూనితి రామా

కీర్తన ప్రదక్షిణం—ఆటతాళం.

మ్రొక్కెదనయ్యా రాఘవనీకు దక్కెదవయ్యా ॥ప॥ మ్రొక్కెదనయ్యానాదిక్కు నీవనినమ్మిగక్కునమీపాదకమలయుగ్మములకు ॥మ్రొ। యిరవందగాను నామదిలోన వరభక్తితోను ॥ కరములుచరణాములురము భుజంబులు శిరమాదిగనుభూమినొంయ జాగిలినొంది ॥మ్రొ। యెడలేనిదయనూ రాఘవనన్ను యెడబాయకీకనూ ॥ తడవింతలేక ప్రదక్షిణములుచే

సి కడునూరువేలులక్షలుకోటులుగాను ॥మ్రొ॥ తెలివిచెనిలచి రాకమచర్ల
నిలయూనిదలచి ॥ సలలితానందబాష్పములచేతనుమేనుపులకించగనుచిత్త
చలనము తయులేక ॥మ్రొ॥

క॥ వరశ్వేతచ్ఛత్రంబును ♦ యిరవుగచామరమునృత్య మేర్పడగీతం
బరయగముకురమునిడి ♦ పరచయములుగావింతునీకు సీతారామా-

కీర్తన రాజోపచారం—ఆదితాళం

రాజోపచారములొనరించెదనూ । శ్రీరామచంద్ర ॥ రాజోపచార
ములొనరించెదనూ ॥ప॥ రాజోపచారనిరత రాజోపమానభవ్య తేజామిమ్ము
లమహారాజావనుచుగొలుతు । రాజిత్రమణిహారా ॥ వరవిభ్రాజితకోటిరా।
యోగిసమాజహృద్విహారా ॥ భువిజనపూజితపదయగ పుణ్యగణ్యాదినరా
జకులోద్భవవరమ్యాబరణా ।రా॥ దడువేడ్క మీాసు కొలువయ్యుండ । వా
మాంకమున పుడమికన్నెయగూరుచుండా ముందరహనుమంతుడు చేతులె
త్తియుమొక్కుచుండా ॥ ముదమొప్పచుండ కుడినాయెడ మానకయిన
కొడుకు శత్రుఘ్నుడూనవిడకా ॥ వెనకలక్ష్మణుడు మోదమొందుచునుండ
అడరవిభీషణుడు। జాంబవదాంగదవిసుతుడు। గొప్పగునెడవశిష్టగురుడామి
మ్మతినెడబాయక నాల్గడలవెలయనీకడనుబంగరపుగొడుగుబట్టుకొని ॥రా॥
సురలుపురుషులుపరిమేష్టింపా ॥ గొప్పబుధవరులు మీకథలున్నడింపా॥ వందీ
మాగధులు కరములెత్తుచునన్నునుంపా । వరకవిగాయక ప్రవరులుమీసేవ
వరులుపరికింపగాను తమపనులు సేయుచుండ మురసిమిమ్మునగందు । దేవర
చరితమెల్లవిందు । చెప్పిన తెరగులు గైకొందు॥ యిరువుగ మీముందరపుకు
రంబిడి కరమునవిజామరమునుబూనుక ।రా॥ సరసు లెల్లనుమెచమెప్పగాను
వెంకటదాసుచరణమీాస్మరణశాయగాను । సంగీతరాగసరళిచె మిమ్మునపొ
గడెదనూ । బహుమెప్పగాను వరవీణెతంతువులుమందర మధ్యతారకము
లు । నారయకళ్యాణీ నీలాంబరభైరవిసావేరి । మరిమోహనవాట పూరి
మాళవిజంఝూట । ధన్యాసరివరాళిసురట ।లరయుగసరిగమ పధనిస్సనిధప
మగరి స్వరముల మరియింపలరగ బాడుచు ॥రా। ప్రకటించినర్తన జేసెద
నూ ॥ ఝల్లుగలూనపదమూలగజ్జలు మ్రోయగాను ॥తాళమృదంగసకల వా
యిద్యమొప్పగాను ॥ బహుమెప్పగాను ॥అకలంకమైన సేవలన్నియుజేసెద

మీసేవకూడ రాకమచర్లవాసాన న్నేలరయ్యా ॥ సకలలోకపాల । బుధజన సన్నుతమునిజాల ॥దేవాద్యఖిలమానిలోల। ప్రకటితభరత ప్రకరక్రమమున ధృకిట ధృకిటతోం-తధి తెయ్యని ॥రా॥

## కీర్తన ఆనందం_ఆదితాళం.

ఎంతచక్కనిదేవుడమ్మా । శ్రీకాంతునిగనుగొనరమ్మా ॥ప॥ సంతత మునునర్వసమ్మతైనవాడు । మంతానమునచాల మమతదలిగినవాడు । వింతాగశ్రీదేవి కాంతుడైనవాడు । శాంతమానసమున జగములేలెటి వాడు ॥ఎం॥ రంజితమృదుపాదమంజీరములవాడు । కంజాతములరీతి కన్నులుగలవాడు । మంజులమృదుతరమధురాధరమువాడు । సంజీవముగిభక్త సంఘామేలెటివాడు ।ఎం। సిరిగుల్కుబంగారు చేలాముగలవాడు ॥ ఉరమందుముత్యాలసరులుగలిగినవాడు । కరయుగ్మశంఖుచక్రము గలిగినవాడు । సురలునుతించెటి సొగనువన్నెకాడు ॥ఎం॥ చిన్నివెన్నెలరీతి చిరునవ్వు గలవాడు । ఫున్నామచందురుబోలు మోమువాడు । ఎన్నికైనసీలవన్నె దేహమువాడు । కన్నులపండుగాచున్న శ్రీరమణువాడు ॥ఎం॥ గంటభాగములందు కుండలంబులవాడు । దండికిరీటముతలమీద గలవాడు । అండబాయక మామలందునుండెటివాడు । నిండు వెంకటదాసునేలినదయవాడు ।ఎం।

## కీర్తన ఆనందం___ఆటతాళం.

దొరలకెల్లానుదొరగదవమ్మా॥ మారామచంద్రులు । దొరల ॥ప॥ పరసిజభవభవసురనాయకదినమణిశశిధరనరవరులాదిగగల ॥దొర॥ యితరులుపాటిరారోయమ్మా । సకలాత్మలానునతతాముబ్రోచుచుండునమ్మా॥ శతక్రతువులును వ్రతములుధార్మిక హేతులైబుధసమ్మతముగజేసెటి ॥దొ॥ కోటిభానువ్రకాశుడమ్మా । సుషుమ్నబిందు త్రికూటమధ్యప్రదేశుడమ్మా-హాటకవర్ణ సహాయసుషిరహృత్కమార్గదీక్షితయోగాన్పద ॥దొ॥ పరమానందాకారరూపుడమ్మా । మహితవైకుంటపురమందు వెలయుచుండునమ్మా॥ హరిపదసరసిజవరమమందస్ఫురిత రసామృత పరవశమతులకు ॥దొ॥ దాసాభిమానరతుడోయమ్మా । నిగమాగమేతి హాసాపురాణవర్తనుడమ్మా । వానిగభక్తులధాసిచాలదయ।జేసెటిరాకమచర్లగిరీశుడు ॥దొర॥

క॥ వరహంసతూలికంబున ♦ కరమొప్పగ విరులపాన్పు గలశయ్యనుసుం
దరమైనసీతతోడుత ♦ యిరవందగ పవ్వళించు మికశ్రీరామా.

కీర్తన సుషుప్తి — ఆటతాళం.

నిదురించవె రాఘవా । మహానుభావ । నిదురించవె రాఘవా ॥ప॥ నిదురించుమహానందు మరువైనలోకాము లదరనివ్వకబ్రోచె యాలపాట దీరగ ॥ని॥ జెలకినవాగ్రాలనూ। చాలగగుండె జెదరినదీనులనూ । పేదరికము బాదపీనసుజనులనూ । మాకథలెల్లజదివేటిసరసులను వదలాకమీమ్మృదు పదపద్మముల సేవ మదిలోననమ్మి సమ్మతమొందువారల । సదయహృదయుడవగుచుగనుగొని కొదువలెల్లనుదీర్చిబహుసంపదలు సుఖములునొదవ నొసగినబడలికలు బాయంగనేడు ॥ని॥ తెలగిబంగరుమేడను రత్నములు మిక్కిలికాంతులొనగూడను । నిలువుటద్దములునాల్గుదిశలందును । మణులదీపములుచాలవెలుగగనూ । వెలలేనితూగుటుయ్యేలను పచ్చల కాంతితీలకింపగను హంసతూలికాతల్పమునందు । చలువమైనసుందరముగనగుచును తెలివిగలిగియుదవళవర్ణంబులను విలసితములగుమల్లె విరులఫానపునందునించుక ॥ని॥ జగతీచేడెలెంచగా । జల్తరుపూల చీరశృంగారించుకా। ముత్యాలరవికె సొగసుగధరియించుకా । మించినకాంతినెగడుసొమ్ములుబెట్టుకా । అగణితవైభవమగుచు ధగధగధగితకాంతులతోడ దనరుసీతనుగూడి । మిగులముచ్చటలాడుచును కడుమేలమరగమంచికుంకుమ అగరుమరి జవ్వాజి గంధమునందుకొని సంతోష మొందుచు ॥ని॥ సరస సల్లాపములు దేనరవారికిరవైనవేడుకలూ । మెప్పౌగజక్క విరులదండల బంతులూ । తురాయిలుపరిమేళ్ళద్రవ్యములు । మరిమరిమీలోన మనసు రంజిల్లాగ సరస రాకమచర్లహరివయ్యేమురయుచు । పరగపరిరంబణములాదిగ జరువుచును సుఖలీల దేలుచుసురతబ్రహ్మానందమొందవెదరణివెంకటదాసపాలనా॥ని॥

క॥ లాలీరఘునందన ♦ లాలీపూర్ణేందువదన లాలిమహాత్మా
లాలీనిరుపమసుందర ♦ లాలీవైకుంటధామ రాఘవరామా

లాలిపాట — ఆటతాళం

నాచిన్నకృష్ణమ్మ నవమన్మథాకార - లాలిలాలీ।శ్రీచక్రకదరపద్మలో

చనశ్శ్రీశా లాలిలాలి ॥ప॥ చిన్నారి పొన్నారిచిన్నిగన్న స్వామిలాలిలాలీ॥ వన్నెగుల్కుస్వామివయ్యారిరంగయ్యలాలిలాలీ ॥నా॥ నగుమోముగలస్వామి నారాయణాచ్యుత లాలిలాలి । నిగమవన్నుతపాద నీరాజలోచనలాలి లాలీ ॥నా॥ జగదేకవీరముజ్జగవరిపాలక లాలిలాలి ॥ అగణితవైభవ ఆనంద దాయక లాలిలాలీ ॥నా॥ కొంగుబంగారమాకొనరుమాణిక్యామలాలిలాలీ । రంగురంగులచిల్క రాజీవలోచన లాలిలాలీ ॥నా॥ పరమపావనలోక భరితతయాకర లాలిలాలీ ॥ నిత్యసరసరాకమచర్ల స్వామి వాసుదేవ లాలీ లాలి ॥నాచిన్ని ॥

క॥ జోజో శ్రీనారాయణ ♦ జోజో శ్రీవాసుదేవ జోజోకృష్ణా
జోజోనిరుపమసుందర ♦ జోజోవైకుంఠధామ జోజో – రామా.

జోలపాట—ఆటతాళం.

రామకృష్ణజోజో । రామచంద్రజోజో ॥ప॥ స్వామిమాధవగోవింద జానకీశజోజో ॥రా॥ సుందరాంగజోజో । సుప్రసాదజోజో । యిందుని భాస భవ్యమందహాసజోజో ॥రా॥ పరమపురుషజోజో భక్తవరదజోజో నరసింహాచ్యుతశ్రీమన్నారాయణజోజో ॥రా॥ దాసపాలజోజో । దర్మశీల జోజో । వాసవసన్నుతనామ వాసుదేవజోజో ॥రా॥ దురితదూరజోజో ॥ నిరతిశయనజోజో చిరతరాసంతోష రాకమచర్లనిలయజోజో ॥రామ॥

క॥ శ్రీకరమానసపూజయు ♦ పాకటముగ జేయునట్టి భవ్యాత్ములకున్
చేకురుసుమదీప్సితములు ♦ రాకమచర్లాదిస్వామి రక్షించుదయన్ ॥

—♦ గద్య ♦—

ఇది శ్రీవత్సకౌస్తుభకటక కేయూర కిరీటకుండల గ్రైవేయక తారహారా
వళీనందక కౌమోదక పాంచజన్యసుదర్శనాద్యాయుధ దివ్యమంగళ
విగ్రహుండును గరుడధ్వజుండును వైకుంఠ నిలయుండును నగు
శ్రీవాసుదేవ వరబ్రహ్మపాదారవింద సేవాధురీణుండును
పరమభాగవతోత్తముండును నగు శ్రీమద్రాకమచర్ల
నివాస వెంకట దాసార్యుల కీర్తనలు
మానసపూజ బగవదర్పితముగాను
లిఖిత్వా.

శ్రీరస్తు.

శ్రీరాధా రుక్మిణి సత్యభామ సమేత

శ్రీగోపాలకృష్ణ పరబ్రహ్మణేనమః

# రాకమచర్ల

# వెంకటదాసుగారి కీర్తనలు

## గురుస్తవ కీర్తన—ఆటతాళం

గురుదేవతానందమూర్తి - భక్తకోటిమానస చక్రవర్తి ॥ప॥ వర యోగిజీవనవరహితకారణ నిరతిశయనసర్వ దురితనివారణ ॥గు॥ హరిహర బ్రహ్మాదిరూపా - వరమోదార సుగుణప్రతాపా -సరసవేదాంతార్థషట్చక్రసంచార గురుతరనిరతిత్రికూటసంచారక ॥గు॥ బిందునాదాదివినోదా- బ్రహ్మానందసంతతసుప్రసాదా - యిందుహిరణ్మయ మందిరత్రైగుణ్య సందేహవర్జిత నరిసజనార్దన ॥గు॥ పండిత బృందవిహారా - త్రిమండలలక్ష్యవిచారా - కుండలిగర్భహృత్పుండరీకవాస - దండితేజోమయమండలవ్యాపక ॥గు॥ జీవాభిమానవిదూరా - భక్తచింతితఫలదగంభిరా - దేవదేవసర్వ దీనాదయాపర సేవకావన రాకమచర్ల శ్రీహరివీర ॥గురుదేవ॥

## కీర్తననామం—ఏకతాళం

గురువీరాయతెనమోనమో - శ్రీగురువీరాయతె నమో ॥ప॥ఆగమ తత్వవిచారత్రికూటవిహార సమస్తాధారకృపాకర ॥గురు॥ సంతోషచరిత నిరంతరవైభవ చింతత ఫలదా సేవక జీవన ॥గు॥ కారణసంచిత దూరభవాంబుధి తారకసద్గుణ ధామసుఖాస్పద ॥గు॥ పరమపావనలోక భరిత బ్రహ్మానందచరిత నిరంతరదురితనివారణ ॥గు॥ మంగళప్రదసుప్రసంగసమంచిత । శృంగారరూప నీలాంగపట్టణవాస ॥గురు॥

## మనోబోధ కీర్తన—ఆటతాళం

యీవేళన ప్రాణజీవనమగు వాసుదేవునిరమ్మానవె ॥ప॥ భావించి వానికి బంటనయ్యున్నాను గావుమనుచు దెల్పగదవే వోమనసా ॥యీ॥ నమ్మినమాటకు ననుబ్రోవమనివాని సమ్మతిగాజేయవే । పొమ్మువేగ

మోనికరమ్ముగ దయతోడ రమ్మానివల్కవే రాజీవనయనూని ॥యి॥ పాపి
ష్టియీమాయప్రారబ్ధమునజిక్కి వోపజాలననవె - తాపాముదీరగ తనపాద
ములకంట్లజూపకట షేలాననవో మనసా ॥యి॥ కొంచముగానన్నట్టి మంచిచి
త్తమును దెలంచమిచ్చితినాననవె। కాంచనాంబరుడు రాకమచర్ల నిలయూ
డుపంచావశాయదలంచనేమిసేతు ॥యి॥

## కీర్తన ఆవాహనం——ఆటతాళం.

రామప్పరారా మాయప్పరారా ॥ప॥ రామప్పనీముద్దుమోముకన్ను
లజూపు నామనోహరజగన్నాయకశ్రీపతే ॥రా॥ జాలిజెందితినింక తాళవ
శముగాదు నీలవర్ణనీజోలిచిత్తమునాట ॥రా॥ దిగులొందియున్న రేబగలుని
న్నుదలచి జగదేకవీర నీచిత్తముగరుగాదు ॥రా॥ నేడుమిమ్ములకండ్లజూడ
కున్ననోపవేడుకలతో నన్నుగూడవె నాతండ్రి ॥రా॥ అంగాజజనక సీతాంగన
సంయుత పొంగుచు నాయెదుట రంగునిలువార ॥రా॥ కాంచనచేలము
మించిదిపించాగ వేంజేయరా నిన్ను యెంచినుతించెద ॥రా॥ గోపాలనీరూ
పుజూపకనేనోప బాపురెనాచింత బాపరనాతండ్రి ॥రా॥ కమలాక్ష నన్నొ
క్క ఘడియైనవిడువకు సుమహితవైభవ సుభగచరితహారె ॥రా॥ వ
వ్వగనేడు మీగొప్పకన్నులదయ గుప్పరనాతండ్రి చెప్పయెవ్వరితోను
॥రా॥ పసిడిగిన్నెలోన మిసిరిమీగడపాలు కొసరిఅందిచ్చెద కోరిత్రావుదు
గాని ॥రా॥ గజ్జెలందెలుకాల్ల ఘల్లనమ్రోయగ ముజ్జగములబ్రోచె మో
హనరూపక ॥రా॥ సద్దయహృదయనాకొదువలెన్నగబోకు మదిలోనమీ
మృదపదపద్మములుదలతు ॥రా॥ యీపొద్దునీదయజూపకున్న మదికోపతర
ముగాదు నీపాదములసాక్షి ॥రా॥ వోచక్రధరపద్మలోచన నేనిన్నుజూచిమ
తించెద నాచిత్తమున నేడు ॥రా॥ భవనాశనాపూర్వ భవములు దొలుగగ
సవిశేషముగజోలిచెవిలోనదెల్పవె ॥రా॥ మక్కువతోనొక్క మనవిజేసెద
నేడు । చక్కానికృష్ణనన్నక్కరతో జూడు ॥రా॥ వరుసగానికనీదు చరణ
యుగ్మమునందు । మరిగియున్నదినామనసుదెలియరార ॥రా॥ సాధువన్న
ములోన భేదమేమిలేదు । నాదుభాగ్యమని నమ్మియున్ననింక ॥రా॥ మంద
హాసముమోమునందునందడిజెంద యించాకరారనీవందానుడనుచును ॥రా॥
కడువేడ్కతోనన్ను యెడబాయకురయింక । తడవుశాయకజల్క తమ

శాపములుదీర ॥రా॥ వుల్లాసముగ జగమెల్ల కొల్లలూగ చెల్లగమీకథలె ల్లభజించెద ॥రా॥ వింటిమీసత్కథ కంటిమీనగుమోము ॥ తొంటికర్మ ముచాయగంటిమినేడుశ్రీ ॥రా॥ కలితరాకమచర్లనిలయనీసాక్షిగా పలికితె దేహము పులకరింపుచునుండు ॥రా॥ ధరణి వెంకటదాసు నిరతము నీనామ స్మరణజేయుచునుండు కరుణజూడవెతండ్రి ॥రా॥

కీర్తన—ఆదితాళం.

వోరామానమ్మినవాడనె॥ శ్రీరామానమ్మినవాడనె ॥ప॥ రామరా మహిమధామసమానస నామనోహరనారాయణహరి॥వో॥అరమరలేదని పరిపరివిధముల శరణంటినిఆక్కరజూడవుగదె ॥వో॥ సుచరితసేవకనిచయా స్పదసద్వచన నిరంతరఖచరాధిపనుత॥వో॥సారవిహీనవికారదుష్టసంసారసా గరముభారమాయెగదె ॥వో॥ నీయెడనేమియుపాయముదోచదు కాయము నీదని కడునమ్మితిగదె ॥వో॥ చలమువలదుసత్ఫలమొసగవెనిను దలచెద ప లుమరు నలినదళేక్షణ ॥వో॥ శ్రీకరరాకమచర్లనిలయకరుణాకరనీకృపకాశిం చితిగదె ॥వో॥

కీర్తన—ఆదితాళం.

తరమానినుమదిదలచిపొగడగను దశరథరామధరణి ॥ప॥ శరణనువా రలకోరములొసగుచును । ధరియింపగనీసరియింకెవ్వరు ।నవరశేణ్యదేవా ధరణిజనాథసత్ప్రభావ । నీపదసరసిజయుగళము మరుగువజేరితి । మరువక దాసునికరుణజూడుమిక ॥త్ర॥ పగవారైనను ప్రణుతిశొ ... ంపగడయుజూ చెదవు। తెగవ్రతోడనినుబొగడినవారలదరిలిచరించెదవు వదలకనగమా దులుశేలగలునిన్ను ముజ్జగరక్షకుడనినన్నుతిజేతురుసుగుణశాంతహృదయా సేవకశుభకరసద్వినయామరిమేలగుననినామదితగునికోరితినగ... శశేఖ రసరోత్తమ ॥త॥ గురుదయాశాలివిగొప్పదాతవని కోరిభజించెదనూ।పరు లనువేడనుభావములోనినుప్రస్తుతిజేసెదనూ। వరహితవరసుందరముని మో హితచరణయుగళసురసేవితసంతతపరమపుణ్యశీలా। శ్రీకరభక్తహృదయఖే లా॥ శోభితగరుడగమనరాకమచర్లాధిప కరుణాకరవెంకటదాసావన ॥త॥

కీర్తన—ఆదితాళం.

సాగ సైననగుమోముజూపరా। చాలదిగులుజెందితిచింతబావరా ॥ప॥ పగలురాతురులనక మిము వేపలుకరించినగాని నీమది తెగువ లేశము లేదునీద య తెలిసెనిక నేమి సేయుదు॥సా॥ తలచగనాతోడవాదమా । నీదాసుడనా యవరాధమా । తెలిసి తెలియనివానివలెనావలనచులుకదనంబుజూడకుసల లితంబుగనీదు నామస్మరణజీవనమనుచునమ్మితి॥సా॥ వంచనశాయపనేమినైన రుంచినన్నేలునాస్వామి। మంచిదాతవటంచునిన్నుదలంచివేడు తెగించినీమ దిశోంచమైనసహించిబ్రోవదలంచవేడు విరించిసన్నుత॥సా॥ తప్పులెన్నగదొ డ్డతనమా-బహుదయగలదొరవనివినమా అప్పటప్పటికనుచు ఆశలదిప్పి చప్పుదనంబుశాంచుకు గొప్పకార్యము కాదునీదయ గుప్పి తేగొదు వేమి లేదిక ॥సా॥ శరణాని వేడుచున్నాను - రాకమచర్లావాసునిసాక్షిగానూ - తరచు దీనులబ్రోచినచరితములుమది మరిగిమీకథలరసిసన్నుతిజేసితిని కరివరద వెం కటదాసపోషక ॥సాగ॥

కీర్తన—ఏకతాళం.

బాలంముకుందంపరమానందం ॥ప॥ బాలంభక్తజనలోలంపండితహృత్తేలం మానీంద్రమతిపాలంగోపాలం ॥బా॥ శూరంఆశ్రితపరివారంవేదాంతశిఖసంచారం ప్రణతౌఘమందారంగోపాలం ॥బా॥ శౌర్యంసద్ధర్మికౌదార్యంస తతచాతుర్యంశరధిగంభీర్యంగోపాలం ॥బా॥ శ్రీశంరాకమచర్లవాసం కమ లాప్తసంకాశం సతతజగధీశంగోపాల ॥బాలం॥

కీర్తన—జంపెతాళ.

రామనారాయణ రామనారాయణ రామ శ్రీవైకుంటధామనారాయ ణ॥ప॥ వామనశ్రీధరవసుదేవనందన కామితార్థప్రదాస్వామినారాయణ॥రా॥ రక్షితాఖిలమహాద్భుతరూపాత్మ సుతరక్షించవయ్య ప్రత్యక్ష నారాయణ ॥రా॥ సుందరాకారగోవిందపరమానంద -నందనందనసచ్చిదానందనారాయణ ॥రా॥ యిందిరాహృదయారవిందసంచార ముచుకుందరక్షక మహానందనా రాయణ ॥రా॥ అంగుళా నాయంతరంగంబు లోపలను పొంగుచునుదలతు సుఫ్పాంగినారాయణ ॥రా॥ తరితీపుతెల్లమీ చరణయుగ్మము గోరమరిగితి నినాకేమి తెరగునారాయణ ॥రా॥ అంటరానీవునాజంటరానేనునీజంటరా

వినుత ముక్కంటినారాయణ ॥రా॥ లేదురానీదయయేదిరానామీఁదయా
దిలేదాయసమ్మోహదనారాయణ ॥రా॥ తల్లిదండ్రిని గురుడనెల్లలోకములం
దుచల్లగా బొగడనే జెల్లనారాయణ ॥రా॥ హనురాగముతోనుపూనిమీనా
మముల్ ధ్యానమొనరింతు సుజ్ఞాననారాయణ ॥రా॥ పాపాత్మకుడ కుటిల
వ్యాపారమతుడనుచు కోపగించకను దయజూపునారాయణ ॥రా॥ మంద
బుద్ధుడనామనమునునిల్పగలేను।యిందీవరాక్షనీయందునారాయణ। రాదుర్మ
తాత్ముడమహాతూర్యుడను నాపూర్వకర్మములబోదోలగదవెనారాయణ॥
రా॥ వరసుందరాకార చిరభక్తసంచార। కరుణసారగ లక్ష్మీకాంత నారా
యణ ॥రా॥ పాపపుంజములోనపోపజాలగదయ్య। బాపురెనా చింతబాపు
నారాయణ ॥రా॥ రాజీవనేత్రవిభ్రాజమానకిరీట రాజితైశ్వర్యమహా
రాజనారాయణ ॥రా॥ శృంగారవేషభవభంగసంగర।విజయ సంగీతలోల
శ్రీరంగనారాయణ ॥రా॥ మంగళాంగదమాని పుంగవార్చితపాద ఆంగజా
హితదనుర్భంగనారాయణ ॥రా॥ శ్రీకరాకార సురలోక సంచార వరపాక
శాసన వినుతభవ్యనారాయణ ॥రా॥నర్వేందువదనరిపు గర్వపరిహారజనని
ర్వాహకత్యంత విప్రునారాయణ ॥రా॥ వనజాక్షుసర్వేశ వాసుదేవముకుం
దసనకాది వినుతసద్గ్వినయ నారాయణ ॥రా॥ బ్రహ్మాదులైననిను ప్రస్తు
తించగలేరు దుర్మదునినాకేమిదోచునారాయణ ॥రా॥ రక్షింపురక్షింపు పే
క్షశాయకునాతో। కక్షజేసితెయేమి గలుగు నారాయణ ॥రా॥ పరిపూర్ణ
లోకసంభరితుడనీకునే। శరణుజేసెదనిరాధరుడ నారాయణ ॥రా॥ రాజవ
దనసురేశ రమ్యసుందరవేష। వోజగజ్జనకల్పభూజ నారాయణ ॥రా॥ మే
లుగామీకున్నలీలలెన్నుచు భక్తినోలలాడుదునుగోపాలనారాయణ ॥రా॥
యింపుతోవీణ వాయింపుచునుచాలనుతియింపగోరితిని ఇూపెంపు నారాయ
ణ ॥పోషితాఖిలభవ్యవేషమితభాషగతదోషనునిశేష మణిభూష నారా
యణ ॥రా॥ కన్నరానీకరుణ విన్నరానీకీర్తనన్నేలవయ్యమాయన్ననారా
యణ ॥రా॥ లేరుమీతోసమము రాముయెవ్వారైన నీరదాకార ననుజేరు
నారాయణ।రా॥అంభోజనాభదితి సంభూతపరిహార జంభారివినుతసంరంభ
నారాయణ ॥రా॥ హరిహరీయనినిన్ను కరమొప్పనేబిల్వబిరబిరనురావెకరి
వరద నారాయణ ॥రా॥ నిద్దంపుచెకిళ్ళు ముద్దుగనుమెరయ నావద్ధకినిరావె

యీపొద్దు నారాయణ ॥రా॥ గండమండలమందు కుండలంబులు గదులు చుండగూర్చుండు నాదండ నారాయణ ॥రా॥ నిగనిగమ మెరయుచును వగ గుల్కునీముద్దునగు మోముజూపుసొంపుగను నారాయణ ।రా। కనుగొందు నయ్య నాకనులపండువుగాను వనజాక్షనీవైభవంబు నారాయణ ॥రా॥ తోడురా నాజతనుగూడురా నేనునీవాడ రావరులగొని యూడ నారాయణ॥రా యెన్నివిధములనై నవన్నె నమ్మితినయ్య నన్ను తామంసుప్రసన్న నారాయణ ॥రా॥ పల్కుపల్కుకు ముద్దులొల్కగా నాతోడపల్కరించగదయ్య లక్ష్మీనా రాయణ ॥రా॥ నీయధీనమటంచు నెరనమ్మియున్నాను యేయుపాయము జెప్పవేమి నారాయణ ।రా॥ డాయరావేగకృపశాయరా । నిన్ను యెడబా యరా నిరతసదుపాయ నారాయణ॥ రా॥ అన్నరావరసుప్రసన్నరాననేలు మన్నరాముండుననుగన్న నారాయణ ॥రా॥ మదనంము శ్రీదేవిబోదలిసంతో షింపముద మొందిమాటాడగదవె నారాయణ ॥రా। నీసుందరాంగంబు దా సునికిదయతోడ వాసిజూపు ధరహాస నారాయణ ॥రా। కంటినీ నగుమోము కంటినీపాదముల్గ్రొంటికర్మము బాపగంటి నారాయణ ॥రా॥ దండిగానీకు నేదండమర్పించెదను అండబాయకవద్దనుండు నారాయణ ॥రా। శరణు శర ణిదెనీకు శరణాగతత్రాణ బిరుదులుగలదొడ్డదొరవు నారాయణ ।రా। పా హినాహ్యానినిన్ను పలుమారుబిలిచెదను దేహీ దేహీకృతాందేహి నారాయ ణ ।రా। ధర్మసాక్షిగనిన్ను దలచెదను నాపూర్వకర్మముల బోదోలగద్దవే నారాయణ ॥రా। కోరగానినరుడనక్కరజూడు నీకింతబరువాయెనా దయా వరుడ నారాయణ రాకేశవాచ్యుతమహోల్లాస రాకమచర్లవాసవెంకటదా సవరద నారాయణ ।రామ।

## కీర్తన—ఆటతాలం

ఆర్తరక్షకనిన్నునమ్మిక మీనామకీర్తన జేసెద నోరామ ।ప। నేర్తు నోనేరానో నిన్నునమ్మినాను కీర్తినీదెఅపకీర్తినీదెనమ్మి ।అ॥జగదేకవీరము జ్జగములమీకీర్తి బొగడుచునుండెద నోరామ అగణితవైబవ మగునీదు నగుమోముమిగులసేవుంచి రేబగలు సన్నుతింతు ॥అ॥ నమ్మితినావెంటర మ్మానిచెయ్యెత్తి మున్మారుబిలచెద నోరామసమ్మతితోను కరమ్ముగనన్నే లుమ్మినిశ్చయముగ సుందరరూపక ।అ। నిక్షేపముగజనులరక్షింతువన్ని

నీ సాక్షిచాటించదనో రామ । ఆశ్రయకరుణా కటాక్షవీక్షణ పక్షీంద్రవాహనపరమదయాకర ॥అ॥ నరసరామచర్ల స్వామివనుచు వెన్ను మురయుచుని సుగంధునోమ ॥ ధరణిలో వెంకటదాసుడపనినిన్ను మరిగితి నిజముగ మరిసంశయము లేదు ॥అ॥

## కీర్తన—ఆదితాళం.

గోపాలకనాపాపమునన్నక చూపవెనీకరుణా ।ప। శ్రీపరమేశ్వర సేవక జీవననీపదపద్మముప్రాపనినమ్మితి । శ్రీపరమేశహరిసదామునిసేవిత దురితారి । నిరంతర తాపసవినుతకలాపధార్మికా టోపయదుకులోద్దీపర మాధిప ।గో॥ అనుదినమునునిన్ననుసరింతు దాసునిననుబ్రోవగదె - తనయ నిననుబ్రోచితె సౌభాగ్యముతక్కువగాదుగదె వినవె నామొరవిస్తరింపక దినదినమునువంచనశాయకునా - ఘనుడనీవెకా - మ్రొక్కెద కరుణనేలుకోవె - మీపదవనజమ్ములు నామనమున దలచితివనజదళేక్షణ శ్రీవాసుదేవహరి ।గో। వరములొసగు శ్రీకరరూపకనీచరితమెపొగడెదనూ-వరుడగానుయాదరమునఁజూపవెవిరహేతుకుడానూ - నీచపునరుడననుచునన్నురమరశాయకు పరిపరివిధముల వరుడగానునను - మరుపననుచుబలుకూ సారెకుకరుణచాలజిలుకూ- నీకతధరణిలోపలను దాసులతోడుత నెరి రహస్యమును నేదినిపించెద॥గో॥ శ్రీపతిచిత్తవిలాసపరాత్పరవాసవనుతనామా భాసురనిగమాభ్యాసజనార్దన భవ్యసుగుణధామా - దానవవార్తివినాశవ ఘనసంకాశకలితరామచర్లాధిప - వాసవిసారథ్యా కాంచనవసనసురారాధ్యా ॥ నిరతమదాసుల హారనరాసన శౌర్యోల్లాస సకలలోకేశ దయావర ।గో।

## కీర్తన—అటతాళం.

నందానందనకృష్ణ నవనీతచోరా -మందారధరదివ్యమణిమయహారా ।ప। యిందువదనశరదిందీవరేక్షణ వందితవరసంక్రందననందన ।నంద। దివ్యసుందరవేశా దీనాఘపోశా — భవ్యకాంచచేలా పరమవిశేశా । అవ్యయతరబ్రహ్మవందాచ్యుత - వ్యవరుచితరరత్నాంచితభూష ।నం॥ కంకాణకేయూరమణిమయాభరణా । కింకిణిమంజీరఅంకితచరణా పంకజ

వనుతభావవిలక్షణ శంకరహృదయవశంకరసజ్జన ॥నంద॥ పరసుఖాంతనిరూఢా
భక్త్యాశరణ్యా । గరుడవాహనదివ్యాకృతిలీలప్రాపిణ్యా । మురహారి పాపవి
మోచనశ్రీధర । గిరివరనుతరాకమచర్లాధిప ॥నంద॥

## కీర్తన—ఆటతాళం.

ఓరఘునాయకా ॥ శ్రీరఘునాయకా ॥ప॥ రఘునాయకశ్రితరంజ
తసద్గుణ । అఘదూరవరశరణాగతరక్షణ ॥ర॥ కల్యాణగుణకౌసల్యకుమార
అహల్యారక్ష బ్రహ్మానందమానస ॥ర॥ సవిశేషకౌశికసవనరక్షనదేవ ॥ అవి
రళహృదయసదానంద తేజశ్రీ ॥ర॥ తాటకాంతక శౌర్యధరణీసువార్చితకోటి
భానుతేజ గురుజనపరిపోషా ॥ర॥ సుగ్రీవా[illegible]గ్రహాకరమానుగ్రహశ్రీ
భరతాగ్రజనరవర ॥ర॥ దశకంఠరానుజ [illegible]ప్రదాయక రసికమనోహ
ర రాజకులోత్తమ ॥ర॥ జలధిబంధనశత్రుదళితతాపన విలసితమణ్మఖలలిత
పరాక్రమ ॥ర॥ రావణపర్వతదేవ వజ్రాయుధ । పావనరూప సంభరితజ
హ్మాండశ్రీ ॥ర॥ నీకంటెదొరలుముల్లోకమందునలేరు లోకనాయకబుద్ధిలో
ననీవేసాక్షి ॥ర॥ నిన్నుమెప్పింపగ నేరనెంతటివాడ నిన్నురక్షించార నరు
డనీచుడాను ॥ర॥ జ్ఞానహీనుడాను గర్వపరుండాను మానాభిమానముమరి
నీదెయనుకున్న ॥ర॥ అమరాధినాథనన్నరసిరక్షింపగనమయమైయున్నాది
కమలదళేక్షణ ॥ర॥ కమ్మరమ్మయేలుకొమ్మ నీవాడనుసుమ్మినామనవిచేకొ
మ్మదీనుడాను ॥ర॥ ఘల్లుఘల్లుమానిగజ్జెలందెలుమ్రోయ । వుల్లాసమునవ
ద్దనుండారనాతండ్రి ॥ర॥ చూడుచూడుకృపజూడుకన్నవాడను । తోడనీడని
నమ్మినాడనికక్రమముగాను ॥ర॥ బ్రహ్మాదిసేవిత పావనచరిత చిద్బ్రహ్మస్వరూ
పక సండితనుతనామ ॥ర॥ గురుతరవైభవ కువలయపాలనా ॥ అరవిందనా
భశ్రీఆయోధ్యసంచార ॥ర॥ ముద్దుముద్దులుగుల్క వద్దనిల్వర వక్కనుద్దిజె
ప్పెదనీతో నుందారరూపశ్రీ ॥ర॥ హాటకాంబర శరణాగతరక్షన । మాటి
మాటికినిన్నుమరిగిమనసుజేర అయువ్వెల్లవ్యర్థమాయెనునన్నెమిశాయదల
చినావుజలజాతలోచన ॥ర॥ సేయరానితప్పుజెసితి క్షమసేయు। కాయుతీగె
కువేరుగాదానుపించుమి ॥ర॥ చిల్లరనరులానుచేరానువేడగ । వుల్లాసములో
నిన్నుభూహింపుచుండెద ॥ర॥ తొలగరాయునిగేరుసాగ్గనెనగుమోముది

గుణధీరగంభీరదీనదయాకర ॥ర॥ తడవుచేయకదయ దాచకజతగూడు । క
డువేడ్కతోనన్ను కౌగలించుకుండు ।ర। కరుణించగలిగితేకపటమంతయు
లేక । బిరబిరరారనాదోరవ్వెసనుకుండు ।ర॥ బవబంధములచేతపరితాప
మాయను । అపనీకనీబుద్ధివినశత్వమెుండెను ।ర। అవనీశమదిలోన అను
మానమేటికి ॥ నవిశేశముగబోలి చెవిలోనదెల్పర ।ర। అగడాయె సంచీత
మనుబవించగనాయె జగదేకపిరసించి త్రిమెట్టిన్నాదో ।ర॥ దండిమామిడి
పండుపిండివేడుకతోడఖండ చక్కెరతోను గల్పిఆర్పించెద ॥ర। బంగారుకొం
డావువాణినాథుడావు । శృంగారవదననినుజూచి సంతోషింతు ।ర। పలు
పంచదారమేలయినమీగడ । చాలదెప్పింతు చవిగొనునాస్వామి ॥ర। ఆ
టపాటలచేత అలసిపున్నావేమో । పాటించినేడునీపాదములొత్తెద ।ర। కం
టినిన్నునాకనులపండువుగాను బంటుఖంటునునాదుజంట బాయకుతండ్రి ।ర।
యిదెమంచిసమయము హితవుమీమదిలోన । ముదమొందగానొక్క ము
చ్చటదెల్పవే ।ర। కాచిబ్రోచితీవికరునజూచితీమీచిత్తమిక యేమిదోచదు
నీదయ ॥ర। మన్నించునాస్వామి మనసందుదయదల్చి । పొన్నపుష్పముల
చేపూజింతునేకొద్ది ।ర। భవాంబునయ్యున్నా సిరతామునను బ్రోవ ॥ నావ
రింపకున్న నవకీర్తనజేసు ।ర। యెప్పాటికైనను తప్పకదయయుంచు ।
వప్పులకుప్పమాయప్పచక్కనితండ్రి ।ర। అభిమానమ్మేది ఆశ్రయించుట
నాది । యిబరాజవరిపాల యిందిరమణిలోల ।ర। మందిజేయునట్టి నింద
కోరువలేను । యెందాకబోవుదు యిందీవరేక్షణ ॥ర॥ కంటకహారనీదుకరున
జూపకున్న బంటుజేసినపని వతికిదప్పదుగద ।ర॥ నీకన్ననాయందునెవరు
న్నవారెరి ॥ శ్రీకరచరిత నాచిత్తమెునీదయ ॥ర॥ శరణుశరణునన్నుమరువా
కుమీబక్త । వరదశ్రీహరినేగవైకుంటనాయక ॥ర। దండముదండాముతా
పసమందార । పుండరీకాక్షబ్రహ్మాండనాయకహరే ।ర। శ్రీరస్తు విజయస్తు
స్థిరకీర్తిరస్తు నానేరము లేన్నాకునీరాజలోచన ।ర। జయమస్తు శ్రీజయమస్తుజ
నకిప్రాచలోశ । సంయుగుననుంతయు నారాయణాచ్యుత ॥ర॥ ధరణివెంకట
దాసవరదమహాప్రభో — సరసరాకమచర్లస్వామి సీతారామ ॥ర। దేహిదే
హిసర్వదీనదయాపర — పాహిమోములవాస వరమదయాకర ॥ర॥

కీర్తన—ఆటతాళం.

నందనందనూని పాదములు - బ్రహ్మానంద మిల పొందీన పాదములు ।ప॥ అందాముగా మోద మందియీ వేళలో యిందిర సేవించు పాదాములుమా ॥నం॥ సరసులెన్నినన్న వేపాదములు । సర్వసమ్మతమైయున్న పాదామూలు । పురిటింటిలో పాలపానగ దేవకి దేవి కర మొప్ప గమతియించు పాదామూలుమా ।నం। సదయహృదయమైన పాదాములు - లోకసమ్మతమైయున్న పాదాములు । ముదమొప్పయశోద పొదిగిటిలో పాలకదసిలీలలు జూపు పాదాములుమా ।నం। ముల్లోకముల బ్రోచు మీ పాదములు ॥ భక్తులెల్లనన్నుతించు పాదములు ॥ వుల్లాసమున వ్రేపల్లెనందునియింట ఘల్లుఘల్లున నాడు పాదాములుమా ।నం। యెడలేకసిరులిచ్చు పాదాములు । సజ్జనులు సన్నుతించు పాదాములు । బడలి వేడుకగొల్ల బాలూలతో గూడి తొడలపైజాచిన పాదములుమా ॥నం। పండితావనమై పాదాములు । లోకపాలితమైయున్న పాదాములు గాండీవరథమెక్కి కౌరవకోటుల చెండాడి విహారించు పాదములుమా ।నం। పరమపావనమైన పాదములు । దాసపాలితమైయున్న పాదములు । కరమొప్ప వైకుంటపురమందు శేషుని వరియంకమున జూచు పాదాములుమా ॥నం। చూడసుందరమైన పాదాములు । పరమశోభితమైయున్న పాదాములు । వేడుక వ్రేపల్లె వెలదూలతో గూడి క్రీడసల్పినని వే పాదాములుమా ।నం। చారుకోమలమైన పాదాములు నవసాగరయుతమైన పాదాములు నారదసనకసనందనాదులెల్ల కోరిభజించిన పాదాములు మూ।నం। దాసజీవనమైన పాదాములు । చిద్విలాసమైయున్నావి పాదాములు । వాసిగ మునుకంవదాసి వంకలు చక్కజేసి వర్తి నని వె పాదములుమా ॥నం॥ అకలంకములైపాదాములు పారమానందకరమైన పాదాములు । ప్రకటించి కాలియ్యాఫణులయందు ననిల్పి తకధిమ్మికిటలాడు పాదములుమా ।నం। పాటింపగరాని పాదములు పరమనాధులు సేవించు పాదములు। మేటియక్రూరుడు నాటిగగొని పోవనీటిలో జూపిన పాదములుమా ॥నం॥ కలితమంజూమృదు పాదాములు । శుభజలజాయుతములైన పాదములు । హాలహలిశాంతకలలిత చతయవజలజ రేఖలనొప్పు పాదములుమా ॥నం॥ స్థిరముగ నన్నేలు పాదాములు । రాకమచర్లనివాసుని పాదాములు థలణిలో వెంకటదాసునుమదిలోన నిరతాము సేవించు పాదములుమా ।నంద।

### కీర్తన—ఆటతాళం.

పలుకరా-దయజల్కరా-నాయయ్యనాతో ॥పల్క॥ అల్కశాయ
క మొలకనవ్వులుదొలుకుచుండెటి సొగసుమొగమున తలుకుతళుకునికలలు
గురియగ చిలుకపలుకులచిన్నకృష్ణ ॥పల్క। విన్నరా దాతవన్నరా॥ నీకథలు
చాలగ విన్న। చిన్ని వెన్నలకన్నమిక్కిలివన్నెలనుచును వున్నకళలనుగన్న
లేవగుమోమునందున వున్నతంబై వొప్పుచుండగ ।పల్క। నేరరా నన్ను
జేరరా । సారెసారెకుచిత్తమున వేసారకను దయలూరనాజిత జేరికూరిమి
మీరహాయనిచారుసుందరసారసేక్షణ ।పల్క। శరణురానిన్ను మరువ
రా మీపాదములకుశరణురా । పరమసుందర భవ్యశోభన్కర మహాత్మక
వరదయాకర సంసరాకమచర్లమందిర సదయవెంకటదాసపోష ॥పల్క॥

### కీర్తన—ఆటతాళం

నాముద్దులరంగనవమోహనాంగ ।ప। కామితమందార । కమనీయ
సుకుమార । రామనామబలరామసహోదర ॥నా। నీమోము నీప్రేమనా
మానసంబున । యేమొవింతదోచె వివరింపునాతోడ ॥నా। ఎన్నాడునిను
మానియున్నావనాస్వామి । అన్నన్నసనుబ్రోవవన్నమహాప్రభో॥నా।గొప్ప
దాతవని కోరికలూర మాయప్పవునీవని నాశ్రయించుకున్న॥నా।పరమేశ
కేశవభక్తజనావన । కరుణసాగర లక్ష్మీకాంతదయానిధి ।నా। వైకుంఠ
మందిరవరలోకసుందర । లోకాధినాథనాలోన గలిగినస్వామి ॥నా। వసు
దేవవరబాలవర్ణితవరశీల ॥ అసురవారణశరణాగతరక్షణ ॥నా। బ్రహ్మాండ
నాయకభక్తమనోల్లాస బ్రహ్మస్వరూప శ్రీపరమాత్మసర్వజ్ఞ ।నా॥ గురు
జనపరిపాల వరహితవరశీల॥ కరుణాలవాలశ్రీకాంతచిత్తలోల ॥నా। పంచేం
ద్రియాతీత పావననిర్ణీత । పంచబాణజనకశ్యామభామ రూప ॥నా॥ నీచు
డానుయేమి దోచాదువర్ణింప । నీచిత్తమికయెట్లుజూచిననీకృప॥నా॥ తోచి
తోచనివాడదూరభారము దేర॥ దాచకనీకృపదాతవనుచునిన్న ।నా। గట్టిగనం
దూనివట్టినినీవుచేపట్టకుంటె నేనువాట్టుజేసెదస్వామి।నా॥రట్టడితనమాయెరా
ణించెయీమాయ॥ పట్టువదలలేకభారమాయెనుగదె।నా। మొన్నటినుండినీ
మెచ్చుటదెల్పవు। యెన్నడైనమిక్కిలన్నావనీతోడ॥నా॥ నీయానతినుమాన

లేనురా నాయందు పాయక సత్కృప జేయవె నాతండ్రి॥నా మాటా డకున్న నా
మనసు తాళలేను। కోటికయివని న్నె కోరియున్నను స్వామి ।నా। నన్ను గూడి
యుండవన్న మెన్నటికైన।మన్ననమరువకు మా కేమిదప్పకు ॥నా॥కపటా
ముశాయాకు గర్వించనేరాను। అపరాధిఅపరాధినని వేడుచున్నాను। నా।విపరీ
తుడనినన్ను విడనాడజూడకు॥నిపుణమింతయు లేదు నీచునినన్నేలు ॥నా। నీవా
డనయ్యుండి నీచులవేడితె। ఆవలనీకింతఅపకీర్తిదప్పదు॥నా॥ అభిమానమెనీది
ఆశ్రియించుటనాది।యిభరాజపరిపాలయిందిరమణిలోలనా। చిత్తామెనీదా
మె సెవనిశ్చయమామె। తత్తారమునుదలతుసద్వినయ॥నా। మరివక్క సారిశ్రీ
వరసుందరముజూపు॥ మురసెద తాతండ్రి మోహానరూపక ।నా॥అంగాజజనక
నీసంగాతిగనుగొని॥ చెంగటనిలచి ప్రసంగము జేసెద॥నా॥ మనసురంజిల్లనీతన
యుడనయ్యుండి॥వనజాక్షనీపాదవర్ణ జేసెద ॥నావన్నెపన్నెలచిల్క వయ్యార
ముబగుల్క।నన్ను జేరియుండు నారాయణాచ్యుత।నా। ఎప్పుడైననాదూతప్ప
లెన్నకదయ।గుప్పారనాతండ్రికూర్మి రంజిల్లగ।నా॥ దయవున్నదో లేదోదా
సూడనయ్యున్న॥జయమస్తుయనినతీశాయబూనినామ ॥నా॥ ఖండచక్కెర
పాలుగలనీయున్నదిబొజ్జ। నిండ్రబ్రావరనీకుదండాముబెట్టెద ॥నా॥ ఆక్కార
జూచిననాదరించంతండ్రి॥వక్కమాటాడరవసుదేవనందన ॥నా॥ మరుగు
మాయలేదు మనసుమెచ్చుటలేదు॥ కరిరాజవరద నన్నరమరశాయకు ॥నా॥
చట్టబట్టకనాదు చిత్తామురంజిల్ల ॥ పట్టువదలకనిక భారమామెగదే ॥నా
రకముశాయక నన్నురక్షించగలిగితె ॥ ప్రకటించి చెవినాటపలుకరవకమాట
నా॥నీకన్న నామీద నెనరున్న వారేర సాకీననీవేనిరాకరించిన్నవే ॥నా॥ కంటి
నినీచక్కదనము కన్నులనిండ-బంటుబంటకనాదు జంటబాయకుతండ్రి॥నా॥
మంగళాంగ దశవభంగఖగేంద్రతు ॥ రంగసదానుప్రసంగమహాప్రభా ।
మనసుఆనందించతనువు చెంగలించె ॥ వనజాక్షమీకీర్తి వర్ణవశాయగ ।
నా। శరణుశరణుభక్తవరద గయాపర।సరసరాకమచర్లస్వామి యోగానంద
॥నా॥ తలచాగవెంకటదానూనియుందున ॥ తోలగానిసత్కృపనిలిపి యుం
డవె స్వామి ॥నా।

— కీర్తన వకతాళం —

వండ మొండవెమనసా - అనుమానమెందుకె మనసా ॥ప। ధి

యగు వసుదేవకుమారుని చిత్తమున ధ్యానముసేయుచు ॥ఆ॥ మురిపెము జెందవె మనసా మోహము దిగనాడవె మనసా ॥ సరసిజనయనుని వరసుందరమును ॥ కరమొప్పగ సికకున్నలగనుగొని ॥ఆ॥ సరిలేరు వానికి మనసా శరణానివాతి శేరుమనసా ॥ వృసుసంచారపు హృదయాంతరమున పరమార్థంబగు పదపద్మముగని ॥ఆ॥ సేవించు మేలొందిమనసా ॥ చెన్నొందిభజియించుమనసా యేవేళనైన జీవనమగు శ్రీదేవుని నమ్మిక భావములోపల ॥ఆ॥ శ్రీకరమై నవిమనసా ॥ చెలువందినుతియించు మనసా ॥ చేకొని రాకమచర్ల నివాసుడు ప్రకటముగ పరిపాలనశాయగ ॥ఆనంద॥

## కీర్తన—ఏకతాళం

నారాయణాచ్యుత కృష్ణాకృష్ణా - వేదపారాయణా రామ కృష్ణాకృష్ణ ప॥ చారుసుందర వేష కృష్ణాకృష్ణ-భవదాసజనపోషక కృష్ణాకృష్ణ ॥నా॥ మకరకుండలభూష కృష్ణాకృష్ణ-భక్తనిశరాస తోష బాల కృష్ణాకృష్ణ ॥నా॥ అకలంక మానసా కృష్ణాకృష్ణ ॥ లోక ప్రకటిత శాంత శ్రీకృష్ణాకృష్ణ ॥నా॥ కేశవా వాసుదేవ కృష్ణాకృష్ణ — సుప్రకాశ జనార్దన కృష్ణాకృష్ణ ॥నా॥ భాసురశోభిత కృష్ణాకృష్ణ నిజదాసవశీకర కృష్ణాకృష్ణ ॥నా॥ రాకమచర్ల నివాస కృష్ణాకృష్ణ పరిరక్షితా వెంకటదాస కృష్ణాకృష్ణ ॥నారా॥

## కీర్తన—ఆటతాళం

తలతునయ్యా నిను దాశరథేయాని ॥ తలచెటినా చిత్తచలన మెల్లాను మాని ॥ కోల చెధమీ పాదజలజాతంబులు పలుమరువలగొని తలచి మొక్కుచును - యిలపాలక రఘుకులదీపక సత్కలిత సుగుణాకలిమి పంటయని ॥ ప ఉకరించికలు పరించి వెళవుగాంచి చెలువుమీరగను ॥త॥ తలతునయ్యా నా ప్రియము జావురమ్మని-సుశుభముగా నిన్ను చూడనెమ్మనదిబూని - నిలచెదమీ కడ సేవపు మీరగ - వటనొప్పగనిను వలుమరు బొగడుచు - లలిత శాంత జయ లక్ష్మీశకర మునికుల జీవన సాకోరికలిమ్మని - తాలికిమించి లలి వహించి - నిలువరించి జలజనాభయ నీ ॥త॥ శంకునయ్యా నాకము పండువుగాను — పొంగకలసి బ్రహ్మానంద మొందుచూను అందమంది మేసందిన రేయును చూడు చిత్తమింపొందిపరవశయి జెంది మహామునివందిత వరముకుందహారెనా

యందునిలుపుమనుచుందు ముందుపొందుగవిందు చెలునందమీకథ ॥త॥ శరణుశరణు నిజసేవకపోషణ - నిరుపమసుందరవరమవిశేషణ - పరవైభవభాసురనిత్యోత్సవ సరసిజభవనుతచరణ సరోరుహాకరిరక్షణ రాకమచర్లాధిప - గరుడగమన వెంకటదాసావన - దురితదూరా - పరవిహారా-పరమశూరా -గురుచరితుడవని ॥తు॥

కీర్తన ఆటతాళం

శ్రీవాసుదేవునిరమ్మనె - చెలియూరోనన్నేలుకొమ్మనే ॥ప॥ భావించినేవాక్కుపనివిన్నవించెదనావేతహరితోడుతదెల్పవే-శ్రీమన్నారాయణునినన్నుగల్పవే ॥శ్రీ॥ వేడెదహరిపొందుశాయవే-నాజాడవానితోమనవిశాయ వే-కూష్మస్సరుబుద్దిగోరకున్నదిక నేడునాథయమెల్లబాపవె - స్వశజాక్షునికనులజూపవె ॥శ్రీ॥ కలనైన యేమారకున్ననె - ఘనముగ మరులొంది యున్ననె - తలచిదలచివాని పలుకరించితె మేను పులకించిపరవశమాయెనె - కలికినావశముగాదాయెనె ॥శ్రీ॥ మానినిబహుదయజూడవె - అనుమానమునీలోనమానవె - మానాభిమానముమరివానిదనుకున్న - నానోముపలమేమొతెలియదు - వానిగానక నాబుద్ధినిల్వదు ॥శ్రీ॥ తరమనంతోషమునొందవె-భామశ్రీహరియందు జెందవె - ధరణివెంకటదాసునరలోకబ్రోచేటి సరసరాకమచర్లస్వామిని-సన్నుతించవెముద్దుభామిని ॥శ్రీ॥

—కీర్తన—ఏకతాళం—

రామరార నాస్వామిరార - నామనోనాయకలక్ష్మీనాథరార ॥ప॥ కృష్ణరార-శ్రీకృష్ణరార-తృష్ణదీరగానుకరుణాతోడరార॥రా॥ అన్నరార -సుప్రసన్నరార-కన్నెడశాయకునిన్నుగందురార ॥రా॥ అప్పరార - యెవరితో జెప్పరార-గొప్పకన్నులానుశయగుప్పరార॥రా॥ వెంతురార-చూచితెమురతురార-చిరునవ్వుతోడుతనన్నుజేరరార ॥రా॥ గురుడరార నావడయరార ॥ సరసరాకమచర్ల నిలయస్వామిరార ॥రా॥

— కీర్తన - ఆటతాళం —

మేలుదొరకినట్టుబాలగోపాలనిన్నేలాగుగనుగొందునూ ॥ప॥ పాలుమాలినహేయగుణముల పాలుజెందితినమిసేయుదు - యేలనామనవాల్కి

కించవృక్షిలవర్ణ విశాలలోచన ॥మే॥ దేహాభిమానాము దిప్పాచుండగబాల దీనత్వమును జెందితి - అహంభావమునొందిఆశకామాంధున అణచగలేనైతి - కూహకపుమద మెక్కిపరులనుకొంచి కూటికి కాంక్ష సేయుచు దేహపోషణకెపుడుదిరుగుచు క్షీవమతినై యుంటినయయో ॥మే॥ అకటలోకవాసానాదులలోనయ్యా సంకటంబునుదెలియకా-వకరన్నగాని సంతోషమువదలక వైరిమెత్తుచనునుంటిని - నికటమాయెను దినదినంబుకు వ్యర్థమనుచును దోచెనాయువు సకలజనులుబోధిచెదొరవని సరగుననునీమరుగుజేరితి ॥మే॥ కడువేడ్కలోడ రాకమచర్లనిలయమీకధలునమ్మనైతి - విడువాని మోహాగ్నికడ తేరలేక నెక్కుడుతాపమునుజెందితి - తడవుశాయకనేడునాలోను దువరా వకరెందుమాటలు విడచెదవు కరుణింతువో నావిన్నపము యేరీతి జూతువో ॥మే॥

— కీర్తన — ఝంపెతాళం —

బహుదినములాయె నినుప్రస్తుతింపుచున్న పాలించినన్నేలవే - రాకే - ఆహాహా యెంతనిసేదునన్న దాసునియందు సాహసంజూపదాయా మాయా పా మహిలోననాకన్న మనజాధములులేదు మహింతధర్మముద ప్పకూ పరాకు - మొక్కివేసారితిని మోహనాకారనీమోహనజూపవే మీస్వామి ॥బ॥ పెక్కుమాయలవన్ను నిక్కజేయుటునీకె దక్కితినిబోధిపలే వా-దేవా యెక్కువేమిడలంచ హితవునీదనుకున్న నిక్కముగదయజూపవే ॥బ॥ కక్కసంబొమంసు కరుగదేమికనీదు చక్కదనమునకుమురిసెమా రామా! శరణుశరణని యెతమొరజేసినాగాని తిరిగైనజూడగదరా ధరా॥ బ॥ కరుణాశాలివియెంత ఘనమనుచుపొగడుదును సిరహేతుకుడనుసుమీన్న రమీ్మ-నెరవాణ పారసి చరితమెన్నంచిగని ధరణిలోపొగడుచుండూ ॥ ముందూ - సరసరా మచన్నస్వామినిపండని బిరుదునమ్మినవాడరా ॥ధీరా॥ బహు॥

— కీర్తన — అటతాళం —

నారామయ్యా-మ్రొక్కెద వేగ రారారామయ్యా ॥ప॥ సాకెనా దైత్యునిన్మ్మనన్నుతిశాయగ బూదుకుశేరినకీరామువిధమాయె ॥నా॥ పలుమా

మనిన్నెంత పలువరించినగాని - కలలోనిధనమూన కాశించువిధమాయె ॥ కో॥ దండిగనీకు నేదాసుడనయ్యున్న యెంతమాత్రపుజెడ యుండినవిధమా యె ॥కో॥ సరసరాకమచర్ల స్వామిసాక్షిగనిన్ను మరుబుకొన్నమాటలా యె ॥కో॥

కీర్తన—ఆదితాళం

తామసనగు మోముజూపుమరి ప్రేమజెలంగగనూ - తామరసాక్షవిరామమోహావర కామితఫలదసుకార్యవిచక్షణ ॥ప॥ నిన్నుగాంచికడు సన్నుతిజేసెద నేరములెన్నకుమీ—విన్నపముగవినుమన్న మిమ్ముగను వేడుకజూచెదమా ! మరినే నన్యుడగానిక ఆశ్రయించితిని ప్రోన్నతవిలుతునిగన్నమురారే ॥రా॥ ప్రాకటగుణగణభక్తపాలన మరిని కేశవంటి — యేళోలదినన్నేలెదవో నీకాశజెందియుంటి—యికమరి రాకమచర్లనివాసుడవయ్యు నిరాకరించదగనో కరుణాకర ॥రా॥

కీర్తన—ఆటతాళం

ఎంతకాని వేడికుందునూ—కరుణరాదిక యేమిరా నేనేమి సేతునూ ప॥ ఎంతకాని వేడుకుందును యేమినీమనసింతకరుగదు అంతకంతకు నామనంబున చింతదోచె నిరంతరంబున-వంత మునాతోడ సేయకు - బహుదీనుడను చును వింతచనన్నెడబాయకూ - యీజగతిలో శ్రీమంతుడావై వేరుజేయకె మరినిన్ను లక్ష్మీకాంత వరబలంత దైత్యనిహంతకలితనితాంతభాగ్యత నంతకుజధ్వాంతదినకరశాంత గుణవిశ్రాంతహారని ॥ఎంత॥ చొక్కమైన దాతవందురూ ప్రవారలెల్లజూచినా నినుమెచ్చుచుందురూ— వెక్కసంబిక యేలనావ్యధ లెక్కసేయగ జాలదిగాదిక దిక్కునీవని నమ్మికొని పెంపెక్కనాగుణశాలివనుమను మొక్కికన్నులజూడవూ - నేనెంతవేడిన వక్కమైనముచ్చటాడవు— నీవాడననుచును ప్రఘుక్కున నాతోడగూడవు ॥ బ్రహ్మాదులాచెజిక్కకనుబహుమాయలసుజయమెక్కిజనుల దక్కనివ్వకనృక్కజేసిన పెక్కురూపుడు ఆక్కరేమని తోచునాపై ॥యం॥ కోవమందుట ఘనులమెప్పగునా—నీనామమందాలావమందుట నాకుతప్పగునా— మావురేవ్రులనిన్ను మరిగృహదీపముగభావించిమరినా యాపదలుబోదో

ఖమసినీపాప్రపుజేరినగానినా పరితాపముబోదోలవేమందూ — నీవాడననిమ
దిలోపలను గురినాటదాముందూ - వరసుందరంబగురూపమేటికి జూపవను
కుందూ_ఉరీతినన్నికరాపుశాయకు మీపదాబ్జముదాపుగని యాలాప
మందితికోపగించకనిదునత్కృపజూపుభవ్యకలాప శ్రీధర ॥యం॥ యితరమే
మిలేదునావలన - శరణాగతులకు హితవుగలిగినబిరుదునీవలనా_ తెలియన
హమ్ముమలేక దీనుల ప్రతిదినంబును బోషితువనినా మతినమ్మికమిమ్మునుతి జే
సితిని రాకమచర్ల మందిర సతతధర్మపరుండవనివింటి -సజ్జనులుపొగడగసా
క్షినామదిచాలగనుగొంటి - బహునిష్టసత్వ్రతములెల్లను నీవేయనుచుం
టి - సురమానిభూసుర వితతులెల్లను నీదుమహిమోన్నతము కాశ్చర్యంబు
నొందుదు రతికుతూహలమొందెదను సద్గతినహింపగజేయవెనను ॥యం॥

— కీర్తన_ఆటతాళం

తడవైననిన్నుజూడక తాళలేనయ్యారామయ్య - యెడలేనిధనము
నవనిమెంచినానయ్యారామయ్య ॥ప॥ చెడనాడకుమీసేవకుడనునాయెడ
సంశయమింక యేలనయ్యానిను_బడిబడివిడువకు ప్రస్తుతిజేసితి పుడిమిలోనబ
హువున్యాత్ముడవని ॥త॥ చెలికానివలెనే నన్నుగలసియుండవెరామయ్యా-
చులుకానామములేక చూచుచుండవేరామయ్యా - వలనొప్పగనినుదలచి
నవారికిసులభుడవై మదిశోభిల్లుదువట - పలుకులముద్దులు గులుకగబహు
దయజిలుకగలడుదయ సేయుటకునుమరి ॥తడ॥ జయమానిన్నువినుతిజేతు
మామయ్యారామయ్యా -ప్రియభావామూనరమ్మని పిలుతువోయయ్యా
రామయ్యా — భవవిరహితభూపాలశిఖామణీ నయగుణసంయుతనారాయ
ణ — దుర్నయజనహరసురనాథా సుజనసత్ప్రియనర్తన శ్రీకేశవనీదయ॥
త॥ కరుణ్పూదరాగ నినుగందునోయయ్యారామయ్యా - పరవాశామూన
బుద్ధిజెందునోయయ్యా రామయ్యా — స్థిరముగరాకమచర్లస్వామివైమ
రువవలదు అనుమానమేలమూ - స్మరణమరిగి బహుమురిపెమునొందుచు
ధరణిలో వెంకటదాసుభజింపగ ॥తడ॥

కీర్తన—ఆటతాళం

శరణుశరణురాఘవా - మహానుభావ - శరణుశరణు ॥ప॥ వరస జ

పాపసముచితనివారణ – పరమపావననామ పంకజలోచన ॥శ్రీ॥ వందితశ్రుతా
శ్రితానందాహా పరిపాల । కందర్పశతకోటికలితసుందరరూప ॥శ్రీ॥ సీతాప
మేత విధాతాది సేవిత గౌతమ సతిశాప కలుషవిహారా ॥శ్రీ॥ రామమచర్ల
వరాగ్రమందిర భక్తలోకావశీకర పాలితవైభవ ॥శ్రీ॥

కీర్తన ఆటతాళం

తాళలేనురావే – శ్రీహరినిమరియేలిల నైన దేవే ॥ప॥
తాళలేనుగదమ్మకోమలి తనువుపరవశమాయెనిజముగ
నిలవదుమనసి జాలిదలిచితే జాలిదీరని కేమి సేయుదు ॥తా॥
నన్ను మన్ననజేసి । నిరహేతుకంబగునున్న చిత్తముదాని
కన్నరోనాకన్నులకుతనకున్న రూపము జూపినలుకడ
కన్నవారికనలేదో వెరువకు మన్న చెన్నునినన్నుతించక ॥తా॥
చనువుచేతనుగాంచి – తనుతానెదీనుడనుచు ప్రోవవహించి
అనుపమాన మహాన్నుతంబగు తనపదంబు నొసంగినంతనె
తనువుమనమున్ధనముపాపనికిధారబోసితి ధర్మసాక్షిగ ॥తా॥
జీవగుణములబాపి భావంబునందు వి దేహసౌఖ్యముజూపి
స్నేహితుసివలెగలసి క్షేమమిచ్చి దాహముసుజ్ఞానార్చిమాయా
మోహసంపదదేలపిము క్తివివాహముసలాలించెగదేవెవి ॥తా॥
తెలిసి తెలియనమ్మా – యేకాంతముసపారిగలసివోడితినమ్మా
కలితరామమచర్లనిలయుని వలననామదిదోలగకున్నది
తెలసి వెంకటదాసవరదుని తలపనున్నను నిమిషమైనను ॥తా॥

కీర్తన ఆదితాళం

రావయ్య శ్రీవాసుదేవా – నన్నురక్షించుమహానుభావా ॥ప॥ రావ-
య్యనినుమహారాజవనుచుమది భావించినాను నాభారమంతయున్నదె ॥రా॥
దాతవనుచు వేడినాను _ నీదాసుడనయ్యున్ననేనూ – పాతకహారణనీపాదపున
మ్మితినిక యేతీరుసయినననేన్న లెదవనుకున్న ॥రా॥ పలుమారునినునమ్మినా
ను నీపదపద్మములసాక్షిగానూ – తలచితలచిని న్ను పలుకరించితినింకనలినా
క్షనన్నేలవాలెనీపాగడితి ॥రా॥ పరులాకు లేశమువెరువా – నన్నుకరు

ఱించనీ కేమిబరువా - వెరచివచ్చితినన్ను వేరుజూడగబోకు - సరసరామ
చర్లవాసివానిపొగడితి ॥రా॥

## కీర్తన ఏకతాళం

నమ్మితిగదరా రామయ్యా - ననుసమ్మతించరా రామయ్యా ॥ప॥ యే
మి సేతురా రామయ్యా - నీకింకాదయరా దేమయ్యా ॥ప॥ ఇమ్మహిలోనిసుఖ
ముల్ కోరి వేడకసమ్మతితో నీనామస్మరణసతమ్మని ॥న॥ కోరికలేదురమరియేమి
నినుగూడినభాగ్యముకాదు వేమిపారముసొందెడిదారికోరకుననుదూరితియిక
నానేరములెన్నకు ॥న॥ ఘనులగువారలు నినారా ॥ యీజనములకెల్లను వే
మారా ॥ ధనవంతులమది దగిలుందువునీవనీగంటినిబహుపతుపాతిపిగ ॥న॥
పాతకుడనిమదిదలచకుమీనాపాలి దేవుడవునీవెసుమి ॥ భూతలమునబహు
దాతవనుచుప్రఖ్యాతివింటిబహుకీర్తిశాలివని ॥న॥ శరణాగతబిరుదుండికవా
ననుకరణించనిదెన్నాళ్లుగదా ॥ పరమమునీంద్రుల బ్రహ్మాముఖ్యులను మరు
వక బ్రోచెదోరవనివేడితి ॥న॥ ఎంతపాపినోరామయ్యా ॥ నీకింకాదయరాదే
మయ్యా ॥ మంతనమునబహు శాంతుడవనినీ ॥ చెంతజేరితినిసుందరరూప
క ॥న ధరణిలో వెంకటదానుడరా ॥ ననుమరచిననిను నేమరువనురా ॥ గు
ణుతుగలిగినాకోరికదీర్పవె సిరిగలరామచర్ల స్వామివని ॥నమ్మి॥

## — కీర్తన-ఆటతాళం —

ఎందాకతాళుదురా ॥ నీదయలేక యేరీతినోర్వుదురా ॥ప॥ ఎందా
కతాళుదు యేమయ్యానాబుద్ధిమందామెచే సెదవూ ॥ నాయందూసనందేహ
మందెదవూ ॥ క్రమ్మిన గాని మాందూ దయజూడవూ ॥ నిన్ననినమ్మినందూ
కు కృపజూడవూ ॥ వాసుదేవ ॥ఎం॥ పరమభక్తులునిన్ను ప్రస్తుతించినగాని
పరగనిర్దయజూతువూ ॥ దురాత్ములనిరతామూ కృపజూతువూ ॥ పాతకులదూ
నశరణన్నరాదీతువూ ॥ నీచిత్తాము తెరగుగు కేమిహేతువూ ॥ వాసుదేవ ॥ఎం॥
నీయాధినమైననిరతామునీమాయాపాయక సమమూన దూనీకథలయిక ప్రస్తు
తించగబూనదూ ॥ దేహాముఅభిమానముపో నేరదు ॥ యెన్నటికైనా
నినిన్నుకోరదు ॥ వాసుదేవ ॥ఎం॥ వాసవవినుతమబాసురహరణశరాసన
శార్ఙ్గధరా ॥ రామచర్లవాసవందితభూసురా సుదాచిద్విలాసభాసుర కే

శ్వా : యీమొదదయచేసినన్ను బ్రోవరా వాసుదేవ ।యీ॥

—కీర్తన—అటతాళం,

ఇతడేనా మానందానందనిడితడేనా ।ప॥ కృతుశాల్లసందూనిసతికి బాలుడయ్యె । బలితులనెల్లాను పావనమొనరించె ।ఇత॥ పురిటింటిలోపల పాసగిదేవకితోడ మురళిమాటాడిన మోహనరూపకు ।డిత॥ ముద మొప్ప యశోదపారిగింటిలోపల కదసిలీలలుజూపు కమలదళాక్షుడు ।యిత। పొరుగిండ్లలోపాల దిరిగి వెన్నలుమెక్కి చిరుతలీలలుజూపుచిన్ని గోపాలుడు। యిత॥ ఘల్లుఘల్లునపాదగజ్జెలు దెలుమోాయ గొల్లభామలతోడ చెల్లాట మొనరించె ।యింత। వింతాలుగాగొల్ల కాంతాలతో వూలఖంతులాడుడమన్న బాలగోపాలుడు ।ఇత। ఆడవూలలోపాల నడచిఅలసటచేతపడుచూల తోడలాప్పై పవ్వళించినతండ్రి ।ఇత। మతిగలుగు బ్రాహ్మణపతులన్న మొసగీన । అతిదయతోడుతనారగించినతండ్రి ।ఇత। దలగిగోపికలెల్ల జలకములోనరింపవలనొప్పచనుదెంచి వలువలెత్తుకపోమె ।యిత। కరమొప్పయమునాలో । కాళియ్యఫణులందు మురసిధేయ్యనియాడు మోహనరూపకు॥ డిత॥ వరసరాకమచర్ల హరినానిదయతోడ । ధర శ్రీవెంకటదాసుకొరములిచ్చినతండ్రి ।యి॥

— కీర్తన — ఏకతాళం. —

దండములివిగోరామ । భవఖండవతారకనామ ।ప। చండకిరణసమకుండలధరవేదండరక్షణా ఖండని జైభవ ।దం॥ శ్రీకరపరమోల్లాసాకరుణాకరవరదరహాసా । లోకనాథబుధలోకవశీకరపాలకటగుణ సామ్రాజ్యవిభవ ।దం। చించితార్యజనపాల, ధరశోభిత పరమునిజాల । కంతుజనకవిశ్రాంతశాంతహరి సంతతవరవేదాంతవైభవ ।దం॥ సుజనమనోహరచరనా । సంశోభితముక్తాభరనా । భుజగతల్పవరపూజితమృదుపద విజితపభవదేవేంద్రవివైభవ ।దం। పారాశరవిహారా । జనపావనవరమోదారా తారహారమందారనిశీకర సారకీర్తి విస్తారవివైభవ ।దం। రాజితదివ్యపురీశా—వరరాకమచర్లనివాసా - పూజితమునిగణపుణ్యావిశేషరాజతేజమహారాజవివైభవ ।దండ।

## కీర్తన—ఆటతాళం

తలచగసుజ్ఞాన మొక్కతరువయ్యున్నాది । ఆతనవునాహరినామఫలముతలిగియున్నది ॥ప॥ పలమువండె శ్రీగురుడా సెచిలుకయున్నాది ఆచిలుకనోట అమృతసార మొలుకుచున్నాది ॥తల॥ తండోపతండమైజగతినిండియున్నాది । అందునండిగకుండాలిశక్తి స్థానమైనాది ॥త॥ స్థానమనగానాత్మకు సంధానమైనాది-సుజ్ఞాన యోగభక్తులాను పూనియున్నాది ।త। సాక్షిచూడగాను అంతర్లక్ష్యమైనాది । అలక్ష్యమందెముక్తికాంతవీడుగొన్నాది ।త। దీక్షజెందినవారికె మోక్షమైనాది ॥ చాలనిక్షేపముగ రాకమచర్లనిలయమైనాది ।త॥ కారణవేదాంతమునికాదియైనాది । బ్రహ్మనారదాదిమునులకెల్లనమ్మికైనది ॥త। కోరినవారలకెల్లచేదువైనాది । యీధరణిలో వెంకటదాసుడు తలచుచున్నాది ।తలచ॥

## కీర్తన—ఆటతాళం

ఎడబాయనయ్య శ్రీరఘురామ । పావననామ ॥ఎ॥ప॥ఎడబాయను అరఘుడనైయెనసుమరి పుడమిజవరయి నడరగమదినిను ॥ఎ॥ సతతామునినెన్నె నమ్మియున్నా । దొరవనుచువిన్నా కృతులుచాటాగ మేలుకన్నక్షితిలో పల సంతతమునుదీనులచతురతలోడుతచేపట్టెదవని ।ఎ॥ ఎన్నటికైననీవనుకున్నా - నీవాడవన్న -మన్నించవేమెనుప్రసన్నా -ఎన్నరానిభవపన్నములనుబడినిన్నసమ్మితి కన్నెడశాయకు ।ఎ॥ శరణుశరణుసకలపాల - కరుణాలవాల సరసరాకమచర్లఖేల - శిరివరకరుణోదరసురరంజిత - వరగుణాధర వెంకటదాసార్చిత ॥ఎడ॥

## — కీర్తన ఆటతాళం —

చింతామణిరాని నామము-భక్తచింతామణిరసినామము-నాఅంతరంగమునాకు అతిపెన్నిధానం ॥చింతా॥ప॥ అతిపీనులకమృతసారము - సన్నుతిజేయువారికి సౌఖ్యవిస్తారం-మతిమంతులకెక్షీరపూరం - సర్వమతములవర్తించుమహిమవిస్తారం ॥చింతా॥ గిరిజాకుమంగాళకరము - భవ్యతరశివబ్రహ్మాదిజీవితాస్పదము — గుకుమానసాబ్జభాస్కరముయెన్నతరముగాదికమూడతతికిసుస్తరమూ ॥చింతా॥ ఘనయోగులకు కల్పభూజము- ఘో

రకలిదోషదుఃఖౌఘ ఘనభానుతేజం - సనకాదియోగిసమాజం - చూడవ
వరరాకమచర్ల భవనవిరాజం ॥చింతా॥

కీర్తన—అటతాళం

ఏలరా గోపాలయీచలమూ - నీదెకదబలము యేలరా ॥ప॥ యేల
రానన్నేలరాయిక తాళజాలనునామనంబున - నీలవర్ణమునిజాల భవ్యసు
రపాల భక్తజనలోలదయాకర ॥ఏ॥ నేరమేమినేరకున్ననూ ॥ రక్షింతువను
చునిన్నె నామదినమ్మియున్నాను - భారమేనీదాయెగద వేబంటనుపాలించగ
దవె - కారణభవభయదూర భాసురోద్ధార ధర్మవిస్తారదయాకర॥ఏల॥శ్రీ
మనోహరసేవకావన । రాకమచర్లధామ వేంకటదాసజీవనా - సామజభీతి
విరామసన్నుతసద్గుణధామ।సోమాననసుతనామ దనుజ — సంగ్రామభీమజన
కామితఫలదా ॥ఏరా॥

కీర్తన—అటతాళం

రామహరే యాత్మరామహరే యాని ప్రేమతో కారక నామము
న్నుదమా ॥ప॥ అసురహారిభక్తి కాంక్షించిమదిలోన కామాదిగుణములకడ
కుజిమ్ముదమా ॥రా। దేహగుణంబులు మోహముదిగనాడి స్నేహంబు
తో మది సేవింపుదామ ।రా। కుమ్మరుహరిపాద ములకు మొక్కుచు
నేము సమ్మతిలో వాని సన్నుతింతామ ॥రామ। సరసిజనయనూని కరమొ
ప్పబిలచ్చూచి దరిశనమిమ్మనిధ్యానించుదామ ।రామ॥ నీలవర్ణభక్తజా
లలోలగోపాలబాలుడు జేయులీలలెన్నుదమా ।రామ। నందనందనూని
యిందాకరమ్మని సందేహముసుమాని యిందుబిల్తామ ।రామ॥ నందతన
యసితచందనశ్రీగోవిందాయనుచు బ్రహ్మానందమొందుదమా ॥రామ॥
శిరులపచ్చలకాంతి మెరయపీటముబెట్టి సరసిజనయనూనిచేరబిల్తామ ॥రా॥
మదనజనకదేవయిదుగోరమ్మనివాని పదపద్మములు మోదమొందికండా
మ ॥రామ॥ కంజదళాక్షుని మంజులనామము సంజీవమనిచాల సన్ను
తింతామ ।రా॥ కరమొప్పమదిలోనమురహరూచుసేవించి సరసరాకమచర్ల
హరినిగందామ॥

కీర్తన - అటతాళం

యింకేవరేక్షణరానోయి - మానందకోమారకరానోయి ॥ప॥ కందుమేలుందు నీసుందారరూపమునందు నాచిత్తాముప్పొందెడ బాయూదు॥ యి॥నీపుణ్యమయ్యానుతావోయి-వేణుగోపాలకృష్ణమ్మురావోయి- శ్రీపాణనాయకచిన్మయరూపాకదాపునీవేయని దలతునిశ్చయముగ।యిం॥నన్నుగన్నతండ్రిరావోయి శ్రీమన్నారాయణ యింకరావోయి-పన్నుగారివాహవనవరసుప్రసన్న రాకమచర్లభవరోగానంద ॥యిం॥

## కీర్తన-ఆటతాళం

నారాయణ కేశవా - శ్రీజగన్నాథమహానుభావా ॥ప॥ మేరునగసమధిరధవ్యవిచార భవభయదూర్వశరధివిహార చారుశరీరపరమోదారయదుకులవీరగిరిధర ॥నా॥ కుటిలదానవర్ధనా - సంతతధర్మఘునతగోకులవర్ధనా -నిలటలతటనేత్రప్రియోత్క- టపటునిశాటనబలివిపాటనచటులతరమణిపటలమటపటమకుటత్రిసుమహాటకాంబర ॥నా॥ సాహసవరథయిర్యా అమరయోగీసన్నుతచాతుర్యా - దేహామోహజితాది మునినందోహనుత ఖగవాహనాచ్యుతశుభాకాంతక సనయహ్యానయస్నేహ విబుధసమూహపాలన ॥నా॥ భాసురధరహాసా - రాకమచర్లవాసచిద్విలాసా - ఈశస్తుతిహృద్భాసురాబ్జ వికాసపరమోల్లాస సరసవిలాస్తవవినుత నిగమాభ్యాస-వెంకటదాసపోషణ ॥నారా॥

## కీర్తన - ఆటతాళం

రామామాంపాహి తారకనామ - భవబంధవిరామ రామా ॥ప॥ కామజనకనవకమలనయనహిమ ధామసమానసదామోదరరఘు ॥రా॥ జనకాజమానసపాపహర - శ్రీరఘువీరాచిత్తాజ కోటిసుకుమారా - దినమణివంశోద్దీపితగిరిమతవినుతమ హోన్నతవిమలచరితజయ ॥రా॥ మానీనమందాయూ మోహనరూపా వరదివ్యకలాపమహితాసుందర సరపరభూపా దానవపటలవిదళితశరాసన దీనశరణ్యవిధానకారణ ॥రా॥ కరుణాసాగరకీతిక్విశాల - కౌసల్యాబాల - కామితఫలదాభక్తలోల పురుషోత్తమపరిపూర్ణసుఖోదయస్థిగపరాకమచర్ల విహారక ॥రా॥

## —కీర్తన ఏకతాళం—

నను మన్నించిన నాథుని నామము మనసు-కరుగ జేసె తనువుపురచిహ
రిధ్యానముచేయగ ధారణగాజేసె తెలసె ॥నను॥ ప॥ ఘనసంసారబును
నమ్మకకసుగొని లక్ష్మీకాంతుని పొగడగ ॥న॥ ఆర్తితో డశ్రీహరినిదలుప ప
రివర్తన తెలివాయా మూర్తి(తయసమ్మోహాన వైష్ణవపూర్తికి మొదలా
యా - శాయానేర్తువ వెటిదుర్నేరువుజీవుకీర్తి బాపిన కీర్తనబలమున ॥న॥
ముందుగహరిదయనందగ బ్రహ్మానందముగనుపించె- పొందుగహరిననుజెం
దనిమోగముసం దెపబ్రిలించె - కందురములసంగ్రహాలనుమాటలు కందు
వనుచును కల్లదోచెను ॥న॥ పొంగేటిపొడమలింగ దేహమునుభంగమొనిజ
మనగా-రంగుగాను శ్రీరంగనివత్కృప కంగీకరమూగా - బాగా మంగళ
కరమగుసుతములెల్ల కనకాంగములగు రాకమచర్లశుడు ॥నను॥

—కీర్తన - అటతాళం—

చెలియా వేగమెపోవె - శ్రీహరినీదేవె - వానిపలువరించితినిందుపి
లచుకరావె ॥ప॥ పలుమరునామది కలువరమాయెను - వలనొప్పగనావల
నకరుణగని ॥చ॥ నేటితోనోరిచాలనేరములాయె - మాటికినామాటమది
నాటదాయె - పాటిలేనిబ్రతుకేటికమ్మయిక నూటికిశ్రీహరితోటిగూర్పు
మిక ॥చె॥ నిలువశక్యముగాదు నిలుకడలేదు - తెలియకొంచెముగాదుస్థిర
మేమిలేదు - కలకాలముయీకపటమేలయిక - నలలిత రాకమచర్ల విహరుని॥
చెలియా ॥

—కీర్తన - ఆటతాళం—

నందతనయరార-నన్నేలుకోర_నందతనయరార ॥ప॥ ।ప। అందమం
దగనీదునామము_నందుచిత్తముపొందియుందిక_మందహాసము మోముసం
దున సందడిగనింపొందవేగమె ॥నం॥ పగలురాత్రినిన్నె_నామదినినమ్మిక
పలువరించితిమున్నె-నిగమవినుతశరీరసీకథ లగణితంబుగదలచినాడను మి
గులధనమని నమ్మితిని నన్నగడుశాయకు నీకు మ్రొక్కెద ।నం। వుపమదె
లియలేనూ - మీకథలుచాలగ ప్రాహసేయగనూ - చపలచిత్తుడనాదుకో
ర్కెలు నఫలమందగశాయవేమరి_అపరిమితసంతోషమున నిన్ననుసరించి
ననన్ను(బోవగ ॥నం॥ వినగవేడుకాయే _ నీనామమందునమనసునిశ్చయ -

మాయే- పసరరాకమచర్లశయులవాసుడని నేదలచినాడను తనుపుధనము మమనమునీకిదె ధారబోసితి ధర్మసాక్షిగ ॥నం॥

—కీర్తన ఆట తాళం—

తనువునీదనుకున్న రావె—నన్నుదయజూడగదవె ॥ప॥ వినివినవేమొ నీతనయుడన్నమాట సనకాదియోగినురేశా॥పరమసదయావిలాసా ॥త॥ అనుమాన మేల॥నిన్న నినమ్మియున్నాను మనసులో అరవుంచబోకు । యింత మందమనీకు ॥త॥ సంతోషమాయె నిన్నెంతాని వేడూదు । కొంతయినచెవి నాటదాయె ॥ నీగురుతే మొమాయ ॥త॥ పుణ్యాతిరేక సంపూర్ణప్రభాపీతగ జ్యానజ్ఞనలక్ష్మీకాంతా । నన్ను గావుసుస్వాంతా ॥త॥ సరసరాకమచర్లస్వామినీవాడను ధరణివెంకటదాసపోషా । పరమధర్మవిశేషా ॥త॥

కీర్తన ఆటతాళం.

రామయ్యానీవాడనయ్యా॥యింకాసామాన్య నరులానేననున్నాతిసే యా ॥ప॥ వేమారునీనునమ్మినాను॥ నీనామామునామాదినాటియున్నాను రా॥ కామాదిగుణములబోనూ । నన్ను స్రీమతో జూడావె ప్రియమెుంద గాను ।రా॥ దాతవనుచువేడినానూ ॥ నీదాసుడనయ్యాన్న ధర్మసాక్షిగను నాతరమమెన్నా గానూ । నీచాతురినామది తెలియుగలేను ।రా॥ ఎందాక నేనోవుచుందూ । నీలోసందేహమేముంది చెప్పవేమందూ ॥ ముందుగనా పాప్తమందూ । నీయందూనాచిత్తమునిలచెనేమందూ ।రా॥ రసికూడవని మెంచినానూ । నీవుకసిరించినగాని గర్వించిపోనూ । కుశలుడవనినమ్మినానూ । భక్తివశునీగశాయవెబవాలువేడ్కలోను ॥రా॥ పరమపావనచిద్విలాస భక్తవరదవెంకటదాసహృదయవిలాసా । సరసరాకమచర్లవాసా శ్రీకర ధర్మపాలకలితలక్ష్మీశా ॥రామయ్య॥

కీర్తన.

వశముచ్చటాడగ వసతిగాదనీకు వాసుదేవశౌరె ॥వ॥ ప్రకటించినే నెంతపలువరించినగానిరకమాయెనాపంతామా । శ్రీమంతామా ।వ॥తగునానినీవారుబొగడాగగనుగోని నగుబాటుజెందితిని । పగలురేలుయెడదాయక నేనెంతోపలుమారుచాటించితీ । లక్ష్మీపతి ।వ॥ నేడువేడుకతోడనిలచిమా

ట్టాడితే వేడెదననుకున్నరా॥ మాడ కానీదయసాంవువహింపాగ నేడుమెచ్చుకుందునూ మేలందును ॥ప॥ కిలకిలనవ్వుచు నలినాక్షనావద్దనిలువారమొ్రొక్కెదను కలితరాకమచర్లనిలయుడవనిన్ను పలుమారుచాటించెదా భజించెద ॥వకముచ్చ॥

కీర్తన—ఆటతాళం.

నందనందనకృష్ణ ననుగన్నతండ్రి నాయన్న నాస్వామిరావోయి। కృష్ణాకృష్ణ నాయన్ననాస్వామిరావోయి ॥ప॥ పొందినాముదిజాలిజెందెను తాళానునిందనొందినాను నీసాక్షినోపాను ।న। మారుబలుక నేరానునా రెకు కేరూచునాచెంతజేరోయి - కృష్ణాకృష్ణ - కేరూచునాచెంతజేరోయి నేరానినరుడాని నిలుకాడకాయకు రారదయాకరరాజీవలోచన ॥నం॥ మల్లాడిగొనపాదమంజీరములుమ్రోయ ఘల్లుఘల్లునినాడగదవోయి - కృష్ణాకృష్ణ ఘల్లుఘల్లుననాడగదవోయి - చల్లాడముగ నల్లిబిల్లిగనదుముక ॥ వుల్లాసురంజిల్లచల్లనిదయతోడ ।నం। గట్టిగనన్ను చేపట్టెదనని చెట్టుబట్టూక ననుబ్రోవగదవోయి—కృష్ణాకృష్ణ - జట్టుకననుబ్రోవగదవోయి — వెట్టకేలకయిన వెడబాయననినిను ముట్టిబ్రోవవయ్య మోహానరూపక ॥నం॥ చిరునవ్వుగురియనాకదమునసేతెంచి కరమొప్పనావెంటదిరుగోయి — కృష్ణాకృష్ణ - కరమొప్పనావెంటదిరుగోయి। మురళినిన్నుగందు ముద్దుబెట్టుకుందు - వరమసుందరభక్త పాలినవిధానను ॥నం॥ శ్రీకరభక్తవశీకరమానస నీకునాకువంతమెమోయి - కృష్ణాకృష్ణ నీకునాకువంతమేమోయి - రాకమచర్లధరాధారసంచారనీకాళజెందితినివాడనయ్యంటి ।నంద॥

— కీర్తన ఏకతాళం —

తారంగంతారంగం-వతసారంగంశ్రీరంగం ॥ప॥ పారబ్రహ్మవిచారభాసురోంకారజనితఘన సరిగమపదనిస ।తా॥ ప్రకటతాళసంభవశబ్దాదికతకిటధిమ్యాతోం దదిగిణతిణతక ।తా। మంగళకర శ్రీమధ్యమసారంగరాగరుచిసంగీతప్రథ ।తా। పటుతరతాండవనటవటన వేంకటదాసోత్సవకలితపదాంబుజ ।తారంగ।

కీర్తన—చాపుతాళం.

దినమణికులజలిధిసోమా ॥ రామరామ ఘన[illegible] ॥
రామరామ ॥ద॥ నిజదాసమనోబ్జమధుకరా ॥ రామరామ ॥ అజభవ[illegible]
నుతసుఖకరా ॥ రామరామ ॥దిన॥ జానకీహృత్కుముదశశికరా రామరామ
దానవకులద్విరదహరివరా ॥ రామరామ ॥దిన॥ ధరణిజాతప్రాణనాయకా
రామరామ ॥ నిరుపమానమర్గనాయకా ॥రామరామ ॥ది॥ సరసర్లాకమ
చర్లశేలనా రామరామ ॥ దరణివెంకటదాసజీవనా రామరామ ॥దిన॥

## కీర్తన—ఆటతాళం

తారకనామాందలుతాం ॥ దలుతాం॥ తాపత్రియంబులగెలుతాం
గెలుతాం॥ వారివీరిచెంతజేరాగమన కేలనేరుపుతో హరిని జేరిభజింపుచు॥
తా ॥ప॥ కామాదిగుణమూలవిడుతాంవిడుతాంపామరంబులనెల్లగడుతాం
గడుతాం - వేమారుహరినామమూహించిమదిలోన రామరామ సీతారా
మహరేయాని ॥తా॥ మదమత్సరములేక నిలుతాం నిలుతాం— మాధవర
మ్యాని పిలుతాం పిలుతాం – పదిలంబుగాబుద్ధి కుదురుపరచుకోన కదలా
నివైరాగ్య మొదవిచిత్తములోన ॥తా॥ సుందారకారుని కందాంకందాం
మందారధరుకథ విందాంవిందాం - అందాముగా మోద మొందియేవేళా
పొందిబ్రహ్మానంద మొందినిశ్చయముగ ॥తా॥పరమభక్తులగూడి చూతాం
చూతాం —పురుషోత్తముని సేవ జేతాంజేతాం - సరసరాకమచర్లస్వామి
పత్కృపనొంది ధరణివెంకటదాసు దరయవేడుకతోడ ॥తార॥

## కీర్తన—ఆటతాళం

జాలిజెందితినింక తాళజాలబుద్ధి - నాలోనగలిగున్న నారాయణు
డు పంతమేలచేసిరాడు-యేమిదోచకబుద్ధీ ॥ యితరమెల్లసుహానిహితవువా
నిదిబూనిమతిలోననమ్మితె మరచియున్నడేమొ॥ యేకతనముసపరలోకము
వినకుండనాకొక్క మాటలోనమ్మిగా జేసె ॥జా॥ప॥ తగవానిదలచీ తెలను
వువోపలేమమగుడాకచిత్తాముమరులాయెవానికి ॥జా॥ మాటాడసైపాదు
మనసేమిగోరదు — కోటికైనవానిగుణమునమ్మరాదు॥జా॥ పకటినేదన్ని
నవాడు రెండోచోట ప్రకటించినాతోడ పలుకాడేమిసేతు ॥జా॥ నాయ

య్యారమ్మన్న వోయాలి పలుకాక యీమెడనిర్దయజేయబూనినాడు ॥జా॥ ఏమిదో చదామెమెవరితో దెల్పుదు నామానసమువాని పేమజెందియుం ది ॥జా॥ చూచుచున్నవాని జూచినట్లుండాడుదాచెనో సత్కృప నాచిత్తము ననేదు ॥జా॥ సమమెవ్వరికనీకు స్వామినీమరువకు కమలనాభుని జాడగన్న దూరమబోకు ॥జా॥ చెలగమనరాకమచర్ల వాసునిజేర మేరానిపొగడావె మించినమాటకు ॥జాలిజెందితి ॥

కీర్తన—ఆటతాళం.

యిటురారనేనుతిజేసెదా । బహువేడుకతో నిన్ను జూచెదా ॥ప॥ ఇటురారనన్నేలతటకూనదయజూచి కుటిలకపోలనన్నయిటుకాయక ॥యి॥ ముచ్చటాడకనీకుమొక్కెదా నాముద్దులయ్యానీకుదక్కెదా । అచ్చంపు భక్తిని అనుసరించితినిన్ను మచ్చికతో పారపొచ్చముకాయక ॥యి॥ దద్దారమునిన్నుదలచితి నావద్దకిరమ్మనిపిలచితి । కొద్దిగకస్తురిదిద్దిననగుమోము ముద్దుమెరయనావద్దకి వేగామె ॥యి॥ చలముకాయకజంట నుండరా నీజాడ దెలియకబొక్కుచుండరా । కలితరాకమచర్లనిలయుడవనినిన్నుతలచితలచి చాలవలువరించితితండ్రి ॥యిటు॥

కీర్తన—ఆటతాళం.

అప్పానేనెవరితో జెప్పరా। నామొరాలించిబహుదయగున్పరా॥ప॥ కర్పూరగంధాములువ్రతిల్లుచునుండు వప్పులకుప్పమాయప్పచక్కనితండ్రి । అ॥ ...రచుగమరులొందినామురా నీదరిశనమునుజెందగానురా ॥ కొరగానివానియక్కరజూడవదిఏమి తెరగునిమదితెలియతరము గాదునాకు ॥అ॥ వెరువాకుమనిసెదదిర్చరా ॥ నాదోరవయ్యెక కష్టమిాడేర్చరా ॥ తరచూగనీభక్తులెల్ల బొగడాగ మరిమరినీనామస్మరణనమ్మితినింక ॥అ॥ మనసందు బహుదయజూడరా । నన్నుమన్నించినాజోడుగూడరా। పనికిమాలినవానిననిజూడబోకింక ఘననీలవర్ణ రాకమచర్ల సంచార ॥అ॥

కీర్తన—ఆటతాళం.

ఎన్నాళ్లైననిన్ను కన్నులజూడకయున్నానరఘునందనా ॥ప॥ నన్ను మరచియున్న నేరమేమి తెల్పవన్న సదానుప్రసన్న సంపన్న ॥ఎ॥ నీవాడన

య్యాండినీయందుమరులొంది నిచులవేడితినె । దేవసేవకజనపావనీయం దు భావముమరచితిన యెన్నడైన ।ఎ। వలుమారు నీపేరుదలచి భజించా గ పరులాని వేడితిని । కలితరాకమచర్ల నిలయూడవని నిన్ను పిలుపురయే మారితి నెయెన్నడైన ॥ఎ॥

కీర్తన—అటతాళం.

భవసాగరముదాటస్యేరా । చెట్టబట్టుకునవె । రఘువీరా ।ప॥అలశ మాయెనుతండ్రి అలసించగనేల ॥ యెవరునీసరిరారు యిందీవరేక్షణ ॥భ॥ శరణంటిబిరబిరరారా। చాలవెరపాయెనో భవదూరా। హరిసాక్షీనుమ్మినిక న్నమిక్కిలిలేరు ॥ వురగారివాహన ప్రోరడించవెనన్ను ॥భ॥ గట్టిగనదుము కోవయ్యా ॥ నాలోకపటములేదుమాయయ్యా । వట్టుగజగములు పాలిం చుదశరథ । పట్టివిమరిదయబుట్టాద నాయందు ।భ॥ కరమొప్ప గానన్ను జే రిచాలముకిపించుమింకొక్కసారీ । సరసరాకమచర్ల హరిసాక్షీ యిక నా తరముగాకున్నాది దయజూడు నాతండ్రి ॥భవసాగరము॥

కీర్తన—ఏకతాళం.

రామరామరామ నీదుమోముజూపరా । వట్టిపామరుడను దేవా మోహభ్రాంతిబాపరా ॥ప॥ చపలచిత్తుడననుచు నిన్నె పలుకరింతురా । నిలుపతరముగాదువక్క నిముషమోర్వరా ॥రా॥ వద్దువద్దుచలము నాదు వద్దనిల్వరా ; కొద్దిమాటకింతసంకోచమేలరా ॥రా॥ సిరులుగుల్కసొగసు జిల్కమురసికూడరా ॥ తరచుతేజమరల చక్కదనముజూవరా ॥రా॥ ఆగ మాదివినుతనన్ను ఆదరించరా ॥ బాగుమీరగానన్ను కౌగలించరా ॥రా॥ సరసరాకమచర్లనిలయ కరుణజూడరా । ధరణివెంకటదాసవర ధర్మమానురా ॥రామ॥

కీర్తన—ఏకతాళం.

ఎన్నడా నేకరుణజూచుటెన్నడే ।ప। ఎన్నడే దాసునిమన్నన సేయుట కన్నతండ్రి మొరవిన్నవారేదా ।ఎ। ముదమొదవగ మీపాదపదములిక ని । మదిలోవలసమ్మదమొందుటయిక ।ఎ। సురలునుతించెటిసుందరరూప ము కరువుదీరగ నాకన్నులగనుగొను ।ఎన్న। కళిదీరగనిను కౌగిటజేర్చగ

ముశిముశినగవులమోముసుతించుట ॥ఎ॥ కాలుకుల బహుదయ లోలుకగ ముద్దులుగులుకగనాతో పలుకరించుటది ॥ఎ॥ గట్టిగానునీ చట్టుబట్టుకొనిహా ట్టుజేసినన్నాదరించుటది ॥ఎ॥ సంతతముసు దుర్భ్రాంతిని జెందక చెంత నిలచియీసేవజేయుటది ॥ఎ॥ శ్రీదేవినిని చెలువుగనుంగొని పాదుగచిత్తము పరవశమొందుట ॥ఎ॥ చక్కనయ్యనిను గ్రక్కునగనుగొని మ్రొక్కిమనంబున మోహముజెందుట ॥ఎ॥ పాయకనినునే ప్రస్తుతిరాయగ వోయని పలుకుచువచ్చి నిలచుట ॥ఎ॥ సంతసమునుబుధసమ్మతమారచునుమంతనము ననాపంతముజెల్లుట ॥ఎ॥ స్థిరముగ రాకమచర్లస్వామివని ధరణిలో వెంకటదాసుకు దెలుపుట ॥ఎన్న॥

## కీర్తన—చాపుతాళం.

యందిరేశయాదవానందనాకృపానిధి ॥ నీయందమైన సుందరాము గందురా ॥ మేలందురా ॥ప॥ నందయశోదానందకుమారా ॥ చందనచర్చితచారుశరీరా । యిందుసన్నిభావనా ॥ వందితార్యఖేలనా ॥ ముకుందశ్రీగోవిందా । గోవబృందపాలన ॥యిం॥ దీనజనావన దేవలలామ ॥ దానవమర్దన దైత్యవిరామ । మానితాత్మనాయక మానవేత్పదాయకా ॥ నీ [illegible] రా ! [illegible] రా సుజ్ఞానగుణగంభీరా హరి ॥యిం॥ సంచితహారనవసారసనేత్రా ॥ కాంచనచేలసుకార్యచరిత్రా ॥ పంచభూతవ్యాపక భాసురచిద్రూపకా॥పాలించరా॥ దీవించిమందలించరా ॥యిం॥ రాకమచర్లధరాధరరామ। శ్రీకరభక్తవ శీకరనామా । నీకు మ్రొక్కెదానురా ॥ నేమముజేసెనురా ॥ శుభాకరారిభీకరసుశోకనుగుణాకర ॥యిం॥

## కీర్తన—ఆటతాళం

రామదశరధరామపావననామశ్రీరామ॥సదానుగుణధామజయరామ॥ప॥శ్రీమదాంచితసోమవదనవిరామ ॥మోహనరాధినాయక ॥ర॥ దేహహృదయసంజీవసంతతభావజనకా ॥ మహాయోగిసంచారకా॥కేవలానందసేవకావనకోవిదార్చిత శ్రీవరారఘు ॥రా॥ చారుతరసుకుమారసకలభూభారజగధీశా ॥ భవాంతకభానుసంకాశా నీరదాబశరీర కామవికారదూరసురారిబంజిత ॥రా॥ మానవాంగనమానవర్జితమానితాటోప కౌసల్యకుమా

రుచిరరూపా।దీనజనసన్నిభాసవిమలవిజ్ఞానధర్మవిధానకారణ॥రా॥ భావమా నవిలాసవెంకటదాసపరిపాలా - రాకమచర్లవాసమునిలోలా-భూసురాత్మ వికాసవరధరహాసవదనఖరాసురాంతక ॥రా॥

కీర్తన ఆటతాళం.

రాఘవమనోహరరావేమిరా - బోధవిచారవిరోధజనాంతర దాసుజనావనరావేమిరా ॥రా॥ప॥మురశిఖరాంచిత మోహనరూపక॥పరమదయాకర రావేమిర ॥రా॥ శ్రీపరమేశ్వర సేవకజీవన - గోపకుమారక రావేమిర॥రా॥ సన్నుతమునిజన సారసలోచన। పన్నగతల్పక రావేమిర ॥రా॥ శ్రీకర రాకమచర్లవిహారక వోకరుణాకర రావేర ॥రా॥ ధారుణి వెంకట దాసవశీకర కారణరూపక రావేమిరా ॥రా॥

కీర్తన—ఏకతాళం

శ్రీరఘునందనరార। ఆశ్రితసముదయమందార ॥ప॥ కారణజగదుపకార॥ శ్రీకాంతమానసవిహార ॥శ్రీ॥ నిన్నెనమ్మికయున్నా। నా నేరములెన్నకుంటివన్నా। కన్నతండ్రివనుకొన్నా ॥ నను గావవె వరనుపల్కినన్నా ॥శ్రీ॥ నిను చూచుటకనేకొరా। బోవగాజేక్షణ చిరూపా ॥ మనమున లేశము నైపా నను మన్నించరయా కృపా ॥శ్రీ॥ రాకమచర్లనివాసా। దినరాజకోటిసంకాశా ప్రాకటభవ్యవిలాసా ॥ పరిపాలిత వెంకటదాసా ॥శ్రీ॥

కీర్తన—ఆటతాళం.

యోగానందమనోజ్ఞభావమున బాగుగనిల్వవెరామయ్య ॥సానురాగమున సన్నుతిజేసెదమోముజూపవేరామయ్య ॥ప॥ కంటకమున వెంటనంట నీకనాజంటనుండగదె రామయ్య ॥ బంటుబంటనని యంటని మీకథలంటి బ్రోవగదె రామయ్య ॥యో॥ క్షితిలోపలబహుచతురుడవికనాజతబాయకు రారామయ్య॥ సతతమునినుప్రతుడని మతసమ్మతిజేసితిరా రామయ్య। యో॥ ఆరమరలిడినా దొరవని నామది స్మరణజేసితిని రామయ్య।సిరిగలరాకమచర్లస్వామివని మరుగునజేరితి రామయ్య॥

కీర్తన—ఆటతాళం

పరమానందమూ యెనమ్మా । శ్రీరామచంద్రులభజ నశాయగ ముద్దుగుమ్మా ॥ప॥ కరమరుదుగ మరిగురిగొని శ్రీహరిచరణసరసిజమునమ రగమదిలో ॥ప॥ అనురాగమతిశయించెనమ్మా ॥ నామదికెంతో ఆనందము ద్భవించెనమ్మా ॥ శనికరమునను గొనుమనుచున్న్యా । అనయమునను హరిచ నువున జెనగొన ॥ప॥ సందేహమెల్లమానెనమ ॥ నామదియోగి సంధాన మును బూనెనమ్మా ॥ సుందరాంగగోవిందహరెయనిముందుగనెముదమొం దినుతింపగ ॥ప॥ మేలుచాలగగలిగెనమ్మా । నాదేహమోహ జాలముల్లెల్ల దొలగెనమ్మా ॥ చాలగరాకమచర్లవాసులిలలునామదిచాలగగణింపగ॥ప॥

కీర్తన—ఆటతాళం

నీదాసుడనన్ను బ్రోవవే ॥ వాసుదేవదయానిధే ॥ప॥ వాసవాదిదివిజ వందన వైనతేయ వాహన ॥ శ్రీశవైకుంఠవాస భవ్యవిలాససజ్జన పావనని దాన॥నీ॥ ముందునీనామమందుచిత్తముపొందియున్నదిచాలాగా॥మందబుద్ధ నియందు నీదయ జెందజేయ వెసేలుగా ॥నీ॥ దాతవై యీరీతి నిర్దయజే తురావిఖ్యాతిగా ॥ యేతత్క్షణంపుననోవిధాత్రవాతకేసుతిజేతునా ॥నీ॥ పాపు దావునీనా పరితాపమెల్లనుబాపవే ॥ కోపగించక నీపదంబిక చూపవేర మాపతి ॥నీ॥ సరసరాకమచర్లమందిర స్వామిలోకపాలనా॥తరమెమిమ్మల పొగడవేంకట దాసహృదయజీవనా ॥నీదాన॥

—కీర్తన—ఆటతాళం—

అప్పారామప్పదయగుప్పవేమె॥గొప్పదాతావుమనసొప్పవేమె ॥న॥ ఎప్పుడెప్పుడునుతప్పకనుతింపగను॥తప్పులెన్నినమాట జెప్పవేమె ॥అ॥ ఎం దుకనిరావు కనుగొందునీసుందరము నందియుముచిత్తమున జెందవేమె ॥అ॥ బూటకములేమ నాతోటిజతగూడుమిక నాటివలెనూటిమాటాడవేమె॥అ॥ నిన్నుకనుగొన్న మదినెన్నివినుతించెదనువన్ను బ్రోవావునానేరమేమె ॥అ॥ పారెకునురాకమచర్లస్వామివనివేడితిని గారావమునను చేరవేమె ॥అప్పా॥

కీర్తన—ఆటతాళం

హాట్టుజేసినన్ను గందునా ॥ పరమానందమున మొక్కుచుందునా॥ప హాట్టుజేసింతుబెట్టుచు నందూ నిపట్టివిరనిగట్టిగ గురిబూని - దిట్టముగనీ

గుణములెన్నుచు-నీవారికినినీకట్టడీతనమెల్ల దెలుపుచు ॥ యికనన్నారాద
నిగుట్టుగామీకీర్తి బాగవుచు ॥ మరిలెక్క బెట్టుచు వట్టిమాటలకరుణజూచె
వాడుగాడనినిశ్చయంబుగ గుట్టుదెలుసుకనీదుసత్కృపకొరను దూష్టపసగు
చువేగమె ।హ॥ వదలాకనినుపద్దిజేతునా భక్తవరదరమ్మని కేక వేతునా ॥
సదయుడననుచు నీపాక్షిజూపుమని మొదలుమీచెంగాగ అదరుతేశములేక
కదలనివ్వక పలుకుమనుచుందూ ॥ ననుగానసట్టికారణంబేమనుచు పైకొం
దూ ॥ నెనరింతలేకను బెద రిదవునసుబ్రోవరమ్మందూ ॥ నాచిత్తమందు
కుదురుజేసుక మీపదాబ్జము వదలకనుబంధింతునీదయ చెనరనివ్వకమిదు
గాసుందర వదనశ్రీమదనావతార ।హ॥ కతలతో మీవద్దనుందునా॥ గొప్ప
ఘనుడవనుచుజెప్పచుందునా ॥ రక్షించగలిగిపరాకుశాయకునే । దీక్షజే
యుదుచూడుయీక్షణంబుననేడు ॥ పక్షివాహననీవెదొరవంహూ॥నాపాత్రి
ప్తమని మీపాదపద్మముకనులగనుగొందూ । నాప్రాణమానారక్షణానర్వే
శయనుచుందూ ॥ నినుమెచ్చుచుందూ ॥ కుక్షినిండగనీదునామము కొరసె
భజయింపుచుండగ । కతశాయవలదురాగదెకలితరామచన్ద్రమందిర॥హ॥

## కీర్తన—జంపెతాళం

సుందరాకార గోవిందపరమానంద యిందిరాహృదయవాసావిలా
సా। నందనందనచిదానందస్వరూపముచుకుందవందితపదాబ్జాపూజ్యా ॥ప॥
బృందారకాదిమునిబృందవందితసామమందరోద్ధారచరితా ॥నితతాకందర్ప
శతకోటికలితసుందరపరద్వందనతజదస్ప్రిపోషా । విశేషా ॥సు॥ శరధివర
శయనకరవరద నిరుపమగుణభరితసురుచిరంగ తేజా ॥ సుదీప్తా ॥ దురితచ
యహరజ స్ఫురితంవివిధునేత్రపరమపావనను కార్యానుతార్యా సుం ॥నిరు
పమాద్యతసుందరసరసిజాక్షశ్రీధరజనాలయునిహార ॥ గంభీరా॥సుం॥గురుతు
రైవ్యశ్య భూసుర జనాధార భాస్కరకోటిదివ్య తేజా విరాజా ॥సుం॥
నాగరిపుగమనపన్నగశయవభవహరణ ॥ భోగిరాడ్ధరనుతాంగా ॥ శుభాం
గా। ఆగమాంతవిచారరాగముఖగుణదూర । సాగరాంతరవిహారా। భూపా
ల్యాగరుపవఫలప్రదాశ సంతతమ సౌభోగసుజనామోదా॥యఖేదా ॥సుం॥
మారశతసుకుమార । మేరునగరమధిరచారుతరదివ్యభూషా ॥విశేషా॥ తా
రహారతుషారహారమందారనిభసారకీర్తివిశారదా ॥వరదా॥సుం॥శ్రీకరమా

హృదయసంచారరాకమచర్లధారుణీధరనివాసామహి॥ సు॥ కారణాత్మక
సతతకారుణ్యనిలయ వెంకటదాసహృదయసదనా సువదనా ॥సుంద॥

కీర్తన—అటతాళం.

వాసుదేవవారిజలోచన - శేషశయనను రేశపంజన ॥ప॥ నందతన
యసనందనావన మందహాస ముకుందవామన ॥వా॥ మారశరధికుమార మా
దవ—చారుతరసంకాశ కేశవ ॥వా॥ మేరునగ సమధీరసురసుత—సూరి జన
మందారవరహిత ॥వా॥ శ్రీకరరాకమచర్లఖేలన - యీ వెంకట దాస
పాలన ॥వా॥

కీర్తన—అటతాళం

రామదీనావావనా - రాజయోగిజీవనా ॥ప॥ కోమలమేఘశ్యామ
లదేహనామసురార్చితకామితఫలదా ॥రా॥ మారకోటిసుందరా-మానిహృ
దయామందిరా—చారుసీరదాకారభవాంబుధి యరక్షసద్గుణధామ వరాత్ప
ర ॥రా॥ సేవకాజనపోషణా - చింతితార్యపోషణా — శ్రీవిరసితసద్భావన
మానస కేవలఘనసంకీర్తన చరితా॥రా॥ పరమశాంతాలక్షణా భక్తపాలి
రక్షణా — గురుతరశోభస్కరకారణపర —కరుణాకర రాకమచర్లాధిప॥రా॥

—— కీర్తన—ఆటతాళం

రాధమనోహర రారగోపాలక మాదవదేవదేవమహిత భూపాలక
రా ॥ప॥ దేవశ్రీపాండురంగ దీనమందారక —భావజసుందరాంగ పాపవిదా
రక ॥రా॥ కేశవశ్రీనివాసా వాసమనోహర —శ్రీశరాకమచర్లవాసలోకేశ్వ
ర ॥రాధమనోహర॥

కీర్తన ఆదితాళం

సీతారామదాసుల సచేతనారములు -భజనజేసేటిపుణ్యాత్ములాసు
గోరినారమూ ॥ప॥ గుట్టుదెలసగుణములన్ని గోసినారవ రా - మేడుపట్టివిడు
వరానిపనులు చాసినారమూ ॥సీ॥ రట్టులేనిభజన సేయ జట్టినారమూ —
మేముగట్టిగ వైకుంఠ పురముముట్టినారమూ ॥సీ॥ చెప్పినట్టిగురునియాజ్ఞ
కొప్పినారమూ- మమ్ముతప్పులుపట్టేటివారి చాటజేరము ॥సీ॥ శ్రీరాకమచర్ల
వాసునికరుణసోకినారము మేముజోకదూ వెంకటదాసుసజ్జో ప్రవారము॥సీ॥

### కీర్తన ఆటతాళం

మనసాహరినిబోయి - మనవిజేసిలోడితేగదె ॥ప॥ దినదినాము వాసిపలచిత్రిరిది వేసటాయెనె — కనికరమునదీనుడనుచు కరుణజూడజాయెన॥ దానవగణములేక కంజాక్షజూపవెళ్ళి కాంతునీ— నీపదంబులానమరవనిగమనివిశ్రాంతునీ ॥మ॥ రాపుశాయదలచిపాడు రాకమచర్లవాసుడె- కోవగించెనేమో వాని గొలుచు బిడ్డలాసుడే ॥మనసా॥

### — కీర్తన ఆటతాళం —

ముద్దులకృష్ణనావద్ధికిరార నీసుద్దులుపచరించెదా—వినుతించెదా సుధ ॥ప॥ వద్దువద్దురనాతో వైరాము శాయకు కద్దులేదనవద్దురా - యీ పాద్దురా ॥ము॥ ఘల్లుఘల్లుసపాదగజ్జెలందెలుమోగియ వుల్లాసమునరాగదె- బ్రోవగదె-వుల్లాస॥ చెల్లాగమీకథలెల్ల సన్నుతింతు - చెల్లురదయసేయనల్లనయ్యావేగ ॥ము॥ చక్కాగనేమునీచక్కాదనముజూపు మొక్కిసన్నుతిజేసేవా— నాతోవాద- మొక్కిసన్నుతి—మక్కువతోడనాదిక్కునీవనుచున్న గ్రక్కునననుగూడరా - మాటాడరా ॥ము॥ సరసరామచర్లస్వామిననుచునిన్నుమురళీకన్నులజూచెదాక దేవదేవమురళీ ॥ము॥ ధరణివెంకటదాసవరహారేయాని మరిసన్నుతించెదనూ నా నామదిలోన ॥ము॥

### కీర్తన—ఆటతాళం

రారానాచిన్నికృష్ణయిందు ॥ రార॥ ప॥ జగదేకవీరముజ్జపరిపాలక జగణీత వైభవ ఆనందకరూపక ॥రా॥ వాసగనినునుతిజేసి భజంపగ పాశి వేడుకదయచేసిబ్రోవగయిందు ॥రా॥ మోహానకారనీ స్నేహమెగను గొందుమోహాయనగా నెవురగరాజతల్ప ॥రా॥ చక్కానినాస్వామినరసిజలోచన మొక్కెదానుజగన్మోహనరూపక ॥రా॥ గోపాలరత్నమ కువలయలోచన - శ్రీపతినేనిన్ను సేవించిమురసెద ॥రా॥ మనముసమీపాదవనజాము సేవించి- తనుపురచినిన్నె తలచెదనాతండ్రి ॥రా॥ చులుకదనము లేకచలికానివనెచున్న గలసివేడుకజూడుకంజదళేక్షణ ॥రా॥ తనివిదీరగందుదయజూడునాస్వామి-అనుమానమునజూడపనిలేదునాతండ్రి ॥రా॥ నాయన్న నాతండ్రిడినన్నేలుగోపాలపాయనేరనిన్నెప్రస్తుతిజేసెదరా॥ నదంగాదాసుని

ద్రోహము సమొందినాతోడ-యరుదుగ నిలువరపదుపద్యములుగందు॥ రా॥ ప
ద్దికేచను దెంచి పెద్దగ దయజూడుముద్దులుగుల్కగముచ్చటాడగ॥ రా॥ భక్తవత్స
లనా ప్రాణసంజీవమ-ముక్తిదాయక మునిజన సేవిత॥ రా॥ ఘల్లానిపదములగజ్జె
లందెలు మ్రోయ-వుల్లాసమున రారనల్లానినాస్వామి ॥ రా॥ వినవయ్యమరి
వక్కపనివిన్నవించెర-అనుమానమునుమానువనంద శిక్షణ॥ రా॥ వోకరుణా
రవురగారివాహననీకాశజెందితిపాకారిసన్నుత॥ రా॥ పట్టినపట్టుసెగట్టిగనదలా
నుగుట్టులేదనినిన్నెకోరిభజించెద ॥ మ॥ నేర్తువో నేరనో నిన్నె నమ్మియున్న -
ఆర్తిమెమిా నామకీర్తానజేసెద॥ మ॥ సంతోషమాయెనిరంతరముననిన్ను-అం
తరంగమందు ఆశ్రయించినితండ్రి॥ మ॥ నిర్మలపరగుణనిరతమనోహర-మర్మ
మేమినాతో ధర్మమయ్యనతండ్రి॥ మ॥ అమరవందితమంచిసమయయినాది -
కమలాక్షననుబ్రోవఘనతగాదుయిక॥ మ॥ వాశిగనీచెంతడాశి వేడుకొకాని-
శ్రీశనీమది కెంత వేనాటజేయను॥ మ॥ అన్నంతనీచిత్తమెన్నవశముగాదు -
కన్నెడశాయకుమన్నదయానిధే ॥ మ॥ కందర్పజనక నీయందుచిత్తముజేరి -
పొందెడబాయకయుంది దైవముసాక్షి ॥ మ॥ నిరతామునీనామస్మరణభజింపు
చుమరుగుజేరినమాటమరచెద వేమిర॥ మ॥ శ్రీకాంతనీతోడయేకాంతమొన
రింతు- లేకున్నవాదానువోకరుణాకర॥ మ॥ తడవేలనెనీకొడుకనయ్యన్నాను-
విడువజాలనిక వెయ్యివిధములకు॥ మ॥ పరమపావనలోకభరితమహాద్భుత -
చరితవెంకటదాసవరదమహానంద ॥ మ॥ నళినాక్షసర్వేశనారాయణాచ్యుత
కలిశరాకమచర్ల నిలయదామోదర ॥ మన:హ॥

కీర్తన—ఆటతాళం

వాసుదేవ దయానిధె-శ్రీవాస దేవ దయానిధే ॥ ప॥ వాసుదేవవిలా
సవంతత - భూసురాత్మవికాస శ్రీధర ॥ వా॥ గాసిజేయగరోషము - నీకాశ
జెందుటపాపమా - యెందుకోసమైనిజదాసులను రవ్వజేసిచూడబలాసమా
యెన॥ వా॥ దండిదాతవటంటినీ - నీయండజేరెదనంటినీ - యింతలోంకియే
ల వేదండరక్షక - రెంటిమాటలిటుండి పల్కర ॥ వా॥ యెంతడివేనజూపవు
శ్రీమంతనమునముచ్చటాడవు- మరివింతలాగేని కెంతో నిర్దయచింతదోచె
నిరంతరంబున ॥ వా॥ నీవెదిక్కనివేడితి - నీసేవపరిచూడగోరితి - వసుగా

పవై దేవదేవనీవు నా జీవనంబనియావరించితి । వా॥ చాలగానుతియించితీ- ర న్నేలుమని విన్నవించితీ —ఇంక నేలుగనురాకమచర్లవాస ఇంకేలనామదిజా లిదీర్పవు ॥వా॥

— కీర్తన — ఏకతాళం. —

విన్నపముఆలకించవే - నెవరున్నదొరవురక్షించవే ॥ప॥ విన్నపము వినుమన్న మొర్రొక్కెదకన్నతండ్రి వటన్ననన్నేలు ॥వి॥ నేడునీసాగసుజూపవె నీతోడునాతా పాపముపాపవె - కోడిగంబునజాడతెన్నకునేడు నీకృపజూడ గోరితి ॥వి॥ కొంపగాడనిజూడకు - నెవరుంచుపరుజానివీడకు — మరిమంచి దాతవటంచుమీకథలెంచి- చాలభజించగోరితి ॥వి॥ జాలిజెందుటజూడవా రాకమచర్లహరివలెగూడవా — మేలుదోచదికేలనాతోడ - జాలమేల విశాలలోచన ॥విన్నపము॥

—కీర్తన—ఆటతాళం,

ఆదరుజెందిబుద్ధికనుమానమాయెను బెదరాకుమనిపల్కవే - కృష్ణా రావే—బెదరాకుమనిపల్కవే - తుదలేని సంసారపు నధిదాటగనేర - యి దురోర్మొక్కెదనీవె సదయుడనని విన్న ॥ఆ॥ తరచువెరచిచాలమొరసేయు చున్నానుఆరలేకచెవినాటవె కృష్ణారావే ॥ఆ॥ కోరకానినరుడనక్కరజూడు నీవాడ- హరికృష్ణ నాకోపతరముగాకున్నది ॥ఆ॥ చెడనాడవలదు నీకొడుకాన య్యున్నాను విడనాడనాకికబోరివవె— విడకడుచున్న రాకమచర్ల హరివాని తడవేలనాయందు దయజూడునాతండ్రి ॥ఆ॥

కీర్తన—ఆటతాళం.

స్వామి నినునేప్రేమదలంచితె నా మొరవినవేమి॥ప॥ సామాన్యునినా కేమిదోచనేక — నీమనసనినీనామనెకిమ్మతి-సామజవరపాల - సజ్జనసన్నుత మునిలోల— నిరుపమకోమలాంగబుధకోటివినుతనవ తామరసాక్షసుధామా ర్చితశ్రీ ॥స్వా॥ దాతలలోబహుదాతవనుచు నినుతరుచుగవేడితినీ —యేతీ రుననన్నేలెదవోనీహితవువహించితినీ-యికనాప్రాతఫలంబెటువలెనో తెలి యదు—పాతకహరభారమెనీదిక - వాతాత్మజవినుతా - తాపసవర్ణితని ర్ణేతా—వరవిఖ్యాతచరితదితిజాతవిజితఖల — శ్రీతరుణిమణీసేవితపదయుగ॥

స్వా॥ దినదినమును ననుదిప్పుచు ఆశలజెందజేయబోకు పనికిరాలిచేసి నను బ్రోచుటబరువుగాదనీకూ - యికనీతనయుడనుచు కృపజూచకబ్రోవవె - మనసులోని యనుమానముమానవె — ఘనసన్నిభకాయాగుణగణకలితస ద్విభేయా - మానితదివమణిశశిలోచన మణిభూషణమునిజనకులనందనజన పాలన ।స్వా॥ కరుణను ధ్రువసురనరవరులను గాచుటవిన్నాను-అరయగనా రదుడాదిగ బాగడడ ఆలకించినానూ - యికనాతరముగాదు - దుస్తర మాయెను ఽదరిశనమున పరితాపముమాన్పవె - సిరివరసర్వేశా- రాకమ చర్లశైలవాసా - శోభితవరసుందరమందరధరభవ హరగరుడగమన వెంకట దాసావన ।స్వా॥

కీర్తన—ఆటతాళం.

దండము బెట్టెమురా- రెండుముచ్చటలాడరా- దండిదాతవటంచు నమ్మితినిండు వేడుకజూడరా॥ప॥ పెద్దగాకృపనుంచరా-నావద్ద నేనిలుచుండ రా॥ కొద్దిగానొకసుద్దిదెలిపెద కోపముశాయకురా ॥దం। మాటికైననో పరా_ముమ్మాటికి దయజూపరా కోటికైనను నాదుచిత్తము గోరమన సికస్సైపర ॥దం॥ అరమరాయింకేలరా కరుణజేయుట్ల మేలురా ॥సరసరాక మచర్ల హరివనిచాలగా నమ్మేనురా ।దండము॥

కీర్తన—ఏకతాళం.

రామతారకనామా ॥ దినరాజకులాంబుధిసోమా ॥శ్రీమహనీయ సునామసురార్చిత కామితఫలదసోమ మహాన్నత ॥రా॥ గాధేయాధ్వర పావా ॥ పరకాస్మకజితరిపుజాలా॥ నాదోత్తమనంభోధితగుణబింబాధరసా దరశ్రీధరభూవర ॥రా॥ పోషితమునిపరివారా । రఘుదూషణ దైత్యవిహా రా । దూషితతాటకరోషహారణపరభీషణవేషవిభీషణసేవిత ॥రా॥ దశము ఖగోత్రసురేంద్రా । ఫలదాక సద్గుణసాంద్ర। పశుపతి ప్రియసరహాసి తముఖాంబుజ ॥ శశిధర రవిలోచన కారణ శ్రీ ॥రా॥ కలుషహరణసర్వేశా రాకమచర్లాద్రినివాసా ॥ సలలితనీలోత్పలశ్యామల సంకలితోత్సవ వెంకట దాసార్చిత ॥రా।

కీర్తన—ఆటతాళం

గిరిజానాయక పరమదయాళో ! గురువిక్రమవిస్ఫురితనిశాచరకరివ మూహభాస్వరకేసరా ॥గి॥ అతులిత బహుసంచిత దోషాయుత । పతిత పావనపవిత్రపరమేశ్వర ॥గి॥ అనవరతాశ్రిత జనపరిపాలన । ఘనతవితరణ సన్మునజనజీవన ॥గి॥ అపరిమితానంద సదా సత్కృప మానసధర్మపరాయణశ్రీ ॥గి॥ అమరవినుత రాకమచర్లాధిప । సుమశరమద హరసుభగచరిత్రా॥ గిరిజానాయక॥

కీర్తన—ఏకతాళము.

జయజయగిరిధర సారసలోచన స్వామిపాండురంగా । భయహరసురపద్మనాభ ... కరవరసుకుమారా గంభీరా ॥జయ॥ నిగమవినుతశోభిమానగ సుతవందన ... భవగాత్రా । అగణితగుణనుజనాస్పద మృదుపదవిగతసర్వదోషావిశేషా ॥జయ॥ పరమాదరభూసురపరిపాలన పన్నగారివాహాశకరుణాకరరాకమర్లాధిప సురవరనుతనామా రామా ॥జయ॥

కీర్తన—ఆటతాళము.

నారాయణవాసుదేవముకుంద-రామగోవింద ॥న॥ కారణకార్యవిచారరమాధిప - మేరుధరసమధీరదయాపర॥న॥ సంసారాసాగరోత్తారశరధిగంభిరా । సామాజవైరీ గర్వవిదార । వంశధరామర వర్ణిత సద్గుణకంసహరణ భూకాంతరమాధవ ॥న॥ నగరాజకన్యాకనుత నామ । వైకుంఠధామ । నారదావందితమునికామ । నిగమవినుతపన్నగరాట్తల్పక అగణితవైభవ ఆశ్రితపోషా ॥న॥ పరమసుందరదీనపాల । కరుణాలవాల భావాజజనకపుణ్యశీలా । నిరుపమసుందర నీరజలోచన । పురుషోత్తమపరిపూర్ణకటాక్షా ॥న॥ దివకారకోటిదివ్యతేజ । సుర ల్పభూజ । దీనారక్షణ దివ్యానమాజ । వినతానుజవాహనబుధజీవన । ఘననిభాంగ రాకమచర్లాధిప॥ న॥

కీర్తన—ఆటతాళము

పలుకావదేలా । గోపాలనాతో పలుకావదేలా ॥ప॥ కలికికన్నులవగకులుక మెఱుకువను । పలుకులయమృతములో లుకగనాతో ॥ప॥ ఘనకప్పురపుకు చలను గలచిరు । నవ్వునననుగనుగొని చనవు నెనయగను॥ప॥ కోరికలరవయ్యారంబుననుజేరి కేమరి సారెసారెకును ॥ప॥లలితసుగుణచిటకులవుటఖేదన । కలిమిబెలయువెంకటదాసునితో ॥ప॥

కీర్తన—ఆటతాళము.

ఆయాహి నందగోపాల । నవనీతచోరనవరసకృత్కల్లోల ॥ప॥ మాయ వారణ సదుపాయనిరంతర । కామకోటి కలితసుందరరూప ॥ఆయా॥ పరతత్వ కారణనామ । లోకపావన సద్గుణధామ । సరసిజలోచన శంఖచ క్రాంకిత । పురుషోత్తమమానంద భవభయహరాహీనశేష ॥ఆ॥ కేశవహృదయ విలాసా । దేవచిన్మయపరబ్రహ్మప్రకాశ । కేవలసద్గుణ పావనపాదాబ్జ దేవ దేవ సర్వదీనదయాపర ॥ఆ॥ పరమశోభితయదువీరా సర్వదురితహరణనగధీరా పరమాత్మలోకేశపంకజలోచన । సరసరాకమచర్లస్వామి యోగానంద ॥ఆ॥

కీర్తన—ఆటతాళము.

పాహిపాహి వేంకటేశా । స్వామిభక్తప్రకాశా ॥ప॥ యేహి యేహి దేవయిందిరనాయకా । మోహనరూపశుభాంగా । సమోసుప్రసంగ ॥పా॥ అరవిందనాభ మీ చరణాంబుజముసేవ మరిగినకరుణించరాదా । మాటగు రిదోచలేదా ॥పాహి॥ భారమునీదానిసారెకు వేడిన । నేరములెన్నపనేమిమా టలు నిలుపావేస్వామి ॥పా॥ శ్రీమోములాధీశ చిత్తా సుకుమార । కామిత ఫలదారా సుతకలితవిధాతా ॥పా॥

కీర్తన—ఆటతాళం.

సరసిజదళలోచల । వాసుదేవ సజ్జన భవమోచనా ॥సరసిజ॥ తరమ సుందరభవ్యచరణసరోజాత । సురనాథసేవిత సుందరరూపక ॥స॥ మానిత సుఖదాయకా । వాసుదేవ మహితలోకనాయకా శ్రీనివాసరాజశేఖరసత్ప్రి యదీనజనావన దేవారిభంజన ॥స॥ కుంజరరిపుభంజనా । వాసుదేవ గురుజన హృదబ్రంజనా । కంజాతభవనుత ఘనరత్నమయదివ్య మంజీరమృదుపాద మానితసుకుమార ॥స॥ ప్రకటితఫలదాయకా । వాసుదేవ బ్రహ్మాదిసుర నాయకా । సకలచరాచరి సన్నుతసద్గుణ । నికరరాకమచర్లనిలయవాసు దేవ ॥సర॥

కీర్తన—ఆదితాళం.

కమలాక్షసద్గుణధామ । సన్నుగన్న శ్రీదశరథరామ ॥క॥ అమరేంద్రవినుతసదానందమానస । సుమశరశతకోటి సుందారరూపక ॥త॥ దినకర వంశాబ్ధిచంద్రా । భూమితనయవల్లభ రాఘవేంద్రా । మునిజనసముదాయ

మోహనసుకుమార సనకాదియోగీంద్ర చిన్నుతచారిత్ర ॥క॥ అరవిందపం భవవినుతా । పరమాధారధార్మికనిరతా । సరనాథముల్లోకనాయకసర్వే శసరసరాకమచర్ల స్వామిసీతారామ ॥క॥

కీర్తన—అటతాళం.

నారాయణపన్నగరాట్తల్పక సారసదళనయనా ॥ప॥ సూరినముద యాధారపదాంబుజచారుసుందరాంగా ॥నా॥ శ్రీసతికుచయుగ కుంకుమపంకిల భాసురకరకమలా । వాసవసుతకమలాసనసేవిత దాసహృ దయవాసా । విలాసా ॥నా॥ సతతానంద ప్రతిసముపార్జితసకలాసన నామా పతిత । సముదయాపావన సద్గుణభక్తసులభ రూపాలభూపా ॥నా॥ బలభి న్మణికోమలరుచిరాజిత భవ్యనీలదేహా । తళతళ ప్రదత్నాంచిత కంస్తుతలిత ద్యివక్షా సుదీక్షా ॥నా॥ గిరిధరి కేశవ పరమసుఖోదయచరిత దివ్యశాంతా కరుణాకరరాకమచర్లాధిప తరణికోటితేజా విరాజ ॥నా॥

కీర్తన—అటతాళం.

బృందావనగోవిందా । సేవకబృందావననాయక ॥ప॥ నందర్భాకము చుకుందార్చిత । బ్రహ్మసనందనాద్యుత్తమానందాదివందిత కుందకుట్మలరదనశర దరవిందనయనముచుకుందమోక్షద సుందరాహ్లాదయా రవిందమిళింద కేశ వనందితామర ॥బృం॥ ధీరాంచిత సుకుమారా పరవుపకారాయదువీరా । నారాయణధర్మకారణజనహృద్విహారసరిద్విహారా । దారిద్రదోషవికారదూ రకభవతారక సంతతధర్మప్రదాయక । నిజజోద్భవనిఖిలసురగురునారదాది మునీంద్రసేవిత వారివాహగంభీరనరశృంగార భవ్యసుసారసేక్షణ ॥వృం॥ జ్ఞానోత్సవసువిధానోన్నత యాదీనార్త్యాఘసదా- నానాదీనానిధానామ హానియ్యథ్యానాంచితమోదా । మానాస్పదగోపమానినిసముదయమానా పహావేణుగానాయతవశ । శ్రీనికేతనశంకరానుష్టానుకారణ సర్వలక్షణదా నవమదహరణవిక్రమ భానుకోటిసమానతేజ ॥వృ॥ నీలాంచితగోపాలా న దయవిశాలోన్నతభాషా । నీలోత్పలశ్యామలవర్ణన వరలీలమానుషవేషా శ్రీలాలితరాకమచర్లసంచారక బాలేందువదన విశాలలోచనకృష్ణ । పాలి తామరజాల సురఖెల కరుణవిశాలవరమసుశీలయా క్రీడ బాలమానసఖేల వేంకటదాసపాలన ॥వృం॥

## కీర్తన ఏకతాళం

శరణార్తిని మీదరిశన మొసగితే మురసినుతించేటిదెన్నటికో - సరసిజాక్షమీస్మరణశాయ నాదురితము బాయుటయెన్నటికో ॥ప॥ మిరహాందుచుమరియితరేతరముల మరచియుండుటదియెన్నటికో । పరిహారంబుగ ప్రారబ్ధంబుల పారదోలుటదియెన్నటికో ॥శ॥ కరమొప్పగమీ కథలుగణింపగ కామములుడుగుటయెన్నటికో । లిరముగానియీసంసారాంబుధి దాటి తరించుటయెన్నటికో ॥శ॥ నేననువభిమానమునూనుచు నిన్నుభజించేటి దెన్నటికో । కాననితత్వము బూనుకమిమ్ముల కన్నులచూచుటయెన్నటికో ॥శ॥ అన్నిజన్మములకంటినకర్మములెన్నికతెంచునిదెన్నటికో । వన్నెగుల్కుబహు వైభవమునమీసన్నిధిజేరుటయెన్నటికో ॥శ॥ వైబలురాగ్యముభావంబున గనినిలుకడగాంచుటయెన్నటికో । చెలుగుచుఅంతర్లక్ష్యంబున నినుచింతన చేయుటయెన్నటికో ॥శ॥ వసనొప్పగమీచలనమనంబునునించియుండుటదియెన్నటికో । వెలయగరాకమచర్ల స్వామివని పలుమరుబాగడేదెన్నటికో ॥శ॥

## — కీర్తన ఆటతాళం —

దాతావునేతావుధర్మశాలివీవు నాతండ్రినామీదదయవుంచరా ॥ ప॥ నీతలంపుగణింపలేనయ్యా । మరిబ్రహ్మవ్రాసిన వ్రాతఫలమును నీదెకదనయ్యా। సర్వజ్ఞుడనుచును ।భూతలమునపురాతనులుమీచాతురికి మరిమెచ్చుచుందురు । గౌతమాదిమునీంద్రవందన కరుణజూడగదయ్యనాయెడ ॥ ద॥ కరుణించిదాసుని వెరవకన్నమాట స్థిరమాని చేతులోచెయివెయ్యరా । వరమశోభితచారుమృదుచరణా । బ్రహ్మాండనాయక వరసుఖప్రదచరితశ్రీరమణా । మహానియ్యసుందరనిరతిశయసర్వేశభాసురచరితదివ్యస్వభావగిరిధరసురవరస్తుతవిభవకారణ సూరిజనమందార కేశవ ॥ద॥ కలికికృష్ణమ్మయామలిదీరనాతోడ కలసిమెలసియుండుమలసుందరా । తెలసెనీదయదేవదారవంటి । వెంకటదాసుని చెలిమి జేసినకథలుగనుగొంటి । మరిలోకమందు వసలలితంముగ నీదునామము సన్నుతించెదనిశ్చయంబుగ । నలిననాభమహాత్మ మురహర కలితరాకమచర్లమందిర ॥ద॥

## కీర్తన—ఆటతాళం.

అబ్బబ్బా నాయందు దయరాదా యెరామయ్యా - తబ్బిబ్బు జెందితి
నమ్మి యశేజాలనున్నేలుకొమ్మి - గొబ్బున యిందాక రమ్మి గురుతుంచు
సుమ్మీ ॥ప॥ నిబ్బరంబుగ నిన్ను దలువగ నెనరు నేటికి రాకపోయెను - వుబ్బు
చును మహారాజవనుచును బొబ్బ పెట్టిన పలుకరించవు ॥అ॥ తనువు నీదనుకు
న్నాను సుమీ - తాపసార్చిత నన్నేలుకొమ్మి - మనసులో నిన్నా నినమ్మి మ
రువాను రమ్మీ - వినుతి సేయుచు దినదినంబున వేసటాయెను గాసి జేయకు -
పనికి మాలిన నరుని బ్రోచుట బరువు గాదిక యెంతమాత్రము ॥అ॥ నిన్ను మె
ప్పించ నేడు నాతరమా - నన్ను బ్రోచుట నీకు దుస్తరమా - యెన్నుచుండగ నీ
కు సంబరమా యింతేన ప్రేమా - యెన్ని కలరగ దాసజనముల కన్నవారల బ్రో
చినావని విన్న సాక్షులుగన్న నిజముగ వేరు శాయకు దీనుడనుచును ॥అ॥ సర
సరాకమర్ల విహారా - స్వామి వేంకటదాసాధారా పరమశోభిత వరమణిహా
రాభాసురోద్ధారా - సురమహేంద్ర వరప్రదాయక సూరిసముదయ ప్రాణనా
యక పరమశోభిత శార్ఙ్గనాయక పాహి పాహి ముకుంద మాధవ ॥అ॥

కీర్తన — ఆటతాళం.

దశరథరామ రాజేంద్రా - నన్ను దయజూడు సద్గుణసాంద్రా ॥ప॥ కుశ
రామనోజ్ఞాన విశదవిస్తారక పశుపతిప్రియ భవ్యరశిక మనోహర ॥ద॥ ఆగమ
తత్వవిచారా - భవభోగవర్జిత మణిహారా - నాగరశయన సురాగమ పూజి
తభోగిశయన సురవృంజరంజిత నామ ॥ద॥ వండిత హృదయా మమోదా -
భవఖండన భక్తప్రదాతా - కుండలిశయన యాఖండలసన్నుత పుండరీకాక్ష
బ్రహ్మాండనాయక హరె ॥ద॥ పరమపావన పుణ్యశీలా - దురితహరణ భక్తలో
కపాలా - ధరణి వేంకటదాస తత్పరపదయుగ - సరస రాకమచర్ల స్వామి యో
గానంద ॥దశ॥

కీర్తన — ఏకతాళం.

మురళీధరా । దామోదర ॥ప॥ విషధరనుత దుర్విషయ వారణ సద్వి
షయజనాచ్యుత వేదవేద్య ॥ము॥ మహిత విభవ పద్భవ సనిరంతర హిత గుణో
న్నత విమల చరిత ॥ము॥ శంఖచక్రధర పంకజాక్ష యేణాంక వదన బుధశంకర వర
వరలక్ష్మీశ్వర పరమనదాంతరస్థిర మందిరగిరిధర కేశవ ॥ము॥ సుమహిత
వైభవ కమలనయన రాకమచర్లాధిప రాజతేజ ॥ము॥

కీర్తన—ఏకతాళం

నరనాయక శ్రీధర పరమేశ్వర నారాయణ శ్రీనందకుమార ॥ప॥ వరశుభకరనవవారిజనయనా । పరహితకారణ పన్నగశయనా ॥ప॥ ఘనవితరజనకామితఫలదా-వనజేక్షణపదవర్ణితనిరతా ॥న॥ నగరకులాంబుధిజలజదినేశా-అగణితవైభవ యధికవిలాసా ॥న॥ శ్రీకరరామ చర్లవిహారా ప్రాకటవైభవ పరమోదార ॥నర॥

కీర్తన—ఏకతాళం

నీవాడను దేవకినందనా । నను బ్రోవవె దేవకినందనా ॥ప॥ యెందు బోకనీయందుచిత్తమింపొందియుందిగోవింద దేవకి ॥నంద॥ పంతమాననన్నేలుటకును బలవంతమా యెంతని వేడుదు యేమి సేతునీమంతనమింతని మరువను దేవకి ॥నంద॥ కోరితినిని తలచితలచి వేసారితి - పేరశానివలె వేరు జేయకని సారెకు వేడితినదయా దేవకి ॥నంద॥ నేరమా కడుదీనుడను చూనిస్పారమా - కారణగుణ రాకమచర్లాధిప - మారుబలుకయనుమానము దేవకి ॥నంద॥

కీర్తన—ఏకతాళం.

వాసుదేవ శ్రీవైకుంఠాధిప దాసదాసుడనురా - వాసిగ సత్కృపజేసి యేలునినుడాసి బ్రోవగనరా ॥ప॥ కేశవవామకవాసవవందన భాసురదరహాసా । శ్రీసతిచిత్తవికాసజగన్నుతసేవకపరితోషా ॥వా॥ నీపదపద్మముజూపకున్న క్షణమోపజాలగదరా । శ్రీపరమేశ్వర చిన్నికృష్ణనిను సేవించెదరార ॥వా॥ దాసునివెఫలదాయకుడవు ధర్మాత్ముడటగదరా । నీపదపద్మము నిజమనినమ్మితి నిలుకడగనుగొనరా ॥రా॥ చక్కనయ్యనాదిక్కు మొగంబయి చూడరదయతోడా । వెక్కనమొందితి వేదవేద్యనే దక్కితినీవాడా ॥వా॥ అక్కరగలదొరవని వేడితి నన్నాదరించరార । మ్రొక్కి భజించెదమోహనాంగనా దిక్కునీవురారా ॥వా॥ రారాబవాలుదయలారగయికనను జేరరదయతోడా । సిరిగల రాకమచర్లస్వామివై చెంతనుండరార ॥వాసు॥

మంగళహారతి—జుల్వా తాళం.

మంగళంపాండురంగతె । జయమంగళంపాండురంగతే ॥ శుభమంగళకరుణాంతరంగాజయజయ ॥మంగ॥ప అంగజోపమసుందరా -నీలాంగనీను

తపురందారా-దివ్యశృంగారత కనకాంగవభూషణ ॥మంగ॥ నందయశోద బాలక - ఖిలిందశతరునరాలక- గోవిందవిరాజిత వేణుగోపాలక ।మంగ కంసచాణూరమర్దన-యదువంశపరిజనవర్దన - సువర్శింపధారణవారిసహిత గోవర్దన ॥మం॥ పాకటభవతారక బుధలోక మానసచోరక - శ్రీకరరాకమచర్లవిహారక ॥మంగళం॥

ఉ. శ్రీగురుసత్యశీలవర శిష్యగణస్తుతపాలధర్మ సం
బోగదయాలవాల యికపోషణ సేయగదయ్యమమ్మోల
న్బాగుగ నేలుకోమ్మ భవనాశములన్బడనీకకారి వే
రాగదవయ్యభక్తిమది రంజిలజేయ వెనీక్ర మొక్కెదన్

మనోబోధకీర్తన—అటతాళం

వనజాక్ష నేడు మీదరిశానమిమ్మని మనవిశాయనెమనసా॥శ్రీహరిని జేరిమనవి ॥వ॥ పనికిమాలిన తుచ్ఛతనువు కాశించలేదని నేడునయతో డనయముగానబోధించి ।వ। దినదినమును చిత్తమున వేరుజూచినను బ్రోచువారెవ్వరె-తనయూలపై తప్పదలతూరజనకులుమనసునాటగను నామాటలెల్ల దెలిపి వ॥ పేరకానివలెదూరమెంచితె మనదారి యేగతిజెప్పవె ॥వ॥ గుణుడు రాకమచర్లనిలయుడు ఆరూఢిగను నన్నాదరించువో లేదో ॥వ॥

గీ॥ జన్మజన్మాంతరములైన । సంచితముల-బాపగాజాలుహరినామ
భజనశాయ।ననుచుమదిలోన నమ్మికననుదినంబు - బజనజేసెద
పాపంబు బాయుకొరకు ॥

కీర్తన—అటతాళం

రామయ్యరామయ్యసీతాపతె- రామయ్యరామయ్య ॥ప॥ దేవామదినీపావననామము జీవనమనినమ్మి సేవింపదలచితి॥రా॥చుట్టుకున్నమాయ పట్టువదలవాయెకట్టాడితనామాయె ఘనుడావుదయశాయ ॥రా॥ బవసాగరముదాటె వినరాను యెవరీని వేడుచు యిందిరనాయక ।రా॥ తోచనినరుడానుతోలుగాక ననుదయచెదవా దయదాచెదవోస్వామి ॥రా॥ కపటమెందుకు బుద్దిగరుగాదునాయందు నిపుణాముదెలియాను నిన్నెనమ్మినాను ॥రా॥ షరులవేశగలేను బహురోశియున్నాను హరిసాక్షిస్వామినిక

న్న ఆవులు లేరు ॥రా॥ మరచియున్న మాట మరియాదగాదా నిధరణీలోపల
గొప్పతగువు బెట్టెదనింక ॥రా॥ ఆడుగూట నేరమ అయ్యో నిస్సారము కొడు
కానునసుబోధిక కోపమేమియిందు ॥రా॥ నేరాని నరుడానుని న్నే నమ్మినాను
గారాడమాయెను కమలదళేక్షణ॥రా॥ముందాదిటి వారలయందునీ చిత్తా
ముపొందినవిధమేమొ బుద్ధికిదోచదు॥రా॥మంచిడనుచు నిన్ను మరిగీ నభ
క్తులమంచివస్తువలేమి లంచమిచ్చిరినీకు ॥రా॥ నాయందె నిర్దయ శాయగ పని
లేదు నీయాధినమనీ నెరననమ్మియున్నాను ॥రా॥శరణన్న వారాల నిరతాము
బ్రోచెటిదొరవనినమ్మితె దూరము జూడకు ॥రా॥ వివరంబు నేరాను యెవరీ
తో సరిరాను అవనిరక్షకనీవె ఆదరించవలె ॥రా॥ వెరచితిమరువాకు వేరేమి
దలచాకు పరమపావననాదు ప్రాణసఖుడనీవె ॥రా॥ తహతహ మసుచును
తాళజాలనుబుద్ధి మహితవిచార నీసహంబుజూపక ॥రా॥ నందకుమారక
యెందుకు దయరాదు మందికవ్వగించ మనసాయెననీకు ॥రా॥ నిబ్బరమాయె
నునీచులవేడను అబ్బబ్బనీకింత అభిమానములేదా ॥రా॥ నీకన్న ఘనులు
యేలోకమందులేరు - నీకుతక్కువగాదు నిజముగ నన్బ్రోవ ॥రా॥ బయ
హారనిన్ను నమ్మి పరులనువేడితె - ప్రియుడవైనందుకు భిడియమింత లేద॥రా
దాసుని చిత్తము వేసాటదోచెను నేసాక్షినేజేయు దోసాములెన్నాకు ॥రా॥
ఎవరన్నజయమేమి వివరంపు నాతోడ-అవనీశ నాబుద్ధి నానంద మొసరింప॥
రా॥ అందీయలును పాదమందు ఘల్లుమ్రోయ-సుందారరూపనా ముందా
టనిలుపగ ॥రా॥ దురితహరణచారు చరణసరోజాత బరితరసాస్పద పావన
చారిత్ర॥రా॥ దేహము నీదాయె దీనదయాపర మోహించినినుగందు ము
ద్దులరంగయ్య ॥రా॥ చెలువైనన గుమోము చెన్నొందు పరమేను సాదసు
గకన్నుల చూడగోరినాను॥రా॥ ఘల్లానియశోద కన్నూలజూడగ పుల్లాన
మునమరి పురుకులాశివతండ్రి ॥రా॥ రాసమందు గొల్లర మణులతో గూడి-
డాసివిలాసము జేసిననాతండ్రి ॥రా॥ సరసరాకమచర్లహరివయ్యి దయతో
డదరణివెంకటదాసు కోరములిచ్చినతండ్రి ॥రా॥

సీ॥ శంకరపార్వతీశార్వాణిపరమేష్ఠి - అర్జునప్రహ్లాద అంబరీష
వ్యాసనారదశుక వాల్మీకభీష్మక - అక్రూరకరిగరుడాంజనేయ
ఆదిత్యవిదురఘంటాశ్రవసపరాశర - బలివిభీషణధ్రువ పుండరీక

కశ్యపాత్రివశిష్ఠగౌతమభరద్వాజ - చలగు విశ్వామిత్రజామదగ్ని
ముదలుగాఁగలగన పతిముఖ్యులైన♦ప్రాజ్ఞులను బ్రహ్మర్షులను
పరమమునుల - పండితులకవులపుణ్యులబద్రియతుల భక్తియుతుల
సుమదిలోన ప్రస్తుతింతు.

కీర్తన ఆటతాళం.

నోటిమాటకైనగాని నోచనైతినయ్యయ్యో । మాటికి నీమనసు
లోనమర్మమెందుకయ్యయ్యో॥నో॥ప॥ గొప్పకరుణనీకుగలిగి గుప్పుచుండె
దెప్పుడో । తప్పుగాన్నకదాసుడనుచు తగనహించుదెప్పుడో ॥నో॥ మంత
నంబులొలఁగలుగు చింతదీరుటెన్నడో । నన్నుతింతునాదుకోర్కె చక్కజే
యుటెప్పుడో ॥నో॥ మరుగుమాటలేకనన్ను మండలించుటనిక్కమో సర
సరాకమచర్లశైల స్వామిమాటచొక్కమో ॥నో॥

సీ॥ కామములబోకయితరసంగతులులేక♦నామసంబునహరిమీఁదప్రేమ
సదరి ♦ నేమమునబూని శ్రీరామరామయనుచు♦భజనజేసెదపాపం
బు బాయుకొరకు.

కీర్తన—ఆటతాళం

పరమునందునఁగదరా । హరినీ ॥ప॥ కుదురగుభవముల జెదరిననజనము
ల ఆదరకుమనుచునుఆదరించగల ॥ప॥ అరుణకిరణముల వరసిననఖములదు
రతతిమిరమునుదొలగించెటినీ ॥ప॥ పరిపరివిధముల బహుళభక్తిమును సుర
లుమునులునంస్తుతిజేసెటినీ ॥ప॥ అతులితమతినువ్రతదాయకమైజత బా
యక శ్రీపతిసేవించెటినీ ॥ప॥ నయ్యారంబుగ సరములిచ్చిబహునెయ్యమ
లరపణిశయ్యనుండుమీ॥ ప॥ నారదుడుఘనాన్నగరాగమున ॥ సారెకుగాన
ము సలుపుచున్నమీ ॥ప॥ శాశ్వితకరణసౌఖ్యభావమున విశ్వమందుకడు
తెలసినమీమ్మృదు ॥ప॥ పావనమగవసుదేవునినతికిని జీవనమైమును జన్మిం
చినమీ ॥ప॥ ముందుగజనసమ్మోదమునొందగ నందయశోదానందమైన
మీ ॥ప॥ జోడుబాలులనుగూడియాడుచును వేడుకబాలక్రీడలునల్పి ॥ ప॥
చల్లాటంబుననల్లి జల్లిగను ఘల్లుఘల్లుమని గంతులువైచెటి ॥ప॥ ఝల్లని
చిత్తముసౌఖ్యమునొందగ మెల్లనగోపకులెల్ల భజించిన ॥ప॥ పనజపత్రా

ధ్వజకేతనమున వనరగబృందావనభూషణమగు ॥ప॥ భరతశాస్త్రమునునర యగమురయుచు । స్థిరముగ కాళియుశిరమున నాడిన ॥ప॥ మేటిగానుఅక్రూరుడుమెచ్చియు నీటిలోగనుగొని నిలచిభజించిన ॥ప॥ స్థిరముగ రామచంద్ర స్వామివని । ధరణిలో వెంకటదాసుడుదలచిన ॥పదము॥

క॥ శ్రీదేవదేవచిన్మయ ♦ నాదాదిమపూర్ణరూప నారాయణ ♦
వేదాంతసారనిర్గుణ ♦ వేదోద్ధరపాపహరణ వేంకటరమణా.

—కీర్తన—అటతాళం.

చక్కానిశ్రీకృష్ణ రారా! నీకు[మొక్కెదానుయదువీరా॥ప॥ పెక్కుమాటలు నేరబిడియమేమియు లేదు దిక్కునీవనుకున్న దేవుడవనివిన్న ॥చ॥ ముందూగనన్నాదరించూ । నాయందుసత్కృపగుమ్మరించూ । పొందూగమీరూపమందు మరులు జెందియుందినా చిత్తామునందకుమారక ॥చ॥ నన్నురక్షించెటిదాతా! సుప్రసన్న భాగ్యసమేతా । పన్నాగశయననీసన్నిధిజేరితిగొన్ని మాటలకైన గురుతుంచునాయందు ॥చ॥ పరమసుందర దివ్యచరణా । లోకపావనఘనముక్తాభరణా । వరమోదిమానన సరసిజదినకర సరసరామచంద్రస్వామిశ్రీహరినేడు ॥మ॥

మ॥ హరిరుద్రాది సురల్నవగ్రహము లాష్టాంగాది యోగవ్రతు
ల్దర వర్ణాశ్రమ యజ్ఞదాన జప సంధ్యావందనాది క్రియా
చరణల్సప్తసముద్రముల్త్రివిధ దీక్షా బ్రహ్మవిద్యా ధురం
ధరులు న్వేదపురాణశాస్త్రములు సీతారామనివేకద—

కీర్తన—అటతాళం

పదముమదిలోదలచెదనూ । నినుప్రస్తుతించికొలచెదనూ ॥ప॥ అదరుగదిరిమది చెదరినవారికి విదితసౌఖ్యసంపదలొసగెటినీ ॥ప॥ మంచిదనుచు పొగడెదనూ! బహుమమతలోడనెగడెదనూ । వంచనలేకదలంచినవారల నంచితములవడలించిబ్రోవగల ॥ప॥ లలనమెల్లమానెదనూ మోములహరిజతగూడెదనూ కలితయవాంకుశజపతితపతా కహలముఖరేఖాలంకృతము గునీ ॥ప॥

శా॥ నాకాధీశసుతాభిలాషహారి శ్రీనారాయణా కేశవా

యాకాశంబునువాయువగ్నిజలము న్నాభూమియుఁ గూడియు
న్నీకాయంబని తెల్యనెవ్వరినశం నీవారశూకంబునూ
త్సూక్ష్మాకారంబది జ్యోతిరూపమిదినే నందంబుతోఁ గొల్చెదన్-

— కీర్తన—చాపుతాళం —

పంకజాలీధరమహేశపార్వతీశశంకరా । సంకటాబవాబ్ధితరణసరస హృద్వి శంకరా ॥ప॥ అంబరంబరార్యచింతితానందదాయకా । శంబరారి గర్వహరణ సకలలోకనాయకా ॥ప॥ విలసితైశ్వర్యవిబ వహితశాంతలక్ష ణా । కలితసుందరవేషసర్వకారణా విచక్షణా ॥పం॥ పటుపరత్రితాపధర్మ ఘటనభక్తపాలనా । నిటలనయనదేవదేవనిఖిలసుజనదివనా॥ పం॥ శ్రీజగ న్నివాసభవ్యచరితనీలకంధరా । రాజరాజసఖమహాత్మ రాకమచర్లమంది రా॥ పం॥

శ్లో॥ సమచరణసరోజం సాంద్రనీలాంబుజాతం
జఘననిహితపాణిం మండనంమండనానాం
తరుణతులసిమాలా కంధరంకంజనేత్రం
సదయధవళహాసం విఠలం చింతయామి।

కీర్తన—ఆటతాళం.

వసుమతీశనవవారిజాక్షశ్రీ । దశరథసుతరామా । అసురహరణశేన ణాగతరక్షణ ఆశ్రితజనకామా ॥ప॥ కుశలమానసోల్లసిత మాలసాభ్యసమా గమభూషా ॥వ॥ వినుతజనాంతక విమలచరితఘన సమరవిజయనా సుంద అమితశాంతగౌతమసతిరక్షణ విమలముఖసోమా ।సుమహితశోభితదయా రమృదుపద కమలనాభశ్రీకరపరాత్మక ॥వ॥విరహితాద్భుతస్ఫురితలో లా। రసబరితపుణ్యశీలా । నిరతిశయసభాసురవరపోషణ సఖిలమానీ । నిర గురుతరవైభవకునలయేశ శ్రీధశరథసుత దైత్యాంతకభీకర ॥వ॥ పురుషో త్తమసంపూర్ణభావ దుస్తరభవభయదూరా । స్థిరవరరాకమచర్లవిహారక శ్రీరఘువరరామా । వరశుభకజరశ్రీవైకుంఠాధిప ధరధర వెంకటదాసవశీ కర ।వసుమతీ॥

శా॥ శ్రీరామామణిపాణిపంకజమృదు స్నీతజ్ఞపాదాబ్జక్ష్మం

గారాకారశరీచారుకరుణా గంభీరసద్భక్తమం
దారాంభోరుహచారులోచనకళా దారోరుసపత్నృధా
హారావారవిహారనాదురితముల్ బరజింపునారాయన.

— కీర్తన — ఏకతాళం. —

నగుమొగమికజూవు । రామని నగుమొగమికజూపు ॥న॥ నిగనిగ కాంతులు తొగలరేనిజిగి । దెగడిపొగడుసొగసులుగుల్కెటినీ ॥నగు॥ అతులితవిబవోన్నతఛాయకమై । సతతశర్మసంచితములదోలెటి ॥నగు॥ దండిరుచులగలకుండలదీప్తులు । గండభాగముల నిండివెలయనీ ॥నగు॥ కొలుకులబహుదయలొలుకసేవకుల కలరిసౌఖ్యసత్ఫలములొనగునీ ॥నగు॥ తగుతగునని సాంవునిగనిగమాదులు మిగులనుతించెటి జగధీశ్వరనీ ॥నగు॥ వారిజాక్షబహవారధితారక కారణవరరాకమచర్లాధిప ॥నగు॥ ధరణిలో వెంకటదాసవశీకర వరమానందస్ఫురితసుఖోదయ ॥నగు॥

మ॥ కడకున్నాయక వేయునోళ్ళుగలయా కాకోదరాధీశుడుక్
కడముట్టన్నినుతింపలేకనుడివె గ్గలంగనొప్పారుమి
మ్మడరక్ సన్నుతిసేంయునాదువశమే యజ్ఞానిలోభాత్ముడక్
జడుడన్నజ్జడ నేకజహ్ముడజన స్తభ్యుండ నారాయణ.

కీర్తన—ఆటతాళం

పావనమైవున్నదయ్యారామనామమునకలజీవనమైవున్నదయ్యారామనామము ॥ప॥ యేవేళనినులిచ్చునయ్యారామనామము । ముక్తిలోవిలుగలుగజేయునయ్యారామనామము ॥పా॥ సురలుమునులమరులుకొన్న రామనామము । ముందుగిరిజాకునమ్మాన్యతమైన రామనామము ॥పా॥ హరిహరబ్రహ్మాంతకాము రామనామము । శోభస్కరమ్మునై చెలువందుచున్న రామనామము ॥పా॥ పంచభూతమయమైనాదిరామనామము । ప్రస్తుతించితెపాలించునయ్య రామనామము॥ పా॥ సంచితాముదొలగజేయురామనామము । భవసాగరముదాటించేదిరామనామము ॥పా॥ పరతత్వకారణమైన రామనామము । పరమానందకరమైన సీతారామ నామము॥ పా॥ స్థిరముగానన్నేలునయ్య రామనామము । రాకమచర్లవాసునిపేరసీతారా

మనామము ॥పావన॥

శా॥ నేనీదాసుడనీవె నాపతివి నిన్నే కాని నొండెవ్వరిన్
ధ్యానింపన్ స్మరియింతనట్లగుటకున్ వానేర్పు చందంబునన్
నీవా మస్తుతులాచరించు నెడల నేతప్పులున్ గలిగినన్
వానిం లోగొనవయ్య తంత్రివిహిత వ్యాపార నారాయణ॥

కీర్తన—ఆదితాళం

అన్న వచ్చునో నాయన్న వచ్చునో ॥ప॥ చిన్నిముద్దులకృష్ణ శ్రీధరసన్నుతన్న మహాత్మగిరిధర సన్నుతామరనివహాగ్రణ్య సంపన్న దేవతమాధినాయక ॥అన్న॥ అప్పవచ్చునో రామప్పవచ్చునో - వప్పుగా త్రేపల్లెనందుని మెప్పురవ్వలతుప్పముద్దుల - తెల్పనైనన్నాదరించెటి గొప్పహరిరామప్పమాధవ ॥అ॥ ననుజేరునో - యాకొన్న మీరునో -వన్నె లెక్కవగలిగిలిగనావన్నులకుమరిధాపెతానై- కన్నవారల నెల్లబ్రోచెటి కలితరాకమచర్లవాసుడు ॥అన్న॥

మ॥ నెరయనిర్మలమైననీస్తుతికథానీకంబుపద్యంలో
నొరగుల్ మిక్కిలిగలిగె నేనిముకదున్ యోగ్యంబె చర్చింపగా
కురుదంబైననువంకబోయినకదు స్నుజ్జయిన పేడెత్తినన్
చెరుకుకగోలకుతీసిలేకకలదే చెడెందు నారాయణ.

కీర్తన—ఆదితాళం

పదంబుగందునుకృష్ణా - నీపదంబుగందునుకృష్ణా ॥ప॥ పదంబుబుధసమ్మదంబునిగమాస్పదంబు నామది సదానందముగ ॥ప॥ సరసిజభవసురవరమునులెల్లను పరిపరివిధముల ప్రస్తుతిజెసిన ॥ప॥ సకలలోక ములపతికటార్థములను నికరముశాయగ నిలచిభజించిన ॥ప॥ వరవైభవ మున వైకుంఠంబున స్థిరముగ శేషుని శయ్యనుజూచిన ॥ప॥ మురయుచు నీవగుమోముజూచుచును ఆరయశ్రీపతి అలసటదీర్చెటి ॥ప॥ నందున ముందముకుందుడవని మేలందిగోపకులుముందుబజించిన ॥ప॥ దేవకీవరవసు దేవుడనుతుడని భావించిన గోపాలమూర్తినీ ॥ప॥ వెన్నెలకొరకై చిన్ని బాలులనువన్నుగగూడకపరువెత్తిననీ ॥ప॥ అల్లనాడువేడ్కపల్లెగోపకులవుల్లముగరుగగ ఘల్లనినాడిన ॥ప॥ వదలక మురియదు వనితలెల్లగని మదిలోపలకదు మరిగి

యున్ననీ ॥ప॥ స్థిరముగ రాకమచర్లస్వామి వైధరణిలో వెంకటదాసుని బ్రోచిన ॥వరద॥

మ॥ చదువుల్ పెక్కులు సంగ్రహించికడకున్ జాలన్ గసుజ్ఞానినై
మదిలో బాయకనిన్ను నిల్పదగునా మర్మంబువీక్షింపడే
మొదలన్నాడిదిచారుగందవితతుల్ మోవింగశక్యంబెకా
కదిసారబ్యపరీక్షజూడుకుశలే యవ్యక్తనారాయణా.

కీర్తన—ఆదితాళం

వాసుదేవనీవాడనుననుదయచేసి బ్రోవవయ్యా ॥ప॥ వాసవాదినుత వర్ణితపదయుగ - భాసురవరదలహాసముఖాంబుజ-దాససన్నుతాంగ -భవవిబంగా -ఖగతురంగా-నితాంతవిలాసవిబుధ-హృద్వ్యాసనదయకమలాసనాదిభూసురాదిపోషణ॥వా॥పారావారవిహార జగన్నుతపశుపతినుత నామ - భూరికలుషచయ దూరముకుంద మురారిగర్వపరిహారమురారె-నూరిజనవిపోషా - సద్వేషా - యమితభాషా - సదాసువిచారబవ్యమణిహారమాలసుకుమార మేరుధీరసాకసేక్షణ ॥వా॥ బాలశశాంకుని బావిటలాలసదాలకజితభృంగా-పాలితసుజనజాలస్తుమంచిత శీలదీనసురపాల దయానిధి నీలమేఘగాత్రా సుజనమిత్రా- వర్ణచిత్రా - మహామునిలోల పరమకరుణాలవాల గోపాలబాల శ్రీలలామనాయక ॥వా॥ ప్రాకటదివ్యశుభకరసంతత శాకోదరశయనా - గోకులపాలనుగుణాగణవంద్యవివేకచరితయదువీర మహాప్రభో - లోకజనశరణ్యా - మహితపుణ్యా - సురవరేణ్యా పరాత్పర శ్రీకరరాకమచర్లనిలయసుగుణ్యారారి భీకరఖరాంతక ॥వాసు॥

మ॥ మనమారన్నచలేంద్రజాధిపతికిన్ నమస్త్రాగమాణిక్యమై
మునిపానలదగ్ధరాజతతికిన్ ♦ ముక్తిస్ఫురత్స్వర్గమై
యొనయున్ సాయికశాయికిన్ జననియై యేపారుమున్నేటికిన్
జనమూలంబగుసంస్తుతీనాదుమదిలో జర్చింతునారాయణా

కీర్తన—ఆటతాళం

ఘనమోహనాకారకమనీయ్యహేమాంబర -సనకాదివినుత నామ సదయావైకుంటధామ ॥ప॥కంకణాకేయూరభూష కలితనుందారవేష -

పంకజనాభసర్వేశ భక్తమనోల్లాస ॥ఘ॥ ప్రకటసంతతపుణ్య బస్యభూసు సగణ్య - అకలంకపరప్రావీణ్య అతివైభవా దేవాగ్రగణ్య ॥ఘ॥ దురితరంచయమూర ॥ గురులోకసంచార - సరసరాకమచర్ల స్వామినుజనాధార ॥ఘన॥

శా॥ నీవుత్తురించు చరాచరప్రతతులన్ నిత్యంబునిర్మింపగా
నీవుణ్యాంగన స్వజీవతతుల న్నిత్యంబురక్షింపగా
నీపాదోదక మీజగత్త్రయముల న్నిష్పాపులన్ జేయగా
నీపెంపేమనిచెప్పవచ్చు సుగుణా న్నిత్యాత్మనారాయణ,

కీర్తన—ఆటతాళం,

శ్రీరామజయరామా రామరామా వారణభీతివిరామా ॥వ॥ వారిజసంభవవర్ణితసద్గుణ నారాయణసురనారదసేవిత ॥శ్రీ॥ దశరథరాజకుమారా — పావననిదహముదార - వసుమతీశశ్రీవైకుంఠాధిప — పశుపతినందన పరమదయాళో ॥శ్రీ॥ సురవైరిగర్వవిదారా- సుందారగదదోవకారవరవైభవ శ్రీవాసుదేవశ్రీ కరశోభితరాకమచర్లధీప ॥శ్రీ॥

శా॥ బ్రహ్మాండావలిలోనసత్వగుణివై బ్రహ్మంబునన్నాదిమ
బ్రహ్మాఖ్యంబరతత్వబోధములకున్ భవ్యాధినాథుండవై
బ్రహ్మేంద్రామరవాయువాక్పతులకున్ భావింపరానట్టిమీ
జిహ్వావ్రాప్తులునెన్ననాదువశమే చిద్రూపనారాయణ.

— కీర్తన జంపెతాళం —

పుండరీకాక్షశ్రీపాండురంగా— పండితపోషజనపాపభంగా॥ప॥శ్రీరమాధీశగంభీరహృదయా - చారుసుకుమారవిచారసదయా ॥పుం॥ దీనాపనావనదివ్యతేజా - వేణుగానావినోదసురకల్పభూజా॥పుం॥ రాకామచర్లవరాదివాసా — శ్రీకరాకారఘనచిద్విలాసా ॥పుం॥

మ॥ ధరసింహాసనమైనభంబుగొడుగై తద్దేవతల్ బృత్యులై
పరమామ్నాయములెల్లవందిగణమై బ్రహ్మాండమాకారమై
సిరభార్యామణియై విరించికొడుకై శ్రీగంగసత్పుత్రియై
వరసన్నిఘనరాజసంబు నిజమై వర్ధిల్లునారాయణ,

కీర్తన—ఆదితాళం

హరిధ్యానంబెపరమపదము - సద్గురునిభజించుటేసుఖతరము ॥ప॥ పరసోక్తులహరిస్మరణస్వానుభవ పరవశమతులకు బ్రహ్మానందం ॥హ॥ మోహముసదలుటపరయోగం - సందేహముమానుటమదిత్యాగం- దేహాదిల క్షణపుణ్యభావమె శ్లోకపరాయణచిరపుణ్యులకును ॥హ॥ సంగవిరక్తిమెముక్తి పదం - గుణసంగతివిడరవిరక్తిపదం - అంగీకరముగహరిపాదాబ్జముపొంగిత లంచుట మోక్షపదముశ్రీ ॥హ॥ దాసత్వంబెతత్వార్థం - తనుతానుతెలి యుటెపరమార్థం - వాసిగభక్తులదాసిచాలదయచేసెటి రాకమచర్లనిలయు డగు ॥హరి॥

అవతారదశకం.

మ॥ మగమీనాకృతివార్ధి జొచ్చియసురు స్మర్ధించియా వేధముల్
మగుడఁ దెచ్చివిరించికిచ్చియతని న్మన్నించియొప్పారగా
పగసాధించిన దివ్యమూర్తి వనినే భావింతునెల్లప్పుడున్
ఖగరాజధ్వజభక్తవత్సలజగత్కల్యాణ నారాయణ.

కీర్తన ఆటతాళం

పుండరీకలోచన శ్రీపాండురంగా-మకరకుండలాభూషణనిరతాపాం డురంగా ॥ప॥ అండజవాహనదేవపాండురంగా-దనుజఖండన మహానుభావ పాండురంగా ॥పుం॥ చండీశసన్నుతనామపాండురంగా— మానిమండలానం పూర్ణకామపాండురంగా॥పుం॥ చండకోటిభానుతేజపాండురంగా వృష్ణకాం డజనక దేవరాజపాండురంగా॥పుం॥ విఠలాశిధాపురీశపాండురంగా-నిజసేవ కహృదయావిలాస పాండురంగా ॥పుండ॥

మ॥ అమరుల్ రాక్షసనాయకుల్ కరుణతో నత్యంతసామర్థ్యులై
భ్రమరీదండముమందరాచలమున న్వారిదోనిధిఁ దర్చగా
తమకించంభువనత్రయంబులుగిరుల్ దంతాతళుల్ మగ్గినన్
కమఠనిభైధరియించినిలిచిన జగత్కల్యాన నారాయన.

కీర్తన— ఆటతాళం.

భామినీతోడితేవె - నాస్వామినీతోడితెవె ॥ప॥ భామినినీకొక్కపని

విస్మయించెడ నామనోహరుడైన నారాయణుని దేవ ॥భా॥ దప్పిజెందిపరి తావమొందితిచాల - వప్పగబహురుచులువ్రతిల్లెనెమ్మద్దు ॥భా॥ ఆకలిజెం దితి అతిచింతనొందితి - రాకమచర్లనివాసుని తేవమ్మ ॥భామినీ॥

శా॥ భీమాకారవరాహమైభువసముల్ భీతిల్లికంపింపనను
ద్దామోర్వీన్ గొనిపోయిసీరనిధిలో దాగున్నగర్వాంధునా
హేమాక్షాసులుపీక దాకిజయ లక్ష్మిరాకవింపంగన
భూమిన్ దక్షినదంష్ట్రినెత్తినమిమున్ జింతింతునారాయున.

మోహనరూపక రావోయి - నాముద్దులరంగయ్యరావోయి ॥వ దేహమెనీదయ దీనదయాపర—సాహసమలరనీస్నేహమెగనగొందు॥మో నగుమోముగలస్వామిరావోయి - శ్రీమన్నారాయణయిందు రావోయి జగదేకవీరసల్లనపెన్నిధానామ—తిగమనన్నుతనామ నీరాజదళనేత్ర॥మో చిన్నిగోపాలకరావోయి-ఆపన్నప్రసన్న రావోయి—పన్నగశాయిపాదపదళ మునేడునాకన్నులగనుగొని ఘనముగమురియుదు ॥మో॥ చిరుతబాలకృష్ణ రావోయి—నీసేవజేసెదనిందురావోయి — మరువాకవెరచితి మానసమున బక్తవనరాకమచర్లవాసవాసుదేవా - మోహన॥

శా॥ స్తంబంబందున్నృసింహమైవెడలి యుచ్చండాట్టహాసధ్వనల్
దంభోళిధ్వడవంగ హేమకశిపోదంతాసురాధీశునిన్
శుంబద్గర్బరమువ్రిచ్చి వానిసుతునిన్ శోభిల్లమన్నించియా
జంభారాతికభీతిదెల్పినమిమున్ పూజింతునారాయున.

కీర్తన—ఆటతాళం.

నందనందనా — సనందనాదివందనా—నందనందనా ॥ప॥ యిందిరా మనోజ్ఞబృంగసుందరాంగసుప్రసంగ మందరోధ్ధారి సకలమానివినుతసతన నంద ॥నం॥ వారిజేక్షణా - యమునీరథర్మరక్షణా- ఘోరదుష్టదూరసద్వి చార శ్రీరమావరేన్యనారదాది హృద్విహారనయగుణోదారచరిత ॥నం॥ బవవిదారకా - నిజదాసహృత్విహారకా - అవిరళానంద విబవప్రవిమలా కార సకలవిజనామమోదచరిత జలితరాజమచర్లమందిర ॥నంద॥

మ॥ మహీయున్నాకసమున్నదద్వయపకీ మానంబుగాబెట్టియా
గ్రహమొప్పన్ బలిమస్తకంబాకవద గ్రస్తంబుగాలెమ్మియున్

విహారిరపంగవిరించిశంకరమహావిఖ్యాతదివ్యాకృతుల్
సహజంబైవిలసిల్లువామనలసచ్చారిత్రనారాయణ.

కీర్తన ___ ఆటతాళం.

శ్రీరఘునందనా - శ్రీరఘునందనా ॥ప॥ శ్రీరఘునందనపురగారివాహన తారకనామవిధాన శేఖరదేవ॥శ్రీ॥ పరహితనరవరపాపభయంకర - గురుమానసాంబుజ సరసదివాకర ॥శ్రీ॥ దశరథసత్పుత్రతానసజనమిత్ర - వసుధీశనుతపాత్రవారిజదళనేత్ర ॥శ్రీ॥ జనకజహృదయేశ - సేవాకవ్యాద్వ్యాస సనకాదియోగీంద్ర సన్నుతదరహాస ॥శ్రీ॥ మునిజనమోహన ఘనమోరిజీవనవనజభవార్చితవరసౌఖ్యసంధా॥శ్రీ॥సర్వగుణోన్నతసజ్జనసమ్మతనిర్వాహకాశ్రితనిఖిలపావనదాత॥శ్రీ॥ కాంచనచేలవిరించిసన్నుతవాదపంచాస్త్రజనకసనుంచితగుణశీల ॥శ్రీ॥ తాటకాంతకదైత్య పాటనిపటుశార్యహాటకరత్నకిరీటవిరాజిత ॥శ్రీ॥ రంజితమణిమయపుంజసంయుతపాద - కంజాతమంజీరమంజూరమృదుభాష ॥శ్రీ॥రవికరతక్షకదినరాజవంశోత్తమ - శశిమండలాభవిశాలభాసురహాస ॥శ్రీ॥కీశరక్షకసద్విలాసభారసులోకశాసనశార్ఙ్గశరాసననరనాథ॥శ్రీ॥అరిభరధరకమలాంచితపదయుగ । కరుణాసాగరపరమకల్యాణమానస ॥శ్రీ॥ భాస[illegible]రనందన ప్రాణరక్షక శోభన[illegible]వైభవసరమపావననామ ॥శ్రీ॥వాలిబలాపహావనబలవం[illegible] । లోలినన్నుతనామసుగుణప్రభావశ్రీ ॥శ్రీ॥ కంధిబంధనభక్త[illegible]కాము[illegible]వనావకీర్తిధురంధరసంతత॥శ్రీ॥ దోమహార[illegible]వసేవ[illegible]శేష[illegible]తపోష[illegible]భీష[illegible]తోష[illegible] కారన॥శ్రీ॥జంభారిదేవా[illegible]కరతికం[illegible] - [illegible] ॥శ్రీ॥ రావణకావవర[illegible] ॥శ్రీ॥[illegible]వర్గపరిహార అయోధ్య[illegible] । [illegible] ॥శ్రీ॥ అక్షయాత్మక[illegible] ॥శ్రీ॥ వర్యే[illegible]దువదనసత్పుణుతిపెన్నిధాన । వృష్ణీశనాయకపురగా[illegible]వాహన ॥శ్రీ॥ నిగమసన్నుతనామ । నిఖిలసద్గుణధామ । అగణితజనకామ । అజ్ఞనభలభిమ ॥ శ్రీ॥ సకలలోకపాల సరసదానలోల । ప్రకటితవంశాంత । ప్రణుతసామంత ॥శ్రీ॥ జయజయరఘునాథజనకాత్మజానాథ । నయగుణసంయుత । నగజాతవందిత ॥శ్రీ॥ధర్మరూపకనిన్ను దలువానినేనట్టి । దుర్మార్గుడనుబుద్ధితోచదునుతి

యింప ॥వో॥ పరమయోగులునిన్ను ప్రణుతించి నేరరు । నిరహితుడ నేమి నేరామనరుడను ॥వో॥ మంతనమునబుద్ధి సంతోష మొందనుతింతును నేడు నాచింతదీర్చవయ్య ॥వో॥ గెలుపుసత్యముజేసినిలుపరనామాట పలుమో రునేజేయుసంతతమీశ్వర ॥వో॥ వలనొప్పనేనిన్నుదలచినమాటకు। కలుష వృత్తమురీతిగనునన్ను బ్రోవవె॥ వో। ననుకనిరక్షించుమనుచు మొక్కుచు ముందె । మనవిజేసినమాటమనసునందునుంచర ॥వో॥ తలచితలచి నిన్నుప లువరింపుచునున్న । పలుమారునీవునాబాంధవుడనుకున్న ॥వో॥ పంకజాక్ష భక్తవంకటపరిహార - వేంకటదాసహృత్పంకజసంచార ॥ర॥ నరసింహశ్రీ కృష్ణ నారాయణానంద భరితారాకమచర్ల బవనవాసుదేవ ॥వోరఘు॥

మ॥ మరణేరక్త మహాహ్రదంబులెలిమిన్ త్రైలోక్యనిదృష్టమై
వరగన్ పైకృత తర్పణంబుకొరకై ప్రఖ్యాతిగాతీవ్రతన్
యిరువైయొక్కటిమారుక్షత్రవరుల న్నేపారనిర్జించిత
త్పరశుద్ధార్చితరామనామముకదున్ దైవ్యంబునారాయన.

కీర్తన—ఆటతాళం.

రావయ్యశ్రీదేవసేవింతు - లోక పావననినుమదిభావింతు ॥ప॥ రా వాసిరులివ్వలేవా- కమలామనోహర ॥రా॥ ఘనమోదముననిన్ను గనుగొం దు - నాతనివిదీరనీకథవిందూ_వినవా నన్నేలుకోనవా -మనవిచేకొనవా నీవాడననవానాస్వామి ॥రా। ముందుగపొందుగకరనందు - ఆనందముగా [illegible] - [illegible] —సంబ్రమ్మనందానేడిందు। రా॥ [illegible] —రాకమచర్లమందిరగోపాల— దీనావన నిన్నుమాన [illegible] ఘనానీయాన ॥రావయ్య॥

మ। [illegible] తాటకిజంపికౌశికుమఖ స్వాంతంబుగావించిశం
కరుచాపంబాగిద్రుంచిజానకితగ న్కల్యాణమైతం డ్రిపం
పరుదారన్వనభూమికేగిజగదాహ్లాదంబుగారావణున్
ధరణిన్ గూల్చినరామనామముకదున్ దైవ్యంబునారాయన.

కీర్తన—ఆటతాళం.

మబ్బుదో శాశిమాయ - నీమనసుజూపవాయా ॥ప। నిబ్బరమాయె

ను నేటిదనుకమరి తబ్బిబ్బునమది తలువనైతిగదె ॥మ॥ తప్పనునీపదసేవా - నీదాసుడబుధసంజీవా - యెప్పుడునీదయ కేదిరిచూచిమదిదప్పిజెందిమరితాళజాలసిక ॥మ॥ అశించుటనిజమాయె - నీఅభిమతంబులేదాయె - దాసుడనగుసు దోసిలొగ్గితిని వాసిగననుదయ చేసిబ్రోవగదె ॥మ॥ దొరవై సంశయమేల - ననుకరుణించవెభూపాల - స్థిరముగరాకమచర్లస్వామివని పరిపరివిధముల ప్రస్తుతిసేయగ ॥మబ్బ॥

మ॥ యదువంశంబున కృష్ణుకగ్రజుడవై యాభీలశౌర్యోన్నతిన్
మదవద్ధేనుకముష్టికాద్యసురులన్ మర్ధించిలీలారసా
స్పదకేళీరతి రేవతీమదన కంజాతాంత భృంగంబునన్
విదితంబై బలరామమూర్తివని సేవింతునారాయణా.

కీర్తన — ఆటతాళం.

అన్నిటనీదెభారము । యికయెన్నకురానానేరము॥ప॥మన్ననజేసిసమాటనిల్పి నాకన్నతండ్రివై కరుణజూచిన ॥అ॥ నీవెజనులా బ్రోతువు । బహునెవిరులోడజూతువు పావనమూర్తిని భక్తలోలుడవు ।భావజాంగనాప్రాణనాధుడవు ॥అ॥ మరులుజెందియున్నరా ।నీమమతముందెవిన్నరాయెరుగనైతినీవింతవాడవని పరులకుహీతుడవు భాగ్యమాయెగద ॥అ॥ నీకెకీర్తిగల్గురా।యికనిఖలభయంబుదొలగురా రాకమచర్ల వరాద్రిస్వామివని ప్రాకటముగనీ బంటనైతిగదె ॥అన్ని॥

మ॥ పురములూన్మదును నెల్లలోకములనే ప్రొద్దున్విదారింపుత
త్పురనారీమహిమోన్నతుల్ జెడుటకై బుద్ధుండవైబుద్ధిలో
పరలోకత్వము బోధసేయుటకునై వారిన్ ప్రమోదించియా
పురముల్ గూర్చిన నీదుపాయము జగత్పూజ్యంబు నారాయణా।

— కీర్తన-ఆటతాళం —

ముద్దురామచిల్కవె ముందునాతోపల్కవె ॥ప॥ రద్దిశాయకీక రమ్మనిపిలచితె కొద్దిగనీదయగురియజేయగదె ॥ము॥ కొంగునామాణిక్యమా నీగుణమెన్ననాశక్యమా । సంగతిగానీచక్కదనముగని అంగుగనుదినుపొంగిపొగడెదను ॥ము॥ వన్నెనీల కోడవె । వోయని మాటాడవెకనిన్నుగనుంగొనకున్నవోపననినన్నుతంచి మునువిన్నవించి ॥ము॥ నాకతోడునీడవె

నేడువాజతగూడవె దాతవునీవనిధర్మసాక్షి ప్రఖ్యాతివింటి రాకమచర్లాధిప ॥ము॥

మ॥ కలికాలంబున పాపసంకలితులై గర్వాంధులైతుచ్ఛులై
కులశీలంబులుమాని హేయగతులన్ గ్రొవ్వారుదుష్టాత్ములన్
బలిగాజేయదలంచి ధర్మమెలమిన్ బాటించినిల్పంగనీ
వలనన్కల్క్యవతార మొప్పవరుసన్ వర్తింతునారాయణా

కీర్తన—ఆటతాళం

నల్లనయ్యచిన్నికృష్ణఘల్లుఘల్లునరాగదె । అల్లిబిల్లిగాను దానుడను చుఆడుమకోగదె ॥న॥ వద్దనేనునిలచియున్న సుద్దులన్ని జెప్పవె। ముద్దుబెట్టి సన్నుతింతు ముందుమనవిఁగొప్పవె ॥న॥కోరినిన్ను జేరిచలముమీరిగారవింపవే। నారాదాదివినునామనన్ను వేరుసేయకె ॥న॥వుల్లమురంజిల్లమదితోవుబ్బి సన్నుతించెదా । కొల్లలుగను నీనుకథలు కొసరిచాటించెదా ॥న॥ సరసరాకమచర్లమందిరస్వామివతపురందరా । పరమపురుష వేంకటదాసవినుతలోకసుందరా ॥నల్లయ్య॥

చ॥ ఇరవందన్ నచరాచరవ్రతతులన్ మెన్నంగశక్యంబెకా
కలయన్ పద్మభవాండబాండచయముల్ గ్రాలంగమీాకుక్షిలో
వరుదారన్నుదయించుమంచునణగున్ నన్నారికేళోద్భవాం
తరశర్కారముచంద మొందెనపుడున్ దైత్యారినారాయణా

✓ కీర్తన—ఆటతాళం.

ఏలమాటాడవె । వో మయ్యో యెంతకటినూడవె ॥న॥ఏలనీగయరాక యున్నది మేమిశాయ ఎల్లంచిన్నావు । నీలవర్ణానీదెసకృప చాలగా మదినమ్మినాడను ॥ఏ॥ నీకేచేయిజాతితీ । లోకులనెల్లజూచీవేసారితి । జోకతోనీవాడననుచున్న చూచిచూడవిదేమిచిత్రిమొనీకటాక్షముసోకకనుమెందాకవోర్తునులోకసుందర ॥ఏ॥ మొక్కివేసారితి । నామనసందు ముందేనినుగోరితి ॥ ఘుక్కననన్నాదరించెడిఘనుడవనుచువేడుకుంటినివక్కసారినాదుచిత్తము వోపదాయెనుముచ్చటాడవె ॥ఏ॥ సంతాసించాగదెర్వాకమచర్లస్వామినీవెగదె । వంతుకైననుకరుణజూడవు వోపజాలనునామనంబున పం

తమేమిదలంచకురనీబంటు నైతినిధర్మసాక్షిగ ॥పల॥

మ॥ జగదాధారకభక్తవత్సలకృపా జన్మాలయాపాంగభూ
గగనార్కేందుజలాత్మపావకమరుద్గంధిర్వదిక్పాలయో
గిగణస్తుత్యమహాఘనాశవిలసద్గీర్వాణసంశోభితా
త్రిగుణాతీతముకుందనాదమదిలో దీపింతునారాయణా

## — కీర్తన జంపెతాళం —

నాచిన్నికృష్ణనినుజూచిసంతోషింతు దాచకురనీదుకరుణా । వితర రా ॥కు॥ లోచిలోచనినరుడదూరభారము నేర -గోచరమెనీదుమహిమా- రామా ॥నా॥ అన్నన్న రావన్న విన్నపంబాలించకున్న వేమందుస్వామి యిదేమి ॥నా॥ నిన్నే కానితలంచనెన్నడైనను పరులసన్నిధిజేరినానా-మ నా -తరచుగా నడుగవేసరికాదెనా మనసు నెరిమీకు దయగల్గదా—వా దా ॥నా॥ సరస రాకమచర్ల స్వామిసాక్షిగ నిన్నెమరులు జెందినజూడవా దేవా ॥నాచిన్ని॥

మ॥ వరనాభీ ధవళాంబుబోదరమున న్వాణీశుగల్పించి యా
పురుషశ్రేష్టుని ఫాలభాగశివునిజ్ బుట్టించియామేటికిజ్
పరమోత్తంసముగా వియత్తలనదీపాదంబులజ్ గన్ననీ
సరియింకెవ్వరునీవెకర్తపురమా సర్వేశనారాయణా.

## కీర్తన—ఆదితాళం

[illegible]
[illegible] —చిరునవ్వ్వ [illegible] ప్పురార [illegible]
[illegible] సుపహినన్నరార — [illegible] ॥రా॥వా
రార - నిన్నుమరువరార— [illegible] గానినదుడానుచ క్తవరదరార ॥రా॥అయ్య
రార - దయసెయ్యరార - సయ్యాన సన్నేల సఖుడరార॥రా॥పలుకరార-
ముద్దుగులుకరార - తొలుగాను మీయాజ్ఞముందు చిలుకరార ॥రా॥ నం
దర్దార । నందకంధరార । సుందరరూపక బ్రహ్మానందరార ॥రా॥ నేడు
రార । నాజతెసగూడరార వేడుకనన్నేలపసిడికొండరార ॥రా॥ జంటరార
నీబంటరార కంటిబంగరు నిన్నుమదిలో ఘనుడరార ॥రా॥ మించిరార-నా

నరుంచిరార - మంచిమాటలాను గారవించరార ॥రా॥ పట్టిరార—జగజెట్టి
రార - కట్టడితనమేల నన్ను గలయరార ॥రా॥ స్వామిరార ।హరినాసఖు
డరార। కామితమందార ధర్మకలితరార ॥రా॥ శరణురార। భక్తవరదరా
ర - సరసరాకమచర్లనిలయ సదయరార ॥రా॥

మ. పరమంబై జరత్వమై సకల సంపత్కారమై భవ్యమై
సురసిద్ధోరగ యక్షరాక్షస సుహృత్సోల్లసత్పర్వమై
సరసుజ్ఞానవిధానమై స్మృతికళావ్యాపారమై సిద్ధమై
సరిలేదెప్పుడు నీదునామరుచియుఁ సర్వజ్ఞనారాయణా.

కీర్తన—ఆటతాళం

వాసుదేవనందబాలా । భక్తవందిత వేణుగోపాల ।వా॥ ఖరదైత్య
మదపరిహారా। కంసమురదానవసంహారా।శుకయోగివందనకువలయపాలన
కరుణాకరభయత్రాసనివారణ ॥వా॥ వరపుణ్య మహానుభావా । సకలవంది
కృష్ణదేవా — చిరయోగసేవితసేవకజీవిత బరహిత పాలన పంకజాక్షశ్రీ॥
వా॥ ఘనవారిహానిభాంగా।భవ్యగరుడవాహనసుప్రసంగా- దనుజసంభవా
దిదర్పితవరగుణ। వినయవిచక్షణవేదవేద్యశ్రీ ॥వా॥ పరహితలోకోపకారా
దివ్యభూనూర నవరత్నహారా ॥ కరుణసాగరలక్ష్మీ కాంతమనోహర।సరస
రాకమచర్ల స్వామియోగానంద ॥వాసు॥

మ. పటు సర్వాంతరగోళ భాగమువనీ బ్రహ్మాండభాండంబు ప్రా
కటదివ్యాద్భుత లీలదాల్చి మరితాకల్పాంతమంభోధిలో
వటపత్రాగ్రమునందు నిల్చినదియుఁ వర్ణింపగాశక్యమె
నిటలాక్షాంబుజ హాసనాదులకు హెనీద్వారనారాయణా.

కీర్తన ఆటతాళం

రామదయానిధే రామదయానిధే । రామదయావరరామహరే॥ప॥
తామరసాక్షవిరామ మోక్షన భవ్య రామ పరంధామనామహరే॥రా॥ నీ
మోము చూడక నిమిష మోరువలేను యేమిదోచదు గుణధామహరే॥రా॥
తాపమగ్గలమాయె ధైర్యంబులేదాయె । మీపాదపద్మములు చూపుహ
రె ॥రా॥ యెంతసేపువోర్తు చింతదీరదాయె। అంతరాయమేలరామహరె

రా॥ శరణుశరణుభక్తవరదదయాపర సరస రాకమచర్లస్వామిహరే॥రామ

శా. సర్వంబున్వసియించు నీతనువు నన్సర్వంబునందుండగా
సర్వాత్మా వశియించు నీతనువునన్ సాంతంబుగాజూచి యా
గీర్వాణాదులు వాసుదేవుడనుచున్ కీర్తింతురే ప్రొద్దు నా
శీర్వాదంబులలో భవన్మహిమ లక్ష్మీనాథనారాయణా.

కీర్తన—అటతాళం.

దేవకీనందనశౌరీ। ననుగానవెజనదురితారి ॥ప॥ నీననినమ్మిననిజము గనామది కావవెదాసుని కరుణతోడశ్రీ ॥దే॥ ప్రకటితవైభవననితా। గోపాల బాలవరిచరితా। అకలంకోజ్వల అనుపమానమునినికరస్తుతనవనీరజలోచన ॥దే॥ సేవకపోషణనామ। హరిచిన్మయసద్గుణధామా। దేవదేవఘనదీనదయాపర। భావజశతశత భాసురసుందరి ॥దే॥ పరహితపోషలవేషా। సురపాలకసజ్జనపోషా। నరనాయకశుభకరపర మోత్సవ ధరధరరాకమచర్లవిహారక ।దేవకి॥

మ॥ దళదిందీవరనీలనీరదసముద్యద్భాసితాకారశ్రీ
లలనాకౌస్తుబచారువక్షవిబుధా శ్లాఘ్యోద్భవస్థానకో
మలనాభీవికచారవిందజనితామ్నాయావ్యగంగాలన
బ్జలజాయతనేత్రమిమ్ముమదిలో జర్పింతునారాయణ

—కీర్తన—ఆటతాళం.

నన్నుగన్నదొరనలివదలేక్ష నారాయణరార। కన్నులనినుగనిక డుముదమందుచు సన్నుతింతుగదరా ॥ప॥ చెప్పినమాటలు తప్పనిదలచక ఇప్పుడెదయజూడు। గొప్పగునీదయ గుప్పరనినుమరికోరియున్న నేడూ ॥న॥ ఘనుడవనుచునిను గనివినుతింపుచు కలసిమ్రొక్కుచుందూ। తనువునీదె యని ధర్మసాక్షిగను దాసుడనయ్యేందు ॥న॥ నేరములెన్నకు నీరజలోచన రారనన్నుజూడా। గారవమున శృంగారమొదవగను కౌగలించుకోరా॥న॥ స్థిరము। రాకమచర్లస్వామినీ సేవజేయుచుంటూ। ధరణిలోవెంకట దాసుడనేనని తలచిమ్రొక్కుచుందూ ॥న॥

మ॥ భూతవ్రాతము వారిజాననుడవై పుట్టింతువిష్ణుండవై

ప్రీతిం బ్రోతు హరుండవై చెరుతు నిర్భేదుండవై త్రిగుణో
ద్వేతంబైనపరాత్ముడవై నిలుతువని పెంపెవ్వరున్గానర
బ్జాతోజాతసుజాస్తవప్రాజిత పదాబ్జశ్రేష్ఠనారాయణా

## కీర్తన ఆటతాళం.

అయ్యోటివనియేమొకాని । రామనయ్యానసీదయరాని ॥ప॥ అయ్యో
పనికింత అనుమానమేమిర వెయ్యెననినుమాన విశ్వకారణలూాన ॥అ॥ నిం
దనన్నుతులానుజెంద । దేహముందునమర ప్రీతినొంద । కందర్పజనకనీ కరు
ణగల్గిత్రెచాలు ముందాటికర్మాము యెందైనదొలగున ॥అ॥ నిజముగని
నమ్మినాను । రామభజనజేసితి వేడ్కతోను । గజరాజవరదనీ కాశించి
యున్నాను । అజుడువ్రాసినవ్రాత కనుమానమేటికి ॥అ॥ మంత్రాసమునభీ
తిజెందా । నామనసందువిభ్రాంతినొందా । వంతుజొచ్చినకర్మవశమద
ప్పకబోదు । చింతింపనియేమి సిద్ధమైయున్నాను ॥అ॥ పరమసుందరచా
రుచరణా । లోకపావనవరముక్తభవనా । సరసరాకమచర్లస్వామినీవాడను
దరగనీదయ నాదుప్రాప్తముగనుగొందు ॥అయ్యో॥

మ॥ ప్రభనీనాభిజనించిమించివలసత్పద్మోదరుయుగ్మంబునన్
ప్రభవంబైనవిరించిఫాలజనితా ప్రస్వేదసంభూతుడై
యభిదానంబునగోరి కాంచనభవుం డార్యేశుడూహింపగా
సభవాఖ్యుండగు మిమ్మురుంగవశమే యజ్ఞాక్షనారాయణా.

## కీర్తన—ఆటతాళం

నాయన్నరార । ననుగన్నవాడరా । పాయజాలకున్నరాభారమె
రికన్నరా ॥ప॥ ముద్దుముద్దుగులుకగాను ముచ్చటాడనందురా । కొద్దిగాన
కనుద్దిజెప్పెదకోపగించవద్దురా ॥నా॥ చక్కదనముగందురా । చాలమ్రొ
క్కుచుందురా । యెక్కువేమివేడరా వక్కమాటాడరా ॥నా॥ మనసుదీర
లేదురా మరుగుమాటలేలరా । కనికరంబుజూపరా । కలుషమెల్లబాపర॥
నా॥ చెట్టబట్టుకుందుర । సేవజేయుచుందుర । గట్టిగానన్నేలర । కావ
కున్నమానర । తల్లిదండ్రిసివెర । ధర్మమయ్యెబ్రోవర । చల్లగావర్ధి
ల్లుమనుచు నన్నుతించెదానుర ॥న॥ కరుణదప్పకుండర । కౌగలించుకుం

దుర । పరమలోకసుందర । పాలితవరసుందర ॥న॥ గొప్పకరుణగువ్వ
ర । కూడియాడుచుండర । తప్పకనన్నేలర । దానదాసుడానుర ॥న॥
తండి దాతవందుర । కండ్లనిండగందుర దండముబెట్టెదర తాపసమందార
రార ॥న॥ చెలిమిజూపుమందుర । కలిసితిరుగుచుందుర । కలికికృష్ణముద్దుగు
ల్కపలుకరించుమందుర ॥న॥ మోహించియున్నర । ముందునిల్చెగన్నరా
దేహమెనిదన్నర । దీనునినన్నేలర ॥న॥ చిన్నిబాలకృష్ణర । వన్నెగుల్కు
స్వామిర । నిన్నెనమ్మియున్నర । నేరమున్నకున్నర ॥నా॥ మేలునిదెయందు
ర । మెచ్చిమురియుచుందుర । నీలవర్ణనన్నుగలసి జోలిబెట్టుమందుర॥నా॥
బంగారుకొండర । కొంగుబట్టుకుందుర దొంగతనములేకమదిలో చెంగు
లింపుచుందుర ॥న॥ మొదలుపదముమెట్టెదా । యిదుగోవేలుబట్టెదా ।
నిండువేడ్కడాయర । దండిపనులుగావుర ॥నా॥ మన్నించుమన్నర। మనసు
నీదెనన్నర ।నన్నుతరాకమచర్లస్వామినీవెనన్నరా ॥నాయన్న॥

మ॥ నవిశేషోరుసువర్ణబిందు విలసచ్ఛాత్రికదివాంకృతుల్
భవుచేహృద్భవుచేపయోజభవుచే పద్మారిచేభానుచే
దివిజాధీశదిశాధినాయకులచే దివ్యస్మునీంద్రాళిచే
నవదివ్యార్చనలందుచుందువు రమానారీశనారాయణా.

కీర్తన—అదితాళం

మహారాజరఘునందనా । మాంపాహిమునివందన ॥ప॥ సహనమె
నీదని సంస్మరింతుతహతహమాన్పవె నీదాసుడగదేనురా ॥రాజ॥వరుడగా
నునిబంటుబంటదుస్తరభవముల నటుదొలగించవెమహ ॥రాజ॥ వనజనాభ
దినమణిశశిలోచన । ఘననిభాంగరాకమచర్లాధిప ॥రాజ॥

మ॥ గగనాద్యంచిత పంచభూతమయమై కంజాతజాతాండముల్
నగుణబ్రహ్మమయాఖ్యతండనరుచుం సంసారివైదిత్కళా
సుగుణంబైవిలసిల్లుదీవునితర స్థూలంబునూత్న్మంబవై
నిగమోత్తంసజయాదిహంసనుమహా నిత్యాత్మనారాయణా.

కీర్తన—ఆటతాళం

శ్రీరామశ్రీరామసీతామనోహరా ॥ప॥ పాపఘోరవిహారగభీరవికా

రఘువరసువిచారజితారి ॥శ్రీ॥ అనుపమానమునిజనజీవన ఘనకనకవసనస ద్వనరుహనయనా ॥శ్రీ॥ అరిభీకరదినకరకులశేఖర । కరుణావనసుందరతర హాసా ॥శ్రీ॥ ఆర్యవినుత సద్ధైర్యశౌర్యసత్కార్యసపరమచాతుర్యకృపాళో ॥ శ్రీ॥ వారిజాక్షసువిచారనిరదాకార । వార్ధిసంచారమహాత్మ ॥శ్రీ॥ అతులి తపరసువ్రతసంయుత సన్నుతవితరణసంతతజీవనహారి ॥శ్రీ॥ సురుచిరవై భవధరశోభిత శ్రీకరసుందర వెంకటదాసావన ॥శ్రీ॥

నామప్రభావదశకం.

మ॥ అలరారన్భవదీయనామకథనం జేర్యుచిత్తంబులో
పొలుపారన్దగిలున్నచో దురితముల్ పొందంగ నెట్లోర్చునే
కలయున్దావచేతకట్టుబడినా కాష్టంబుపైకీటముల్
నిలువన్నేర్చునెశక్తపోషణకృపా నిత్యాత్మనారాయణ,

కీర్తన—ఆదితాళం

అప్పా రామప్పకరుణగుప్పవేమయ్యా । నీవుజెప్పినట్టిఆజ్ఞమదిలోద ప్పలేనయ్యా । గొప్పదొరవనుచునిన్ను యెప్పటికినుతించగానుఅప్పటప్పటి కనుచునన్ను త్రిప్పజేసినావు శాభళీ ॥అ॥ వారివీరివలెనె నాతోజేరమేమ య్యా । నానేరమెన్నిపలుకనీకు నేరమేమయ్యా । సూరిజనములెల్లనిన్ను గోరిన న్నుతింపగాను । చేరియున్నగానినీదుచెలిమిజూపవేమి సేతు॥అ॥ మున్నుని ప్రసన్నుడనగవిన్నానోయయ్యా । ఆపన్నుల రక్షించువెల్లగన్నానోయయ్యా వి న్నవోవినలేదా దాసుడన మాటలన్ని నీవు । కొన్నిపనులకైనసాక్షి గన్న నాకుమనసువచ్చు ॥అ॥ ముందునీదు కరుణమదిలోగందుగదనయ్యా । సిసుం దరాంగమెపుడుజూచుచుందువోయయ్యా । మందహాసవదన విధిపురందరా ర్చితాంఘ్రియుగళ సందియంబుజెందకయ్యా సరవరాకమచర్లనిలయ ॥అ॥

మ. కలయన్దిక్కులునిండ చండతరమై కప్పారుమేఘౌఘముల్
వెలయన్ఘోరసమీరణస్ఫురణచే వేపాయిచందంబునన్
జలజంభోధిమృగాగ్నితస్కరనిజా శత్రోరగవ్రాతముల్
దొలగన్నీతగుదివ్యనామపతవను దోషఘ్న నారాయణ.

కీర్తన—ఆదితాళం

నీవెనాశ్రీదేవుడవనుచును సేవించికొలుతూరుమీవారు॥వ॥ శావ

ములోవలవరివిధముల నీవెదైవంబాని నిలచిభజింతురు ॥నీ॥ నందుని మందనానందమురంజిల్ల కందూనవెలసినసీవేనా ॥నీ॥ అందాముగాగోప బృందాముమోహించి పొందుగోరటవీ వెనా॥నీ॥అకూ్రరునకుపీట నానంద భాపమునరయజేసినస్వామినీవేనా ॥నీ॥ అక్రమమునినుతి్రవక్రముపంకలు చక్కజేసినస్వామినివేనా॥ని॥ఖేచరులెన్నాగ రాచకీ్రడలయందురమణులగూడిందినివేనా ॥ని॥ సరసరాకమచర్లగిరివాసుడనగాను ధరణిలోవెలసిందినివెనా ॥ని॥ తరుచుగ వెంకటదాసుడు మదిలోనముఁరసి సేవించిన మోహానరూపక ॥నివె॥

మ॥ కలుషవ్రాతవినాశకారియగుచుఁ గైవల్యసంధాయియై
నలినోప్పారెడు మంత్రిరాజమగుని నామంబు ప్రేమంబునన్
నలరన్నెవ్వనివాక్కునన్బొరయదో యన్నిచుఘూరాత్మదా
వెలయన్బ్రారువాకోటరంబదియెనూ వేదాత్మనారాయణా.

కీర్తన—ఆటతాళం

కృష్ణరావోయి । నినుకోరినానోయి॥ప॥కృష్ణ రారవాసుదేవ కేశవా రక్షించుమనుచును । విష్ణవేవరమాత్మయనుచును వేడుకుందునుమానసంబున ॥కృ॥ మాటవినవోయి । నామననుగనవోయి । నేటికినినిపాటిదాతలు సాటిలేరికయెందువెదకిన । మాటిమాటికిబూటకంబేమి నేటికినిప్రత్యక్షమందగ ॥కృ॥ స్వామిరావోయి । గుణధామరావోయి । శ్రీమనోహరనిపదాబ్జముసేవజేయగబూనినాడను । ఆమకొనినన్నాదరించవె । శ్రీముకుందముజాసురాంతక ॥కృ॥ దేవరావోయి । సద్భావరావోయి । నివెదేవుడవనుచునమ్మితినిజముకాగామానసంబున । కావగనుప్రత్యక్షమొందవెకలితరాకమచర్లమందిర ॥కృ॥

మ॥ అధికామాఘతమోదివాకరచులై యందిందిరియాజిహ్వాకుఁ
సుధలై వేదవినోదరత్నములకున్ సూత్రాభిధానంబులై
బుధసందోహామనోరథాంకులై భూదేవతాకోటికిన్
నిధులైనిబాహుణాపురాజివెలయున్ నిత్యాత్మనారాయణా.

### కీర్తన—ఆటతాళం.

రంగామాంపాహి పాండురంగా ॥ప॥ రంగతురంగవిహంగగమనసా రంగవరదభవభంగదయాళో ॥ర॥ పండితలిభూసురబృందసంతతానందకృపాకరనందనందనా ॥రం॥ ఘనశరీరసజ్జనపరిపాలన । మునిజనమోహన వనరుహలోచన ॥రం॥ మారవనకయదువీర పరమశృంగారకలిత రాకమచర్లాధిప ॥రంగా॥

మ॥ పరమంబై వరతత్త్వమై సకలసంపత్కారమై భవ్యమై
సురసిద్ధోరగయక్షపక్షిముని రక్షోహృద్గుహావాసమై
వరసుజ్ఞానసుదీపమై శ్రుతికళా వ్యాపారమై సత్యమై
సరిలేకప్పుడు నీదునామమరుఁ సర్వజ్ఞ నారాయణ.

### — కీర్తన – జంపెతాళం. —

ఎంతమాత్రమునుహితుడైన శ్రీహరిమంతనమునదెల్పరాడా ॥ప॥ పరగదీనులకెల్లవరములిచ్చినడట । నరుడానిననుబ్రోవలేడా । పరగనీవైన నాభావముగనుగొని యెరిగింపుశౌరికిని । శ్రీమానిని ॥ఎంత॥ మునుపెమిక్కిలినీతోమనవిచేసినమాట అనవింతాభాగ్యముగా । తోచెనుభాగ । జనకుడుబ్రోవగ జననీసత్కృపవున్నతనయులువెరువారుగా । యెన్నికగాక ॥ఎం॥ పరగయిద్దరుశేషాపాన్పుపై విహరించిమురచియున్న రేమొకా। దాసునిమాట సరనరాకమచర్లస్వామికైననేడు । మొదజేసివినిపించెదాభజించెద ఎంతమాత్రము॥

మ॥ వరుసన్ముక్తిక్షేత్రోవ పుణ్యములకున్ పుట్టిల్లుమాదంబుకున్
వునికిస్థానము యిష్టభోగములకున్ వుత్పత్తియేప్రొద్దుకున్
ఘనపాపంబులవైరిమద్రిపులకు న్గాలావసానంబుమీ
వినుతాంఘ్రిద్వయపద్మసేవనగదా విశ్వేశ నారాయణ.

### కీర్తన—ఆటతాళనము

నీసాటిదాతలెవరయ్యా శ్రీనీలకంఠ ॥ప॥ దానమానవానసతకమలాసనానురసకలత్రిభువన । శాసదాశ్రితహృదయకమల । వికాసవర్కైలాసవాస ॥ని॥ కొలచినదయనేతువు । కుజనులనెల్ల పలుమారుతెగజూతువు

కుమారునిచే ఖలుడుతారకా సురాధిబలములను తెగటార్చిదివిజులనలర
నెరువకుమనుచుబో్రచుటదలఁపవలుకుతరముగాదు ॥నీ॥ కోరిననెవరుంతఁ
వు దీనులనెల్ల చెరువనొనరింతువు । నెరువుమీర మేరుధనువుగ నాదిశేషుని
శౌరిబాణముజేసి త్రిపురవిహారులను బరిమార్చి వెలసినవీరవిక్రమశాలివీవు
నీ॥ చారుసద్గుణసాంద్రా । మునినమూహసాగరఘనచంద్రా। రాకమచర్ల
ధారుణీధరభవనహీరతుషారవిహార పటీరహిమకర తారనవమందారకీర్తి వి
చారభువనోద్ధారధీర ॥నీసాటి॥
మ॥ భవరోగంబులమందు పాతకతమా బాలారబింబంబుగ
ర్వవిషజ్వాలసుధాంశుడాతురతుషార వ్రాతపాథోదిమూ
ర్తివిశ్లేషల్యవదావలోకమునకుఁ దివ్యాంజనశ్రేష్ఠమై
భువిలోనీదగుదివ్యనామమమరుఁ పుణ్యాత్మనారాయణ.

కీర్తన—ఆటతాళము.

ముద్దూలకృష్ణ నావద్దికిరారస్వామి । కొద్దిగనినుగని కోరిసేవించెద
ను ॥ప॥ నిన్నుగనుకొన్న మేలన్న నామననున ।చిన్నిదొరవనన్న మగన్నరా
మన్ననా ॥ము॥ మక్కువజేతువనీమిక్కిలి మ్రొక్కితిని । యెక్కువవేడి
నాచక్కనిస్వామినా ॥ము॥ నిన్నుకనుగొన్ననొక విన్నపముశేసెదను చి
న్నికృష్ణమ్మ నీసన్నిధిజేరెదను ॥ము॥ శ్రీరాకమచర్లవాసానివాసదయ జేసి
పోషివే నీదాసాపదానుడను ॥ము॥

చ॥ మనన్మర్కపిపీలికాద్రవతతనూ వల్మీకనాళంబులో
పరుషాకారములోవసించినమహా పాపాంగశ్రేణికిఁ
పరమోచ్చాటనమైరవాస్త్రమహిమ వ్యాటిల్లుచున్నుండుమీ
తిరుమంత్రంబుసమంత్రరాజమమరుఁ ఉవ్యాత్మనారాయణా.

కీర్తన— ఆటతాళము

ఘనులెందరైతేమి మనసందు మీరూపుమునుజూచినట్లుండరు ।
నీదయలేదులనుకున్న ఫలమబ్బదు ॥ప॥ దినదినంబును వన్నుదిప్పకురా ।
మరిముందుమాతో చనువుజేసిన నాటదప్పకురా । శరణంబుగదరా । క
నికరంబునజూడగలిగితె కావవేచల నంతలేకను పనికిమాలినచి । తమోపా
మూపాలుజేయకు నీకుమొక్కెద ॥ఘ॥ వేడనేరనివాడె విడువనినూముచ్చ

టాడిన ఫలమేమిరా । దాసుని బ్రోవనాత్మలోపల లేదురా । మాటిమాటికి నన్ను త్రిప్పకురా । నీయానయొవ్వరిని వేడలేనిక కావవెందుకురా । మాటాడగదరా । లోకుసీడవటంచు నమ్మిన జాడలెల్లను సాక్షి దోచెను। నేడులక్ష్మియు మాయె నాయెడ నెనరుగల్లదా చిత్తమందున ॥ఘు॥ కరుణరాకయున్న కపటము జేసిన మరచెన్నియాన । నామనసందు మానితసుజ్ఞానా । శరణురాని నువిడువజాలనురా । నివాడననుచును మరచియుండుట తలంపుజేయకురా। నేనేమి సేతుర । సరసశాకమచర్లహరివని ధరణిలో వెంకాటదాసుడుస్థిరముగాభజియించగనుని చిత్తమున దయబుట్టదాయెను ॥ఘను లెంద॥

మ॥ హరునిన్న ద్రిజు నాంజనేయుని గుహాను న్నయంబరీషున్ధ్రువున్
కరిప్రహ్లాదువిభీషణాఖ్యునిబలిన్ ఘంటాశ్రవున్నారదున్
కరమొప్పన్విదురున్ పరాశరసుతున్ గాంగేయునిన్ద్రౌపదిన్
నడున క్రూరును బాయకుండును భవన్నామంబునారాయణా.

కీర్తన—ఆదితాళం.

పుండరీకవరదా విఠల పుండరీకవరదా ॥ప॥ ఖండకాండకోదండవిలసితోద్దండ దైత్యభుజదండ విఖండన ॥పుం॥ పండితమాలివిమండల సదఖిలాండకోటి బ్రహ్మాండనాయకా ॥పుం॥ పాండవేయరిపుఖండనజయశ్రీపాండురంగశశిమండలావన ॥పుం॥ కుండలిశయనాఖండలసన్నుత చండీశార్చిత తాండవకృష్ణా ॥పుం॥ మండితమణిమయ కుండలభాసుర గండయుగళశాకమచర్లాధిప ॥పుండరీక॥

శా॥ శ్రీకిన్మందిరమైన వక్షమునుర జ్యేష్ఠోద్భవస్థాననా
భీకంజాతము చంద్రికాంతరసుధా భవ్యైనేత్రంబులున్
లోకస్తుత్యమరున్న దీనకయాలోలాంఘ్రియుగ్మంబులున్
లోకారాధ్యుడవైన నిన్నెపుడు నాలోకింతునారాయణా।

కీర్తన—అటతాళము.

నిన్ను జూడకమనసోపదె । నేడు నాజతగూడవె ॥ప॥ స్వామినీవాడననుచును వేడివర్ణనజేతు ॥ని॥ శృంగారమలర నాచెంగాటనిలచి । నీసంగాతి నెలసి ప్రసంగముజేయుచు ॥నిన్ను॥ చక్కనిసీరూపు మక్కువగనుగొని ।

[మొక్కి-నీచిత్తముముద మొందగను ॥ని॥ వుల్లాముదరంజిల్ల వల్లానిహారివని । క్లొల్లాలుగానిన్ను కోరినస్తుతిజేసి ॥నిన్ను॥ సిరిగుల్కునగుమోము వరసుం దరముగని । మురసిబ్రహ్మానందమున సంతసించాగ ॥నిన్ను॥ నాచిత్తమున నిమ్ముజూచి మ్రొక్కుచుభక్తి దాచకవినుతించి పద్మలోచనయన॥నిన్ను॥ చెలగరాకమచర్లనిలయుడవనుచును । పలుమారునియందు భావముగరు గాన ॥నిన్ను॥

శా॥ విందుల్విందులటంచు గోపవనితల్ వ్రేపల్లెలోపిన్నవా
డెందల్ మ్రోయగముద్దు మోమరనినా నాలింగితుల్సేయగా
డెందంబుల్లనవారి రాగరస పీకీలీలలన్వాల్చుచున్
మందస్మేరముఖెందు కోచలుమమున్మన్నించు నారాయణా.

కీర్తన—చాపుతాళం.

పంకజాక్ష దేవదేవపరమపురుష పాహిమాం । శంకరాదివినుతనామ సకలలోకపాలనా ॥ప॥ భాసురప్రకాశచిద్విలాసనురజనాధిపా । శ్రీశపద్మ నాభ సతతసేవకానుమోదకా ॥పం॥ ప్రవిమలాత్మ యోగజనితపాండునంద నపాలనా। సవినయానందవిభవసకలలోకఖేలనా ॥పం॥ నిరతిశయననిర్వికా ర నిఖిలలోకతారకా । సరసరాకమచర్లమందిరస్వామిసద్విచారకా ॥పంక॥

శా॥ విందుల్వచ్చిరి మీయశోదకడకు న్వేగంబెపొమ్మన్ననా
నందానందనచందనాంకురము కృష్ణాయింకగా దేనిమా
మందజాతరసేయబోదుమిదె రమ్మాయంచునిన్నెత్తుకో
చందంబబ్బిన నుబ్బకుందురెగోపస్త్రీలు నారాయణా.

కీర్తన—అటతాళం

హరిహరెదురితారె శ్రీహరెహరెహరె ॥ప॥ హరేయనుచుసంబ రానబిలచితె పరాకుసేయకు సరోజలోచన ॥హ॥ సరోజాక్షసుందరాకార యిందిరాధరాధవహరాముదాంతక ॥హ॥ దురంతరపుతత్తరంబాయెనాత రంబుగాదిక భరింపునామొర ॥హ॥ ఘనుండవైవంచనంబేలయనుదినంబు మిముకనుగొనంగదలచెద ॥హ॥ దొరాలకెల్లను దొరావనుచుని మహా గుజేరితికరివరదశ్రీ ॥హ॥ స్వతంతుప్రిడానంతతంబుమీకథ నుతింపుచుండెద

పతితపావన॥హ॥ చలంబేల నాబలంబు నీవని తలంచితిని గదెనిలింపసేవితహ॥ స్థిరంబుగను సంస్మరించెదను శుభకరుండవగు రాకమచర్లధిప ॥హరె॥

శా॥ ఆన్నా కృష్ణమనేడు వేల్పునకుమీ దన్నా రరామిచ్చుట్టిలో
వెన్నల్మ్రుట్టకుమన్న నాక్షణమనఁ విశ్వాకృతిస్ఫూర్తివై
యున్నన్ దిక్కులుజూచుచున్ బెదరి నిన్నాలింగితుల్సేయగా
కన్నల్మూయయశోదకుఁ గాన్పింతునారాయణ.

కీర్తన—ఏకతాళం.

కృష్ణారాంరాం - గోవిందహరిహరి॥ప॥కృష్ణారాంరాంగోవింద కేశవ విష్ణుసదానంద వేణుగోపాలరాం ॥కృ॥ నందానందన ముచుకుంద వందసురబృందామోహనశరదిందీవరేక్షణ ॥కృ॥ భేదావర్జితసుప్రసాదమా ధనవేణునాదవినోదతత్వవాదనుమోదరాం ॥కృ॥ దీనామానస పెన్నిధాన విధాన సుజ్ఞానకారణసన్నిధానవిధానరాం ॥కృ॥ శ్రీలలనామణిలోలరాకమచర్లఖేల వెంకటదాసపాలదయాలరాం ॥కృ॥

శా॥ ఉల్లోలంబులుగాకురుర్ చెమటచే నుప్పొంగి మోమెత్తిధ
మ్మిల్లంబల్లలవాడరాగరస నమ్మిశ్రింబుగానీవు(వే
పల్లెందాడుచుగోపగోనిహా గోపస్త్రీలయుల్లంబునీ
పిల్లంగ్రోవినిబట్టిరాదిగుచుటల్ పెంపొప్పునారాయణ

కీర్తన—ఆదితాళం.

ఆయాహి నో [illegible] ॥ ఆశ్రితలోల ॥ కాయజసుందర కరుణాలవాలక ॥ప॥ హేయవిషయవిహా[illegible]రన కాయపరిణుతవిధేయ మృదుపదమాయరాత్రుసహారణ శౌర్యోపాయభాసురపద్మలోచన ॥అ॥ మురళిధరాంచిత మోహనరూప- వరరత్నమకుటభాసురసత్కలాపా - నిరుపమానముకుందయదుకులశరధిహిమకర శేషతల్పక - వరమహోన్నతవైభవాశ్రిత - దురితహరణమురాసుంతక ॥అ॥ కంజాతభవనుత కాంచనచేలా - మంజాలధరదేవమహితసుశీలా - భంజితాఖిలదోషసేవకపుంజరంజకనామ(శ్రీకర - కంజనాభపురాజయాచ్చిత ఆంజనేయమహోజ్జమధుకర ॥అ॥ ఘనమణికంకణకలితసుభూషా - దినకరతేజసజ్జనపరితోసా - ఘనసమానశరీరగిరిధ

ర - కలితమందరనాద సరసిజ—వినుతరాకమచర్లమందిర వేదవేద్యముకుంద మాధవ ॥అ॥

శా। చల్లన్వేరొకయూరసమ్ముఖముననానందంబొప్పుచో త్రోవనీ
వుల్లాసంబుననడ్డకట్టిమటనోద్యోనానులాసంబుపై
చల్లన్బల్లనిచూపుచల్లయని గోపస్త్రీలపైజల్లునీ
చల్లన్చోరు తెరంగుచిత్తమున నేజర్చింతు నారాయణ

కీర్తన—ఆటతాళం

వంతావమెనందనందనా —రాకేందువదనభక్తవందనా॥ప॥విం జార గింతువు యిందాకరారనీ- యందుచిత్తము జేరియుందిగోవిందశౌరి - ముం దుగమానసమందునమీకృప - జెందజెయుగదె సుందరరూపక ।వం॥ దీవ సంచయఫలదాయకా - వాసుదేవకేశవశార్ఙ్గసాయకా- దానవమర్దవరా నిభరత్షణమానితసద్గుణమాధవగిరిధర _ శ్రీనివాసనిజసేవకజనసుజ్ఞానప్రద శ్రీకరథేవోత్తమ ।వం॥ గోపాంగనాచిత్తచోరక -వేణుగోపవేషభవతార క - రూపలావణ్యయదుభూపాల శ్శేఖర-పరమేశ్వరచిత్తజజనక తాపత్ర యానంతాపనిలారక - రూపితసకలవ్యాపకమురహార ॥వం॥ సారసాయతదా రులోచనసంసారసాగరభయమోచవ - భూరికృపారసపూరక త్రిజగత్కా రణావతరాకమచర్లధీప - నీరదనీలశరీర నరమశ్శృంగార కలితవెంకటదాసావ న ।వం॥

మ॥ కనవొప్పవన్నశిమేపిప్రొద్దుగలుగ స్గాంతారమున్వాసియు
వ్వశియన్నీవునువచ్చుచోనెదురుగా సైకొన్నగోపాంగనా
లతసద్వృత్తవయోదరద్వయహారిద్రాలేపనామోదము
లృశిగొంచున్నశిగొంచువచ్చుటలువే భావింతు నారాయణ.

కీర్తన—ఆటతాళం.

ఏపటికొకరీతిజూడు - నాతప్పులెన్నకరావె నేడూ ॥వ॥ ముప్పులే దనిబిమ్ముమందేనమ్మినాను గొప్పదాతవుదయదప్పకునాయందు- నొప్పి గలిగినగజముతనకొండ దప్పినప్పటికైననీదయ - దప్పదందురుసుజనులెల్ల ను మెప్పశేయవెమానసంబు ॥ ౧ । తల్లిదండ్రినివానునున్నా - నీధాసుడ

నోసుప్రసన్నా - బలవంతమాయెనిభక్తి మానసమందు తొలుగాదునిజముగ తోయజలోచన - జలధులింకినవాటికైనను తొలగదటనీసత్యవాక్యము తెలిపెగనమీవాక్పుధారనమెలయనేజగమెల్లచాటెద ॥ప్ర॥ పరమమందరధివ్యచరణా - గోపబాలకనవముక్తాభరణా - స్థిరముగరాకమచర్లస్వామివని మొరజేయుచున్ననక్కరజూడవేమందు - తరుచుగానొకవేళకును కులగిరులువలనమునొందుచుండిన - వరగమానవుధర్మభావము భారమేనీదామొనందును ॥ఎపా॥

శా॥ చన్నుల్మీదికిచొకలింపనడుము స్జ్ఞవ్వాడగంధర్వసం
పన్నాట్యంబునటించుమాడ్కిశబరీ భారంబులల్లాడగా
విన్నాణంబునదొప్పగోపికలుగోబృందంబునస్వచ్ఛమీ
వన్నెల్కన్నులనించిగోప్యులుటనె వర్ణింతునారాయణా.

కీర్తన—అదితాళం.

గిరిజజీవనా - శంకరవరదపావనా ॥ప॥ పురహరశుభకరవరదాయకహరమృగధరధర శ్రీకరగరకంటా ।గిరి। అంబరడంబరా - ధృతిజగదంబబికరాబింబాధరకన కాంబరపూజిత లంబోదరగురులక్షణచరితా ।గి। పాథలోచన భాసురభక్తపాలన -శ్రీలాలితగుణజాలసుజనవ్రాతేక్కలవిహీతకరుణాలవాలహార ।గి। దురితదూరకా - మామవపరమతారకా—హరిణాయతవరకరమలోద్భవసురవరసన్నుత శోభితచరణా॥గి॥ భవవిభంగాసురుచిరపాందురంగా - కవినుతశాంతోత్సవభువనోన్నత ఘననిభాంగరాకమచర్లాధిప ॥గిరిజ॥

మ॥ పెరుగుల్దర్చునొక్క గోపికమిము న్చౌర్యంబునంజూచిరా
గరసావేశతరిక్తపాత్రనిడి యక్కవ్వంబునీకున్ననో
హారలీలాకృతినొంది ధేనువురిత్రాడాబోతుకున్బెట్టితీ
వరవృత్తాంతములేనుపుణ్యకథగా వర్ణింతునారాయణా॥

కీర్తన—ఆదితాళం

ఏలరాదునీదయా - దాసునిమాటయాదిరాదేవమా ।ప॥ ఏలరాదునీదుకరుణ యెంతలేదుకున్నగాని పాలులోను వీడుగల్పినభావమామొన

నీదుచిత్తము ॥ప॥ మాటమాత్రిముక్తినసీదు మనసులేశముకరుగదాయె నా నీటిమీదగోట వ్రాసినపాటజూచినట్టుదోచె ॥ప॥ తప్పకనీనామ మెప్పు డుతలచినాచవినాటదాయెను గొప్పవ్రజముచప్పరించితె కోరితియ్యదనం బుదోరుకున ॥ప॥ వూనితృష్ణాజెందిడప్పిమానకఅలసాటనొంది భామనికిరణ ముల మరుగుజేరినచందనిబుదోచె ॥ప॥ సరసరామచర్ల హరివని నన్నుతిం చిభజింపుచుండగ కరుణగలుగనిదొరను గొలచిన కారణంబైతోచెమది కి ॥ప॥

శా॥ కేలంగోలముకూటిచిక్కమునొగి స్గీలించిదట్టంగా
పిలిపించముజుట్టిపోగ్రిమలరగ నించావళుల్దాల్చిక
ర్ణాలంకారకదంబగుచ్ఛమధునుత్తాళిఅనంబొప్పనీ
వాలన్గాచినభావమెట్టిదనినే భావింతునారాయణి.

కీర్తన—ఆదితాళం.

నందాబాలంకృష్ణక నగదా ॥ప॥ చందనర్చితచారుశశీరం - బృం దావనగోవింంహారం ॥నం॥ మురళినాదవినోరవివాలం - శరణాగతరక్షణవ రశీలం ॥నం॥ గోపాంగనాముఖకమలదినేశం- పాపరహితచిద్రూపవిలాసం॥ నం॥ కటితటభాస్వత్కాంచనచేలం - వటుతరదానవపటలవిదూరం ॥నం॥ప రమశాంతగోపాలకిశోరం - చిరతరరామచర్లవిహారం ॥నం॥

శా॥ కాళిందీతటిభూమినాలకదుపుల్కాలూదిమేయుక్తనము
త్తాలాలోలతమూ లపాదవశిఖాంతస్థుడవై వేణురం
ధ్రాలినాగ్రికరసంబునించివిలనదాగ్రిపంబుసంధిల్లగో
పాలవాగ్రితముగందుకోవెలలుగా వర్ణింతునారాయణ,

కీర్తన—ఆటతాళం.

రావెరావెడ ఇళ్ళ క్రీపసుదేవనందనా - పావనాంగ పాపభంగభ క్తచందనా॥ప॥ నన్నుతించినే ...లెన్ను కరమ్మి - నీబంటనునిజమ్మురామ మ్మినావెంటనురా ॥రా॥ చిన్నిముద్దులచెన్నకృష్ణమానన్న నన్నేలరా-క న్నతండ్రివటన్నన్యుప్రసన్ననన్నుబ్రోవరా ॥రా॥ పాహీపాహీముకుందసంభా వ్యసంతతా - దేహీదేహీవరాప్తనిరుపమ దేవసేవితా ॥రా॥ శ్రీలలనానా

శీలోల రాకమచర్లశైలనా పాలితామరజాలవెంకటదాసనాలన ॥రా॥

శా॥ రాణించెస్గదుసంచుమీనసవావిరుల్ రాగిల్లిసోలంగనీ
వేళుక్వాణమువీరుసల్పుడిమనో వీథుల్పయల్పట్టగా
ఘోణాగ్రంబులుమీద కెత్తుకొని లాంగూలంబులల్లార్చిగో
శ్రేణుల్చిందులు ద్రొక్కియాడుటలునే పెర్చింతునారాయణ.

కీర్తన—ఆటతాళం.

పాలయమాంగోపాల ॥ప॥ నీలనీభాంగసుకీతివిస్తార — శ్రీలలనేశ్వరచిన్మయరూప ।పా॥ సురుచిరకరుణాకరసుందరమందర - ధరధరహారమురహారకేశవ ॥పా॥ విధునిభవరసబుధజరిపాలన _ మధురామరవరవదనాశ్రీధర ॥పా॥ కంసహరణ భవకలుషనిఖండవ వంశధరాంచిత వారిజలోచన ॥పా॥ అగణితవైభవ నిగమవిహారక - జగతిపాలరాకమచర్లధివ ॥పా॥

మ॥ పసులన్గాపరియేమెరుంగుమధురత్వాప్రయోల్లసద్వృత్తివా
గ్విసరావంబగుమావిదావెదురుగ్రోవింబట్టివాడంచుని
న్గనరుల్ద్రోవగనాడుగోపికల తద్దానంబునన్ మన్మథా
వ్యసనాసక్తులజేసిప్రోంగుబునే వర్ణింతునారాయణ.

కీర్తన—ఆటతాళం.

రామా - మాంపాహిశ్రీరఘురామ - బజామితారకనామ ॥జ॥రామరామజితకామబుధావన తామరనాత్షునామపరంధామ॥రా॥దీనజనాధారమూనితసుందర - మానవరూపసుజ్ఞానవిధాన ।రా। దశరథసుతరాజరశికమనోల్లాస - శశిరవిలోచనశాజ్గశరాసన ॥రా॥ పుణ్యాతిరేఖసంపూర్ణప్రభావ- శరణ్యలోకమునిసేవితపదయుగ ॥రా। సరసిజోదరదాసవరదదయానిధే - సరసరాకమచర్ల స్వామియోగానంద ।రా॥

మ॥ జడిమెంతోదడవమ్యెచెయ్యలసెనీశైలంబుచేతులం
బడుమన్నన్ చిర్గుసవ్వలోవదలినన్ హీనోక్తుగా పెట్టనె
క్కుడుగోవృత్తియమందయింద్రుడనుగన్ గోవర్ధనాదిందశ్రీమన్
గొడుగై యుండగ కేలబూనితివికా భోవింసనారాయణ.

కీర్తన—ఆటతాళం.

నమోనమోనారాయణహరినమో ॥ప॥ చారుశరీరా - ధీరవిచార సారసనయనా సాగరశయనా ॥న॥ కమలాలోలా - కాంచనచేలా - విమల విచార - వేదవిహార ॥న॥ నతమందారాశ్రితపరివార - దితిజవిరామ - దేవలలామ ॥న॥ నీరదగాత్ర - నిఖిలపవిత్ర - కారణరూపా - కలితకళాపన॥ గురుజనపోష - పరసంతోష - పరమవిశేషా - బంజితవేషా ॥న॥ నిరుపమలభాషా - మణిమయభూషా - కుంజరపోషా - గోపకవేషా ॥న॥ నిరుపమపుణ్యా - నఖిలశరణ్యా - స్తమునిగణ్యా - దేవవరేణ్యా ॥ప॥ పాశ్రితసుగుణ్యా - ఖవ్యవితణ - శ్రీకరరాకమచర్ల విహారణ ॥న॥

మ॥ లలితాకుంచితవేణుయందడవి మొల్లల్జారి ఫాలస్థలిన్
తిలకంబయ్యలరంగకుండలరుచు ల్దీపింపవెచెక్కు-లన్
మొలకన్నవ్వులచూపులోరగమై మువ్వంకలనొప్పనగా
నలిపైకొందువుగాదెనీవు మురళీనాదంబు నారాయణా,

కీర్తన—ఆటతాళం.

ఆబ్బబ్బనీకింతధర్మమ - నిన్ననుసరించితె నాతోమర్మమా ॥ప॥ నిబ్బరమాగాక నిన్నుదలచెటివేళ తబ్బిబ్బుదోచును దనమానసంబున ॥అ॥ అధికుడవైపరిఖీసమా - నన్నాదరించితెనీకుబోసమా - బుధులెల్లనీకింత బోధింపుచుండగా సుధనలెవీకీర్తిశోభిల్లుచున్నది ॥అ॥ శరణన్నపలుకావువంతమా - నీబంటనవ్వటబలవంతమా - తెలసెను నీకృపదేవారసాక్షిగ్గ వెలసేనుజగమంత విస్తారమాయెను ॥అ॥ పిలచిందెనాదిక్కు-నేరమా-నన్ను ప్రేమజూడవునాతోఖేదమా_బలవంతమాయెనుప్రాప్తమేమోశాని కలితరాకమచర్లనిలయవాసుదేవ ॥అ॥

శా॥ మాపాలంగడుగొబ్బివ్వి గోపికలలో మత్తిల్లివర్తింతరే
మాపాలంబునలోననుందుము వెనన్మాకపాలలోనుందుమా
మాపాలైనసఖాత్మనీవనిన చో మన్నించితద్గొల్లత
ల్మాపాలంగులవేల్పవీవగుటకున్ మన్నించునారాయణా.

కీర్తన—ఆటతాళం

సురేంద్రనుత యాదరించవే - శుభకరుండనట ననుబరించవె ॥ప॥

పురందరార్చితపుణ్యవిశేషణకరీంద్రసన్నుత కామితఫలదా ॥సు॥ పదంబు నామదిమనంబుగా - నావిదంబునీసమ్మదంబుగా - హరినన్నుగోరకేచిత్త మువనదాసందనీపదంబుజూపవె ॥సు॥ చనంగలిగితెలివినంగదె - అనుదినంబు దాసునికనంగదె అనంగసుందర ఆర్తశరణ్యా - ఘనుండవటరాకమచర్లధిప॥ సురేంద్ర॥

మ॥ లలితంబైనబత్తమానవిలసల్లావణ్యదివ్యామృతం
బలుగున్నారకటాక్షకుడ్యముయిగా నందందగోపాంగన
ల్తసుపుల్కాకులుకట్టికందలిత నూత్నస్త్రీలుపాటింతురా
నెలతల్తివెలచైత్రివిస్ఫురణయో చెన్నొప్పునారాయన

కీర్తన—ఆదితాళం.

శ్రీరమామనోహరా-సేవకమందార ॥ప॥ సారసనయనకారదూరవరవారణరక్షవాసుదేవహరి ।శ్రీ। చారుగోపకందా - సూరినివహానందా - నారాయనబవదూరశరధిసంచారధర్మవిస్తారదాజయ ॥శ్రీ॥ దీనజనపాలా - మానిహృదయలోలా - సాకురాగసువిధానమానితజ్ఞానభావనంధానజనార్దన ।శ్రీ॥ కామవైరిసేవితా - కామితఫలదాత - కోమలాంగసుత్రామవినుతగున ధామమహాద్భుతనామమురాంతక ॥శ్రీ॥ రాకమచర్లాధిపా - రంజితచిద్రూపా-శ్రీకరవరసుశ్లోక సురుచిరస్తోకచరితనం శోభితసుందర ।శ్రీరమా॥

శా॥ లీలన్పూతకిప్రాణవాయులు పాలిండ్లందువెళ్ళించుచు
శ్రీల్లుండానలబండిదానవువెసన్ జెండాడవదన్‌దన్నియా
కోలన్మద్దులుగూల్చి ధేనుదనుజ నోజ్జంగహింసించియా
కూలకొకంనునినంహరించుటలు నీకుంజెల్లునారాయన.

కీర్తన—ఆటతాళం.

కానికానికృష్ణకానివ్వరా - నాకారనమెట్లుందోకానివ్వరా॥ప॥ నఎయురవమ్మనిపిల్వగదరించవదేరా - నీమదిగంటితెలసేను కానివ్వరా। కాని నిన్నుదూరగనేలనన్నవలెగాని - మున్నేమికథవిన్న కానివ్వరా ॥కా॥ పాసగినమాటకు వశముగాదాయె నీరశికత్వముదగంటికానివ్వరా ॥కా॥

వట్టిమాటకింతవయ్యారమాయెను- కట్టడితనమింతకానివ్వరా ।కా। నమ్మ
రాదునిన్ను నేరనైతిమున్ను - కమ్మగారడమాయెకానివ్వరా ॥కా॥ తిరి
గైనజూడవు - దొరవైనవాడావు - మరియాదనేగంటికానివ్వరా ॥రా॥
కోరగానియార్థులతరితీపులనుబెట్టి - శరణార్తవికగానివ్వరా ॥కా॥బొంకిం
నెవేమొనేమంతువాడనుసుమ్మి - పంకజనాభకానివ్వరా ॥కా॥ నికరము
క్కటిలేదు - నెనరులేశమురాదు - అకటనిన్నేమందుకానివ్వరా॥కా॥నర
సరాకమచర్లహరిసాక్షియికనీదు - గురుతేనుగనుగొంటి కానివ్వరా ।కా।

మ। రసనాగ్రంబున నీదునామరుచియుఙ్ మర్త్యంబుగాచాలకిం
పెసలారంగ బవత్కదాభీరతియున్ హస్తాబ్జయుగ్మంబుకున్
వెసమీపాదమపూజితాదిగుసమ న్విజ్ఞానమద్యాత్మకున్
వెనసంబొందనివాడుదాపశువుదా వేదాత్మనారాయన.

కీర్తన—ఆటతాళం

నారాయనరంగశౌరి - ధర్మకారనీలదకారకంసారి॥ప॥ క్షీరసాగర
సువిహార - సద్విచారనిరంతర సరసవిస్తార - భూరిదయారసపూరా - సు
కుమారనిజాశ్రితమానసచోర ।నా॥ వరయోగిహృదయవిహారా - భక్తవ
ర్ణితపాదాబ్జదురితవిదూరా - పరతత్వలక్ష్యసంచార -శ్రీప్రాననాయకదేవ
పసువిలస్తార ॥నా॥ రామచర్లనివాస - భక్తరంజితవెంకటదాసహృదీశా
శ్రీకరవరదరహాసా - రాజశేఖరసంప్రియభానుసంకాశా ।నా।

మ॥ వరదుగ్ధాబ్ధితరంగడోలికలలో వైకుంటధామంబులో
వెరవొప్పారనయోధ్యమధురలో వ్రేపల్లెలో ద్వారకా
పురిలో నాడెడుబంగినాదుమదిలో భూరిప్రసన్నాననాం
బురుహంబొప్పవటించుసాంపుననీ తాంభోజాక్ష నారాయన.

కీర్తన_ఆటతాళం.

నందయశోదకందా । శ్రీనారాయనగోవింద ।ప। యిందిరాహృ
దయారవిందమళింద దేవ సుందరార్చిత కుందకుట్మలరదనగిరిధరకువలయా
ధిపవాసుదేవ! నం। సర్వపాపవిదూర - సకలలోకోపకార - సర్వహిమకర
వదనమురహారపద్మనేత్రముకుంద దానవ గర్వహరన మహాపరాక్రమకలిత

సుందరపాదసరసిజ ।స॥ పరమసుగుణవిచారా । భావజకోటిసుకుమారా ॥ నిరుపమాన జగన్నియామకనిత్యనిర్మలశాంతలక్షణపరమపురుషసుఖప్రదాయక భక్తవరదిమహాత్మకేశవ ॥నం। సకలసంచితహరణా సన్నుతకౌస్తుభాభరణా । మకరకుండలకర్ణశోభిత మహితధార్మికజనసమాహిత ప్రకటరాకమచర్లమందిర ప్రణుతవెంకటదాసపోషణా ।నం।

మ॥ కలయన్వేదములున్పురాణములు విఖ్యాతంబుగా దెల్పిన  
వలనన్ భక్తివిహీనుడై నపిదపన్ వ్యర్థప్రయత్నంబెపో  
కులకాంతామణిగొడ్డుపోయినగతిన్ గోవ్యారునస్యంబుదా  
ఫలకాలంబుననూనపోవుపగిదిన్ పద్మాక్షనారాయణ

కీర్తన చాపుతాళం.

బహుపరాకురామచంద్ర భవ్యసుగుణసాంద్రా । మహితవైభవాపురేంద్రమానితానరేంద్రా ॥బ॥ నిగమసన్నుతనీలగాత్ర । నిఖిలసుజనమిత్రా । అగణితసన్మానిపాత్రఆశ్రితపవిత్రా ।బ॥ దానవమదహరణశౌర్యధార్మికసత్కార్యహా । శ్రీనివాసమేరుధైర్యవరశుభకార్య ॥బ॥ సురవరేణ్యగురుశరణ్యపరమభక్తపాలనా ॥ సరసరాకమచర్లమందిర స్వామిసుజనఖేలనా ।బహు॥

శా॥ స్నానంబుల్నదులందుజేయుట గజస్నానంబునందంబగున్  
మౌనంమెప్ప వరించు వేదమటమీ మధ్యంబులౌ నేడ్పగున్  
నానాహోమములెల్లబూడిదలలోనన్ వేల్చునెయ్యౌచునున్  
నేనామస్తుతిమీపదాబ్జరతియున్ లేకున్న నారాయణ.

కీర్తన—ఆటతాళం

నారాయణనమోస్తుతే భగవన్నారాయణనమోస్తుతె ।ప॥ కమలదళాక్షా కలుషవిపక్షా॥సుమశరజనకా ॥ సుగుణానేక ॥నా॥ చారువితరణా ॥ సరసాభరణా । సారసనయనా సాగరశయనా ।నా। పరమవివేకా ॥ వరసుశ్లోక । గురుజనపోషా । సరసవిశేషా ।నా॥ పరమసుశీలా ॥ పాండవపాలా॥ కరిపురనామాకలుషవిరామ ।నా। వరమురహాసా ॥ నిరతవిలాసా చిరతరరాకమచర్లనివాస ।నా।

మ॥ అలనీటన్న గుణంపు వైంజిలికీనన్నా వీట నేచాయుగా
ఖలబాపంబునన్నై నదుర్భరమహా హేయంబాగింజెందినన్
బలు వైజీవుడు దొప్పదోగనదిడా బాహ్యాంబునన్నాయునే
పొలయన్గానభవత్సు సేవజలము నోక్షించునారాయణ.

కీర్తన—ఆటతాళం

సన్నుతనామముకుంద ॥కృష్ణ సారసనాభగోవిందా।ప॥ పన్నగారిసువాహావినుతాపన్నరక్షణ దేవదేవపున్నలోన్నతవిభవభక్తప్రసన్న సద్గుణసాధుసేవిత ।స॥ దాసమానసాబ్జఖేలా కృష్ణధర్మ కీర్తవిశాలా।శ్రీసమంచితభవ్యలక్షణ సేవకా భీష్టప్రదాయకభానవమానసవిలాస కేశవవాసవామరవినుతసంతత ।సన్ను॥ దానవాగర్వాపహారా । కృష్ణతాపనహృదయసంచారా ॥ శ్రీనికేతసకలలక్షణ చిన్మయాత్మకశౌరివరసుజ్ఞానదాయకదీనదీజననిధానకారణధార్మికోత్తమ ॥ సన్నుత। పరమకంస్తుభభూషా । కృష్ణభంజితసర్వదోషా । ధరపరోత్తమవరమశోభితనారదాదిమునీంద్ర । సరసరాకమచర్లఖేలనస్వామి వెంకటదాసపాలనా ॥సన్నుత।

మ॥ తనచిత్తాబ్జమునీపదాబ్జములపై తాత్పర్యసద్భక్తితం
తునబంధిచినబంధనంబుకతనన్ మమ్పాపపుంజంబులె
ల్లను వేపాయుచిదానలోకమహిమోల్లాసజ్జుడైనట్టిదా
నునికింపారెదుముక్తివైభవమునోసుశ్లోకనారాయణ.

కీర్తన—ఏకతాళం

శ్రీవెంకటరమణా ॥ బుధజీవనసేవకపరిలోషా ।ప॥ దేవదేవసవభావజసుందర శ్రీవరమానితచరితదయాకర ॥శ్రీ॥ గతమోహాంచితవితరణజనసమ్మతమృదుపాదాబ్జా ॥ యితరేతరసంగతిపరిహారక సతతధర్మసంయుతసుగుణోదయ ॥శ్రీ॥ ఘనదానవమదగర్వతిమిరభాస్కరనిబసంకాశా । వినుతబవాసురవిమలచరితసద్వవరుహాక్షశ్రీవైకుంటదీప ॥శ్రీ॥ తలితరత్నసంఘతకిరీటో ॥ జ్వాలమణీమయభూశా ॥ సలలితకమలలాయుశ్రీవక్షస్థలతులసిదళసంయుతధరగళ ॥శ్రీ॥ నాగశయనాకరుణరస మానసనారదదివినుతా ।అగమతత్త్వవిహారా సీరదాకారమందరోద్ధారదయాకర ॥శ్రీ॥ మునిజనసన్నుతమోముమలమందిర మురహరహృషికేశా ॥ వినుతానుతవాహనభువనావన

వినయవిచక్షణవిమలచరిత్రహారి ॥శ్రీ॥

మ॥ తనకున్బ్రాప్తితసంపదాన్వితమహో దాసోమభవ్యంబున
న్వినుతింపన్మదికిన్నెఱుంగకతుదిన్ నీమాయ చేమగ్నుడై
తనుతత్వాదివియోగుడైనపిదపన్ తానేర్పునేనీదుద
ర్శనమింపారగభక్తవత్సలకృప న్రక్షింపునారాయణా.

కీర్తన—ఆటతాళం

గిరిధరగోపాలకా - నిరుపమనిటలాలక ॥ప॥ వరకరుణాకరవారిజా క్షశ్రీశసర్వేశ్వరసరసిజలోచన ॥గిరి॥ నందగోపసుందరా । నందితపురందర రా - యిందిరేశసంక్రందననందన వందితపరమానదజనార్దన ॥గిరి॥ పరమ భానుతేజా పావనచరణాంబుజా - పరహితసంపత్కరసురసేవిత నరనా యకశ్రీవారీవల్లభ ॥గిరి॥ గోపికాజనజీవనా - గురుజనార్త్యాపావనా-యే పితసకల వ్యాపకయాదవ భూవరమాధవ శ్రీపరమేశ్వర ॥గిరి॥ కాంచనామ ణికుండలా-కలితశశిముఖమండలా - సంచితహరిచరమర్దన అంచితసుగుణ విరించిజనకహరి ॥గిరి॥ లలితహాటకచేలా - ఫలితసన్మునిజాల - నలిననాభ సురనారదసేవిత - కలితశాంతరాకమచర్లధవ ॥గిరి॥

మ॥ తనువున్ జీవుడు యేకమైనపిదపన్ ధర్మక్రియారంభుడై
యనయంబుంబున్నదినదైవభజనం బారంగదూరింపుచున్
జనితానందముతోడ మీచరణముల్ జర్చింతుసద్భక్తిని
న్కనుగొన్నంతనె కల్మశంబులణగున్ కర్మఘ్ననారాయణా.

కీర్తన—ఆదితాళం

వాసుదేవశ్రీముకుందా - దేవదేవ - వారిజాక్ష గోవిందా ॥ప॥ భాస మానచిద్విలాల - పరమపురుషమందహాస - దానవహృదయసన్నివేశ - తా పసాశ్రితశ్రీనివాస ॥వా॥ యదుకులాంబోధిసోమా- దేవదేవ యమితసుగు ణయఘువిరామ-మదనకోటిసుందరాంగ మహిత విభవఖగతురంగ - పద యుగాప్తఅంతరంగ - సంచితా తమఃపతంగ ॥వా॥ గోపీకా జనభుజంగా దేవదేవ గురుతరార్యకమలభృంగా - పాపహరణ సత్యలాప-ప్రణుతమా వసోదీప - శ్రీపరంజ్యోతిరూప శమిత దోషగోపభూప ॥వా॥ నిరుపమాన

సద్విశేషా-దేవదేవ నిఖిలభువనజనపరిపోషా - గురుతరానంద భావ-కువ
లయేశసత్ప్రభావ- సరసరాకమచర్లకేల - స్వామివెంకట దాసపాలన॥వా॥

మ॥ పరికింపన్వెసభక్తిభేషజునకు న్సాస్యంబు గామీనమీ
చలణాంబోరుహదర్శనంబుగలదే సంప్రీతినట్లున్నదా
ధరలో చోరుడు తన్నుదావకపర ద్రవ్యంబుపై నాసల
న్బొరయన్నేర్చునె సులభంబునసితాంభోజాతనారాయణా.

కీర్తన—ఆటతాళం.

వకసారి మాటాడరాద- వోరామ నాయెడవాదా ॥ప॥ ప్రకటించి
కరుణించరాద-భావమేమికరుగలేదా ॥వ॥ నిజముగనెనరురాదాయెలజాని
వాత్రికసుభవమాయె ॥వ॥ రాకమచర్లనివాస - రక్షిణావెంకటదాస ॥వ॥

మ॥ పరమజ్ఞానవివేక పూరితమనో భావాంతరంగంబునన్
పరగన్మానిజ నామమంత్రమెపుడున్ భక్తిన్నుతింపుదున్
దురితాన్వేషణకాలభూతముకడుం దూలంగవాకట్టివా
డరుగున్నవ్యపదంబుతున్ సుజనుడై అవ్యక్తనారాయణా.

కీర్తన—ఆదితాళం.

అంచితప్రతాపశ్రీహరిరమాధివ - అంచితపరితానదుష్ప్రపంచహా
రణవరమపురుష - కాంచనాంబర దేవదేవకలితభక్తపారిజాత -నీలదేహాని
గమనవినుత - బాలలీలపరమచరితపాలితామునీంద్రజాల భక్తలోలహృద
యకేల ॥అం॥ చారుచంద్రవదనసద్విచార సూరిహృదయసదన- ఘోరకలు
షతిమిరభూష నారదాదివినుతనామ ॥అం॥ సకలలోకవినుతసుందర సరస
రాకమచర్లమందిర ప్రకట వెంకటదాస హృదయపద్మభృంగశ్రీనివాస॥అం॥

మ॥ ఖరఘోరాంధక బాధకారణ విపత్సంసారమాలిన్యముల్
పరమానందముతోడనిర్మలపదస్నం పైగూడియా
నిరతజ్ఞానిను కాంతిదర్పణముచే నిస్సంగుడైతన్నుదా
నిరయ్యన్నేర్పునవాడునిన్ను గనువాడజ్ఞానినారాయణా.

కీర్తన—ఏకతాళం.

రామాసార్వభౌమ ॥ప॥ రామరామ మహాత్మరఘుకులాద్యుత్తమగుణ

భామసద్భజనకామితార్థప్రదా ॥రా॥ రాజీవనయన జనరంజితానందదినరా జవంశమహారాజఘనతేజశ్రీ ॥రా॥ శ్రీజానకీనాథ శ్రీనివాసముకుందమోజనా ర్దనభక్తవరద కేశవహరే ॥రా॥ పరమసుందరవేష బ్రహ్మాండనాయక-కరి రాజవినుతరాకచర్ల సంచార ॥రామ॥

మ॥ పరుషాలాపమునాడనోడిమదిలో సాహార్జితారభుడై
నిరతంబేరికికీడుసేయుకకడు న్నిర్ముక్తరర్మండనై
పరమానందనిషిగ్గముల్పమముగా భావించిరత్యున్నతి
స్ఫురమజ్ఞానిభవత్కృపంబడయునోపద్మాక్షనారాయణా.

కీర్తన—అటతాళం.

రామరారా - నాస్వామిరారా-కామకోటిసుందరాంగ ఘనమోగిచి తాబ్జభృంగ ॥రామ॥ పలుమారుమీనామ స్మరణప్రస్తుతించుచున్న నన్ను గలయరారా - నాదొరవురారా ॥రా॥ సొంపుగామిమ్ములసంతోషింపగోరి యున్న బహుసొంపుతోడచాలనన్నుతించుతురారా ॥రా॥ జాగుశాయబోకుని న్నుబాగొప్పగనమ్మినానువేగరారా - విరవిగరారా ॥రా॥ సరసమైనరాకమ చర్లవారి పనుచునిమరలచుచున్నగురుడరారా - నిన్నుమరువరారా ॥రామ॥

మ॥ వరుసణదమ్ములయరులనేర్చెరుకయున్నొప్పారమొకాంతమం
దరయన్ పైబడునన్యభామలయెడన్ నాకాంతమూరత్వమున్
స్మరణాపన్నకునీదునామము వెసన్భావంబులోదోచుట
ల్దకులోనిన్నివిదుర్లభంబులుసుధా ధామాక్షనారాయణా.

కీర్తన—ఆదితాళం.

నిన్నుమానలేనూ - రామయ్యనేనిన్నుమానలేనూ ॥ప॥ మొన్నతాని మోమునకొన్నికొన్నిదినములరిగె - మన్నించుమీపాద కమలనన్నిధిలోన గోరియున్న - నీవాడననుకున్నారక్షింతువానినిన్నా -కోరినవారికెన్నికై నసౌఖ్యమిచ్చినన్న వాక్యములును గురిగన్న మనాబుద్ధిమరలుకొన్నసుయా మారబోను- అన్నిటికినిమీకన్నదొరలులేరన్న ఘనుండవనివిన్నజగతిలోని ॥మో॥ సారమేమిలేనిఈసంసారసాగరముదాట- నేరకామీమృదుపదసార సములేకోరినానురారామసవిచేకోరాద కోరినకోర్కెలీరాద నీచేతగాదా

వారివీరినెన్న బోకచేరితిమీ సేవలోకిభారమెనీదాయెనన్న — నేరమెన్న నెలన న్న గారడములదినమారడజరిగెను నేరుపుతో నన్నేలుమొ్రొక్కెదను ॥ని॥ అం తమైనరాకమచర్లమందిరాముసందుచలువంది దీనులానుబో్రితువందురు — నీవారు మెచ్చుకుందురూ — మీవారమనుచుందూరు - బహుదాతవనిపొందు గమీదాసజనములందరూ — ఆనంద మొంది యెందుబోకనిస్పందేహంబున పొందుయుందురనివిందుమనంబున ॥నిన్న॥

మ॥ వెరవొప్పన్ బహుశాస్త్రమర్మములాగిన్ వీక్షించి వేతెల్పినీ
వరనామామృతపూరమనుచుకథున్ వైరాగ్యభావంబున్
సరిన(శాంతముగో్రిలువారుపిదన్ సంసారమాతుంవయో
దరదగ్దంబు(ద్రావ నేరరుధవున్ దైత్యారినారాయణ.

కీర్తన—ఆదితాళం

తరమానీదయదాచవనేమిరడండముబెట్టెదను — దోరవనిమీపదస రసీయుగళము మరుగునజేరితె కరుణించవెరా ॥ప॥ పరులనెరుగనేతేరగున దానునీకొరములోసగుదువె తిరిగివేడగును ॥త॥ దరిగాననిదుస్తరమోహాం బుధి తరియింసగనీదరిశనమొసగవు ॥తర॥ గురుతరమహిమాస్ఫురీతమైన నీచరిత్రమునామదిస్థిరముగజెయవె ॥తర॥ అనయమునసువంచనశోయకుసద్ఘు నశ్రీకరరాకమచర్లాధిప ॥తరమా॥

చ॥ వేదంబంరులనిశ్చయంబగుమహా వేల్పెవ్వరోయంచు నా
వేదవ్యాసపరాశరుల్వాదకిన న్వేరొండులేదంచుమీ
పాదాంభోజములెల్లపొ్ద్దుమదిలో భావించిరత్యున్నతిన్
శ్రీదేవీవదనారవిందమధుప శ్రీరంగనారాయణ-

కీర్తన—ఆటతాళం

భక్తులోలసుందరానీబంటనుయిందాకరార - ముక్తిగోరియుందుర మురశినిన్నుగందురా ॥ప॥ నిన్నుజూడగందురా - నీకు(మొక్కుచుందుర కన్నతండ్రినిన్నుగాంచి కౌగలించుకుందురా ॥భ॥ తోచదురక్షించరా దయతోడగారవించరా - దాచకనీకరుణజూపిదాసునిమన్నించరా॥భ॥పట్టు నీదిగందురా - భారమానీసందురా - పట్టుబెట్టినేడువీదుచెట్టబట్టుకుందురా॥భ

కరుణమరువన్నరా - ఘనుడవనుకున్నరా - సరసరాకమచర్ల మందిరస్వామినీవనుకున్నరా ॥ధ॥

చ॥ సుతదారాప్తజనాదివిత్తములపైశూన్యాభిలాషుండవై
యతనుదేశికయుతంబుపైపారలు నమైయింద్రియవ్రాతమల్
మృతిబొందించిమదిస్థమంబుశమము స్మిరంగవర్తించుల
గ్గత సంపారి బవన్నివాపగతుడౌ కంజాక్షనారాయణ.

కీర్తన—ఆదితాళం

మురళీ-నాదావినోదమురళీ ॥ప॥ దురితహరణపదసరసిజత్రిభువనబరితయదుకులోద్భవదామోదర ॥ము॥ పరమోన్నతభాను వాంతోత్సవవరశుబకరశ్రీవాసుదేవహరి ॥ము॥ వరమణిమయ నూపుర-పాదాంబుజ వరహితకారణబర్హికలాప ॥ము॥ విలసితవైబవ వేదవేద్య నిశ్చల మానసగోకులసంరక్షణము మధువరవచన శ్రీమధురాధిపసద్బుధజనసేవిత విదువదవాంచిత ॥ము॥ వనమాలాంచిత వక్షస్థల గోమనసంరక్షన తాపసార్చిత ॥ము॥ గోపవదుపరితో షసుందర వేషి సాదుజన పోషణనిపున ॥ము॥ పంచబాణసమభాసురసుందర చంచలశతశకాంచనచేల ॥ము॥ నిటల తటిస్ఫుట వటు మృగమదనం ఘటితతలకరాకమచర్లదివ ॥ము॥

మ॥ ప్రమదంబారగ పుణ్యకాలగతులన్ బక్తిబవత్ప్రీతిగా
సమయన్నెన్నసువర్ణగోపలలి కన్యాధారణిద్రామదా
నమువామ్నాయము యావనీసురలకున్ సన్మార్గుడైయిచ్చునా
డమరేంద్రార్చిత వైబవోన్నతుడగున్ నామీదనారయన-

కీర్తన—అటతాళం

నాయన్న నాచిన్నకృష్ణనందనందనాయన్న ॥ప॥ పాయజాలమీపదపద్మములనుతి శాయగదలచితి జలజదళేక్షణ ॥నా॥ రాగదేనాపాలిమహరాజవీవేనాయన్న - అగమన్నుత వ పరమాపుడావేనాయన్న నాగునమెన్నకునన్ను గన్నదౌరసాగరమువిస్తారద యోదయ ॥నా॥ ముద్దుముద్దులుగుల్కు-మోముజూపవేనాయన్న - వద్దనెనిలచినాదు వాంచదీర్చవేనాయన్న రద్దిబెట్టికడురావుజేసియిక ప్రొద్దులుబుచ్చకుపూర్ణప్రభావ ॥నా॥ పట్టుబెట్టక

నిన్ను వదలకున్నవె రాయన్న పట్టు జేసినయిక నీవాలసించక ॥నాయన్న॥ కట్టడితనమును గట్టిపెట్టి చేపట్టవయ్యనా ప్రాణనాయకా ।నా। నన్ను గన్నయ్యారార నమ్మినవాడరా నాయన్న చిన్నారిసకుడరార సేవజేతురా నాయన్న—పన్నుగమీవద పంకజయుగళము కన్నులగనుగొన కున్నవోపను గారాప మొదవనా జతకలిసియుండవె నాయన్న -మారాడ నేరనాదుమనసు జూడవెనయన్న - చానునేరనా కారవరమశృంగారకలిత రాకమచర్లదివ్యన॥ పోంకుశాయకనజతకలసి యుండవెనయన్న - మంకుమాటలుమాన మమతజూపవెనయన్న - శంకరసుర ముజ్జగదీశ్వర నే వెంకటదాసుడ విడనాడమిక ॥వా॥

ము॥ ఇలనెవాన్యాని మనంబునన్ దొరుకదా యెంతెంతకల్గ్యుండునా
గొలదిన్ జెందివెలుగు చుండునేవుడు గ్గోవిందనీరూపమున్
అలరన్నంబుమింతంబులై సరసిలో నంభోరుహంబొప్పమై
నిలవొప్పారెడు చందమొందు యవుడునిన్నిలాంగ నారాయన.

కీర్తన—అదితాళం.

రామామణి మహరాజధణీ ।ప॥ సోమాననగున ధామవరాత్పర రామనామగునధామ మహోన్నత ॥రా॥ శ్రీజానకీశ్వర చిత్తజసుందర రాజీవలోచనపూజిత వరధర్మ ॥రా॥ శంకచక్రాంకితశార్జిన్ శరాసనపంకజనబపణా కనద శ్రీ ॥రా॥ రాజరాజసుక రంజితసద్ధర్మరాజితపత్కీర్తి రాజవిజైబవ ।రా। పరతత్వాకారన బాసురసద్భక్త పరసరాకమచర్లస్వామసీతారామ

మ। మనిలోబక్తియు తాబ్జపీటముల్పై మానాధమీసాదము
లన్దియన్ జేర్చినవారికేనొడయడన్గానంచునత్యున్నతి
న్బదిలుండైనమవర్తిమృత్యుచెవులో భారంబుగాబల్కుమీ
పదపద్మాకునెంతవున్యులోకృపా పారీననారాయన.

కీర్తన—అదితాళం

వారిజాక్షశ్రీగోవిందవాసుదేవా—బక్తవందితపాదారవిందవాసుదేవ। ప॥ కారనకార్యన్వరూపాభాసాసుదేవా - లక్ష్మికాంతనాయకా విద్రావవాసుదేవా ॥వా॥ దాసమానసాబ్జబృందవాసుదేవా - చిద్విలాసబవ్యసుప్రీ

సంగవాసుదేవా ॥వా॥ ఆగమతత్త్వవిచారవాసుదేవా నిత్యపాదరాంతరని
హారవాసుదేవా ॥వా॥ నీలమేఘునన్ని భాంగవాసుదేవా సుజనపాలితాకరు
ణాంతరంగవాసుదేవా ॥వా॥ మురహరమాధవకృష్ణవాసుదేవా - కరివరద
పరమపురుష దేవవాసుదేవా ॥వా॥ మారకోటిసౌకుమారవాసు దేవా- నిత్య
కలితరాకమచర్లవాసవాసుదేవా ॥వా॥ చిరతరపరమసంతోషవాసుదేవా—
స్వామివరణీవెంకటదాసపోషవాసుదేవా ॥వా॥

మ॥ కులమెన్నగ్గలవెలసే కులజుడు న్గోధాభిలాషనులజ్జా
దులుబాసిబక్తిమదిలో సంధించిశుద్ధాత్ముడై
యెలమిన్నాపరసంబుసోకినినుముక్ హేమాకృతిస్తోచమై
వెలయునానకృతివామక్తికరగుక్ వేవేగనదాయన-

కీర్తన—ఆటతాళం.

యేదయా రామనీదయ - కోదండపాణే యేదయా ॥ప॥ యేదయ నామీదయింతభేదమేల జేసేదావు నాదుపత్రిస్తము పలనసీమదిచాటదా యెనింకేమిసేతును ॥యే॥ బట్టుగా నాభాగ్యమన్న ఫలమేమొ తెలియాదు పెట్టపోతలులేకపోతె వట్టిమాటైనాడరాద ॥యే॥ పుల్కజెంగినాడనడయ్యా అల్కసాయబోకు నాతోపలుకరించితె నోటిముత్యములొలుకు నాశిరిదోలుకున ॥యే॥ అచ్చమైనదాతవని మెచ్చినిన్నువేడగాను - మచ్చికాదిరాగ నాతో ముచ్చటాడవేమిసేతు ॥యే॥ చేరితినిదాకడకు రాకమచర్లవాసుడవనుచునినుమది కోరినా వెంటదాసుని గూడివేడుకజాయరాద ॥యే॥

మ॥ నిరతానందవియోగులైనిరలై నిర్భాగ్యులై నీచులై
కరుణాహీనమనస్కులై మలినులై కష్టాత్ములైనష్టులై
పరమవ్యాధిబద్ధులై పతితులైబగ్నాంగులై మస్గసవా
రరయన్నినోగియాత్మయుందిడనివా రబ్జాక్షనారాయణ

కీర్తన—ఆటతాళం.

మాయసాగరమెటబాయుదుదయతోడమాయయ్య చెయ్యాసవె ॥ప॥ దాయవేననువేరుసేయగదలచినావా ॥ యేయుపాయముజెప్పి వేమిదానుని తోడ ॥మా॥ విడువనిబయమచేడబడుచున్నాను వేడెదచేబట్టవే-కదులే

దురాబుద్ధియెడబాయదద్దైవనగుబాటురానీక కొడుకయ్యున్నాను ॥మా॥ కరుణించిదాసునివెరువానుమనిబుద్ధిమురిపించిదయజూపవె - తరచుకేతకిపురిధాముడవనినిన్ను స్మరియించికొలతునీసాక్షిగనామది॥మా॥

మ॥ ఘనభోగాఢ్యులునైగతౌఘమతులై కారుణ్యులై పుణ్యులై
ధరకీర్తిప్రదులై దయాభిరతులై ధర్మాత్ములైమృత్యులై
మనుజాధీశ్వరులై మహాసుగుణులై మాన్యస్థులైస్వస్థులై
వానరనొప్పెదువారుదీనపదగతుల్యాహింపునారాయణ.

కీర్తన—ఆటతాళం

శరణుశరణుకేశవా - మహానుభావ - శరణు ॥ప॥ పరమదయాకర భావజసుందర - నరనాయకశ్రీనాకీవల్లభ ॥శర॥ పరహింకగుణధామ-పావవిరామ - భాసురముఖసోమా-నిరుపమశోభితసరసిజలోచన - గురుతరవై బవకువలయపాలన ॥శర॥ మునిజనహృదయేశా - చిద్విలాస - ఘనవిబసంకాశా - వినతసుతాధ్వజసిలకితసద్గుణ - దినకరనిన్నుబదివ్య తేజహారి॥శర॥ నవిసయమితభాషా -రాకమచర్లబవ సజ్జనపోషా భువనమోహసురపూజితమృదుపద కవిజనసుత వెంకజదాసావన ॥శరను॥

మ॥ వెలయన్ తల్లివిదండ్రినగ్రజుగురు న్నభాగ్యతువిద్వప్రునిన్
పొలుపారన్ నిజభక్తితోనయమునన్ పూజించుపుణ్యుండుమీ
లలితాలోకకటాక్షజాలకరునా లక్ష్మీకళావంతుడై
వెలుగొందుస్థగనిందు నంచు వెలయు న్వేదాత్మనారాయణ.

కీర్తన ఆటతాళం

వాసుదేవశ్రీముకుందవారిజాతేక్షన -కేశవాచ్యుతార్యవినుత భూసురారి మర్దన ॥వ॥ పరమపురుషబక్తపాలపాపసంశోశన - సురవరేన్యసుబగచరితసురచిరావిణేశన ॥వా॥ యిందిరామనొబ్జబృంగ మందరోద్ధారకా నందనందనదేవదేవనందితజనతారకా ॥వా॥ సకలమానినికరలోలసరసమాక్తికభూశన ప్రకటరాకమచర్లబవపరమసంతోశ ॥వాసు॥

మ॥ వెలయన్ యవ్వనకాలమందు వరుడన్ వృద్ధత్వ వెలందుల
న్బలురోగంబులు నంత్యనుందుయముడు న్బాధింపనట్లుయినయీ

పలుజన్మంబుల చాలదూరితకృష నాకలింపవేదెవినీ
ఫలితానంద దయాసలోకము నాపైజెప్పునారాయణ.

కీర్తన—ఆదితాళం

దేవామాంపాహి వాసుదేవా ॥ప॥ దేహవిలక్షణదీనజనావన : మోహసరూనక మునిజనసేవిత ।దే। శ్రీనివాస వరమానిత సద్గున- జ్ఞానప్రదాయక కామితపరిపాల ।దే। కంకణకేయూర కలితను భూషణ- సంతజలోచనపరమదయాకర ॥దే॥ శ్రీకరభక్త వశీకరపదాబ్జ రాకమచర్ల ధరారసంచార ॥దేవ॥

మ॥ బలు కర్మాయత పాశబంధనగతిక్ బాహాపరి శ్రేణికై
జలయంత్రాన్వితబంధయాతనగతిక్ సంసారకూపంబులో
నలరణ ద్రిమ్మరుచుండి మిమ్మునకటా యస్తుండనై వేడెదన్
వెలయన్ నీకృపచేత నేలుకొనవే వేవేగనారాయణ.

కీర్తన——ఆటతాళము.

నారాయణనీనామమునామదినాటియుంచవయ్యా ॥ప॥ సారనిహీనవికారమైన సంసారసాగరము దాటలేకయగను - కోరితిమీకుజన మురహరకువలయదళనయనా -పరమవిచార బవ్యమణిహార నీరదాకారశరీరషురాబంజితా ॥నా॥ నతలు హితులు శాశ్వతములుగావచి— మతిని తెలిసెను నేడూ - క్షితలోచనసంగతినిజమనునిను బ్రేతుకనాయనాడు - పతితుడమూర్ఖుడపాపకర్ముడనిహితవులేక ననువిడనాడకునాగతినీవనుకున్న-మరిమీకరుణనమ్మియున్నా- మీకద లతులితముగ నన్ను తిజేసెద సద్విప్రతుడ వగుచు మద్వాంచిత మొసగవె ॥నా॥ నిరహేతుకమున నిచులబ్రోచెటికరుణాశాలివీవూ- శరనసువారల చిత్తము తెలుసుక అరుడు శాయలేవూ - నీపై మరులొందితిమనసుగలసి శ్రీకరమే నీదయ స్థిరముగ నిల్పవె - వరదయాపముద్ర - నంతతవర్ణితజనబద్రా - శాశ్వత సురముని సేవితసుందరమృదుపద - పురహరనుత సంపూర్ణప్రభావ ॥నా॥ విలోచల నావంటి దురాత్ముని బ్రోచెవారేరి- వివశమాయెసిను వినుతించెద ననువిడువకు వేసారి - కవిజననుత రాకమచర్లవ ..నవిరహిత భూపాల శిఖామణి - బవనీశ్వరదేవాత

వచరణాశ్రితసంజీవా కేశవసనిశేశోన్నతశాంతహృదయమాదవలోకేశ్వర దామోదర శ్రీ ॥నా॥

మ॥ మమహాంకారవికారసంభవమహామత్తాదిలోబాంధకా
రము చేముక్తికినేగుమార్గముగతిగా రాదింకనాలోనసీ
విమలాపాంగదయాదివాకరుదవేసి స్వోక్పింపునింపారనో
కమలాస్వాంతవిహారవక్షలలితా కంజాక్షనారాయణా

కీర్తన—ఆటతాళం

నమ్మితిననమ్మితినమ్మిదాశరదే - నమ్మితినన్నేలుకొమ్మిదాశరధే॥ప॥
దెవదెవనన్నుబ్రోవు దాశరదే - సేవజేసెదనునాచిన్నదాశరదె ॥న॥చిత్తా
మునియందుజేరెదాశరదె మత్తైబవరదవీమనసుదాశరదె ॥న॥ పరమపావ
ననిన్ను మరువదాశరదె - నరసరాకమచర్లస్వామి దాశరదె ॥న॥

మ॥ పరిబంధక్రియచేత వెంటబడునా పాపాలినిక దూరమీా
చరణాస్తుతివంజరంబుశరణేచ్ఛన్ జొచ్చితిన్ గావుమీా
బిరుదున్ జూచెదనీవుజూడగబవ దృత్యుండుదుఃఖంబునన్
బొరయన్నీకపకీర్తి కాదెశరదాంభోజాక్షనారాయణా

కీర్తన—ఆటచాళం

నందకుమారనృవనీతచోరమందారధరగోవిందగోపాల॥ప॥యిందీరద
రక్షకచందాననకేశవందితభూసురబృందగోపాల ॥నం॥ రాకేందుముఖ
బక్తలోలవశీకర శ్రీకరరూపసుశ్లోకగోపాల ॥నం॥ అరవిందదళమాననరవిశశి
లోచన - బవపాశపరిచక్రపాణిగోపాల ॥నం॥ భుజగభూషణమతెనుజనమ
నోహార - గజరాజవరనుతకలితగోపాల ॥నం॥ సరసిజబవనుతసజ్జనపరిపాల
గరుడవాహనలక్ష్మీ - కాంతగోపాల ॥నం॥ నూచింవనెరగతోచదెంతటివా
డనుచూనినాకేమిదోచుగోపాల ॥నం॥ సరసిజబవుడైన సన్నుతించగ లేడు
నరుడానుమెప్పింపనేరగోపాల ॥నం॥ దైవవల్లబ వూపాణినాయకభావిం
చియున్నాను బాలగోపాల ॥నం॥ యిందాకరారనాయందుకరుణజూయించి
దీవరక్షగోవిందగోపాల ॥నం॥ యెప్పుడుదయజూతువేమి చెప్పవునాతో
అప్పరామప్పమాయప్పగోపాల ॥నం॥కనుమ్మాలకింపుగనిన్నెన్నటికగందువో

న్నించుమనసుసుప్రసన్నగోపాల ॥నం॥ కడువేడ్కతోడ నాకడు పెన్నటికినిం డు యెటబాయకుంభక్తవడయగోపాల ॥నం॥ పారెసారెకునిన్ను గోరినుతిం చగమీరిజప్యారుచులూరుగోపాల ॥నం॥ నాయయ్యనాతండ్రినానేరమెన్న కు నీయాదినమంటినిజముగోపాల ॥నం॥ చపలచిత్తుడనేమివృషముదోచలేను విపరీతుడనినన్ను విడుకుగోపాల ॥న॥ శృంగారవేషసీసంగాతిదెలియాకయుం గితంబుదోచదేమిగోపాల ॥నం॥ ముందటివలెదాసునందుకరుణజూయుండా కరారగోవిందగోపాల ॥నం॥ నీలమేఘముకాంతిబోలుచక్కనిమోముఁలీల జూపరభక్తలోలగోపాల ॥నం॥ మదమందమీవ్పృదపదములుదలచితమదన జనకమిమ్ముమరువగోపాల ॥నం॥ యెదనుకౌస్తుభమణి బొదలుచుగదె లాడ్యముదముతోరారనాముద్దుగోపాల ॥నం॥ యిష్టమురంజిల్లఅష్టభార్య లుపరివేష్టించిరావెశ్రీకృష్ణగోపాల ॥నం॥ యిరవుతో శ్రీలక్ష్మివింజామరలు వీవ బిరబిరరావెనాదొరవుగోపాల ॥నం॥ మందహాసముమోమునందుసండ డిజెందపొందివల్కరచిత్తమందుగోపాల ॥నం॥ నిద్దంపుచెక్కిళ్ళుముద్దుగమె రయనానద్దికిరారయ్యాప్రొద్దుగోపాల ॥నం॥ కుండలంబులకాంతిగండభాగ ములందు దండిగమెరయుచునుండుగోపాల ॥నం॥ రారరారభవఘోరనన్ను గూడసారసాక్షనగధరగోపాల ॥నం॥ వూరకెననృకఅరడిశాయకు నేరమెన్న కుసువిచారగోపాల ॥నం॥ వక్కముచ్చటాడునను దేవతనయనే ఘ్రుక్కనని సుగందుగదవెగోపాల ॥నం॥ చిన్నవన్నెకాడశ్రీలక్ష్మిగూడి కన్నులకగుపిం తుమన్న గోవల ॥నం॥ నిన్నుజూడకనన్నిముషమోరుపలేను మన్నించుమన నుసుప్రసన్నగోవల ॥నం॥ కన్నతండ్రివానిలిన్న స్మరింపుచున్ననన్నేల వెచిన్నిగోవల ॥నం॥ జగదేకవీరనగుమోముజూపితె బుగులుదీరునుచిర ణ్యగోపల ॥నం॥ నవకారుమెఘామునకువొందునీమేన ఘనతేజముసువు జూపగదవెగోవల ॥నం॥ అంగుగబంగారురంగైనపీటము పొంగియుంచి అని శ్రీరంగగోపల ॥నం॥ వద్దువద్దురనాకొరద్దిశాయగబోకు కొద్దిమా టలకొడువగోవల ॥నం॥ నీసుందరము నేడుజూసిసేవించాగగా జెందితినన్ను కున్నగోవల ॥నం॥ దయబుట్టదానీకుదాసుడననుచునుభయము జెందితిగదె బాలగోవల॥ నంవద్దకిబిల్వపువగముచ్చటాడవువద్దుజేసినవేమొబాలగోపా ల ॥నం॥ చింతసుంచకబహుశాంతవైనమాటి కొంతజెప్పవులక్ష్మికాంతగో

పల ॥నం॥ నీకెమరులు జెందియేకాంతమునుపొంది ఆ కా లి లే కు న్న వ
య్యగోపల ।నం॥ రమ్మిరమ్మిజోడుగమ్మివేడుకతోడనమ్మితిసుమ్మినిజమ్మ
గోపల ।నం। యీవేళదయతోడ నావెంటరావయ్య పావనయోగసంబా
వ్యచె పల ।నం। రారరారమణీహారనను జేర యేరీతినైననన్నేలుగోపల॥
నం॥ కన్నులపండుపుగాను ఘనమైననీచక్రగదము సేవింతుగోపల ।నం॥
వేడుకతోడనాజోడుజూడకున్న నేడునిన్ను విడవాడగోపల ।నం॥మహా
రాజవయ్యెంత మర్మమేమినాతో ఆహాహానిన్నేమందునయ్యగోపల।నం॥
భళిభళిరాయ తెలిసెనిజముగాను కలకాలమును వేడుకాయెగోపల ।నం॥
నీచుడ వని పేరు జూచుచున్న వేమొచక్రధరభక్తవరదగోపల ॥నం। యి
దియదెనాబుద్ధి చెదిరెనిలువదింక పరలంబుగానన్ను బట్టుగోపల ।నం।
బావురెనాబుద్ధికోపతరముగాదు యేప్రొద్దునిదయ జూపుగోపల ।నం। త
నుతాపములుదీర దాహముజల్లార్చు అనువుగా నివెసద్గుణుడగోపల ।నం॥
దరిలేనిమోహవారధిదాటించ మేరజూపరయదువీరగోపల ।నం। ధర్మస్వ
రూపనాఖర్మమే మొకాని పేర్మితో జూడవుప్రియుడగోపల ॥నం। గట్టిగనా
చెయ్యిబట్టరనాతండ్రి రట్టుశాయకుజగబెట్టిగోపాల ॥నం॥ పారజూచినన్ను
జేరబిల్వరతండ్రిఘోరపాతకచయదూరగోపాల।నం।యెక్కువాయెమాయ
చిక్కాములోజిక్కి కక్కసమాయెనుగదవెగోపాల ।నం। అలుకశాయక
నవ్వులోలుకాగనాతోడ పలుకరించవెముద్దులచిలుకగోపాల ।నం॥భవ్యప్ర
తాపసతాక్వవిందితనామఅవ్యయానందసంసేవ్యగోపాల ।నం।అకటనా
ప్రాప్తముకనుకున్న పలమేమియికవిమిసేతుయెతెరవుగోపాల ।నం। లక్షిం
తువో పరపక్షముజూతువో అక్షయమియావె మాయయ్యగోపాల॥నం॥ అ
టుయిటుచిప్పకతటకూనదయజూడు నిటలాక్షనుతధర్మఘటనగోపాల ॥నం।
వద్దికతోడనావద్దకినిల్చివక్కముద్దుబెట్టరయీప్రొద్దుగోపల ।నం।ముద్దుము
ద్దులుగుల్క ముచ్చటాడునాతో గద్దరించకునన్నుగన్నగోవల ॥నం। శ్రీలల
నేశనాజాలిజేరిననాటి వేలుపట్టరభవ్యశీరగోపల ॥నం। ధరణిలోదీనులకరు
ణించేదొరవట మరుపకనన్నేలుటరుదాగోవల ॥నం। జతనీవేయనుచునా
మతిలోనమ్మియున్న పతితపావనసర్వగతుడగోపల ॥నం। సలుకావెనీమా
టబంగారమాయెను పలుకుకృష్ణమ్మయీచలమాగోపల ।నం॥ పట్టుబెట్టి

బహుపట్టుజేసెదనిన్ను గట్టిగనీప్రాపుబట్టితిగోపాల ||నం|| తొగలరాయునిక
న్నమిగులకాంతులుగల నగుమోముజూపుమింపుగనుగోపాల ||నం|| అంది
యలునుపారమందుమ్రోయుచునుండచిందులు ద్రొక్కుచునుండుగోపాల
||నం|| బంగారుచేలాముపశిడకిరీటము రంగులుజూపుశ్రీరంగగోపాల ||నం||
వొంగుచునీపునామముంగిటధనమంటిపొంగివీరనుభవభంగగోపాల ||నం|| నని
బూనిపిలపించితేవెనుకాకుబోవకుర కనికరమునజూడగదవెగోపాల ||నం||
జగదేకవీరనాచిత్తముస్థిరమంద పకముచ్చటాడుయింపుగను గోపాల ||నం||
శరణుశరణుభవ్యచరితదయానిదెమురితహరణకరివరదగోపాల ||నం|| అండజ
వాహనదండములోనరింతు నిండువేడుకజూచుచుండుగోపాల ||నం|| వందా
నమొనరింతుయిందీవరేక్షణ కందర్పజనకసంకలితగోపాల ||నం|| నాచిత్త
మునేమిదోచానిమూర్ఖుడ నిచిత్తమనుకున్న నిజముగోపాల ||నం|| నాచింత
గీరగజూచితిని మోము గోచరముగనాదుకూర్చిగోపాల ||నం|| దీక్షతోన
న్నేలిరక్షించితివిళాళిపక్షివాహదర్మరక్షగోపాల ||నం|| పిలచితెనాతోడబ
లుకుదంచలుడాను చులుకజూడకయేలునిలచిగోపాల ||నం|| నన్నుబాయకు
మనవివిన్న వించితితండ్రి నన్నుతామరసప్రసన్నగోపాల ||నం|| యేయుపా
యముదోచదేమితెల్యగనన్ను పాయకుండవెసద్వీదేయగోపాల ||నం|| ద
యవుంచుమింకసంశయమేమిలేకను దయశాలివనినమ్మినానుగోపాల ||నం||
నరమపావనభవ్యచరితచరాత్పరసరసరాకమచర్లస్వామిగోపాల ||నం|| ధరణి
లోవెంకటదాసుడననిన్ను స్మరియింతు సేవింతుస్వామిగోపాల ||నం||

మ|| సతతాచారమునూనృతంబుకులమున్సత్యంబుసంశీలముం
అతిశాంతత్వముచిత్తశుద్ధికరముం అధ్యాత్మయుక్ ధ్యానముక్
ధృతియుక్ దర్మముసర్వభూతహితముక్ దూరంబుగాకున్న స
మ్మతికిక్ బేరువమీనివాసనుఖముక్ మానాథనారాయణా.

కీర్తన—ఆదితాళం

జయజయ రామ జగదభిరామబయవి హితవరపావననామ ||ప||
జనకజనాదఘునని ర్శ్నేత-వవనురుహనేత్రా - మునిజనపాత్రా ||జయ|| దితిజ
విరామ - దెవలలామ - స్థిరగుణరాకమచర్లవిహార ||జయ||

మ॥ తపమున్మంత్ర సమస్త యజ్ఞఫలము॥ దానక్రియారంభముల్
జపముల్ పుణ్యముతీర్థసేవఫలముల్ సద్వేదవిజ్ఞానముల్
వుపవాసవ్రతశీకర్మఫలము నొక్క ప్పారమిచ్చూ మాత్మలో
నుపమింపంగలవారికిన్నిలుగు వేయున్నేలనారాయణా.

కీర్తన—ఆదితాళం.

రాగ దేశ్రీ రామచంద్రరాఘవేంద్రా ॥ప॥ ఆగమతత్త్వవిచారవిరంత
రభోగశయనవనపూర్ణప్రభావ ॥రా॥ నీలానీరదగాత్రనిరుపమనీరజనేత్రా—
శ్రీలాలితగుణజాలభక్తపరిపాల సదయకరుణాలవాలమారి ॥రా॥ అనుప
మానస్మాని పాత్రఘనచరితా— దినకరశతశతదివ్యతేజసజ్జనపరిపాలనజాన
కీరమణా ॥రా॥ నిరుపమసంతోషహృదయనిఖిలజీవనా గురుతరవైభవకు
వలయేశ శ్రీకరవైభవరాకమచర్లధివ ॥రాగదే॥

మ॥ భవకాశీగయతుంగభద్రయమునా భాగీరథికృష్ణవే
త్రివతీనర్మదపెన్న గౌతమిపయో రాశీవియద్గంగయం
దవగాహంబులుసేయుపుణ్యఫలముల్ పెంపార నేడిచ్చుటల్
బవదంఘ్రిస్మరణంబునన్గునో పద్మాక్షునారాయణా.

కీర్తన—చాపుతాళం.

కృష్ణారామకృష్ణా ॥ రావేరావేకృష్ణా ॥వ॥ పచ్చలసింహాసనమునసీ
చ్చవచ్చినట్లునిలచిమచ్చికరమచ్చటాడు మనసుగదురనిన్ను గందు ॥కృ॥
పాటిలేని మేటిదొరవు మాటమాత్ర మైనజాలు కోటికైన నిన్నువక్క—
నాటికై నమనవలేను ॥కృ॥ కన్నతండ్రివి నీకునెనరు వున్నదోలేదో మొత్తె
ల్పుమన్న రానిచింతనొందినిన్నునమ్మియున్నవయ్యా ॥కృ॥ నల్లనయ్యానీదుక
రుణ జల్లవేదాసునిమీద । వల్లవల్లయితరసుఖముకల్లగాదువోపలేను ॥కృ॥
కంటికంటిచాలమేలుగంటిమదిలోమురితునంటి బంటనయ్యానన్నువిడక వెం
టనుంచుజంటతోడ ॥కృ॥ శరణుశరణులోకపాల — సరసరాకమచర్లఖేల వ
రమపురుశవెంకటదాసపాలనానర్వేసరావె ॥కృ॥

మ॥ ధర్మగ్రామాధిపునింట దాసుడవెనల్ తాద్రోహముల్ జేసినల్
పరవానికి ఫలెవాతుభు భువనసం పాద్యాండవైశట్టినీ

వర దాసీగృహదాసినని దుర్వ్యాపారాఘముల్ జేసితిఁ
కరుణన్ జేకొని కావుమయ్య త్రిజగత్కల్యాణనారాయణా.

కీర్తన—ఆటతాళం.

యేరీతిజేసిననిపే - నేనయిందాకనను బ్రోవరావే ॥ప॥ నీరజలోచ
న నీయాజ్ఞవర్తింతు—సాకకునామాటసాక్షిజూడవయ్యా ॥యే॥ వచ్చితేనే
వజేసెదనూ నిన్ను మెచ్చుకకల్లజూచెదన—అచ్చాపుభక్తిలో ఆనందమోం
దూచునిస్చనిశ్చలబుద్ధి నిలిపిబట్టించెద ॥యే॥ వలదాసిజెదరించకయ్యా - బ
క్తసులభుడందురుబ్రోవవయ్యా - నళినాక్షుడనడాను ననబ్రోవదగ్గించద
లియరనా మొదదేవనీసాక్షిగ ॥యే॥ నిడవాడనని చూడలేవా—నాదు నేరమెన్న
కబ్రోవరావా దేవదేవసర్వగీసదయాకరరావె రాకమచర్లధామాగానుదేవ॥

మ॥ గంటితిఁవక్ బహుధర్మశాస్త్రనిగమార్గంబెప్పుడుఁ నిన్నుకా
రణాబాధుకడలి దిప్పినక్ తెరగుదూరంబందకుండాగనే
ప్రణతుల్ జేసేదనన్నుకొంతశకరుణింపం బాడిగాకుండీనఁ
బుణమా శాతీనుని వశోప్రతిని నికేయొప్పనారాయణా.

కీర్తన— ఆటతాళం

చిత్తము నికప్పగింతునా—నిసేవగొప్పగనున్నతింతునా ॥ప॥ మత్తేభ
వరదనిమననురంజిల్లాగ — పొత్తుయామారకబుద్ధిలో మోదించి పుత్తమాట
లని ప్రభావమునత్తుగాగనజాల నిదురువృత్తులను బెరియించువారికివినగ పా
రెకునన్నుతింపుదు ॥చి॥ ప్రాకటముగవగ్గనిలుపనా— నాభావమందుననిన్ను
దలువనా - శ్రీకరబక్తవశీకరుడనుచు నివేకమురంజిల్లలోకులెల్లనుచూడ
నికటాక్షము చూడవరులను నేకులను నేగొలువ నేటికియేకతంబుగనిదుసత్క్రి
పజపజేయవెవాసుదేవ ॥చి॥ కరుణించుతువనిమోదమొందనా నికతలకెల్లను ప్రీ
తిజెందనా—స్థిరముగ రాకమచర్లస్వామివని— ధరణిలో వెంకటదాసుడుదలం
వగ— వరమహాద్భుతమైనమీపద - సరసిజంబులుమదినినమ్మికి - సరసు
లెల్లనుమెచ్చిబహుదయ కురియగామీవాడనౌదును ॥చి॥

చ॥ కరినాథుండుజలగ్రహాగ్రహణ దుఃఖాక్రాంతుఁడైయాశమీ
చరణాబ్జస్తుతులాచరించిన మహాంద్యద్భానుసాద్యస్యమా

పరగస్త్రీకరచక్రకనకశ్రీమువెసిక్ ఖండించిమించెక్ దయా
కరసద్భక్తభయానకప్రకట సత్రాప్రాకారనారాయణా.

కీర్తన—జంపెతాళం.

శ్రీమద్రమారమణకృష్ణా - పరంధామా నారాయణాకృష్ణా ॥ప॥ కోమలాకారఘనశ్యామసుందరముని స్తోమరణభిమసుత్రామ వందితపాద॥ శ్రీ॥ వాసుదేవముకుందకృష్ణా - భక్తవరదకేశవరామకృష్ణ -దాసమానస వాసధర్మపరికాశలోకేశ సంచితహరణవాసవానుడవినుత ॥శ్రీ॥ చారుసుందరగాత్రకృష్ణ – భవ్యసారసాయతనేత్రకృష్ణ - వారణారివిదారవైకుంఠ సంచార కారణాకార రాకమచర్లసంచార ॥శ్రీమద్రమా॥

మ॥ యేభావంబున నిస్తులంచెగజయూథాధ్యుండుయాపన్నుడై
యేభావంబులద్రౌపదీమొదరమాధిరాయసస్ వాయసం
బేభావంబున మీశరణ్యమనెనో ఈశానమిమ్మాత్మలో
నాభావంబుదలంచునేర్పుకృపతో నాకిమ్ము నారాయణా.

కీర్తన—ఆటతాళం.

ఎనాళ్ళకోనీదయా - రామరామ ॥ఐ॥ప॥ నిన్నెమరుజజెందియున్నాదిచిత్తము అన్నన్నమీకృప శాశించియున్నాడ॥ ఎ॥ వదలానిసంచీత మదలించి శాశ్వత పదమునొందించెటి పదపద్మములజూచు ॥ఎన్నా॥ ముసులుమహాత్ములు మోహింపగల చక్కదనముగనుంగొని తనుతాపములు బాయు ॥ఎన్నా॥ చిరునవ్వులనుముద్దుగురియాగనను జేరి మురయుచు మాటాడపరవశమొందుట॥ ఎన్నా తెలివిచెచిత్తము సిలిపినూనసమందు కలిత రాకమచర్ల సిలయూనిజూచుట ॥ఎ॥

చ॥ నీలగ్రీవుడుచేతిపుస్కవిశిచెక్ నీయించిభిక్షంబునక్
నిలగ్రీవుడునీనమాఖ్యదసరక్ నీనామజన్యంబునక్
నీలగ్రీవుడుమించిక్రుంచెపురముల్ నీదైవసత్వంగతిక్
నీలగ్రీవముఖాబ్జభాస్కరసదా నిత్యాత్మనారాయణా.

కీర్తన—ఆటతాళం.

అభిమానమెనీదిచూడయా – మిమ్మనుసరించితినీతోడయా॥ ప॥ వృభయవాదంబులువ్యూహజేయనేర - అభయమిచ్చినన్ను ఆదరించవెతండ్రి॥

అభి॥ పాలుమాలికిదిజోడయా । సపాలబడితినన్ను గూడయా । మేలుతేదు చాలజాలిజెందినవాడకూలి వానిగతికోహటించితివండి ॥అభి॥ శరణన్న నను బ్రోవ వేమయా । యిందవలము జేయుట కేమివాదయా ।కొరగానినరుడాను మొరసేయుచున్న దుస్తరమునో చెనకరివరదపరాత్పర ॥అభి॥ మునుపటి కరుణ లేదేమయా । సురమునుల కాదరువునీ వేనయా । తెలియజెప్పవదేమిదీనదయావర । సరసరాకమచర్లస్వామి హోగానంద ॥అభి॥

మ॥ నినువర్ణింపనిసీచభావజలధిన్ నిర్మగ్నమూర్ఖాత్ముడై
చనుదైవంబులగొల్చి తామసమునన్ సేవించిశీలంబుడా
నసలంబారినభూతియందువెలయున్ నాజ్యాహుతుల్ భస్మనివే
శ్రీనచందంబునవ్యర్థమైదనరునో చిన్మూర్తిపనారాయణ.

కీర్తన—ఆటతాళం.

పాపాములారనాపాలనుండక మీరుపదరె యెచ్చటికైనా॥ ప॥ వోపికతో మీరువున్న రేమొకాని శ్రీపతితో జెప్పశిక్ష జేయించెద॥నా॥చిన్ననాటనుండినన్ను మీరువిడువకున్న చాలదేభా మూ। యెన్నివిధములబోకున్న గానిమీకుపన్నగశయనునిపదపద్మములానసుమ్మి॥పా॥ కక్షగట్టిక మీరు కడు హెచ్చరించుచు దక్షులై యున్నవారే। అక్షయకరుణావిచక్షణుడై నట్టి పతగవాహనునాకుబంటుగ్రై యున్నను॥పా॥లో కాములో పాలలోనగువారల గైకొని వశియించరే । రాకమచర్ల గిరీశుడూ మమ్ముల చేకొనిరక్షించు శీఘ్రమెచనుడింక॥

చ॥ నినువర్ణింపనివాడు మూగమదిలో నసత్కథాలాపము
ల్వినిమోదించనివాడు చోరుసెలయు న్వేడ్కన్ మనోవీథికన్
గనిపూజింపనివాడునాశకరుడై కర్మక్రియారంభుడై
తనలోగాననివాడు నీచమతియా తత్త్వజ్ఞనారాయణ.

కీర్తన—ఆదితాళం.

తాళజాలకున్న నె - తనువు శ్రీహరిదన్న నె నీలవర్ణునిజూడకున్న నిమిషమోరువనన్న నె ॥త॥ చిత్తమొచ్చినట్లువాని సేవజేయుచున్న నె-వుత్తమాటలుగావు వానివుపమనేరకున్న నె ॥తా॥సంతతంబు దాని చెంతజేర నేరకున్న నే- మంతనంబున చాల నేను చింతసేయుచున్న నే ॥తా॥ సరసరాకమచర్ల

ధాత్రినిలబి ముప్పటాడ డె-ధరణిలో వెంకటదాసుడలచుచున్న చూడడె॥

చ॥ కోటిస్వర్ణముకోటిమత్తకరులుఁ కోటానకోట్లావులుఁ
కోట్లకోట్లతురంగముల్ పిదపయా కోట్లానుసంఖ్యస్మణుల్
పాటించేయుమహాసుభావులకునీ దాస్యంబుగల్గ్యుత్తమా
పాదాసంతతుయొక్కడౌసుఖముని న్నావంబునారాయణ.

## మంగళహారతి—ఆటతాళం

మంగళంపాండురంగా - వాసుదేవ - మహితవిభవనుప్రసంగా॥ప॥
అంగజారినుతాంగ రంగకలుష భంగఖగతురంగ మంగళాలయాత్మ
సంగవరకురంగనయన ॥మం॥ ధీరనివహాసన్నిధానా -వాసుదేవ-దివిజరక్ష
సద్విధానా - దానవౌదేకహరణధర్మ నిపుణచరణవితరణ-శ్రీనివాసచిద్వి
లాస భానుకోటిస్వప్రకాశ ॥మం॥ గోత్రవైరివరదయానుజా - సకలాది
మానిమిత్ర సుజనకల్పభూజా- ధాత్రీసురార్చితార్యమిత్ర శుభచరిత్ర ఘ
నపవిత్రకమలనేత్ర నిగమపాత్ర భూకళత్రభవ్య ॥మం॥ అవ్యయానందరూ
ప- సకలసమ్యుతాశ్రితోత్సవప్రతాప — దివ్యనవ్యభూషణాంఘ్రీ సేవ్యజన
విలాసనుకవికావ్య నుతసునామరామకలిత రాకమచర్లధామ॥ మంగ॥

సీ॥ శ్రీకమలాధివాశ్రితజనమందార లోకరక్షకదీనలోకనాథ
వైనతేయతురంగవసుమతీశశుభాంగ విమలాంతరంగకోవిదనుతంగ
సుజనవందితపాత్రసురరాజనుతగాత్ర కరుణమానసనీలకంఠమిత్ర
నగరాజవమధీరనవ్యమాక్తికహార అమరవందితనారదరవిదూర
దళితదానవపరివారధర్మరక్ష దురితజనదూరవైకుంఠపురవిహార
చిరతరోల్లాసరాకమచర్లవాస దీనమందారసర్వేశతిరుమలేశ॥

## నాందిపద్యము,

సీ॥ పరమేశయిందిరానతిమురారిముకుంద వసుదేవతనయశ్రీవరదదీన
పాలసపూతనప్రాపాపహారవాదేవకీసుతసర్వదేవయధిప
రాసుతమాయావిరావణభంజన వేణునాదవినోదవెలయధర్మ
సత్యావధూభోగసంభోగసరసత్వ యానుజగోపాలశాగ్రగణ్య
ద్రౌపదీమానరక్షణధార్తరాష్ట్రగహనపావకశకటాసురకంసమర్ద
కుందనరితనహరిచిదానందరూప కేశవానంతసగమాత్మ కృష్ణకృష్ణ.

శ్రీరస్తు.

# రాకమచర్ల
# వెంకటదాసుగారి కీర్తనలు

మ॥ నిన్నువర్ణింపనిజిహ్వదాబదరికా నీలాంఘ్రి సెలాంగకా
నినునాలింపనిచెవులుదాబదరికా నిర్వ్యాహకష్మాంతలా
నినుపూజింపని కేలుదాబదరికా నీరేజపత్రేక్షణా
నినుచింతింపనియాత్మదాబదరికా నిర్వాణనారాయణా.

మనోబోధకీర్తన—ఆటతాళం.

శ్రీపాండురంగనీచిత్తమందునదయజూపరనీవాడనూ॥ ప॥ వోపికతో నన్ను చేపట్టకుండెకే వుపాదములనమ్మితి - నీనమ్మితి ॥శ్రీ॥ అనుమానమేమి సయ్యాననేనుబిలచితె నను బ్రోవరావెందుకూ - నసదయూడవనినిన్ను మనమునదలచితె ఘనుడావువినకున్నవా - మహానుభావ ॥శ్రీ॥ విడువాకనిన్నెంతో వేడుకున్నగాని తడవుజేసెదవేమిరా - కనువేడుకతోడకొడుకయి నందూలకడుపూసదయబుట్టదా - నెనరులేదా ॥శ్రీ॥ వెరచితిననిముందెమొరచాటుచున్నాను అరమరదలచకురా నిరతామునీ నామస్మరణమూనకనీకే మరులొందియున్నాను రాశ్రీరఘువీరా ॥శ్రీ॥ మదిలోనమీమృదుపదపద్మములుజూచి ముదమొందిసేవింతుసూ సరసరాకమచర్ల స్వామివనుచునేడు వదలాకచాటింతునూ యీభువిలోన ॥శ్రీ॥

శా॥ నీవేతల్లివినీవెతండ్రివరయ నీవేజగన్నాథుడా
నీవేశంకరమూలమంత్రియుతుడా నీవేమునిస్తుత్యుడా
నీవెనిశ్చలబాంధవుండవరయ న్నీవేజగత్కర్తవున్
నీవేదిక్కనుచున్నవారలకుదిక్ నివారునారాయణా.

కీర్తన—ఆటతాళం.

రారమురా రేరా రాశౌరె - తారకనామ దైత్యవిరామ॥ప॥ సన్నుత
శూరా - శాంతవిచారా - పన్నగశయనా పంకజలోచన ॥రా॥ దీనప్రపో
షా- దివ్యవిశేషా - మానవవేశా -మహాసంతోషా ॥రా॥ రాకమచర్లప
ర్వాద్రినివాసా ప్రాకటసేవకప్రీణతోల్లాస ॥రార॥

మ॥ అపరాధంబులు మిమ్మునమ్మివినుడే యాజన్మపర్యంతముఙ్
విపరీతంబుగ జేసనాడనిక నివేదిక్కు నాబోటికిఙ్
కపటంబింతయుసూని దండధరుకుఙ్ కట్టీకరక్షింపుమీ
కృపతఁ బ్రోతుడసుమ్మి ధర్మపురి లక్ష్మీనాధనారాయణా.

కీర్తన—ఆదితాళం

చెన్నకృష్ణా నాచిన్నికృష్ణ - చెన్నాకృష్ణ ॥ప॥ వెన్నాలదొంగప్రస
న్నగుణోన్నత చిన్నారిపొన్నారిశ్రీవాసుదేవ ॥చె॥ నాయయ్యనాతండ్రిన
లినదళేక్షణ తాయజసుందార కరుణాలవాల ॥చె॥ ముద్దులరంగయ్యమో
హనరూపా కొద్దిగకస్తురిదిద్దినశౌరీ ॥చె॥ కాంచనచేలవిరించిసన్నుతపాద
అంచితదోషాలఆశ్రితలోల ॥చె॥ దేవకిన దనదివ్యసుందరరూప-పావనవర
గుణభక్తమందార॥చె॥తల్లివిదండ్రివిదాతావుగురుడావు నల్లానిస్వామివేప
ల్లెవిహార॥చె॥ నందవ్రజానందవందితముచుకుంద -బృందారకార్చితపూర్ణ
ప్రభావ ॥చె॥ పరమాత్మ వైకుంఠభవనసదానంద - సదసరాకమచర్లస్వా
మిముకుంద ॥చెన్న॥

శా॥ చెల్లంజేసితి పాతకంబులు తుదిఙ్ శ్రీనాథ మీపాదముల్
ఘొల్లుంబోపని నెమ్మనిఙ్ దలచితిఙ్ పూన్కన్ కృపామూర్తివై
చెల్లన్ బ్రోవననమ్మినాడ నుతుదిన్ చేపట్టి రక్షించుమా
తల్లీదండ్రినివిని వెళాకవరులే తర్కింపనారాయణా.

కీర్తన ఆటతాళం

వసుదేవనందనకృష్ణనారాయణా_ దేవవారిజలోచనహరినారాయ
ణా ॥ప॥ అపమానశౌర్యప్రతాపనారాయణా - దేవఆర్యవినుతసత్కలాప
నారాయణా॥వ॥ నిలమేఘసన్నిభాంగనారాయణా- దేవపాలితశగుణాంతర[illegible]

గనారాయణ ॥వ॥ కరిరాజపరిపాలనశ్రీనారాయణ - లక్ష్మీకాంతమాన
నాబ్జఖిలనారాయణ॥వ॥ఆగమతత్త్వవిచారనారాయణ- దేవసాగరాంతరా
విహారనారాయణ॥వ॥ సరసరాకమచర్లవాసనారాయణ భక్తవరద వెంక
టదాసపోషణ నారాయన ॥వసుదేవ॥

మ॥ నరసింహాచ్యుతవాసుదేవవికచన్నాళికపత్రేక్షమా
ధవగోవిందముకుంద కేశవజగత్త్రాతాహికల్పాంబుజో
దరదామోదరతార్క్ష్యవాహనమహాదైత్యారి వైకుంఠమం
దిరపీతాంబరభక్తవత్సలకృపా దృష్టింపు నారాయణా.

కీర్తన—అదితాళం.

ననుజేరగదె — కృష్ణా కృష్ణ నెనరింతలేదె ॥ప॥ వనజాక్షసర్వేశవై
కుంఠసంచార - మనమున నిన్నెంతోగానుతించి వేడితి ॥న॥ నల్లానిస్వామి నావు
ల్లామురంజిల్ల - ఘల్లున పదములగజ్జలందెలుమ్రోయ ॥నను॥ బంగారుచే
లామురంగువహించాగ - శృంగారరూపము చెంగలింపుచునుండ ॥నను॥
దీప్తైన రత్నకిరీటము మెరయగ - మేటిభూషణములతోటినిదయతోడ॥ న॥
శరచాపధరశోస్కరధర్మపాలన - పరయోగిపరిపాలవైకుంఠ సంచార॥
నను॥ దేవదేవసర్వకారణనామని సేవజేసద నేడుచిన్నిముద్దులకృష్ణ - పరల
క్ష్మితోగూడివరసుందరముతోడ - చిరునవ్వునగూడచెలికాడవయినీ
వు ॥నను॥ ముద్దుముద్దులుగుల్క మోహాంమురంజిల్ల - కొద్దిగకస్తూరిదిద్దినాచి
ల్క ॥నను॥ కాయజసుందర కమలమనోహార - నాయన్న నాతండ్రినాప్రా
ణనాయక ॥నను॥ పాయకపిలచితె వోయాని సలుకుచు - మాయాలుశా
యకు మనసురంజిల్లాగ ॥నను॥ చుక్కాలరాయుని సొగసైనగుమోము -
ఘక్కునగనుగొని మ్రొక్కి నుతింతును ॥నను॥ కొంచమూపనివిన్నవించెదనీ
తో ఘ-మంచివనుమనస్సు గాంచిరక్షించవె ॥నను॥ నిక్షంరత్నసనీరజలో
చన -ధూర్జటిసన్నుత అర్జునసాదధి ॥నను॥ వెరువకుముసుముస్దుగురియించి
నా చెంత స్థిరముగనిలచుండి చెలిమిశాయ గాను ॥నను॥ సంకటమూయాను
బొంకాకునాతోడ - శంకరవినుతసీ సేవజేసెదాను ॥నను॥ ముమ్మారుమీ
పాదములకుమ్రొక్కెదాను - నమ్మినమాటకుసమ్మతిగాజూచి ॥నను॥ ము
ద్దులుగురిసేటి మోహనరూపక - వద్దనిల్వు నేముద్దుబెట్టెదనిన్ను ॥నను॥

కదసిక్కాగలించుకొమన్న బాయక - ముదముతో మీపాదములకు మ్రొక్క
దాను ॥నను॥ ఘనమైనసిచక్కదనముగనుంగొని వినుతించి పొగడెదావి
సగనివారలు ॥నను॥ ఘట్టిగా నాచెట్టబట్టుకనా మాటపట్టుదప్పనిభావము
రాజిల్ల ॥న॥ గతిలేనివానిసంగతిజూచిమరువాకు - పతీతపావననామభక్తర
క్షణనామ॥ప॥ సారెసారెకుదయలూరగనాచెంత జేరకేరివయ్యారము సేయగ॥
న॥ వింటివిమీకథ వెన్నెన్నోపదలాను - బంటనెందైనామజంటబాయకవే
గ ॥న॥ సమయమునోర్యాకచాలదినములాయె కమలాక్షవాక్కుసంగతిగ
లిగెమాకవె ॥న॥ అరవిందసంభవ సురమునిసేవిత-చరణారవిందనిసంగతిగ
నుగొంటి ॥న॥ చక్కనిముక్కు ముక్కరగనుగొని- ఘుక్కున మోమె
త్తి కౌగలింపుకునిన్ను - ఫలరసములుగొప్ప ఫలములర్పించెద - ఆరగించినవా
క్కొన్న ఆరగించగనేను ॥నను॥ ఘుమఘుమపువ్వులు గూర్చి పచుతెల్లజేసెద - మన
సుమునసంకల్పమునజూచు మందారు ॥న॥ నిపానములుగంటి నిజముగదొర
పంటిగోపాలకృష్ణునిగుణ బలెల్లనువింటి -యిందిరరమణపూర్ణేందువిభావన
మందారధరముచుకుందరక్షనహరి ॥న॥ తల్లిదండ్రివినివె ధర్మాత్ముడవునివె
చల్లానిదయజూడుమల్లానినాస్వామి ॥నను॥ సరసరాకమచర్ల హరివాసిపించి
నే- ధరణిలో వెంకటదాసుడుదలువాగ ॥నను జేర॥

మ॥ వృషవాసంబులకోర్వతీర్థచయము లోబ్బనాపదానక్రియా
జపతత్వంబులునాకునబ్బప్రభవ చ్చారిత్రములు బల్కుట
లక్కృపనాకెంతయువచ్చిమిక్కిలిదయ గ్గలించిరక్షింపు స
ర్వాపరాధక్షమసేయుమాధవ యశోదాపుత్రనారాయణ.

కీర్తన— ఆటతాళం

అదనుగసరిమదిచెదరెనుచిత్తముకుమరుశాయవెళ్ళిహరి-నీదురరాదు
యికనిన్నుజూడను సదయుడమొరవినవె రావె ॥ప॥ సన్నుతగుణని సాక్షిజూ
పునానిన్నువమాలింమా యెన్నడునీకృపకెదిరిచూచితినిమన్నసతో జూడు
గేదూ ॥అ॥ కొద్దిగనేడొకసుద్దిగలదునావద్దనుండగదవె -నిద్దవుచెక్కిలినిగ
నిగమెరయగముద్దుజూపగదవె - రావె॥అ॥ కేరుచుహాయనిసారెకుబలు
కుచునూరడించగదవె - నేరుపుమీరగనీదుసుందరముకోరినన్నుతింతూభ
జింతు ॥అ॥ పట్టువదల మొరపెట్టిదాను నాచెట్టబట్టగదవెగుట్టుగానుపక

గోప్యము జెప్పెద ఘట్టిగ దయజూడు - నేమా ॥అ॥ శ్రీకర రాకమర్లస్వామిపని సేనజేయుచుండూ । శోకతోడ మన వెంకటదాసుల చూచినపనివిందూ । అదరుగదిరిమది॥

శా॥ శ్రీవత్సంబును కౌస్తుభంబు శిరియుక్ చెల్వారు వక్షంబు సా
రావంబై చను వేణు నాదరుచియుక్ రంజిల్లు సౌవర్ణ చే
లావిర్భూతములైన మేని మెరుగులు హారావళుల్ గ్రాలగా
గోపుల్ గోపకులట్టి చుట్టు వరుగు న్గోరుందు నారాయణ.

కీర్తన—ఆటతాళం

చిత్తము నిదాయెనయ - క్రొత్తగా నిను వేడలేదు కంటిలము నా చేతగాదు విత్తమిమ్మని వేడగలేదు విన వేమే నాదూ ॥ప॥ రిత్తమాటలు బలుకనొల్లను రేయుబగలును నిన్ను మరువక - పాత్రుని దని నమ్మియుండగ తత్తరంబును జెందజేతువు ॥చి॥ దీనుడాననజూచితి - నాదిక్కు నీవనికొనియాడితి - కానిదయరాదు నీసమ్మతికపటాము మాని - యేనిమిత్తము నన్ను బ్రోవవు యేలరాది నదినముఃరుపుట - కానిపోని విధంబుదలచి తెఘనులు మెచ్చరు నీదుచరితము॥

చి॥ వున్నమాట కేమిభయము పూరకున్ననికెంతో నయము - సన్నుతించిన మాకుజయము స్వామీ నిశ్చయ - యున్నికరగ దానజనములకన్న వారలబ్రోచి నావని - విన్న సాక్షులుగన్న నిజముగ వేరుశాయకు దీనుడనుచున॥

చి॥ బిరుదుతక్కువగాదు ప్రేమనాపైయందు రాదు - అరుదు సేయుటసాటి రాదు అపకీర్తి గాదూ నీరతమునునిచులనుబ్రోచెదొరవటనుచునునిన్ను జేరితి - కరుణమరువక బ్రోవవేయిక కలితరాకమచర్లసుందర॥ చి॥

మ॥ నిరతాచార్యులు నిత్యశాంతులు కృపా నిత్యాత్ములభ్యాగతుల్
ప్రియులధ్యాత్ములు నత్యధర్ములు సదా బృందారకాగ్రిమిస
ద్భయదాభక్తులు నీదు దాసులగు వారిన్ బ్రీతి పోషించుచున్
వ్యయదా మోదరభక్తవత్సల కృపా నిత్యాత్మ నారాయణ.

కీర్తన—ఆటతాళం.

నినునమ్మియున్నానుసుమ్మి - నితనయుడనన్నేలుకొమ్మి ॥ప॥ ఘనుడవనుచు సూచనచేసితలచితె మనమున నేడువంచనశాయక తండ్రి-అనయమును మీపాదవనజములాశ్రయించితినిశ్చయంబుగ-దనువుచేనన్నాదరి

చవెస్వామిభక్తశరణ్యకేశవ ॥ని॥ మెచ్చిమాటలకైనసివె— నన్నేలేటిదొర నీవెకాదె —పన్నగశయన నాభారమంతయునీదె సుమ్మీ నావెతలెల్లవిన్నవించితినయ్య నన్నుబ్రోచెదవనుచు నిజముగ నాటికి నేటికి చాటుచుంటిని విన్నవోవినలేదో నామొర వేరుజాయ తలంచిచూతకు ॥ని॥ కరుణలేశముదాచబోకు— యెంతగనము పేముడుసనుపరాకు - నిరుపమసుందరసరసిజదళనేత్ర త్రిపురహరవినుత శ్రీపురషోత్తమాచ్యుత - తరచు వెరచితిని వెదికిని దాపుజేరితిమరచియుంచకు - పరగముచుపటిదీనజనముల పాలనంబొనరించినావట ॥ని॥ ప్రకటించినీకథవిన్నా - నీబంటనైతినిగదన్నా - రక్షనుసేయక మహారాజనన్నందుకు పకసారిమాటాడవలెముగాదనీకు - నిజముగనన్నాదరించక నిఖిలజనములునిన్నుమెచ్చరు - అకటవాకునవాలకించకదయ్యొ రాకమచర్లమందిర ॥నినున॥

మ॥ వరిసన్నంబదియాదిగాగలుగునో ఘస్తాహామీాద రివ్యము
ల్కారమారన్నుబిజియింపు చోమునుపుగా కైంకర్యభావంబునన్
వెరవారన్నదిమాకుప్రీతికడక స్వేచ్ఛాస్వమర్పింపవే
పరగంగాఫలలోభుడారయవొగన్ పద్మాక్షనారాయణా.

## కీర్తన—ఆటతాళం.

పనిబూనిపిలచినారా - వాసుదేవ - మనసులోనినుమానరా ॥ప॥ కనికరమున నన్నుగనుగొనుమనుచును వినుతిజేసికడుచనువున మొరిక్కుచు ॥ప॥ కమలాక్షనీవాడనూ - వాసుదేవ కానిపనులువేడనూ - వినుతుడననుచును వేరుదలంచకు —అమరవినుతనన్నాదరించగదె ॥పని॥ కపటమేమిశాయకే- వాసుదేవ ఘనుడవునను బాయకే - అపరాధిననుచునిన్ను నసరించితి - నానెపములెంచకు నానేరములెన్నాకు ॥ప॥ పరమలోకసుందరా -వాసుదేవప్రణుతవిభవపురంధరా - కరుణాకరరాకమచర్లాధిప - వరదాయకభూసుర పరిపాలక ॥పని॥

మ॥ కడగంటన్గడలేనిసంపలొగి న్గావింపులక్ష్మీశపా
ల్కడలిన్పన్నగశాయి వైభవనము ల్గల్పింపుచందంబునన్
బొడమంజేసిననాభిపంకజమునన్ పూతాత్మభాగీరథీ
వడతిన్గన్నపదారవిందవీనునే భావింతునారాయణా.

కీర్త—ఆదితాళం.

పతితుడననుచు నీమతిదలచక నాజతగూడగ రావె - యితరమెఱుగని ప్రీతి వినమ్మతిని విడవాకుమికా ॥ప॥ సదయహృదయ నీపాదపద్మములు నామదిని నమ్మియున్నా - మదమెుదిగి నన గదిరించిన నను వదలజాలకున్న పతి॥ తరచు వెరచిన నను కరుణించెదవని మరుగుజేరియున్నా - పరిశుభకర శ్రీ వాసుదేవ నీవాడనుగదన్నా ॥ప॥ కరుణాకర ఘనపాపఘనుడనను చూచి కథలు నమ్మియున్నా - స్థిరముగ రాకమచర్ల స్వామిని నీ సేవదలచుచున్న ॥పతి॥

మ॥ బహుజన్మంబులనుండి మిము మదిలో భావించుచున్నట్టి నా
ఇహజన్మంబు పవిత్రమొందగను నీ యిష్టంబుతో జేయనే
అహహా యెవ్వరు నాకు దిక్కు యికనీ కన్న న్మహాపుణ్యనా
తహతాపంబుల ణంచి బ్రోవగదవే తత్త్వజ్ఞ నారాయణా.

కీర్తన—ఆటతాళం.

ఎందుకు దయరాదు రామ - నాకేమిదో చదుపరంధామా ॥ప॥ మంద బుద్ధుడనను చుమంచావు స్వామి నీ యెందు చిత్తము జేరియుండని సాక్షిత॥ ఎం॥ నినుమానక వేళకైనా - నామానసులోపల తాళగలనా - అనుమానమా యెంతనినువేడుదు - ఘనుడవైనా యందు కరుణజూడవదేమి ॥ఎం॥ రక్షించుమని చాటుచున్నా లోకరక్షకుడనని మును దివిన్నా నిక్షేపమని నేను నిను నమ్మియుండగా సాక్షికైన నన్నుసమ్మతించవుగదె ॥ఎం॥ నీవాడనని పొగడనాను - స్వామినిరతంబు నేమంబుగాను - యే వేళకైన నీ సేవకల్గజేసి కావవె కలిత రాకమచర్ల సంచార ॥ఎం॥

శా॥ శ్రీమన్నారాయణా యనున్న జాలు దురిత శ్రేణీవిరామంబగున్
నానందస్థితి గల్గునంచు నిగమార్థజ్ఞులెల్లప్పుడున్
నానా భంగుల జెప్పనొప్పవిని శ్రీనారాయణా యంచు ని
న్నేను న్మానసమందలంచెద కృప న్వీక్షింపు నారాయణా-

కీర్తన—ఆదితాళం.

ఔదిరెను చిత్తము బిడయమేమిని (ప్రేమ జూపుమికనూ - రామయ్య హృదయేశ్వర నీపదపద్మంబులు మదిలో దలచెదనూ ॥ప॥ సదయహృదయ లిసాక్షిగ నేనిక మదిలో దలచెదనూ - వదలజాలనను వంచన చేసిక గదించకనూ ॥ఔ॥

అనుదినము మనిను గనుగొని దలచగ ఆశజెందినాను - పనికిరాని నీతనయుడ నన్నికపాలించుమికనూ ॥చె॥ కల్పతరువువలె ఘనముగ జనిలకు కామితములొసగి — కలితసగుణ రాకమచర్లాధిప సలలితపెంపొసగి ॥చె॥

శ్రీరస్తు.

# రాకమచర్ల
# వెంకటదాసుగారి కీర్తనలు

## శ్రీరామ నవరత్నమాల.

శా॥ ఓసీతాపతి ఓదయాజలనిధే ఓభక్తసంరక్షణా
ఓసాకేతపురీశ ఓరఘువరా ఓరాజచూడామణీ
ఓసుగ్రీవవనాటరార్యసుఖదా ఓరామ ఓరాఘవా
ఓసౌమిత్రిసహాయ నేబిలచితె ఓయంచు వేంచాయవే

కీర్తన—ఆదితాళం.

నిన్నువిడచియున్నానైనయున్నానరామ - నన్నుబ్రోచెదవని నమ్మునాను నాథ నీనామకథలెల్లవినా! పన్నుగానివాడనన్న జంటానోయన్నా ॥ప॥ కన్నతండ్రి వీవటనుచును ఘనముగను నీలారుజూడగ- సన్నుతింపుచు నసూనసంబున సంతసంబున మురుయుచుందురు ॥ని॥ పరులవేడగలేదు _ పలికి బొంకుటగాదు -మరుగు నాయందులేదు మనసెందుబోదూ - తరచుగను నీనామరసము దలచి తేరుచులూరుచున్నది గురుతుగా నాజిహ్వాకెంతో పరమ సౌఖ్యముదోచెవయ్యో ॥ని॥ నీకెమరులొందిది చిత్తముగోరు నీకునాకు సాక్షిగ నిపేరులోకమూలో దానితీరులోనైన లేరు నీకభీష్టముకలుగురీతిగ నేజరింపుచునుండ నిరతముగాగ వేరుతలంపునొల్లను కావవే నేపరులవేడను ॥ని॥ దిన దీనముజరుపబోకు దీనుని యామారబోకు - మానసు తెలియాదనీకు మహీతాపరాకు - చనువుగలిదినవాడవని నీసాక్షి జూడదలంచి వేడితి_ వినవె రాకమచర్లమందిర వేదవేద్య నితాంతవైభవ ॥నిను॥

శా॥ వోరత్నాంగదహారకుండలధరా వోజాతరూపాంబరా
వోరాకాహిమధామబింబవదనా వోకల్మషచ్ఛేదనా
వోరాతిప్రించరవంశదానదహనా వోశౌర్యధైర్యోన్నతా
వోరాజీవదళాక్ష నేబిలచితేవోయంచు వేంచాయవె.

కీర్తన—అటతాళం.

మంచిదిరారమాటాడర - నెనరుంచినన్నేలునీవాడరా - మించి దాతవటంచునమ్మియుంటి ॥మంచి॥ వంచనచాయదలంచకే —నివాడవైతి వేరుగాంచకె । కాంచనచేలసమంచితసద్గుణపంచబాణసమ భాసురసుకుమార ॥మం॥ నీసాటిదొరలెందులేరుర - స్వామినిజముగనినుబుద్ధిగొరెర- దోసిలొగ్గితినన్ను మోనముశాయకు వాసవనందనవసుదేవనందన ॥మ॥ పెద్దాగనినునుతిజేతును -నన్నురద్దీబెట్టుటయెట్లుసైతును - కొద్దిమాటకింత కొనరివేశనయెముద్దుల కృష్ణనవద్దికి రావేమి ॥మం॥ కమలాక్షకపటంబుశాయకె - సర్వకారణనను యెడబాయకె- అమరవినుతశరణాగతరక్షణ కమలభవార్చితకామితఫలదాత ॥మం॥ యికవైననగుబాటుశాయకె - వోయిందిరేశ్వరనన్నుదాయకె । పగలురాతురులెడబాయకదలచీతి జగదేకవీర రాకమచర్లసంచార ॥మంచిది॥

శా॥ వోమారీచనిశాచరప్రహారణా వోమందహాసావనా
వోమందారనిధానదానకలనా వోదివ్యబాణోజ్జ్వలా
వోమాంగల్యవినీలకాంతికలితా వోపీనవక్షస్థలా
వోమాణిక్యకిరీటనేబిలచితె వోయంచు వేంచాయవె.

కీర్తన—అటతాళం.

నాయన్నవోయి నన్నుబ్రోవవోయి ॥న॥ నాయన్ననసుదయశాయవెయీవేళ-దామెదామెనీకు దండములొనరింతు ॥నా॥ భక్తులపాలిటిపరమనిధానమముక్తిప్రదాయకమోహనరంగయ్య ॥న॥ ముంగిటముల్లెవుమురిపెంపుతండ్రివి । కొంగుబంగరుముద్దుగోపాలకృష్ణయ్య ॥న॥ కొసరుమాణిక్యామ గురుతైనముత్యామ । రశికమనోహర రాజీవలోచన ॥న॥ వన్నెవన్నెలచిల్కవకసారిదయజిల్క నన్నేలసుఖలొల్కతిన్నగమాటాడ॥నా॥ దాసులపాలిటిధర్మస్వరూపక । శ్రీశరాకమచర్ల వాసుదేవ ॥నా॥

శా॥ శ్రీ గాధేయమఖారిదైత్యహరణా శ్రీ గ్రావమవజ్ఞాపదా
శ్రీ గౌరీశశరాసదండదళనా శ్రీ సద్గుణాలంకృతా
శ్రీ గీర్వాణమునిద్విజాలవినుతా శ్రీ కీర్తిక్షితివిభ్రాజితా
శ్రీ గాంభీర్యవిహారనేబిలచితే శ్రీయుంచువేంచాయవె.

కీర్తన ఆటతాళం

నమ్మరాదెగో పెమ్మ వినవమ్మ దిమ్మరీడుసుమ్మ నిజమమ్మ కనకమ్మ పేని ॥ప॥ కండ్లగనుచుండ మొగన్యాండ్ల పాలిండ్ల పూలచెండ్లనుచు మెడగుండ్ల పేరుబంపినాడు ॥న॥ మిక్కిలీగ నిష్ఠురాను జొక్కి పవ్వళింపదానిపక్క జేరి నక్కి తనచెక్కిపని జేలినాడు ॥న॥ వాటముగా చిటుకుల మేటిగోపాలుడిచ్చటికిని మాటికిబూటకము జేసి మగునదాగిపశువీని ॥నమ్మ॥

కీర్తన—ఆటతాళం.

నారాయణ వాసుదేవా । లోకనాయక మహానుభావ ॥ప॥ వారివాహగంభీరదయాపరి భూరికృపారస పూరపరాత్పర ॥న॥ పురుషోత్తమాశ్రితనందా । భక్తపూజితపాదారవింద। నిరతిశయాన సర్వనిర్వాహకాచ్యుత కరుణాసాగరలక్ష్మీ కాంతమనోల్లాస ।న। దురితసంచయ పరిహారా । భవ్యచరితశ్రీరాజకుమారా । సురవరవినుతభాసుర సుందరాకారకరుణాకటాక్ష రాకమచర్లసంచార ।న।

కీర్తన—అదితాళం.

రామామాంపాహి దశరథరామచంద్రా ॥ప॥ కామితఫలదాత నామ । కరివరావన దేవలలామ । సోమవదనతనుశ్యామ।సుందరాంగ దేవలలామ ।రా। మునిజనమోహనవేషా । వనజనాభ పరమవిశేషా । అనుపమానసత్యభాష । ఆశ్రితానివహ సంతోష ।రా। పరతత్త్వకారణరూపా భాసురాదివ్యప్రతాప మరుచిరసద్ధర్మరూపా । సుందరాంగ రత్నకలాపా॥ రా॥ సరసరాకమచర్లనివాస । స్వామి వెంకటదాసవిలాస ।పరమసుందరవరదరహాసా । భక్తరక్షణఘనసంకాశా ।రా।

కీర్తన—ఆటతాళం.

కరిరాజవరద శ్రీకాంతవిలాసా।వరనాయకానందమపదాశ్రిత నా

ధరమానసాంభోజభవసురశరణ । పురుషోత్తమాఖ్యసద్భువన మోహనరూప। సుసత్త్వైశ్వర్యభాస్కరకోటితేజ ॥క॥ వైనతేయ కానన పవనాశన మానసంకలిత దివ్యశార్ఙ్గ బాణాసనకిరాట్। జ్యోతిస్స్వయాత్మవిఖ్యాతఘన పాపసంతాన వారణ ఫలప్రదాతసుస్వాంత ॥క॥ శరదారుణాంభోజ వరపత్ర రుచినేత్ర ।పరమ కరుణారస శుభసత్కారోల్లాస గరుడధ్వజోపేంద్ర కలితరాకమచర్ల గిరివిహారక చారుతరమందహాస ॥క॥

కీర్తన—అటతాళము.

దొరవె నీయాదరువె । అరమొర లేకనా మొరనేటువినవె ।ప। వాతా విహిత విఖ్యాతసమేత ।నాతప్పులెన్నక నన్నురక్షించవె విహితరాగ గుణ వినుతవిఖ్యాత ।దొ॥ వినవె నన్నేలుకొనవేకనవె । ఘనము గాదు నన్ను కరుణ జూచుటకునీ । తనయునిపై దాచకు నాస్వామి॥దొ॥ విన్నపమును శరణన్న కన్నతండ్రివానుకున్న మానసమందు యెన్నిటికైన నీకన్నమిక్కిలి లేరు ॥దొ। ఏను కానను యామరక బోధించెదరు కా । స్థిరముగ రాకమచర్లస్వామివనీ మొర జేయుచున్నాను ముల్లోక నాయక ॥దొ॥

కీర్తన—ఏకతాళం.

గోవిందరామగోపాలరామ ॥ప॥ యిందుశారవను దేవసందమహానుభావసుందరయాదవ లోకవందితపాదాంబుజ ॥గో॥ భూసుర పోషణ లోకశాసన కారణమందహాస దివ్యతేజచిద్విలాస కేశవవామన ॥గో। సంచిత దోషానహరసన్నుతమానస చోరకాంచన చేలాంబరధరకలితరాకమచర్ల నిలయ ॥గో॥

కీర్తన—అటతాళం.

యిందిరేశభక్తలోకసుందరముకుందరార - నందగోపకందచిత్తమంగుజేరియుందురా ॥ప॥ వన్నగారి వాహాసుచరినన్న గుణసంపన్నరార-నిన్నెపట్టుకున్నదైనమన్న ప్రొక్కుచున్నరా ॥యిం॥ మెంచగదానూని మందలించగారవించరారి-చంచలుండసంకరాకమచర్లమందిరవేగరార॥యి

కీర్తన—ఆదితాళం.

సీతామనోహర నాతండ్రిరార -యేతీరునైనవన్నేలువాడగన్నరా

ప॥నీతి నేరనుమాడునీకు మ్రొక్కుచున్నారా - దాతాప్రుదైవమని దానూడ వైనరా ।సీ। [illegible] సంతోషమొంది చూచి మ్రొక్కుచున్నరా వేణ్క మునిన్నునమ్మి వేడుకున్నానురా ।సీ। కోరికలూరనిన్ను జేరిసువాడరా - శ్రీ రామనామ రాకమచర్లసంచార దేవ ॥సీతా॥

### కీర్తన—ఆటతాళం.

పాహిపాహి పాండురంగా - స్వామిపరమాంతరంగా ॥ప॥ మోహాన వర్జిత జగన్మోహనరూపక । దేహవిలక్షణదీనదయాపర ॥పా। కరుణాలవాల శ్రీకరధర్మపరిపాల । నరనాయకాశ్రిత వరదమహాప్రభో ॥పా॥ శివనామసంతతసేవకపోషణ । భవదూర వరచక్రపాణీదయాపర ॥పా। అవిదళ మానసరవి శశిలోచన కవిజనవినుత రాకమచర్లసంచార ।పా।

### కీర్తన—ఆటతాళం.

వాసుదేవ మహానుభావ । వారిజేక్షణ పరమప్రభావ ।దానమాన సకమలసంచార । ధర్మవిచార ॥ప॥ అంచితవైకుంటపదనా । అశ్రితచిత్త మందార పంచితదోషాపరివారా । సరసవిస్తార ॥వా॥ కమలమానసచోరా కామితనివాసమందార । అమరసన్నుతపాల । ఆర్యఖేలనా ॥వా॥ ఘోరదైత్యవిదార । కుజనదహనకుఠార । సూరసముదయమందార । శోభనాకార ॥వా॥ రాకమచర్లాద్రివాసా । రంజితవెంకటదాసా । పాత్రికటకరుణాధార । హాసావర హాపరమవిలాసా ॥వా॥

### కీర్తన—ఆదితాళం

మనముసందేహించనేల । హరిసిగనుగొందమయ్యాయవలీల । అనుమానమును మానరయ్యా ॥మ। సదానందంబుమదిబూనరయ్యా । అందరమునసంతోషమొంది । మేలుజెందుటకు అందమయ్యింది । ముందుగనుజ్ఞానమొంది । చూడపొందితా బ్రహ్మమయ్యింది ॥మ॥ చిత్తంబు హరివశము గాను । మనసుహత్తించర వేడ్కతోను మత్తిభవదుడీమాట । మమ్ము మన్నించి తెల్పెనిచ్చోట ॥మ॥ సరసరాకమచర్లశౌరి । మనలసమ్మతించును వద్దజేరి । వరభక్తిజ్ఞానంబువిన్నా । జనులుపరము పావనులుగదరన్నా॥ మనముసందే॥

కీర్తన—ఆటతాళం.

సురమునిజన మోహనాంగ సుందరాంగ పాండురంగ ॥ప॥ పరమపురుషసుప్రసంనపక్షిరాట్తురంగ। నిరుపమానంత విభవనిగమసన్నుతాంగ ॥సు॥ గురుజనామోదభక్తకోటి హృదయమందారా ।సురుచిరోత్సాహచరిత సుజనచిత్తమందిర ॥సు॥ సవినయప్రభావనీరద సకలలోకపావన । కవిసమాన తేజ పరమరాజయోగిజీవనా సు॥ వారణారిగర్వహరణ ధీరమేరు శ్రీమానాథ దివ్యరాకమచర్లశైలమందిరా ॥సు॥

కీర్తన—ఆటతాళం.

కనకాంబరయిందురార । నినుగనిసన్నుతించెదకరుణించవలెరా ।ప। ఘనుడవనుచు మ్రొక్కెదనురా । నాతనువునీదని ముందెదలచితిగదరా ॥క॥ ముద్దుముద్దులుగుల్కగాను । నావద్దనుండర ఆహాయయ్యారముగను ॥క॥ రద్దిశాయక రావెయికనూ । నీముద్దుతెన్నడు ఆహానేటికెంపుచనూ ॥క॥ స్థిరముగననుబ్రోవగదరా । రాకమచర్లమందిర నిన్నుసేవింతుగదరా ।పరమసుందర యదుప్రవీరా లోకబరిత వెంకటదాసుడనుచునన్బ్రోవు ।కన।

కీర్తన—ఆదితాళం.

పిలచినరావుగదె శ్రీవాసుదేవ ।ప॥ పలుమరుమీమృదు పదపద్మములు నమ్మికొందువుయని జెప్పవుగదె నిరతమున్నీలోకవటము మానగదె అపరితంబగు చవలచిత్తుడను విపరీతుడను వేరుజూచినీవు ।పి। మరుగు బెట్టితివిగదె కానయ్యనిన్నె మరిగియున్నానుగదె చిరతరరాకమచర్లస్వామివని శరణంటిని నాచిత్తములోపల ।పి।

కీర్తన—ఆటతాళం.

గతినీరవేరఘుపతిరావె । నాగతినీవె ॥ప॥ మతమూననిన్ను నేమానవాలనని మతిజేసినాను నావ్రతము చెల్లించెటి ॥గ॥ బహుదినములనుండి పలుకరించితినిన్ను సాహసంబుజూపు సారసదళనేత్ర ॥గ॥ యేవేళనావాను దేవుడవనిన్ను భావించియున్న మీసేవజెసెదాను ।గ। శ్రీకరరాకమచర్లవాసుడవని ప్రకటముగనిన్ను పలుకరింపుచునున్న పలుకరింపుచునున్న ॥గ

కీర్తన—ఆదితాళం.

వాసుదేవకృష్ణనారాయణ - భక్తవరదసదా వేదనారాయణ ॥ప॥

శాసనత్రిభువనశంఖ చక్రాంకిత - వాసవానుజమందహాస ముఖాంబుజ॥ వా॥ వగమవిశ్లేషణ పాండవపోషణ -నారసింహశ్రీజగన్నాయక సర్వేశ॥ వా॥ భూరికృపారసపూరమురాంతక_కారణరూప రాకమచర్లసంచార॥వా॥

కీర్తన—ఆటతాళం.

వేద్యవేద్య శ్రీవెంకటరమణా - పాదాశ్రిత జనపాలితచరణ॥ప॥వాదా దయరాదా - గురిలేదా-నామీద_నీదుకటాక్షము నిలుపగరాదా - మోదితముని జనమోహనరూపక_భేదరహితసర్వేశదయాళు॥వె॥ మరువజాలనామనసుననిన్ను_ అరపురశాయకు ఆర్తునినన్ను - అరుణా-నీబిరుదా ఘనవరదాయకనామా - స్థిరభాగ్యోదయదేవలలామ - సురసేవిత దుస్తరభవతార - కరుణకటాక్ష స్ఫురితజనార్దన - వేదవేద్య భారమునీదని పలుకుచునుంటి _ నేరపుగలమానిలుకడగందూ॥వె॥ రారా-భవదూరా-దయలూర - ననుజేర - చారునీరధాకారశరీరా -ధారుణివెంకటదాసవశీకర కారణమోములఘనమందిరశ్రీ ॥వె॥

కీర్తన— ఆటతాళం

అయ్యయ్యోనేనోపజాల _ కరుణాకర శ్రీప్రాణలోల॥ప॥వెయ్యేను నామాట వినకున్నవెమందు-వయ్యారరూపమైన వాసుదేవనీకు ॥అ॥ నీతోదునేతాళనయ్య - నాతప్పులెన్నకురామయ్యా - దాతవైనరాయధర్మప్రదాయక - కౌతుకమాయెనీ కరుణకేమందును ॥అ॥ మందిరీతిగతిప్పబోకు నీమనసందుదయదప్పబోకు - నిందనొందిననిచు నందుకోపమేమియెందుకు సంశయమిందీవరేక్షణ ॥అ॥ దయవుంచి దగ్గరరార -వెరుదలచులనాప్రాప్తమూరా - భయముజెందినవేళ ప్రభువులెవ్వారైన-జయమివ్వకను వెరుజేతురనాస్వామి ॥అ॥ నామానసమునీదాయె_యేనామామ తెలియకపోయె- వేనుజూపగరాదె భేదమనామీద- కామితఫలదరాకమచర్లసంచార॥

కీర్తన—ఆదితాళం.

రావయ్యనాచిన్నికృష్ణరావుశాయకా- కావవె నీవాడనన్నుకరుణదప్పక॥ప॥ యెట్టికేలనైననీదయ యింత రాదుగా _కట్టడితనమున మనసు కరుగలేదుగా ॥రా॥ భారమెనీదానితలచిభజనజేసితి -నానేరములెన్నకుమ

రితగూరా ॥కేశవ॥

కీర్తన — ఆటతాళం.

కరుణించుము శ్రీపాండురంగా। దేవఘనమునిమానసకమలసారంగా॥ప॥ పరుడగాననుకున్నా। నాభారమెనీదానుచున్న। లోకభరితదయావరవో సుప్రసన్నా॥క॥ నీసాటిదొరలెందులేరు - నుతి॥జేసి॥ చిత్తమునిన్నుగోరు-బుద్ధివేనాటలేక సవినుతించగోరు ॥క॥ తలచెటివాడనుగాన। నన్నుచులుకదనము శాయదగునా। నవ్వునీలచిరక్షించవె నీకునీయాన ॥క॥ అరమరసేయుట మేలా। నిన్ననుసరించితిపుణ్యశీలా। సరసరాకమచర్లనిలయగోపాల ॥క॥

కీర్తన — జంపెతాళం.

శ్రీకరాకార శ్రీకృష్ణా। పాదసేవకాధార శ్రీకృష్ణా॥ప॥ నాకాధిపస్తుత శ్రీనారాయణాచ్యుత। కాకోదరాధీశ కలిత కారణశయన ॥శ్రీ॥ నిజదాసహృత్కేళికృష్ణా। సత్యనిగమసన్నుతకాలకృష్ణా। గజరాజ పరిపాలకలిత సద్గుణశీల। సుజమానసఖెల సూరి సముదయలోల ॥శ్రీ॥ గురుయోగిపరివారకృష్ణా। దేవగోపాల నగధీరకృష్ణా। సరస రాకమచర్లస్వామియోగానంద। ధరణీవెంకటదాసవరదతారకనామ ॥శ్రీకరా॥

కీర్తన — ఆదితాళం.

వగలకననుజోవగదరా। నీహృదయము గరుగకున్నదిరా॥ప॥ వదలాచిత్తములోన వాసుదేవనిన్ను। మదిలోననమ్మిక ముదమొందిపిలచితే ఆదరకను చయ్యాననను జేరు। నీపాదపద్మము లాశ్రయించుచు మనసునిను గోరు। పరతత్వాకార। సదయహృదయచరాచరలాత్మకసార్వభౌమముకుందమాధవ। మదనకోటిసమానసుందర మానవాధిప దేవదేవ ॥వ॥ తలచితలచి తాళసుమ్మి॥ నాతనువునీకర్పింతురమ్మి। కలిమిగోరక సర్వధనము నీవనుకున్న। తెలసిచూడుము స్వామిదేవదేవునిసాక్షి। చులుకదనమును ఘనులకు తగునా। ముమ్మారుబిలచితె పలుకరించవు నీకు మెప్పగునా। యిలనిన్ను మానసలినభవభవదేవసన్నుత। నారదాదిమునీంద్రసేవిత। జలజమిత్రామిత్ర వంశజనకలలోకశరణ్య కేశవ ॥వ॥ నినుమానిసేనోపగలనా। పంచనశాయకయ్యనావలనా। మనుజాధినాథసమానమెవ్వరునితో ॥ పనికిరానినీచుడన్నై

నన్ను బ్రోవావు । వినుతిజేసెదనిన్ను గొనియాడి ।నీవారికెల్లమువిన్నవించెద
నయ్యజతగూడి। యిటుతార వెంబడి వనధిసమగంభీర । కేశవవరదనిర్మలపర
మశుభకర। సనకాదినమునీంద్రసేవితసరసరాకమచర్లమందిర ॥వ॥

కీర్తన—ఆటతాళం.

తటుకుననీదయజూపు। దేవా తాపములెల్లానుబాపు ॥ప॥ యెటుల
దోచకునామనంబున కుటిలుడనుచును వేరుజూడకు । వటుతరంబగుమా
యచేదుర్ఘటముదోచెనునామనంబున॥త॥నన్ను బ్రోవగనీకుబరువా నన్ను
గన్నతండ్రివియేలమరువా । విన్నవించినమాటలెల్లను విన్నవోవినలేదా మ
రినే। నన్యుడనుగాననుచుమరినే నన్నివిధములమనవిజేసితి ।త। మచ్చిక
తోడుతజూడు। నీమనసుకొచ్చినరీతినేడు । హెచ్చుమిమ్ములమెచ్చి నామది
నిచ్చనిచ్చలుమిమ్ముదలచితిమచ్చికతోదయ వచ్చినందుకు మెచ్చిముచ్చట
లాడునాతో ।త। నిరతముజతగూడియుండు।సచ్చరితమున్నగ పొట్టనిండూ ।
కరుణాసాగరమీపదాబ్జము యిరవుగానామదినినుంచవె సరసరాకమచర్లహ
రివనిసతగుననునీమదుగు జేరితి ॥తటకున॥

కీర్తన—ఆటతాళం

నాయన్నసేవమొక్కెదరా ।లోకనాయకనీకెదక్కెవరా ॥ప॥ పా
యనికసీబంటన్నైతిని భావమందున మిమ్ముసంస్తుతి । శాయబూనితినిశ్చ
యంబుగ చారుతరసుకుమారశ్రీధర ।న। చెలువందసేవచేసెదరా । నాచె
లికాడవనుచుదాసితిరా । సలలితంబుగనీదునామమునన్నుతించెదనామనం
బున । నలిననాభమహాత్మ్యమురహర కలితసుందరపాదసరసిజ ।నా। మురి
యుచునను జేరగదరా।జగన్మోహనమనవిచేకొనరా। పరమసుందర వాసు
దేవకామితార్థఫలప్రదాయక । సరసరాకమచర్లమందిర స్వామివెంకటదా
సపోషణ ॥నా॥

కీర్తన—జంపెతాళం.

కోరనావెతలెల్లకొసరిచెప్పితినీకు నారాయణునిజేరుచిలుకా ।ఆరూ
డినినుబ్రోవలేరుయితరులుహరినిజేరియులడిపే రామచిలుకా ।ప। పతులు
సుతులుసుహితులుధనము నిశ్చయమనుకొనిదలచేవెచిలుకా వట్టిగతిమాలు
టేకానిప్రతిఫలించదుతానిమతముమానాడగున్నచిలుకా ॥కో॥ వట్టిఆశలు

జక్కయిట్టట్టుదిరుగుచు మాటాడనేలమ్మచిలుకా । కట్టడిఆబ్రహ్మకడునుదుటవ్రాసెనుయిట్టిభావమునీకుచిలుకా ॥కో॥ ముందుదేహమునందు పొందిమోహముబాసి ఆనందంబునొందవేచిలుకా । నందనందను పాదమందుచిత్తముచేర్చి పొందియుండవె రామచిలుకా ॥కో॥ తనువుపరవశ మొందితాపములపడజెంది దామోదరుని జేరుచిలుకా । వనరరాకమచర్ల వాసునినుతియించి అనుమానమును చిలుకా ॥కో॥

కీర్తన—జంపెతాళం.

రంగకలుషవిభంగ కరుణాంతరంగ ॥ప॥ గంగాధరమునిపుంగవమోహితశృంగారాంచితరూప । సుజనాకలాప ॥రం॥ దామోదరగుణ ధామపరాత్పర । తామరసాయతనయనా । సాగారశయనా ॥రం॥ దేవజనార్దన దీనదయాపర ।భావజజనక సుకార్యా । పరమచాతుర్య ॥రం॥ శ్రీకరరాకమచర్లవిహారత ప్రకటదార్మికచరితా - బ్రహ్మాండభరిత ।రం।

కీర్తన—ఆదితాళం.

రామరామగుణధామరామ । కామితమందార సీతాకాంత మానసాబ్జదాస । సోమాదరనాని రతనూరిపదనా॥రా॥ కారణపరతత్వనిర్వికారయాగసద్విచార । సారసాక్ష సకలసాధురక్ష ॥రా॥ మానవనయక పవమానతనయాహృద్విలాసా దీనపాలనిత్యదివ్యశీలా । సరసరాకమచర్లవాసస్వామివెంటదాసవిలాస । పరమపుణ్యాసంతతభక్తగణ్యా ॥రా॥

కీర్తన—జంపెతాళం.

దేవతాసార్వభౌమ । శ్రీహరీదివ్యవైకుంటధామా । పావనాంగమహాత్మభావజాకార నిజసేవకాపససునామా ॥ప॥ భక్తమానసవిలాసా - శ్రీహరెభానుశతపంకాశా । ముక్తిప్రధాతఘనమోహానకారన వముక్తహారావిలాసా ॥దే॥ మురదానవాదిహరణా శ్రీహరె । వరయోగివినుతచరణా । నరవరోత్తమజగన్నాయకానంతవిస్ఫురిత మానితవితరణా ॥దే॥ గోపికాజనప్రసంగా । శ్రీహరె గోవిందఖగతురంగా । పాపహరచిద్రూపభవ్యయాదవకులోద్దీపకరుణాంతరంగా ॥దే॥ పరమేశవరసుందరా ।శ్రీహరెభక్తజనహృన్మందిరా । సరసరాకమచర్లస్వామియోగానందచిరపుణ్యధృతమందిరా ।దేవతా॥

### కీర్తన—ఆటతాళం

చిత్తమశౌరినిదలువవెహరినిదలువవె ॥ప॥ పిలువవెశ్రీనివాసు దేవుని కలియకున్నవహింపజాలను। తలచి తెనామానసంబిక తాళజాలదుఘర్మసాతీగ ॥చి॥ అనడుగా । నన్నువినడుగా ॥ శ్రీవాసుదేవుడు । కరుణగలిగిన దేవుడనుచును కడుదినంబులుజరుపుచుంటిని । తరచుగాతనవారిగూడుక మరచియున్నడునన్నుబ్రోవక ।చి॥ మొక్కవె । వారికిదక్కవె । హరిపాదములకుమ్రొక్కవె లెక్కసేయనిమాయలోనను జిక్కజేసెనువానిమనసున కక్కసంబుఘనంబుదోచెను ఘడియకైనను వోర్వజాలను ॥చి॥ ఘనుడుగా । మనవినడుగా । శ్రీనివాసుదేవుడు వనరరామచర్లవాసుని తనియుడనిహరి చనువునాటగ । మనవిసేయుచునుండవేయుమమానమేమితలంచకనుయిక ।చి।

### కీర్తన—ఆటతాళం.

నగుబాటుశాయకబ్రోవగదె । యెంతనమ్మిన నన్నేనకోవుగదె॥ ప॥ పగలురాతిరియెంతపలుకరించినగానిజగదేకవీరనీచత్రాయగరుగదు ॥న॥ పిలచినవోయానిపలుకగదె బహుప్రేమతోడుత్తదయజిలుకాగదె । తలచితలచి బుద్ధితాపాముదోచెను వలనొప్పగానీదునామము కేమందు ॥న॥మనవిజేసిన మాటనిలుపగదె । నీతనయుడనినన్నేలుకోనవుగదె। వినుతించినాబుద్ధిపేపాటకావెను ఘననీలవర్ణ నీకాశించియున్నాను ॥న॥ అరలేక సత్కృప జూడగదె । పరమానందమునన్నుగూడగదె.। స్థిరముగరామచర్లవాసుడనిన్నుధరణిలో వెంకటదాసుడుదలచాంగ ॥నగు॥

### కీర్తన—ఆటతాళం,

మాటాడనేళాయెరా । శ్రీహరినన్ను మన్నించి దయశాయరా॥ప॥ బూటకంబనిచూడకురా । యిగుగో యని బో..కి నన్నువీడకురా । కోటికైన విన్నుగోరినుతించెద । పాటిగాను నేనుబంటాననుచు నేను ।మా॥ తాపమోప జాలను ।శ్రీహరినేడుగోపముశాయకురా। శ్రీపరమేశ్వర చిన్మయనీకృపపాత్రుడనిదనినమ్మిప్రస్తుతించెదను ।మా। మునుపటివలె జూడవె । మోదమందిమరియుచుననుడాయనే । అనుమానించకుమలి అరసి మొక్కెదను - ఘననీలవర్ణ రామచర్లధిప ॥మా॥

## కీర్తన—ఆటతాళం.

వెంకటరారకృష్ణ నీబంటనైతికృష్ణ ।ప। కంటికింటినాతోంటినోము ఫలముకతన । కంటిరెప్పరీతినాజంటబాయణోకునా ॥వెం॥ ఘల్లుఘల్లుమనుచుపదముల గజ్జెలఆందెలుమ్రోయ నల్లనయ్య చిన్నకృష్ణచల్లానిదయతోడనా ।వెం॥ తల్లిదండ్రివి నీవె దాతదైవమునీవె క్రొల్లాలుగ గొనియా డెదగోవిందగోపాలనా ॥వెం॥ సుందరమైనపాదారవిందములు సేవించెద నందానందానముకుందకందర్పజనకనా ॥వెం॥ సారెసారెదయలూరకేరుచు వయ్యారమునసేరములెన్నాకనన్ను జేరిగారవించనా ॥వెం॥ ముద్దులుగుల్కుచురార మోహనాంగనన్ను జెరి ।పద్దుశాయపద్దుచాల ప్రొద్దులుబుచ్చకనా॥ వెం॥ దండముబెట్టిదనాఆండబాయబోకుతండ్రి ఖండశర్కరపాలు నెయ్యి గల్పి అర్పించెదనా ॥వెం॥ సంతసించినేను వావంతముయిాడేరగానుచెంత నిలచివక్కమాట చెవిలోన దెలుపునా ॥వెం॥ రాకమచర్లది ధామరాణి తపాసదనాము । పాకటవెంకటదాస పాలితనుతనుతామనా ॥వెం॥

## కీర్తన—ఆటతాళం.

రావెశ్రీవెంకటరమణా ॥ లోకపావనపూజితచరణా ॥వ॥రావెరావె నన్నుబోవవెదయతోడ దేవేంద్రవందిత దివ్యసుందరవేష ॥రా॥ శ్రీకాంత హృదయవిలాసా । దేవచిన్మయపరదరహాసా ప్రాకటవైబవ పరమదయా కరలోకనాధసుశ్లోకసన్నుతినామ ।రా॥ సకలార్థరక్షణ నామా ।దేవనామ జభితివిరామా । ఆలంకగుణపరమానందరూపక । పకట మోముల వాస ప్రణుతవెంకటదాస ।రావె॥

## కీర్తన—ఆటతాళం.

రారహరిశ్రీకృష్ణా । భవతారకసుజనాకృష్ణ ॥ప। నేరవినరుడనునిర హేతుకుడను భారమేసదనిపారెకువేడితి ।రా॥ బొజ్జమిాదసిరిదారయాచిరు గజ్జెలుపదముల మ్రోయ । మిజ్జగములకును మూలమైనదార మజ్జనకు డవైదమన్ననశాయగ ॥రా॥ ఘనముపత్కశగులు కానినగవునవెన్నెలజిలు కా ॥ అగణితవైభవమగునీదేహము । నీగనిగ కాంతులు నివ్వటిలగనిటు॥ రా॥ పలుకులలమృతములొలుకా ॥నీభావంబున దయజిలుకా । తొలగెటి

సత్కృపతో ననుబ్రోవవె । నళిననాభ నీచెలిమి జూపుమిక ॥రా॥ వరకౌస్తు
భమణి మెరయ నీవయ్యారము సిరిగురియ — కరమొప్పగనను వెరువకుము
నుచుమవర వైభవమున వాసుదేవయిటు ॥రా॥ ప్రమోక్షద మోహ ముదీ
రా నీనామము జూపు యదువీరా । దక్కితి నీపద దాసుడనయ్యితి అక్రూర
తోనన్నాదరించుటకు ॥రా॥ కరమొప్పగవని నేర్తు తక్షణమున అలసట గీర్తు
స్థిరముగ రాకమచర్ల స్వామివై ధరణిలో వెంకటదాసుడు బిలువగ ॥రా॥

### కీర్తన—అటతాళం.

యించుకైన దయ చూడవు నీకృప యింతే గనుగొంటి । నీవాడనంటి
కొంచపు నరుడని సించి చూచితివి కువలయాక్ష బహు గుణశాలివిగ దెమంచిది
యంచెద మహిలో ఫలచాటించి యెంచి భజించెద మీకృప ॥యిం॥ నిడు
పునగలయాతంబును మదినికసహ్యమాయె । యింకేమిశాయన జీతంబివ్వని
కొలువును బహుపని చెప్పవేడుకాయా । మాయా యేతీరునక । న్నేలెదెవో
నిచాతురి యెంచెద సారసలోచన ॥యిం॥ బూటకమా నాతో టిసఖ్యముకు
మాటకోరుటాయా । యింకేమిశాయ । నాటి నేటికి నిన్ను భజించెద పాటి
నెనరులేదురాదు । తాటోటునదయ దాచియున్నవని యెటికిరాని పాటిదెలి
సెనిక ॥యిం॥ తలచగా నకృపజూడవు నా ఫలదాయక మేమందు ముందు । చె
లగుచు రాకమచర్ల స్వామి దయసేయవి కేమందుగందు । వళిపద శేషణనారా
యణ సత్కలిత సుగుణ వెంకటదాసావన ॥యిం॥

### కీర్తన—ఆదితాళం.

దొరవని నమ్మినరా । శ్రీరఘువీరా ॥ప॥ పరుడననుచు నాతో పలు
కకున్నాడవేమొ । ఘనులు యీరీతి జేతురా మేలాయె నారా ॥దొ॥ మును
పటివలె నాతో మురసి మాటలాడవు శరణన్న చెవినాటద వింతాయె రామ
॥దొ॥ పగలురాతిరినన్ను పలువారించితెనన్ను । అగడుసేయుట న్యాయమా
అన్యాయమారా ॥దొ॥ మరిమరినిన్నెంతో మరులు జెందిననన్ను మరచెదవింత
పంతమా । వింతాయె రామ॥ దొ॥ కలితరాకమచర్ల నిలయుడవని నిన్ను తల
చి వేడుట జూడన । మహానుభావ ।దొ॥

### కీర్తన—జటతాళం.

ఢాఘెవె । దయశాయవె యెంచెద సేవించెద ॥ప॥ మంచిమాట

లగారవించునివాడాను । వంచనసేయదలంచకదయతోడ ॥డా॥ చేరితినిన్నే కోరితి । నారాయణసర్వకారణజగదీశ వారణరక్షణవరవైభవంబున ॥డా॥ కందురావరసుందరా । మందారధరనిదు మనుగుజొచ్చితినన్ను కందర్పజనకరాకమచర్లసంచార ॥డా॥

కీర్తన—ఆటతాళం.

నల్లానినాస్వామివె । నాయయ్యయిందాకరావె ॥ప॥ తల్లివితండ్రివిదాతావుగురుడవు మెల్ల బాంధవుడవెలిసినవాడవు ॥న॥ నినుగాంచిసేవించెద అపరూపమని మతించెద మనసు గోకవము మూని [illegible] మొక్కెదాను వనజనాథ నావశము గాను [illegible] ॥న॥ దొరవని సేవింతు రా [illegible] భావింతురా - స్థిరముగ రాకమచర్ల స్వామి వని మనమున జేరితి సరగున బ్రోవావె ॥నల్లని॥

కీర్తన—ఆటతాళం.

రావయ్యాసీతారామయ్యా । ననుబ్రోవయిందు ॥ప॥ రావెరావెను పాత్మనీపదసేవజేసెదనిశ్చయంబుగ । కావవేకరుణానుయాత్మ కకలితమందరపాదసరసిజ ॥రా॥ యెంచవేమందాలించవెనీవాడనునుచును ।యెంచ ॥ సంచితంబులుబారదోలెదవంచునేనీపంచజేరితి । మంచిదైవమటంచునిను భావించిమదిలోసంతసించెద ॥రా॥ నేరనెవరులగోరనె ।మనసందువుపను నేరనె । నీరజేక్షణనీదుచరితముగోరితలచితినామనంబున । కారణాస్మపురందరార్చిత కలితరాకమచర్లమందిర ॥రా॥

కీర్తన—ఆటతాళం.

పతితపావనపాండురంగా। భాసురమందరగరుడతురంగా ॥ప॥ పరమదయాకరసరసిజనయనా । వాంఛితఫలదాయవారిశయన ॥ప॥ దురితగహనభాస్కరవామతాశన । తోయజలోచనత్రిభువనశాసన ॥ప॥ వరకరుణారభరితదయాళో । గురుతరభాసురచరితకృపాళో ॥ప॥ చిరతరరాకమచర్లనివాసిర । ప్రాకటవైభవపరమోదార ॥ప॥

కీర్తన ఆటతాళం

అన్నన్ననాచిన్నికృష్ణఆదరించిబ్రోవవె ।పన్నుగానీనామస్మరణభ

జనసేయుచుందునె ॥ప॥ అప్పానాముద్దుగుపరిగొప్పకరుణగుప్పవె । తప్పకన న్నేలుమాటదాసునికిజెప్పవె ॥అ॥ అయ్యాశ్రీవాసుదేవ సయ్యానరాగదె। వయ్యారిరంగయ్య సయ్యాలబ్రోవవె ॥అ॥ కలికికృష్ణమ్మనన్ను గారవంబుసేయవె । ముద్దుచిలుకరాకమచర్లవాసనన్నుబ్రోవవే ॥అ॥

## కీర్తన—అటతాళం.

చలమేలనన్నుబ్రోవరా । జగదోపకారస్వామియిటురార ॥ప॥ బలవంతమాయెనినుబతిమిలాడినగాని । ఫలమేమినిన్నునమ్మితిదేవనామది॥చ॥ దాసుబ్రోతువనితరచుగనామనమున । దోసిలొగ్గితిబ్రోవవా । నాయన్నలోవె ॥చ॥ కలితరాకమచర్లనిలయుండవనినిన్ను పిలుచుట యింతపంతమాయదువీర ॥ చ॥

## కీర్తన—ఆటతాళం.

శ్రీపతిసత్కృపజూపకమాయచేయుచేకొమ్మ ॥ రాపాయెమహారనిందజూపవెదయతోడరావెకొమ్మ ॥ప॥ వాంచంచలాక్షిరోసిచులమున్నెట్లుగాచెకొమ్మ । ఆచక్రిధవతోడ సూచింపవెచిత్తమోసెకొమ్మ ॥ప॥ తిరిగేటిగుణములమరుగాకమనసంతయిరిగెకొమ్మ । గరితారోశరణన్నమురిచెనోవారికింతకలిమికొమ్మ ॥శ్రీ॥ నందకుమారునియందేచిత్తముగందెకొమ్మ ॥ కందర్పజనకుని కన్నులజూవుశృంగారకొమ్మ ॥శ్రీ॥ హట్టుజేసినాడేమి వట్టిమాటలకింతవంగకొమ్మ । వట్టుగచిటుకుల బాలకృష్ణుడు మాపాలికొమ్మ ॥శ్రీ॥

## కీర్తన—ఆదితాళం.

స్వామిరారశివలింగా । నాచక్కనయ్యశివలింగా ॥స్వా॥ వోమహాత్మపరమోత్సవహరగుణ ధామజగజ్జనతారకనామక ॥స్వా॥ పార్వతినాయకలింగా నాప్రాణనాధశివలింగా । సర్వాత్మక ఘనసారనవితరణగీర్వాణార్చితగిరిధరవందిత ॥స్వా॥ గంగాధరశివలింగా। ననుగన్న సాంబశివలింగా అంగజవిక్రమ భంగత్రిలోచన అంగీకృతసారంగకరాబ్జ ॥స్వా॥ గోపతివాహనలింగా నినుకోరినానుశివలింగా । శ్రీపరమేశ్వర సేవకజీవన పాపనివారణ పరమదయాళు ॥స్వా॥ పరమపురుషగురులింగా । నాభారము నీదేలింగా। స్థిరవయిభవ శశిశేఖరశంకరకరుణాకరరాకమచర్లాధిప ॥స్వా॥

కీర్తన — ఆదితాళం.

ఎన్నటికినిన్ను గలదు రామయ్యా। నేనెంత కాని వేడుకుందు రామయ్యా॥ ప॥ అన్నినన్న నేనోపకున్న రామయ్యా।సుప్రసన్న నిన్నెనమ్మియున్న రామయ్య ॥యె॥ మాయాలు బెట్టకుననన్ను రామయ్యా। ఏయుపాయము దెలియదుగదరా మయ్యా ॥యె॥ నాతప్పుసవరించవయ్యా రామయ్యా। బహుదాతవని వేడినాను రామయ్యా॥యె॥ వెక్కసంబు దోచెనే మొ రామయ్యా। నాదిక్కు నీవు కన్నతండ్రి రామయ్య ॥యె॥ శరణన్న నన్నేలయ్యా రామయ్యా। భవ్య సరస రామచర్ల నిలయ రామయ్యా ॥ఎన్నటికి॥

కీర్తన — ఆటతాళం.

రారనా ప్రాణనాథ రామచంద్ర భారమేమిబాయే సుభకరనీదయరాదాయె। నేమూర్ఖుయింతా యెనీ నెనరు నేమాయెను। చారుచంద్రవదనా॥ సమంచిత సూరిహృదయసదన। బుధావన। వారిజాక్షభవవారధితారకసార రహితవిస్తారకళానిధే ॥రా॥ నేరమెన్నే దిధర్మనీతిగాదు। వీరుల శరణుజొచ్చిన విడువరాదు। లేరుమీవరివారెవ్వరైనగాని। మారుపలుకరనాతో జేరుకోకదీర। శ్రీరమాధినాథ। త్రిజగత్కారణవిఖ్యాతా। విధాతనారదాదిముని నాయకసన్నుత। భూరికృపారసపూర్ణజనార్దన ॥రా॥ నినుగాంచి మొక్కెదాను నిజముగాను। అనురాగమొందాగను ఆత్మలోను। మనుజావతారపార। మహిలోపకారదేవ। ననుబ్రోవయిందురార। నగరాజ సమధీర। వినుతవిజయనామ। రఘుకులవీరసుగుణధామ। సునామసనక సనందనసన్నుతపాలన। ఘననిభాంగ రామచర్లాధిప ॥రా॥

కీర్తన — ఆదితాళం.

సమయామువెదుకకురా। శోకమలాక్షయిందాకరార ॥ప॥ అమిత గుణాశరణాగతరక్షణ కమలహృదయరఘువీరదయానిధే॥ప॥నినుజూడ మనసాయెద్దా। నిజముగననుడాయరా। చనవుతోడనినును సన్నుతిజేసితి। మన్ననుసునిర్దయమారు మ్రొక్కెదను ॥స॥ కరుణించే తెరువేదిరా। కపటంబుపనిలేదురా। స్థిరముగమీపద సేవజేసెదను। అరమరశాయకు దురితవిదూర। స॥ శ్రీపూరుసంచారకా। గురునిజమందారకా। దేవదేవఘనదీనదయావర పావనాంగనీ బంటనైగద ॥సమ॥

## కీర్తన—ఆదితాళం.

జగన్నాథహరిజానకీరమణా । ఖగేంద్రవాహన కలుషవిదరుణా ॥ప॥ అతులితజనసంచితభయదూర । సతతసత్వనిమ్మనిగధీరా ॥జ॥ గాధీసుతాధ్వరకలిత ప్రపోషా । బోధరూపచిరపుణ్యవిశేష ॥జ॥ కీశాధిపసంకీర్తనచరిత శాసనత్రిభువనసద్గుణభరిత ॥జగ॥ రాకమచర్లధరాధరఖేలా । శ్రీకరభక్త వశీకరశీలా ॥జగ॥

## కీర్తన—ఏకతాళం.

వింటిరే మీరెలియా । గురురాయునాజ్ఞకంటిరే మీ తెలియా ॥ప॥ వంటియింటిలో జంటగైకొని దంటదగిననతంటగనితన యింటి ఫలముననంటి రెండిటి వెంటనంటినిమింటిచెరువా ॥వి॥ చూడవె నీలోడు । యీమాట సమ్మతీకూడిముచ్చటాడు । వేడుకలరగజోడుగూడుక యేడుయెత్తులమేడలోపల । మూడుయేరులజాడలను వెన్నాడి ముక్తినిగూడుభావము ॥వి॥ ముందునిజమని తెలసీ । జీవైక్యభావమునందులోపలవెలసీ । అందముగ మీయందుగలమేలందిదాసుల పొందజేయుచు । పొందిదీపమునందుచీకటి జెందజేయుని చందమంతయు ॥విం॥ యెరుకమరువులేక । తనయందుగలమేలందు తెరిగిబోకా । సరసరాకమచర్లహరిగురుతనయుడను । పరిపూర్ణభావము నొరశి వెంకటదాసుడరయుచు తీరిమరువని లోపలోపల ॥వింటిరే॥

## కీర్తన—ఆటతాళం.

గర్వించకు గర్వించకుమనసా గర్వించకునీవూ । గర్వించకుదుష్కర్మగుణమయవినిర్వాహక మనినిజమనినమ్మక ॥గ॥ తనకర్మమునకు దైవము లేదని తత్వముబలుక కెవో మనసా ॥ పనికిరానిదుష్క్రియలచరించనిబడలిక నొందకెవో మనసా । చిల్లరమాటలునమ్మక నీవికకల్లలాడకెవో మనసా । చెల్లాటలని స్థిరమనినమ్మక చెడిపోవకువెవో మనసా ॥గ॥ యిష్టార్థము హరియివ్వజాలడని కష్టమునొందకెవో మనసా । దుష్టులగూడుక భగవద్దాసులదూషణ సేయకెవో మనసా ॥గ॥ స్థిరముగ రాకమచర్లస్వామివని మరచియుండకేవో మనసా ధరణిలో వెంకటదాసు భజించెడి దామోదరుడేవో మనసా ॥గ॥

కీర్తన—ఆటతాళం.

రామచంద్ర నన్ను బ్రోవవే ॥ మహానుభావ రామచంద్ర నన్ను బ్రోవవే ॥ప॥ ఓ మహాత్మ నిన్ను దలచి ప్రేమతోడ నిన్ను బిలచి । ఆముకొన్న భక్తి నిలిపి ఆశ్రయించినాను కొలచి ॥రా॥ తడవు శాయవలదు వక్క ఘడియకైన తాళలేను। అడుగులాకు మ్రొక్కెదా దాను ఆశ్రయించి వేడ్కతోను॥ రా॥ ప్రేమ దాసునీవె యనుచు ప్రస్తుతించి బతిమిలాడి । ఓపకున్నది చిత్తమిపుడు నిపదంబు జూపుమింక ॥రా॥ సరసమైన రాకమచర్ల హరివటనుచు మిమ్ము దలచి ధరణి వెంకటదాసు నేలిన దాతవనుచు విన్న నేను ॥రా॥

కీర్తన—ఆదితాళం.

గోపాల శేఖర గోవింద రార। వేణుగోపాల శేఖరా। రూపాచిద్రూపాయనుభూపా సంతాపహారి ॥గో॥ ప॥ పాపహరనేను నీదాపు జేరితినమ్మి రాపా । దయజూపా। మఱపోపము। పాపము ॥గో॥ యెన్న గాను నీవు నన్ను కన్నెడాను శాయనను కున్నా। రామన్న మాయన్నా। ననుగన్నవాడ ॥గో॥ యెల్లప్పుడు నేను నాపుల్లమున నమ్మ్రాతిని। చల్లాగ మెల్లాగ । తల్లివలె బ్రోవు నన్ను ॥గో॥ సారెసారె కూనుమరి కోరివినుతించెద దాను। ధీరా ।భవదూరా సుకుమారా శరీరహారి ॥గో॥ సేలుగాను రాకమచర్లశీలా । ననుబ్రోవ చలమేలా । భూపాల యీలీల జేయగనేను ॥గో॥

కీర్తన—ఆటతాళం.

- రామయ్య నీవాడను। దాసుని నన్ను రక్షించుమన్నాడను॥ప॥ నీ మాయ దెలియ నేనెంతటివాడను । పామరమతుడను ప్రస్తుతించగలేను । యేమి జేసిన నీ వెయనుచుందు । నికథలు చాలగ యెల్లవిధములనమ్మి వినుచుందు నిను మెచ్చుకుకదు కామితంబులొసంగు దాతవు కాపాడ వెందూకు నన్ను నిమనంబున కరుణగలిగితే నేటికి హాపరసాక్షి జూపవె ॥రా॥ యితరజనుల వేడను। యెప్పటికి నిహితవు నమ్మినాడనూ । క్షితిలోన నికన్న పతితులెవ్వరులేరు గతినీవెయనుచు నమ్మితి ననుబ్రోవవె । సతతమును నికీర్తి బాగ జెదనూ నీవారిలోపల చాలగవర్తించి మెదిలెదనూ । నీసాక్షి దాను । ఇతరనరుడను గాను చూడుమి అతిదయావర సర్వలక్షణ । క్షితిన సహాయము జెందకను నమ్మితిగ దాసుని బ్రోవు మ్రొక్కెద ॥రా॥ దొరవానివినాన్నడను। నిరతము

నన్ను రక్షించుమన్నాడనూ । అరలేక మీపాపమాశ్రయించినవారి । దురితసంఘములెల్ల తరిమిబ్రోచినవాడ । పరమసుందర చారుమృదుచరణా రాకమచర్లగిరివిహారక సరసశ్రీరమణా । యికనీదుకరుణా పరమపావన నీపదాబ్జము స్థిరముగామదినమ్మినాడను । యెరుగనా సేవినుతిశాయగ యేల నిర్దయజూపెదెందుకు ॥రామయ్య॥

కీర్తన—ఆటతాళం.

కరుణించవె రంగధామ । దాసకలుషవిరామ ॥ప॥ శరణాని నేనెంతో మొరశాయగనువిని మరచియున్నవుపాపజాల । యింతఅరసేయనేల॥కరు॥ మొక్కి వేడినవన్ను ఘుక్కనబ్రోచవవు దక్కితినని యాదిలేదా। నిన్నుతలచాగవాడా ॥క॥ వాతకహరనన పంకజలోచన కేతకినగరనివాసా । నుతగిరిజప్రాకాశా॥క॥ పంకాజనాభనుపన్నగవరతల్ప వెంకటదాసనుపోషా శుభసుందారవేష ॥కరు॥

నాతోడవాడా । పలుమారుపిలచిన చెవినాటరాద ॥ప॥ నన్నుజేరియుండరాద । నేరమానయిూమరియాద ॥ ప్రకటించి మాటాడరాదా।రకమా యెననెనరులేదా ॥నా॥ సరసరామచర్లవాసా ॥స్వామి వెంకటదాసావిలాస ॥పలుమారునాతో॥

కీర్తన—ఆటతాళం.

రారనీజాడగంటి రాజవంటి ॥ప॥ పోరాటంబున ప్రొద్దులుజరుపక కోరికలలరగ జేరగదయతో ॥రా॥ యేమినీవాడనైన నేనెందుబోదూ పామారుడాని నన్ను బలుకరాదా । నేమరునీనగు మోముజూపుమని ప్రేమతోబిలచితె బిడియమెందుకు॥రా॥ ముందూగానీవారుబొగడముచ్చటాయ రామయ్య । యిందూనేనెంతబిలచినమందమాయా రామయ్య। మందరాంగనిన్నుజూడగదలచితె । సందేహంబునజేరవెదుకు ॥రా॥ చారుసుందరా నిన్నునన్నుతిట్టూ । రామయ్య సారెసారెకునిన్ను నన్నుతింతురామయ్య కారణగుణరాకమచర్లధీప గారడమెందుకు కరుణతోడయింటు ॥రాం॥

కీర్తన—ఆదితాళం

నన్ను తాంగివినవె । వేవేగనీవునున్నతనముగనవె ॥ప॥ పున్నమవెన్నెలలోనికన్నులలో పాలనున్న సన్నమైననాలెముతో ॥ తిన్నగానుండ

వైరాంత ॥న॥ మోహజాలము మొదటికె ॥ మూటనిగొసిపారవేసితుదకెతోడు లేక జోడుగూడినాడు ॥ చింతలన్ని మాని ॥ పాముబడ్డ మెడలోన పండువెన్నెలలోని పన్నెల ॥న॥ కంటినదుమజూడవె ॥ మూడింటిలోపల మురళీముచ్చటాడవె । కంటినను బహువిధములాను జంటనున్న పాలలోపలి । తొంటిశర్మమెల్ల మానివాటినున్న కాంతిగనవె ॥న॥ ఆరుదళములుగనవె మూడారుమూళ్ల నీళలోనీ వుండవే వేమకాతో వృద్ధివ్యాపస్తైజౌ వాయురాకాశకోడె గానివలెనె నన్ను కోరలేకుచున్నవె ॥న॥ సుఖసమృద్ధియుండవె । శుద్ధిగ పూర్ణశుద్ధ బుద్ధియుండవే । హాస్య గాఆకాశ వీధివిశుద్ధము వేవేగజూచియు । ప్రొద్దుబాయుననుచు వేగమెను ధకల్ప సమాధినుండవే ॥న॥ సరసిజాక్షివినవె । రాకమచర్ల స్వామినీగలనుండవే । కరుణతో వెంకటదాసు కన్నతండ్రివలనె చూచియు । శరరు వేడుచు వెగనీవుతరము గాదుయిందురమ్మని ॥నన్ను తాంగి॥

కీర్తన—ఆటతాళం.

రామ రామ దినరాజకులాంబుధిసోమా ॥ సార్వభౌమ కామమదమతఘున వితరణసత్కలితధర్మరూపా ॥ భూపా ॥ప॥ జనకీజాత జీవనచరణాంబుజ చారుచంద్రవనన । అనుమాన సమ్మనిజనసముదయ । మోహవాంగతేజా । నిరాజ ॥రా॥ సకలదనుజమదదళితచరాక్రిమ హితదివ్యబాణా ॥ ప్రకటితదశదళపర్వత భేదనపనినమానశౌర్యా । మునకార్య ॥రా॥ త్రిశ్వరసముదంచిత నీరజనేత్రి దేవదేవా । మాతృనగర సన్మందిర కాన్యపగోత్రజనపవి త్రానుపాతా ॥రామ రామ॥

కీర్తన—ఆటతాళం.

యిందు రార లోకసుందరా -శ్రీరామచంద్రా ॥యిందు రారలోకసుందరా ॥ప॥ యిందురానిమానసంబున నంయుంబునదలచి నాడవు ముందునట మీపాదపద్మమునందు చిత్తము జెందియున్నది ॥యిం॥ యెంచెదా । నన్నుతించెదా ॥ అవిరళంబుగ నీదుకతలు గణించువారలసుచితంబొగి॥ మంచివాడవటంచునాకును తోయజేక్షణసాక్షిజూపర ॥యిం॥ వేడితిజతగూడితి । నేమకన్నుల మీపదాబ్జము చూడగోరభజించినాడను । వేడుకనుక వేవేగ మెప్పిక్కడనేడుమునివ్రిత్యత్న మొందగ ॥యి॥ చేరితి॥ నిన్నుగోరితి॥ గా

కదంబికయేలమీాపద సారసంబున గొలచినాడను । కారణాత్మకలోకసుంద
ర ॥ నగసరామచర్లమందిర ॥౧౦॥

కీర్తన—అటతాళము.

కరుణాపయోనిధె ॥ గాండివసారధె ॥ప॥ సుమయోగితారకసరసవి
చార ॥క. అరవిందలోచన । దురితవిమోచన ॥ నిజదాసఖేలన ॥ గజరాజ
పాలన ॥క॥ పరశాంతరక్షణ । సురవైరిశిక్షణ ॥ రామచర్లమందిర ॥ రా
జీవసుందర ॥కరుణాప॥

కీర్తన—అటతాళం

దేవా నిజసేవకజనసంజీవా ॥ మహానుభావ ॥జీవా॥ ॥ప। శ్రీవిలసిత
జన పావనరూపక - భానజసుందరపరమదయాళో ॥దే॥ దీనారక్షణవరసు
జ్ఞాన పరమవిధాన - దానవసముదయదళితపరాక్రమ - మానవ నాయ
క మనుజవరేణ్య ॥దె॥ ముకుందా-మానీంద్రవినుత సురందా - బాలాముకుం
ద - యిందిరేశసంక్రందనవందిత పరమానందజనార్దన ॥దె। దీరా
జనసంచిత చయపరిహారా జగదోపకార భూరికృపారసపూరపరాత్పర -
కారణాత్మ రామచర్లధీవ ॥దేవా॥

కీర్తన—అదితాళం.

మహారాజశ్రీరామచంద్ర _ దశ్యసహిత నిరంతం సద్గుణసాంద్ర
మహారాజ ॥ప॥ లక్ష్మణాగ్రజదివ్యరూపా -దేవయిక్ష్వాకువంశజవిహీణపవి
తాపా ॥మ॥ భరతశత్రుఘ్నసమేతా-లోకభరిత దయాపరవరమనిర్ణితా॥
మ। దశగళ వేదనశౌర్యా దెవవసుమతి నాయకకౌసల్యాత్కార్యా ।మ॥
రామచర్లాద్రివాసా -దేవా ప్రాకటవైబవ వరమప్రకాశా ।మహా॥

కీర్తన—అటతాళం.

పలుకావదేలా - బాలగోపాల - పలుకావదేలా । పమొలకనవ్వు
లముద్దుగులుకాగనాతోడ ॥ప॥ అనుమానమేమి - అపురనాస్వామి ఘను
డాసుకున్నా కావగదన్నా ॥ప॥ యెదుటికిరారా - సదయచేగోరవాదేల
గోవిందవసుదేవకందా ॥ప॥ కరుణించుమన్నా - కపటమేమన్నా వరసరా
శమచర్లవారివానినిన్నా ॥పలు॥

## కీర్తన—అటతాళం.

బహుదినములాయెరా - పలుకవేమిసేయరావ। అహ్హహానిన్నును
వరించితిని నహనముగంటిని స్వామిసాక్షిగను ॥బ॥ మనసు దెలిసిమర్మమును
మతజూడవుదర్మమా- దినదినమునువంచనశాయకుమని మనవిజేయగనుమ
న్ననసేయవు ॥బ॥ వాటిమాటైనాడరా - అలనాటివలెనుకూడరాబూ
టకనరుదనిబుద్ధివదల్చకు - కోటికైవనిన్ను కోరిభజించెద ॥బ॥ యెవరనివి
న్నవింతురా _ అవనీశ్వరనన్నాదరించుమిక - కవిజననుతరాకమచర్లాదిప
।బహు॥

## కీర్తన—ఆదితాళం.

యింతకె నామీదకోపమా - వాసుదేవ - నేమినాజేయుపాప
మా ॥ప॥ యింతకెనామీదకోపమేమిరా తెల్పావు నాతోవింతలుశాయకు
నాచెంత జెరుమటంటిగాని ॥యిం॥ పెక్కువేడితెనీకుకోపమా -నీరాదమం
దునప్రియముఁదుటనాకుమోనమా - యెక్కువేమిమనేమిలేదికదిక్కునీవ
నినమ్మిపొగడుచు మొక్కెదను నంతోవమున నీచక్కదనముజూపుమటం
టి ॥యిం॥తలచివెడితెనాడు కోపమా-నేనేంతలేమినచులుకచూచుటసద్వి
వేషమా - కలితరాకమచర్ల హరిపనితలచి నిన్ను నన్నుతించగ - మొలకన
వ్వులుముద్దునొలుకపలుకుచుండుమటంటిగాని ।యిం।

## కీర్తన—ఆదితాళం

గోవిందగోవిందహరికృష్ణ- రామ గోవిందగోవిందహరికృష్ణా న।గో
విందనీబక్తిగావింపలేకను కావరంబున పెక్కు కాంక్షలచే- నీననిన్నలగుగల్గు
భావమ్ము తెలియకపోవువారికిముక్తిలేదురహరి ॥గో॥ వక్కుషాంజై
న చక్కనిసద్భక్తి అక్కరసేయని అల్పాలనూ - నిక్కమైనమాయు
చిక్కములోపలపెక్కు జన్మములతొ పొక్కుచుందురహరి ॥గో॥ తానునే
ననుచుసుమానాభిమానాల తూలబోనాడుచుదూకుచుమా-వీనాదుపరుల
నుగానకతిరిగేటిహీనులజూచనాకింపుగాదురహరి ॥గో॥ పొట్టకూటివిద్యల
గ్టిచదివిబల్గుట్టసుజ్ఞానాముబట్టూకనూ - నెట్టివారలైననెంతరము లేకబు
ట్టుచుగిట్టుపొరలుచుందురహరి ॥గో॥ శిరిగుల్కు రాకామచర్లాగిరీశుడు
మరువాకతలచేటిమాన్యులకూ - శరణాగిమొక్కెదచిత్తములోపలదరణి"

లో వెంకటదాసు నేలుకోవె హరి ॥గోవింద॥

కీర్తన—ఆటతాళం

యికజూడుమనిసురద్దిజేసెదా – నీకుహితవైనవారలడాసెదా ॥ప॥యి కజూడుమ నామాటయెరన్నసోపాను – అంగకైగాని నెఱఅనుమానమొందాను పొగడదలచెదనీచరిత్రము పొందుగామీవారువినకమ వకరికై ననుసమ్మ తించనివార్తలెల్లనుచాటుచుండెద ॥యి॥ యెన్నికలేనట్టుయెన్నెదా-నీతో వున్నదవున్నట్లుదెలిపెదా – మన్నించసనుమాట కల్లనిజంబానివిన్నవారి కేల్లవేడుకసేయకూడదు కొన్నిదినములకైన మీదయ గురుతులేశములేదటం దుసు పన్నుగమీదాసజనముల భావమందునసాజిబలికెద ॥యి॥ బోధిచె దయేమినిత్తము – చక్కజూపెద నాకున్నచిత్రము – బోధిచెదవసుదీదాపు గోరిపంచగాచీతి గద్వ రాకమచర్లసంచార నీచసరుడనిచూచెదవుయిక దాచనెందుకునీచరిత్రము-తోచినంతలోచాటుచుండెదతోయజేక్షణనీపద భావము ॥యిక॥

కీర్తన—ఆటతాళం.

నన్నుగన్నవాడావుని వె-నాగభూషణ నన్నేలుకోనవే॥ప॥విన్ననన్ని విధందులను ఘనులన్నవాక్యములున్నవనిమీ – నన్నిధీనిగనుగున్నభాగ్య ముకన్నమిక్కిలిలేదటనుచును ॥న॥ముందుమీదారిగందుగదయ్యయెందుక నిబోధవందుమాయయ్య – అందమొందగ మీపదాబ్జములందుచిత్తము జెందిజపములుమరు-లొందియున్ననిరంతరము నిపొందుగోరినచందమెరుపగ॥ న॥ సంతసించవుసమ్మతిగాద -సంతకై ననునరమివ్వరాదా – పంతమింతవ హింతురానిచింతజేరినకొంతకును నేసరింతలేదు -నిరంతరముబలవంతమా నావంతూపాప్తము ॥న॥సంచితంబులుతొలగించెదొరవు-సమ్మతించవుయిం కేమితెరవు మంచిదనిమీపంచజేరతలంచితిని పాలించినిదయగాంచెదనుచా టించెదనుమరి కలితరాకమచర్లమందిర ॥నన్ను॥

కీర్తన—ఆదితాళం.

పన్నగశయనప్రసన్నహృదయనిన్నెన్నుచుగనుగొందూ– కన్నులపండుగ గానిరూపమునన్నుగగగొందుమందూ॥ప॥ పావనాంగనిపదపద్మంబులుయే

విధమునజాతు- దేవదేవనినుతెలిసి మనంబున సేవజెయుచుందూ - ముందూ॥ప॥ సారెకునీకృపకోరికలూరగ యేరీతినగలుగూ - నిరజాక్షనిను జేరి వేడుక లునిక జెప్పుచుందూ - ముందూ ॥ప॥ చింతదీరగను శ్రీహరివనుచును సంతసించికొలతూ - మంతనమున మీసుమత తెలుసుకొని రంతుజేసిపిలతూ-తలతూ ॥ప॥ శ్రీకర రాకమ చర్లస్వామివని సేవజేయుచుందూ - ప్రాకటముగ మీధ జనమనంబున ప్రస్తుతించుచుందూ - విందూ ॥పన్నగ॥

కీర్తన—ఆటతాళం

పిలచినరావుగదె - నీవాడనెంతో తలచినచూడగదె ॥ప॥ పలుమరు మీమృదుపదములునమ్మిక - వలనొప్పగమిముతలచినతించితి ॥పి॥ వుసమ జెప్పవుగదె_నిరతము నీలోకవలము మానుగదె- అపరిమితంబగు చపల చిత్తుడను - విపరీతుడనని వేరుజూచినావు ॥పి॥ మనసుబెట్టితిగదె - కనియు నిన్నుమరిగియున్నానుగదవే — చిరతర రాకమచర్ల స్వామివనిశరణంటినా చిత్తాములోపల ॥పిలచిన॥

కీర్తన—ఆదితాళం.

చిత్తమహరిజేరుకుందమ మనమత్తేభవరదునిగందామ ॥ప॥ హత్తించిహరికథవిందామ - బ్రహ్మానందమునచేరుకుందామ-సారెసారెకువాని దలుతామ-నవసారస నయనూని పిలుతామ - మీరిన భక్తిని నిలుతామ శ్రీమన్నారాయణునికోరిగొల్తామ ॥చి॥ అనుమానమును మానియుందామ మన ఆత్మనాధునిజూచుకుందామ- ఘనుడైన హరిజేరుకుందామ స్వామికరుణనేటికిగలిగెనందామ ॥చి॥ స్థిరమైనగురునాజ్ఞగురిబూనిరాకమచర్లవాసునిసత్కృపలోని -వరద దేహముమీదిభ్రమమాని- రామభజన జేయుదమ మ్మదయులోని ॥చి॥

కీర్తన—ఆటతాళం

నందా నంద యిందురార - నన్నేలుకోర-నందనందానయిందురార ॥ప॥ ఆందియలునుయింపొంద పాపముల -యందు మ్రోయబహుసుందర ముగనిటు ॥న॥ బంగారుచేలమమరుగట్టి - శిఖిపించముజుట్టిరంగైన భూషణములుబెట్టి - శృంగారాంచితసుందరమునబహురంగులుగులుకచెలంగికనుం

గోన ॥నం॥ ఆణిముత్యముసరులల్లాడ - బహువేడుకలాడ - వేణువుకర మునందుగూడా - వాణీశాది సురావలిబాగడగ నాణేముతో సంపూర్ణ తేజమున ॥నం॥ దండిగాకుండలములుగదరా - గండభాగములా - సుందీ కాంతాలుదిశలా మెదలా - పుండరీకములబోలుపటుకన్నుల నిండుకరుణ గలిగుండగ దండిగ ॥నం॥ పరమాప్తుడను మనన్నుతించు మురసి సేవించునెరినిన్ను బాయకను భజియింతు - స్థిరముగ రాకమచర్లస్వామివని ధరణిలో వెంకటదాసు భజించగ ॥నం॥

కీర్తన—ఆటతాళము.

తమిదెరోకట్టి తాపాము బుట్టె - తమిదెరోకట్టె ॥ప॥ ఆదురాగ దారిద్రసమయమందుప మంచి విమలూలైన బాధ వేద జేయుదువె ॥త॥ కూరశేనైనాను కూరముగాజేసి పూరికేచలరేగి పుబ్బుమందువె ॥త॥ నెయ్యిబెల్లమైన సయ్యానదిగమ్రింగి అయ్యయ్యో నీవంతమట్టు చూపుదువె ॥త॥ మెర్రానిపాడలాచ విర్రవీగుచుపెరుగు జరీగినిర్దయజూపుచుందువె ॥త॥ సత్తువతక్కువ నోరుచప్పదనంబును - కుతికెలోపలజిక్కి కోపగించుదువె ॥త॥ కరుణాలేశములేక సరస రాకమచర్ల హరికైసపెరువాకతినుగుచుండుదువె ॥తమిదె॥

కీర్తన—ఆటతాళం.

పార్వతీశ పరమపరేశా । పార్వతీశ ॥ప॥ శార్వాణినన్నుతనిర్వాణదాయక । సర్వరక్షణశివశంకరనామ ॥పార్వతీ॥ ఫాలలోచనభక్తపాలపురాంతక । బాలేందుజూట కృపాకరాభవ ॥పార్వతీ॥ భూసుర వినుతమదాసురపరిహర । భాసురకైలాస వాసమహేశా ॥పార్వతీ॥ దుర్వార దితిసుతగర్వవిదారక । దర్వీకరోత్తమ ధరధీరతదేవా ॥పార్వతీ॥ మంగళరజితలింగ మహామునిపుంగవ సన్నుతపూర్ణప్రకాశ ॥పార్వతీ॥ పరమ పావన నామశ్రీవ్యసద్గుణధామ గరకంఠ సరసరాకమచర్లపదనా ॥పార్వ॥

కీర్తన—ఆదితాళం.

సదావిజయరఘునామ ॥ప॥ సదావిజయహనుమదాదివందిత పదారవిందరమేశా ॥స॥ కోదండధరహర కోదండఖండన వేదండపాలక వేదాంత

వేద్య॥స॥ నాగారి వాహన నాగేంద్రసన్నుత నారాయణశ్రీ ॥స॥ పరమేశ మోముల పురి శ్రీవెంకటగిరినిలయను సుందరీమనోహర ॥స॥

కీర్తన—ఆదితాళం.

వోసారసేక్షణ వేసారనేలనీదాసుడనయ్యున్నాన । నిక్కముగాను॥ప॥ నాసాటివారలోసగుబాటుశాయకుడాసినన్నుబ్రోవరా శ్రీరఘువీర॥ వోసా॥ మనసుదెలిపినన్ను మందికప్పగించె పనియేమితెల్పాగదె । యాదలేదె కరుణరాదె। వినివిననట్లున్న విధమేమొతోచాదు ఘనుడావు మేలాయెరా—వో రఘువీరా॥వోసా॥ నిరుపేదనరుడాను మొరసేయనీకింత మురిపేముదోచెగదె—తెలిసెగదె। నిరహేతుః మున్నొందిశరణాని వేడిన కరుణదప్పకబ్రోవుమా యెంతమాత్రము॥వోసా॥ ఎక్కువేమివెడవెళ్కాన మొందాకమ్రొక్కనసను బ్రోవవె। కష్టారావె అక్కరజూడ మిక్కిలిమాయలో చిక్కుశాయకు రామచర్లవిహారక ।వోసా॥

కీర్తన—అటతాళం.

శ్రీకంటదానవశీకర కేశవ । ప్రకటవైభవ భాసురమాధవ ॥ప॥ పోషితబానురదోశనివారక । దూషితదానవశోణకారణ శ్రీకర। మోముల మందిరమోహనరూపక గామితఫలదా సామజవాలదీనదయాకర॥శ్రీ॥

కీర్తన—ఆటతాళం.

శివదేవమహానుభావ । భవాభువనేశ్వరపాపభయంకర ।ప। నవబ్రహ్మార్చన నగమతజీవన । నవనదత్తుభంగా గంగానహితగోతురంగా । శుభాంగా । ద్యవనాచింతమాదవప్రియశరజోద్భవసురమణమత్సవపాదాంబుజ ।శి। ఘనశూరా । శ్రీకంటగంభీరా । అనుపయానశరణాగతమానస । వపరుహదినకరవరదదమాకర । ననకసాదవినుతతా ॥నరహితశాంతగుణసమేతానుహితార్జులరక్షణ తేజోమయ।త్రియిలోచనసజ్జనపరిపాలన ॥శి॥ వగధిరా । పన్నగవరిహారా । జగదీశ్వరచిద్గగనాంబరయోగిగణావనసకీర్తిపచరితా । నిగమార్థజ్ఞానా । బుదసన్మునిహితసందానా।విధానా । నిధానా అగణితగుణబ్రహ్మానందాస్పదనుగుణరూపభాస్వరనిర్గుణహార ।శి। పరిలోపాస్థిరభ్యావిశేషా । కరుణత్రియచయగహనతాపాపశన గురుతరభవసాగర పర తారక పరమసౌఖ్యదాతా । సురచిరప్రమథగణసమేతా । విహి

తాచరణభూసురాభరణ చిదాంత కరుణకలిత రాకమచర్లధిప ॥శివ॥

కీర్తన—జంపెతాళం.

గురమెక్కడబోయెనయ్యా-రామగుణమెల్ల గంటినాయయ్యా ॥ప॥ గురి మెక్కడబోయె గురుతు తెలియదాయె వెర్రిబట్టినరీతి వెతుకనాయెరామ గు॥ యెందుచూచినగానరాడు - దాన్నియెవరుబట్టుక పోయినారు మందిదగ్గ దెచ్చిమరియానబోనాయె - సందేహ మేలనేనిందబొందితిరామ॥ గు॥ చిట్టిగడ్డలోపలా లేదు - చుట్టుపల్లెలోపలగానరాదు ॥ కుటిలాత్ముల దిరైనగొనిపోయెరో కాని । యెటులదోచకనేరమేమని జెప్పుదు ॥గు॥ యీవూరిలోపల లేదూ । పొరుగూరికి కొనిపోయినారో । యేవ్వారు దూరమో బారున జిక్కెనో తేరకానివల వూరుకున్నదేమి ॥గు॥ మరవకామమ్మేలరయ్యా । దాన్నివరగువతెప్పించరయ్యా ॥ సరసరాకమచర్లగిరవరస్వామిని అరమరకేకనీ విరుమ పెరంకమా ॥గుర॥

కీర్తన—చాపుతాళం

కరుణజూడవేము శ్రీహరి మాంపాహి శౌరి కరుణజూడ ॥ప॥ కరుణజూడవేమియింత కఘుర యువేడుకున్నగాని ॥ దొంపుచ్చుదు హృదయమేమి కరుగదా శ్రీహరీ ॥క॥ పాపునాపుని వెయుచును పస్తుతించిబతిమిలాడి - వోపకున్నచిత్తమిపుకనీపదంబుజూపుమింక ॥క॥ తల్లిదండ్రినీవెయనుచు యెల్లవిధములానువేడ - కొల్లలుగనునీదు కరుణజల్లరా శ్రీహరి ॥క॥ తిరిగితిరిగి వేసటాయె తెలియదాయెనీదుమాయ । యెరుగనైతివింతవాడవేమిరా శ్రీహరి॥ ॥క॥ సరసరాకమచర్ల మందిర స్వామినిన్ను మదనకున్న తనము గాను నన్ను బోపుధర్మమా శ్రీహరి ॥కరుణ॥

కీర్తన— ఆదితాళం.

నేడునాచిన్న కృష్ణజోడుగూడరా -చూడుగోరియున్న కరుణతోడరార ॥ప॥మక్కువలరనన్ను జూచినననుకరుగదా - మొక్కివేడుచున్న యింత మోనమేమిరా ॥నే॥ రాకమచర్ల పెరాము రావుశాయకూ । నీకెంతశ జెందియున్న నన్నుబాయకా ॥నేడు॥

కీర్తన — ఆటతాళం.

మరుగుబెట్టకనేరరా । శ్రీరఘువీర ॥మరుగు॥ ॥ప॥ శరణంటినన్నుఅ

కట్టరజూడనిదియేమి - పనికిమాలినవ్యర్థుడని పూరుకున్నావ ।మ। తగచల్లకై ముంతదాచకనేమింక - పొగడితినేనునిపొందుగోరితితండ్రి॥మ। వప్పులకుప్పనేచెపవెవ్వరితోను - యిప్పుడెనీదయగుప్పారనామీద॥మ।స్థిరముగ రాకమచర్లని తిరుచుగనేవెంతోదలచిపొగడినగాని ।మ॥

కీర్తన—ఆదితాళం.

రామనేరమా - నాతోరాయబారమా ॥ప॥పామనసుననీనామము దలచుచు వేమరువేడినవినకున్నశ్రీ ॥రా॥ యింతవంతమా । నామొరవినువెశాంతమా అంతంతకుమతిసంతాసంబునచింతదోచెనిరంతరంబున ।రా॥ పాయజాలనేయికనీబంటనైతినె - మాయదాత అన్యాయమాయెయిక యేమియుపాయముమెరుగనైతిశ్రీ ॥రా। పరమపాసనాసంతభక్తజీవనా- నిర హేతుకుడనుమరుశకబోర్విమిసిరిగలరాకమచర్లనిలయ ॥రా॥

కీర్తన—ఆటతాళం

గోపాలకృపాలబాల ॥గోపాల॥ గోపాంకనముఖకు వలయదినకర॥గో॥ మధుసూధనవద్విధువదనాంచిత।మధురాపురవరమందరఖేలన ॥గో॥ మురహాగవిబుధసమూహావశ్వర । శరణాగతరక్షణసుజనావన ।గో॥ సారసనయనవికారదూర । సువిచారమద్భుతాకారణసురవర ॥గో॥ కలితసుగుణ గోకులపదిపాలక । కలుషహరుణచిటు కులపుటభేదను ॥గోపాల॥

కీర్తన—ఆటతాళం.

యేలకరుణరాదయా । యేమయాహోరామయా ॥ప॥ చాలజాలిజెందినిన్నుసన్నుతించుచుండనాచోలిసినకయున్నవింత జాలమా॥వంచాలమాహరి ॥యే॥ మేటిదాతవనుచు నిన్ను సూటిగాననమ్మితెనామాటవినకయున్నవింతమర్మమా । నాఖర్మమాహరి ॥యే॥ వదలమగననీపదములుముదముతోడగొలుచనావదలదోచకున్నవింతసారమా । నిస్సారమాహరి॥యే॥ పగలురేయునిన్ను మదినితగిలికడునుతించినిన్ను। అగడుచాయజూచెవింతఅందమా । నాచందమా ॥యే॥ కనికరముగనన్ను బోర్వనికారణమేమొతెలుపరా। చనవుజేయజూచెదింతచూడగా । నీవాడగా ॥యే॥మేలుగలుగు రాకమచర్లమేలుదైవమనగ నీపాలబడ్డననునాతో పలుకవుదయజిలుకవుహరి ॥యేలకరుణ॥

ఓ రామ రఘునందనా రఘువరా ఓ దేవదేవోత్తమా
ఓ రాజేంద్రకులావతంసవరదా ఓ మౌనిసంపూజితా
ఓ రుక్మాంగదవంద్య నే బిలచితే ఓయంచు వేంచేయవె

కీర్తన—ఆటతాళం,

ఏలరావు రాహరి నిన్నేమనందురా ॥ప॥ చాలగ నిను బతిమాలి పిలువ నా జోలి వినవు కరుణాలవాలహరి ॥ఏ॥ నిన్ను మానరానీ మనసున నెవరు బూనరా । పన్నగనాదోరవన్న గాని నన్ను మన్నన జేయవు పన్నగతల్ప ॥ఏ॥ తడవు జేయకె నిర్దయ కలిగి యుండకె । కను వేడుక నీకాశించితి గదా విడనాడకు నీ సేవ జేసెదను ॥ఏల॥ పరమసుందరా । శాంతత్రాణ తశిందురా—స్థిరముగ రాకమచర్ల స్వామి వనిధరణిలో వెంకటదాసుడు పిలువగ ॥ఏ॥

కీర్తన—ఆటతాళం.

నందతనయగోవిందమురారి నన్ను గావవె కృష్ణా- సుందరాంగ నీయందు భావము పొందియున్నదె కృష్ణా ॥ప॥ మాయచేత అన్యాయమాయెనా మనసు నిలుపవె కృష్ణా । చేయరాని పనులెన్నియు జేసిన చేపట్టవె నను కృష్ణా ॥నం॥ ఓ జాలబడు పాపంబులనంతానమాయె నె కృష్ణా । పనుడ నిజూడకు దోరవ ని వెడిలి అరమర సేయకె కృష్ణ ॥నం॥ నిరతము నీమృదు చరణము నామది నిలుపు జేయవె కృష్ణ జాలమేల నన్నేలు మొక్కెదను చాలనమ్మితి నిక కృష్ణ ॥నం॥ శ్రీపరమేశ్వరచిన్నియ నన్న నీపాపు జూపవె కృష్ణా । సెలుగ రాకమచర్ల స్వామి నా జాలి దీర్చవె కృష్ణ ॥నం॥

ఉ॥ ఓ నారాయణ భక్తవత్సల కృపా ఓ సామగానప్రియా
ఓ నీరేజదళాక్ష నారదనుతా ఓ యిలదిరా వల్ల
ఓ నక్తంచరమేఘ తీవ్ర పవనా ఓ కౌస్తుభాలంకృతా
ఓ నాగాధిపతల్ప నే బిలిచితే ఓయందు వెంచేయవె.

కీర్తన—ఆదితాళం.

శరణు శ్రీరఘునందనా । వాసుదేవ సజ్జనసురవందనా ॥ప॥ వరహితగుణధామ పాపవిహారిత । సురచిరలావణ్య సుందరరూపక ॥శ॥ దనుజమదాపహార । శ్రీరఘువీర తాపసమందారా । మనుజవరేణ్య శ్రీమానవనాయక

వనజభవార్చితపాదా దేవశౌరి ॥శ్రీ॥ జనకజాత నాయకా । మహోన్నత శౌర్యశాజ్ఞ సాయకా । మునిజనమానసమోహనరూపక । ఘనతరరాకమచర్లధామరామస్వామి ॥శ్రీ॥

కీర్తన—అటతాళం.

రంజితమైయున్నదయ్య రామభజనా – భవభంజన మొనరించునయ్య రామభజనా ॥ప॥ కంజాతభవుడెన్ని నాను రామభజనా – సుజనసంజీవమై యున్నాది శ్రీరామభజనా ॥రం॥ ఆర్యులకుసంతోషకరము రామభజనా – పరమానందమయ్యున్నాది శ్రీరామభజనా ॥రం॥ సకలసుఖగలుగజేయు శ్రీరామభజనా, లోకకారుణ్యమయ్యున్నాది శ్రీరామభజన ॥రం॥ అది్రిజానిస్తుతసేయు రామభజనా శరణాగతరక్షణసేయు రామభజనా ॥రం॥ వరతత్వకారణమైన రామభజనా – సకలపాపము లెల్లనుదోలు రామభజనా స్థిరముగనన్నేలువయ్య రామభజనా – రాకమచర్లశౌరిమెచ్చునయ్య రామభజనా ॥ర॥

ఉ॥ ఓమాయామనుజాపతారనటనా వోపక్షిమోక్షప్రదా
వోమాధుర్యవచోవిలాపవినుతా వోకోటిసూర్యప్రభా
వోమాన్రిందసముహాలోచనకళా వోబ్రహ్మరుద్రార్చితా
వోమందస్మితవక్త్రనేబిలచితే వోయంచు వేంచేయవె

కీర్తన—ఆటతాళం.

యిప్పుడెనీదయజూపు – రామతప్పనియ్యనీదాపూ ॥ప॥ యెప్పుడు నీకెదురుచూచితిని । నిరతంబుని మ్మాలగొప్పదొరవసినమ్మితెలచితిని నేజేయునట్టితప్పులెన్నబోపు మనుచునుతరుచుగా – నినుబొగడుచుండగ గొప్పసత్కృపగుప్పకను నీవప్పటప్పటి దినముజరుపక ॥యి॥ చలమేమిటాతలపోయకయ్యా – నీవెబలమానికొలచితినయ్యా – తెలిసెనుగుణుడసుచుకదవిన్నానీపాదిపద్మముసలలితంబుగనుదినిమరిగున్నా – నీవాడననా । తెలిసి నిట్టిమహాత్ముడవునీ చెలిమినేటికిసాక్షిదోచెను బలముకోరకై యెదుటబడిభారమేనికేమితోచును ॥యి॥ వెంచితిమనుపసద్దయ్యా యింకవేరుశాయకబ్రోవవయ్యా – శరణాశరణని వాలకాడితిని । నీవాక్కెల్లసాక్షిపొంద

గచాటిచెప్పితిని - నామదిలోనున్న వరుసజూడవె మాటిమాటికిమానసం
భేమురచినాడవు । సరస రాకమచర్లమందిర స్వామిసేకృప దెలిసివచ్చెహ॥యి

కీర్తన—ఆటతాళం.

నారాయణాయనియనరే ఓ నరులారా ।నారా।ప॥నారాయణ నన
నామసవిచేకొనరే । కారణఘనసభక్తి గెకోరె ॥నా॥ ప్రాతరమధ్యాన్న
బహుసంధ్యలందూన । రాతిరిబగలొక్కరీతిగ మరువాక ॥నా॥తిని గేటివే
ళాలో । మొరిగేటిపనువందు పరమసంతోషాన బ్రహుజెందినవేళ ।నా॥
ఆకలిగొనవెళ ॥ అన్నమబ్బనివెళ । ప్రాకటముగమీరు పనులుజేసెటివెళ
నా। బడలికైనవెళ । సవళీంచువెళాల । యెడలేకమదిలోననిలువకపలు
మారు ॥నా॥ మరుపుమాయలేక ॥ మరియూదదొలుగాక ।సరసరాకమచర్ల
స్వామిమదినమ్మ ॥నారా।

ఉ॥ ఓకాకుస్థకులాబ్ధిశీతలకరా ఓసప్తతాళావహా
ఓకోదండకళావిలాసచతురా ఓపంక్తికంటాంతకా
ఓకోదండకళావిలాసచతురా ఓసంక్తికంటాంతకా
ఓకంజాతభవార్చితాంఘ్రియుకళా ఓసత్యవాక్యప్రిదా
ఓకల్యాణ గరితప్రిసేబిలిచితె ఓయంచువెంచేయవె,

కీర్తన—ఆటతాళం.

అవురమేతార నీమాట తెలపిసె ॥ అవురామేతార ॥ప॥ అవురఘహు
మెప్పారమీదయ॥పౌరాణులునిను ప్రస్తుతిజాయగ ॥అ॥ మేలువెవెలూ
మ్రొక్కగజూడవెలసీతీరు ॥ వాలాయమీవారుమనంబున ॥ వేలీలనుని
న్నెరిగిపాగడిరో ।అ॥ వెంతవివింతా ॥ శ్రీలక్ష్మీకాంతా ।యేదిగభగవం
తా। మంతనముననినుమరులొందినబలవంతభారమువపలుకకున్నావు ॥అ॥
యెవరీతొదెలుపా । నినుజూడకున్నమదిలోనవోపా॥దేవదేవనీదాసుడనను
చును । కావవరాకమచర్లనివాసా ॥అవుర।

కీర్తన — అటతాళం.

తాతనుజూవవుగా ఓబ్రహ్మదేవ ॥తాతను॥ ప॥ తాతనుజూపవు
తడవుకాయకను శ్రీతరుణీవక్షసేవకుడనుమా ॥తా॥ సంబరముం దెదనూ

మీమాటలాకు సమ్మతి జెందెడనూ - అంబుజనాభుని అనిశము బొగడుచు డాంబికులైనజనంబులనొల్లనూ ।తా॥ లంచములిచ్చెదనూ - మీ స్నేహామునకు మంచిది మెచ్చెదనూ చంచలగుణముల జేరకగురుకృప। వంచనశాయకవశముగ జెసెటి ॥తా॥ పరమవిశేషముగా - సజ్జనసమూహంబులతోష ముగా-స్థిరముగ రాకమచర్లనివాసుని మరువక మదిలో మరిగినుతించెటి॥

ఉ॥ ఓలక్ష్మీధవపుండరీకనయనా వోనన్న గారిధ్వజా
వోలోకత్రయశోకదానవాద్రిదురాభీలో కేశవా శ్రీధరా
వోలీలాసకలావతార చతురా నోపద్మనాభాచ్యుతా
వోలావణ్యస్వరూపనేబిలచితె నోయంచుచుంచేయవె.

కీర్తన— ఆటతాళం.

నిన్నంటె నైపాదుమనసూ - దానినెన్నాగమరివక్కడినసూ ॥ప॥ కన్నమాటలకెంతో కనుమోహ మొందూను - యెక్కడైనగాన నిన్ను తలుపమహరి ॥ని॥ దుష్టపనులకు హెచ్చరించూ-యెటుదోదకమదిహెచ్చరించూ -కష్టనావాంచాల కలయంగ తిరుగునునిష్టలేశములేదు నిన్ను తెలియగాను ॥ని॥ కొంగానిపనులాక పురుకూ - నిన్ను కోరిభజించాగమిడకూ- స్థిరముగరాకమచర్లస్వామివని స్మరణజేయుదమంటె నైసాదెన్నటికైన। నిన్నంటె॥

కీర్తన— ఆటతాళం.

దేవనిన్నుజూడక యెన్నొదినములాయెరా-యీవేళనైనదయజూడవేమిసేయరా - భావించితినాభారమునీదని కావవేమినీకపటముగంటిని॥ దే॥ కరుణనీకుగలిగియుంటె కపటమేమిరా - నాలొమరుగుమాయలేదు నాతోమర్మమేమిరా-ఆరమరశాయని దొరవనితలచితె -తరుచుగసత్కృపగురియగజేయవె ॥దే॥ యెరుగరానిచలవామూనవిరుగనాయెరా -యీ నరులజేరిఆశలానుమరుగనాయెరా- విరివిగదినములువ్యర్థమాయెనాతరముగాదు నీదాసుడనైతిని ॥దే॥ సరస రాకమచర్ల శైలస్వామివన్నరా-యీ ధరలో వెంకటదాసునుబ్రోచిన దాతవన్నరా - పురుషోత్తమవరిపూర్ణకృపారసభరితపరాత్పర పంకజలోచన ॥దేవ॥

## కీర్తన—ఆటతాళం.

దేవదేవా నన్ను బ్రోవ లేవా సేవకుడ మీపాదము భావములోన నమ్మినానూ। కావరాద నాపై కరుణ లేదా ॥దే॥ ప॥ అందమైన మీపాదారవిందములమకరందమూన జెందినాను మరులొందినాను ॥దే॥ నారము లేని సంసారభారమున కోర్వ లేక కోరినాను। నిన్ను జేరినాను ॥దే॥ యెన్నగ దాసుల నెల్లవన్నగ బ్రోతువాని। విన్నన య్యైన మ్మికున్నన య్యా॥దే॥ చేపట్టి రక్షించు రాకమచర్ల వాస నీవాడను కోపమేల। దయమానవేల ॥దే॥ పంకజాక్ష నీవాడను వెంకటదాసుని తోడ బొంక నేల యలంచశీలా ॥దే॥

## కీర్తన ఆటతాళం

ఎంత నీర్దయవాడవయ్యా— నిన్నే మనందు రామయ్యా ॥ప॥ పంతమా యెను నిన్న వ్రిస్తుతించిన గాని। కొంతైన నను నీకు గురినాట దేమందు ॥ఎం॥ ఘనుడవనుచు బుధు లెన్నగాను - నీమనసు జూడగ వచ్చినానూ —మనసులో ఆనుమానమా యెన నను బ్రోవదినదినంబును నన్ను దిప్పచున్నవి దేమి ॥ఎ॥ నీమను దెలియ లేనైతి మున్ను నేరక నేమోసపోతి - అముకొని నేనొంజో - అనుసరించిదాని నామాట చెవినాటి నిన్ను బ్రోవవి దే। యెంత।పరగ ప్రాప్తమనుకుందూ। నీభావంబు దెనియ దేమందూ ॥హరిసా నిజాడ నెరిగాను పించను। సరసరాకమచర్ల స్వామి యోగానంద ।ఎంత।

## కీర్తన—ఆటతాళం.

నర్తన జేసెద జూడు ॥ నీకీర్తన జేకొందు నేడూ ।న। నర్తన జేసెదనయ్యా నిన్ను నమ్మి ఆర్తితోడు తనువిస్ఫూర్తి రంజిల్లగ ॥న॥ సకల దేవతలెల్ల గొలచి నిన్ను నమ్మితి నవగసిందు బీంచి అకలంక భారత శాస్త్రోర్ధయుక్తముగాను। తకదిమికిటతో రణతక ధేయ్యాని ॥న॥ ఘన వైభవము సమీరుండా సజ్జనములు సేవింపుచుండా। అనువుగ స్వరయుక్త మమరి రాగముల చెవనజసంభవుడాదినముల సంతసమంద ।న। సరస రాకమచర్లవాసా భక్తవరదా వెంకటదాసపోషా నరసింహ గోవింద నన్ను గన్న తండ్రి స్థిరచిత్తమున నిన్ను సేవించి మురయుచు ।నర్తన॥

కీర్తన—ఆదితాళం

చనుదెంచెనమ్మలారా॥ శ్రీవాసుదేవుడు ।చన్దెంచెనమ్మలారా।
ప॥ చనుదెలచెనమ్మలార యినవంశమునబాల । ఘనుడానగానుసీతాకాం
సతామేతుడగుచు ।చను॥ హరులు తేగులుకుంజరములు చరులబుధవరులు వె
లయగారు వరవైభవములోను ॥చను॥ ధరణిల్లోనినజలిములకిరుణశాయి
గబూనిపరమసుందారమైన గరుడవాహాసమెక్కి ।చను॥ సురలెల్లజూచి
మల్లెవిరులుగురియగాను సరసరాకమచర్లసెలనివాసుడయ్యె ॥చను॥

కీర్తన—ఆటతాళం.

కొంగుబంగారముగదుర నీనామముకోరినవారికిబయమెమిరా ।ప।
అంగజారితాంగగరుడతురంగ । సంతతమంగళాంగదసంగ రారివిబంగక
లితోత్తుంగబవ్యమతంగరక్షణ ॥కొంగు। కామదేనువురీతిగమదీనులనుబ్రో
వకరువన్నమాటకువెరపేమిరా । శ్రీమనోబ్జజబవ్యదినకరశంకచక్రిగదారి
పావనకామజనకవిరించి సనుకకలుశహరణ ముకుందమాథవ ॥కొంగు॥ క
ల్పవృక్షమురీతిగసుదీనులబ్రోవ ఆల్పవరులనువేడఫలమేమిరా । నలినలో
చననిత్యనిర్మ నారదాదిమునీంద్రసేవిత నలలితానందాయివైబవ కలిత
మోములనగరమందిర ।కొండు। మరిబక్తజనచింతామణివినీవెయానిగురిగ
న్నవారికికొదువేమిరా । నిరతసద్ధర్మజ్ఞకారణనిగమనన్నుతచారుమృదుపద
ధరణివెంకటదాస కారుణవరదమాదవవెంకటెశ్వర ॥కొంగు।

కీర్తన—ఆటతాళం.

తరమానీదయదాచవనేమి । వరదాయకశ్రీదరణిజనాయక ॥వ॥
కరుణతోడనక్కరజేసెదవని స్థిరముగనమ్మికచిత్తముదోచదు ॥తర యె
రుదాదేవరతిరుగనేరకటు । మొరుగని వాడనియింతపరాక ॥తర।కనుగొంటి
నినీకారణమింతని మునువుదెలసితెమోసపోదునా ॥తర॥స్థిరముగరాకమచర్ల
స్వామివై । ధరణిలోవెంకటదాసుబ్రోచుట ॥తరమా।

కీర్తన—ఆదితాళం.

నేరములేదె । నీదయరాదె । భారముగాదెపలుకటవారె ॥ప॥
మొక్కితిజూడు । ముందుగనేడు । అక్కరతోడమనసునగూడు ॥నే॥వాసి
కినీవె గానినకావె దాసునిరావె । తోచదువినవె ।నే। రాకమచర్లరమ్య

విహార ॥ శ్రీకరరూపా । విస్మయభూరా ॥నేరము॥

కీర్తన—ఆదితాళం.

శంభోమాంపాహిమహాదేవ । శివశంకరహరహరశంభో ॥ప॥ కుంభోద్భవహృత్కువలయమధుకర ॥ జంభాసురహరసంభావార్చిత ॥శం॥ కుశలహృదయదరహసితవదనఘన ! రశికమనోహరశశిధరమకుట ॥శ॥ కదనజయప్రదమృదుమధురాధర । వతమలసుకవాస్పదకమలధ్వయ ॥శం॥ వరవితరణశుభకరపరమేశ్వర పురహరపరమాదరపురినాథా ॥శం॥ కరుణాకర రాకమచర్లాధిప ॥ గురువిక్రమభాసురగరకంఠా ॥శంభో॥

కీర్తన—ఆదితాళం.

రావుతేలరాజగోపాలా ॥ గోపబాలగురుజనలోల ॥ప॥ దీనపాలగానవిలోల । సాధురూపదానకలాప ॥రావు॥ సుందరాంగసురరిపుభంగ । మందహాసమహితవిలాసా ॥రావు॥ దురితదూరసరసవిచారా సరసరాకమచర్లసుఖిలా ॥రావు॥

కీర్తన—అటతాళం.

వసుదేవదేవకీనందనా ॥ అసమానసన్మునివందనా ॥ అసురహరణ శరణాగతలోల ॥ కుశలహృదయవరకువలయపాలా॥ అసదృశవిక్రమఅను॥ సమశీలా ॥ ఆశ్రితరక్షణపారిగోపాల ॥వ॥ గిరిధర కేశవమురహర శౌర్యాపరహిత సరహర పగనమధైర్యా॥వ॥ సకలాగమనుతసన్నుతచరితప్రకటిత వైభవభంజితదురితా ॥వసు॥ అకలంకోన్నతఆర్యసమేతా । సుఖకరసముచితశోభనచరిత ॥వసు॥ స్థిరగుణరాకమచర్లగిరీశా । పరమాదరభాస్వరదరహాసా । పురుషోత్తమసంపూర్ణప్రకాశ । లాలితవెంకటదాసవిలాసా॥వసు॥

కీర్తన—అటతాళం.

దీనరక్షకవాసుదేవా । దేవ దివ్యసుందర సత్ప్రభావా। భానుకోటిసమభాసమానతేజ మానవాంగసురగానలోలశౌరి ॥దీన॥ నిగమసన్నుత భవ్యచరితా ! పన్నగతల్పవిజ్ఞానభరితా। జగదేకవీర సజ్జనపరితోషణ। అగణితవైభవ ఆత్మశరణ్య ॥దీ॥ వారివాహ గంభీరా । భవతారక భక్తమందారా। చారుసుందరసుకుమారశరీరవికారా। దూరరాకమచర్లసంచార॥దీ॥

శ్రీరస్తు.

# రాకమచర్ల
# వెంకటదాసుగారి కీర్తనలు

శా॥ ఓ కారుణ్యపయోధిసద్గుణనిధీ ఓ దీనకల్పద్రుమా
ఓ కామారిసతీనుతాంఘ్రికమలా ఓ బంధుచింతామణీ
ఓ కందర్పసహస్రకోటిసదృశా ఓ యార్తసంరక్షకా
ఓ కౌసల్యకుమార నేబిలచితె ఓయంచు వేంచేయవె.

కీర్తన — ఆటతాళం.

నీవు బ్రోవకున్న ఏవేళ నే నేమి సేతూ। దేవ దేవ నిన్ను నమ్మికున్నా దీనుడా నని చాటితినన్నా। మానకా నిను గోరుకున్నా మహిత ప్రసన్నా ॥నీ॥ ఏ నిమిత్తము నీ చుననుచును। ఎందుకని యనినాలకించవు గాని। పోని విధంబు నలచితె ఘనులు నిక్కాలి లేరు నీసరి ॥నీ॥ తన్ను గన్న వారికైన దైవమాయను తప్పించ నగునా। నిన్ను మరచితె ఫలము లేదన్నా। నీవాడనన్నా। విన్నరా నీవటి వారలేరన్నరా నీ సాక్షిగాను। కన్నతండ్రి వటంచు నీపదకంజములు మది నమ్మినాడను ॥నీ॥ ఘనముగాను నాప లేకున్నా। కర్ణాధారుడు గడుపవలెనన్నా। వినుతి జేసి బ్రోవవన్నా। విడినాడకన్నా। ననుహింసి దలంచి బ్రోచితె న్యాయమో నీకింత మేలా। వినుత రాకమచర్ల మందిర వేదవేద్య ముకుందమాధవ ॥నీవు బ్రోవ॥

కీర్తన — ఆటతాళం.

దండాము దండాము నీకు పాండురంగా। నా దండ చేరియుండ లేదా పాండురంగా ॥ప॥ దండిగా దయ జూపవయ్యా పాండురంగా। నవపుండరీకవరదయాళు పాండురంగా ॥దం॥ దండి కరుణ జూపుమందు పాండురంగా। నీకు దాసుడ నయ్యున్న గాన పాండురంగా ॥దం॥ పండితపోషణనామ పాండురంగా మకరకుండలభూషణనిరత పాండురంగా ॥దం॥ నిందు కరుణజూడరాద పాండురంగా। పెక్కుదండము లొనరింతునయ్యా పాండురంగా ॥దం॥ ఖండితేనమ్మితనామ పాండురంగా రాకమచర్ల నిలయ ప్రభావ పాండురంగా ॥దం॥

ఉ॥ ఓ రంగేశపదారవిందమధుపా ఓ మైథిలీనాయకా

కీర్తన — అటతాళం.

అన్నరార శ్రీకృష్ణా । నన్ను గన్న దయాకరకృష్ణా ॥ప॥ యెన్నికైన దొరవన్న నేను గనుగొన్న మురతు నాపన్న శరణ్య ॥అన్న॥ నిన్నే నమ్మితి కృష్ణ నవనీరజలోచన కృష్ణ । సన్నుత గుణసంపన్న చిన్ని నాయన్న వయ్యా విపుచెన్న కేశవ ॥అన్న॥ మురళీధర శ్రీకృష్ణా । ఘన మోహనాంగ శ్రీకృష్ణ । వర సుందర సురవర్ణిత శోభిత । కరుణాకర భాసురదరహాసా ॥అన్న॥ యిందునిభాననకృష్ణ । గోవిందబుధావనకృష్ణ । వందీకృతమునిబృంద దేవకినందన యాదవకంద ముకుంద ॥అన్న॥ ప్రవిమలమానసకృష్ణ । నాపాలిణనాధబాలకృష్ణ సవినయకారణశాంతగుణోదయ । కవినన్నుత రాకమచర్లాధిప ॥అన్న॥

కీర్తన — ఆదితాళం.

రావోయి । రక్షించవోయి ॥ప॥ రావోయి నిను మది సేవించగోరితి భావజసుందర భక్తవత్సలకృష్ణ ॥రా॥ మనసు దేహము నీదిమందలించుటనాది అనుమానమేలనయ్య నన్ను బ్రోవగద ।రా॥ నిన్ను జూడకున్న నిముష మోరువనన్న । తిన్నగ నీమాట తెలియజెప్పనన్న ॥రా॥ లోచనములకల్మి దోచనీరూపము । జూచి సేవించెదరూపక ।రా॥ అన్న మాయన్న మాకన్న మిక్కిలి లేరు యెన్నటైనగాని నిన్ను మానలేను ॥రా॥ పలుమారు మీపాదపద్మము సేవించి । అలరాగ మీకున్న అలసట దిర్చెద ॥రా॥ చిన్ని ముద్దులకృష్ణ । శ్రీనివాసను పరిసన్న దయాకర సారసలోచన ॥రా॥ నీవారితో నేను నినుపూజొప్పుచు । దేవదేవ నిన్ను సన్నుతింతు వేగ ॥రా॥ కేరితాళదయాకరగ నాచెంత జేరి వేడుకతో నా చిత్తాము గరిగించ ।రా॥ ఒంటనసుచు వేడుచుంటిని నీవు నాజంట రాయకు రామ కృపాంటిసన్నుతయిస్తు ॥రా॥ శ్రీశ రాకమచర్లవాస వెంకటదాస భాసురమాన పద్మదివాకర ॥రా॥

కీర్తన — ఆదితాళం.

నారాయణ రామకృష్ణ లోకనాయక సజ్జనకృష్ణ ॥ప॥ వారణభీతి విదారసురాధిపధీరగభీర విచారదయాపర ॥నా॥ దాససజ్జనసన్నధానా । దేవ నిరతవిజ్ఞానసంధానా । భుజగారివాహన పుణ్యవర్ధన గోప సుజనమనోహర సుందరామృదుపద ॥నా॥ పండితవిలాసమోదా । సకల పాపహరణసుప్రసాదా । పుండరీకాక్ష బ్రహ్మాండనాయకమణికుండలభూషణ గోపకుమారక॥

నారా॥ దురితతిమిరభాను తేజా । దేవపరమసజ్జనపాదపూజ । పరమసుందర లోకభరితదయాకర సరసరాకమచర్లనిలయసీతారామ ॥నారా॥

కీర్తన—ఆటతాళం.

మాటలాడి తెచాలుమర్మము నాలోన లేదూ । మేటిదాతావికనిన్ను మెప్పించగాచేతగాదు ॥మం॥ ప॥ కల్లాసంపాదలొల్లాకామాసంగాతులొల్ల నల్లాని శ్రీకృష్ణగల్లానిదయతో రెండు ॥యా॥ యాపానములు పొందుదూ మింతుచిత్తమందు । శేషాశయనసద్విశేషా నామననందు ॥మా॥ వాసావ నుతచిద్విలాసవరాత్పర । శ్రీశ రాకమచర్ల వాసానీదాసుడననుచు ॥మా॥

కీర్తన—ఆటతాళం.

రంగననుబ్రోవరా । వోరంగాననుబ్రోవరా ॥వ॥ గంగాధరవినుత రఘుపుంగవానుచరితాపాండు ॥రం॥ అండజవాహనరారా। ఘనపుండరీకాక్షరార ॥రం॥ రాకమచర్లాదివాస వోదాసవెంకాటపోష ॥రం॥

కీర్తన—ఆటతాళం.

కేశవనారాయణహరిగోవింద — మాంపాహిగోవింద॥ కే॥ వ॥ శ్రీశజనార్దన చిన్మయఘనసంకాశనిజాశ్రితకామితఫలదా ॥కే వరయోగినివహచిత్తచోర—జగదోపకార — వసుదేవదేవకీకుమారా -మురహరమాధవ మోహనరూపక - చిరభాగ్యోదనుచిన్మయరూపక ॥ కే॥ అహిరాజశయన సుందరరూపా - పరమప్రతాపనవహితాయాదవవంశోద్దీపా—విహితశాంత గుణ విశ్వసుఖప్రదమహితా సుధార్మిక వానసశౌరె ॥ కే॥ దినరాజికోటిదివ్య తేజదివిజసమాజ దేవాదిదేవ వతిసురభూజ-జనసకర్మపంచయపరిహారక సునయాద్భుత పరశోభితచరితా ॥ కే॥సరసీజపత్రరుచిరానేత్రా -సన్మౌని పాత్ర వకలారక్షకనీరదగాత్ర- గురుతరసంపత్కరధరణీశ్వరకరివరనుతరాకమచర్లాధిప ॥ కేశవ॥

కీర్తన—అదితాళం.

వందనమయ్య - సద్గురురాయ ॥వందన ॥ప॥ మందబుద్ధుడనాదు మనసురంజిల్లాచెందాగ జేయువెసుందరరూపక ॥వం॥ యింగీతవరసుప్రసంగ నిరంతార శృంగారవేమనీలాంగపట్టణవాస ॥ బం॥ కారుణ్యనిజభక్తతారక

అనుపమశీలా । ఆశ్రితరక్షణలోల ॥దే॥ గిరిధర కేశవ పరమసుఖోదయ పరహితకారణ పరసత్కార్యా । వరసరశోభితనగగమధైర్యా । కరవర పాలకగగనగాంభీర్య ॥దే॥ సకల గుణగణసన్నుతవినుతా ॥ ప్రకటితవైభవ ఘంజితదురితా । అకలంకోన్నత ఆర్యసమేతా । సుఖరసమంచిత శోభనచరితా ॥దే॥ స్థిరగుణ రాకమచర్లనివాసా ॥ పరమాదర భాస్వరదరహాసా । పురుషోత్తమ సంపూర్ణప్రకాశా పూజిత వెంకటదాసవిలాసా । దేవకీనందన॥

కీర్తన—ఆటతాళం.

ఆశించియున్నానురా । హరియానియున్నానురా । వాసవసోదరశ్రీశ చిత్తవిలాసపరాత్పర ॥ప॥ నినునూడకున్నానురా ॥ ఘనకీర్తిగన్నానురా । ఆనయము వినయము మనంబులోపల మరచియుండితిని ॥ఆ॥ జాలామునే యేతురా । సేవింతునను దయరా । మేలుగా లీలగా చాలగ రాకమచర్ల స్వామివని ॥ఆశించి॥

కీర్తన—ఆటతాళం,

నందకుమారరాగదె । పొందుగ నన్నేలుకోగదె ॥ప॥ ముందుగ మీ పాదమందు చిత్తము జేరియుంది నిశ్చయము జూడవే హితవు చేనాతోడ గూడవె ॥నం॥ చెలిమి చేనన్నాదరించవె । నీ సేవకుడనుచు తలంచవె । బలిమిగాదు నాభారమే నీదాని । పలుమారు నిన్ను తలంచితి । నీబంటనను చు విన్నవించితి ॥నం॥ వేడుకతో దయజూడవె । నన్ను వేరుచాయక ముచ్చటాడవె । తోడునీడ నిను నమ్మినాడ నిక్కముగాను ॥ జోడు బాయక యుండవె ॥ సుర దారనను బ్రోవుచుండవె ॥నంద॥ పరిపరివిధముల నేడితి నిన్ను పాలించుమని కోరియాడితి స్థిరముగ రాకమచర్లస్వామివని । శరణాని వేవేలు మొక్కితి ॥ నీ సేవ జేసెద నాని వక్కితి ॥నందకుమారక॥

కీర్తన—ఆటతాళము.

వాసుదేవ చిద్విలాసా శ్రీవైకుంఠవాసా ॥ప॥ భాసురవరమందహాసముఖాంబుజ దాసమానససన్నివేశా । పరమధర్మప్రకాశా ॥వా॥ బ్రహ్మాదిసురలోకపావనచరణాబ్జ బ్రహ్మత్మసంతతానందా ॥ గోపబాలముకుందా ॥వా॥ పరమేశ శేషాహివర్యాంక శోభిత వరమునిపదముయకామా సురవైరివిరామ ॥వా॥ కలితనారదవీణాగానరసామోద ॥ నలిననాభ దేవదేవా ॥ నీ

త్యకలితప్రభావా ।వా। ధారుణివెంకటదాసవశీకర । కరుణాబ్ధిహరమోహ కార-సర్వకలుషవిదూర ॥వాసు॥

కీర్తన—ఆదితాళం.

ననుబ్రోవమనసైతేరార - కృష్ణవనజాక్షలోకోపకారా ॥ప॥ తన యూనినీకృపదాచపనేమిక - అనుమానములేక హరినిన్నుమరువారు॥నను॥ ఎంతానినుతియింతునయ్యా - నేనేమిసేయుదురారామయ్యా - మంతన మునని న్నెమరులొందియున్నాను-అంతకంతకుచాలసంతోషమందూదు॥న॥ వచ్చెగవనిచాటినాను - నన్నుమెచ్చెదవనితెల్పెదనూ- మచ్చికతోనిన్ను మరువకబొగడాగ - రచ్చరచ్చలనిన్ను రాణించిబాగడెద॥న॥ నివాడసీలక రీరా - లోకపావనహితనమధీరా - కావవెకలిత రాకమచర్లసంచారదేవ దేవసర్వదీనదయాపర ॥నను॥

కీర్తన—ఆటతాళం

నందనందనా- ముచుకుందవందనచారాయణ ॥ప॥ కందర్పాంచిత ఘనతనుందరదితినందనజితగోపాలదయాళో ॥నం॥ దీనపాలనసంతతదివిజ ఖేలనారామయ్యామానిత వైభవమానవాంగపవ మానతనయనుతమహానీ యోజ్వల ॥నం॥ వరమశాంతా - దుస్తరపాపహాంతారామయ్యా -సురచిర సంవత్సరలోకేశ్వరశరణాగతరక్షణ శ్రీరమణా ॥నం॥ ఘనవిచారా - సేవక జనవిహారారామయ్యా-దినమణిసన్నిభదివ్యతేజసన్నునిజనసేవితమోహనా కార ॥నం॥ వరమపావనా - సేవకభక్తజీవనారామయ్యా -నిరతిశయభూ నుతపరితోషణ - పురుషోత్తమసంపూర్ణప్రభావ ॥నం॥ సారసేక్షణాపరహి తనూరిరక్షణారామయ్యా -క్షీరాంబుధిసంచారపరమశృంగారకలితరాకమ చర్లాధిప ॥నందనందన॥

కీర్తన—ఆటతాళం.

కైలాసవాస గౌరీవిలాసా ॥ప॥ ఫాలనయనమునిజాలసతతపరిపాల భక్తసురపాలదయాళో ॥కై॥ నాగేంద్రభూషా - నగవైరిపోషా -ఆగమ తత్వవిహార సంతతత్యాగభోగఫలదాయకశంకర ॥కై॥ దేవాదిదేవదీనసం జీవా - పావనత్రిభువన ప్రమథజనావన సేవకవముదయచిత్తవికాస॥కై॥

సంచితదూర- చోదుశరీరా అంచితశౌర్యోదంచిత లక్షణపంచభూతమయ
భక్తశరణ్య ॥కై॥ మానితశాంత- మహితవిశ్రాంతా భానుకోటిసమభవ్య
తేజసుజ్ఞానరూప రాకమచర్లాధిప ॥కైలాస॥

కీర్తన—అటతాళం.

గురుడుమానవుడుగాడచ్యుతుడనిగోవునుముట్టెదనూ హరిదాసులకె
వ్వరుసరీలేరని అంబుధిజొచ్చెదనూ ॥గు॥ తామసులకు మోక్షములేలేవనిత
గవునసిలచెదనూ। గిరిజానాధుడువిష్ణుభక్తుడనిశిరమునదాల్చెదనూ॥గు॥ రా
మానుజమతమెధాన్యంబనిరాములదలచెదనూ। కారులుబలికెకానిపనులు
నుఘట్టిగనిలపేదనూ ॥గు॥ వరమిచ్చుటకేశవుడితడనినెపాముసుబట్టెదనూ।
జగతివిఘ్నపూజాధికమనిశ్రుతులందునచాటెదనూ ॥గు॥ కరివరదుండన్కాలి
తుండనిపెనుగరలమ్ముమింగెదనూ। మాయలుగావినిమాగురుసాక్షిగమర్మ
ము దెలిపెదను ॥గు॥ ధరనీలంగిరిపీరప్పయగురుధ్యానమ్ముజేసెదనూ। ముఖ
ముతో వెంకటదాసునికిహావరమోక్షమిచ్చినాడు ॥గురుడు॥

కీర్తన—ఆదితాళం

ఏహిదేహిమైదేహీ నాథమాంపాహి రామచంద్రా। అరిజనవిద
ళనవరమపరాక్రమ దురితహరణనామా ॥ప॥ శరజోద్భవసుర పరిపాలిత
సరసనుగుణధామ ॥యే॥ దశగళకాననదహనస దృశరాజితఘనపటుబాణా
శశిమిత్రాన్వయజలధీసుధాకరచరణవితరణనిపుణా ॥యే॥ వరవరనాయక
పరమదయాకర నారదాదివినుతా ॥యే॥ గరుడగమనరాకమచర్లాధిపగురు
తరవిఖ్యాతా। మోహవిజితమునిమోహనరూపక సాహసనినాస్పాంద్రాధా
రుణవెంకటదాసహృదయసంచారవాసుదేవ ॥ఏహి॥

కీర్తన—ఆదితాళం.

మనసింతలేదుగదె। దాసునిపైని మనసింతలేదుగదె ॥ప॥ మనసింత
లేదుమొరలనివేడువాడను। ఘనుడావునాయందుకరుణరాదాయెనీ ॥మ॥
మరచుటనిజమాయెరా। నీచురవేడదిరుగుటగురుతాయెరా। మరియేమ
వందునీచరితాముగనుగొంటి నెరజాణవారనీబిరుదుపేదరికామ ॥మ॥ శరణా
న్నకరుణించవా। సత్కృపచేతమురయుచునసుబ్రోవవా। స్థిరముగరాకమ

చర్లస్వామివని మొరజేసినేనెంత మ్రొక్కిననుబ్రోవా ॥మ॥

కీర్తన—ఆదితాళం.

శ్రీహరినీసేవజేసెద రావెరావెనాయన్నా । మోహనకారశరీరా మహాదితాపాదారవిందా ॥శ్రీ॥ నీపదంబె నెరనమ్మితి నాశావమెంచకే నాయన్నా । పాపిష్టినరుడానినిన్ను పరిహాసించకె శ్రీహరి ॥శ్రీ॥ గోపికామానసచోర గురుజనహృదయవిలాస శ్రీహరినీదయదెలసెను । శీఘ్రమె రాపలేను అందెలుపాదముల మ్రోయగ రావెరావెనాయన్న ॥శ్రీ॥ పొందిబ్రోవగనన్నుందుకోవెనాయన్న । నందానందానముకుంద నారదాదిహృదయానంద - యిందువదనహరిగోవిందా ॥శ్రీ॥ రాకమేలానన్నేలగమహారాజవిణనాయన్న । వరకైననీతోడసమానమవరద బ్రోవవె శ్రీహరె ॥శ్రీ॥ పరికలితదేవాగ్రగణ్యావాసవభక్తశరణ్యా । నిఖిలదాసా జనానుగుణ్యానిత్యానందవిగ్రహలపుణ్యా ॥శ్రీ॥ భూరార్చితనీమృదుపదములుపూజసేతునే నాయన్న । భానురంబుగనిన్ను మదిలోప్రస్తుతింతునె నాయన్న । కేశవపరమవిలాస కేవలభానుసంకాశయీశ రాకమచర్లవాసనుసేవితవెంకటవాస ॥శ్రీ॥

కీర్తన—ఆదితాళం.

రామా కోదండరామా । రావెదేవలలామ ॥ప॥ యేమిరానానేరమెన్నెదవు । నీవాడనచుచునెంతమాత్రమును మనవిగైకొనవు నీమనంబున కేమిచిత్తము నేనుమాయెనూ ॥రా॥ నాటిధీరలేరని నిన్నె నమ్మితిశౌరీ వేసటాయెనునిన్ను భజించితి - బహుదాతవనుచును దోసిలొగ్గితి - చాల నుతియించితిమోసపుచెట్ట్చెవాడవనుచును ముందుగా మదిదెలసినె - నీసమాధానంబటంచును నిజముగానినునమ్మకుందును ॥రా॥ అరుదుగాశాయగనేల ఆశ్రితచిత్తలోల - శరణురానామనవిగైకోరా - దయశాయవదే ॥రా॥ సరసరాకమచర్లమందిరహరవి నేనివనితలచుచుండగ - ధరణివెంకటదాసుని తోమరదియుండవు ॥రా॥

కీర్తన—అటతాళం

రామయ్య రామయ్య ముద్దులతండ్రి ॥రామ॥ప॥ రావెరావెనిరంతర మునీసేవసెదనామనంబున పాపనాంగ సమరలక్షణ భవ్యగుణశీలా। దేవ

దేవముకుంద మాధవ దీనమానసకమలమధుకర। నావిధంబున చెవిలినా వెనళినలోచనవాసుదేవా ॥రా॥ నీచిన్నిపదములుజూచిముదంబున నాచిత్తమున నేడుజూతుగదా । నీచుడనునినువినుతిశాయగ దోచదికనామానసంబున। దాచకనునీకరుణజూపవుదాతవనుకొందు । లోచనంబుల కలిమిసఫలమ దోచకను నాచెంతనిలచితే । చూచిపరమానంద మొందెదను గుణగణజే యమానా ॥రా॥ అన్నభక్తప్రసన్న గుణసంపన్న కేశవసన్నుతామర। నిన్ను నమ్మితిమానసంబున నిగమసేవితా కన్నతండ్రివటంచు వేడితికలితరాకమ చర్లమందిర । నన్నుమన్ననజేసికావవె సాధుసర్వజనానుమోద ॥రా॥

కీర్తన—జంపెతాళం

యెంతోమరులాయెనే। నాకేమిదోచదాయెనె ।వింతదోచెమరి తావమెంతవినుతింతునె ॥యెం॥ప॥ శౌరిమనసుగంటినె। దయశాయడేమ నంటినే। కోరిచిన్నినాడువానికూడియాడుచుంటినె ॥యెం॥ భేదమెల్లమా నె । నన్నుప్రియముజేయబూనెనె ఆదరించె వానిచిత్తమరసి తెలియజాలనె యెందుచనువుచేతడాసెనే। నామనసులాల దీసెనె। తనువుమరచియున్నగ నితలపువేరుజేసెనె ॥యెం॥ శరణుజేయుచున్ననె । హరి చరితమెల్లవి సరసరాకమచర్లస్వామిజాడలన్నిగన్ననె ।యెంతో॥

కీర్తన—ఆటతాళం.

గద్దరించవలదూరనన్ను। యెంతగనము వేడుదురానిన్ను ॥ప॥ నిదు కంటికిరాదు మరినిన్ను శాసూదు। సదయుడవని బుద్ధి క్షణమైనవిడువదు గ। నీకెదయబుట్టవలెను। వేరులేకదీనునిబ్రోవవలెను । శ్రీకరరూపనీచిత్తమె ట్టున్నదో । నాకోసమై వేరుదోచెననీదయ ।గ॥ నీకునానుభేదమేమి వేరులే బ్రోవురనాస్వామి । రాకమచర్లగిరీశుడవనినిన్ను ప్రాకటముగ చాల ప్రస్తు శాయగ ॥గద్దరించ॥

కీర్తన—ఆటతాళం.

శ్రీహరె నాయెడ మోసమాయెనె। స్నేహముతో నిన్ను నతిజేసె వేళ। దేహముపరవశమాయెనె। నేటుగ ధ్యానించిపాటించినిన్ను కన్నులగా చిమాటలాడగనైతినె ॥శ్రీ॥ రాజితపాద సరోజరాజములను గాంచి చా పూజశాయగనైతినె ॥శ్రీ॥ సరసరాకమచర్లస్వామిదాసుడాను । కరుణ

మారాకువె ॥శ్రీహరి॥

కీర్తన—ఆదితాళం.

రామనరవరశ్రీరామనరవరగుణధామశ్రీకరా॥ప॥ సోమవదనసూరివదనసుందరాంగహరిముకుంద। కామజనక ఫలితసుగుణ కమలనయఖగతురంగ॥రా॥ పరమలక్షణ భర్తరక్షణనిరతిశయనపరమపురుషనిర్మలాత్మసత్యభాష। గురుజనాధారవేషకుజనహరణ విగతదోషా॥రా॥ పరమశోభితభక్తపాలితవరదమాధవసూరినుతవాసుదేవ। ధర్మచరిత నరసరాకమచర్లమందిరధరణివెంకటదాసపోషన ॥రామ॥

కీర్తన—అటతాళం.

మందలించకున్నమానే। చక్కని కృష్ణ మనసందు దయవుంచరా॥ ప॥ యెందుకునంశయమెవరన్నవద్దని। నిందాలునాయందుపొందించిపలికిరా ॥మం॥ నాపాలిముద్దులయేమివహింపాకవున్నావెమరితెలియదా। తల్లిపిల్లలగూడవిడచి యెన్నటికైనదయమాలియుందూన తామాన మొందిర॥మం॥ నిన్ను మెప్పింపాక నేరుపైన నేరవినిరహేతుకుడానుగాదె వెన్నుడవని నిన్నెదురచూచితిని।నన్నుగన్న వాసుదేవకరుణించు ॥మం॥ అన్ననూపకున్న ఆకలిమానుఆలసించుటయెందుకె। పన్నగశయనపద్మవాహన ।వెంకటదాసపావనహృదయజీవనా ॥మం॥

కీర్తన—అటతాళం.

శ్రీరామచంద్రులె జగతిదైవంబనుచు చిత్తమందుననిల్పనా। ఆరామమంత్రమె అనుభవార్థంబనుచు ఆర్యులనుబలుకింతురా॥ప॥ సకలజనులకుబోధసాక్షిశ్రీహరియనుచు సాహసంబుననిలుతునా। ప్రకటముగభక్తిలోవలమోక్షమబ్బునని బ్రహ్మచేబలికింతునా॥శ్రీ॥ నాదేహమును కేశవార్పితంబనుమాటనమ్మిఅనలముజొత్తునా। మోదమునశ్రీపతె ముక్తికాధారమనిభూమిచెబలికింతునా ॥శ్రీ॥వక్కడెహరియితర వాదములువదలుకొనివార్ధిలోపలజొత్తునా। పెక్కుమార్గములన్ని భేరించుమని అష్టదిక్కులను బలికింతునా ॥శ్రీ॥ యెన్నరాగురుమంత్రముకనుదినమ్ముడనిమిన్ను చేవిబజింతురా। వున్నమర్మములన్ని వూహించితెలుపుడనివుర్విలోవచియింతునా॥శ్రీ॥ పరగయిహపరసౌఖ్యభావముల మూలమనిశిరసుత్తరింతునా ।నరసరాకమ

చర్లస్వామినేమదినమ్మిసకలదాసలుజేతునా ॥శ్రీ॥ హరిదాసవరులకందరికి దాసుడననుచు ఆవుపాదములుముడుదునా । పరమభాగవతోత్తములు మోక్షమును జేరుచుందురని ప్రకటింతునా । సరసహృదచిత్తులటుశాయ వెంకట దాసుచెప్పగా వినుచుందురా ॥శ్రీ॥

కీర్తన—ఆటతాళం

పార్వతినాయకమంగళం – పన్నగభూషణమంగళం॥ప॥ శార్వాణిసన్నుతమంగళం– శివనిర్వాణ దాయకమంగళం ॥పా॥ దేవమహేశ్వరమంగళం– శివదీనిదయాపరమంగళం– దేవేంద్రసేవితమంగళం –శివపావనరూపకమంగళం ॥పా॥ నందివాహనజయమంగళం– లోకనాథసదాశివమంగళం మందారసర్వజ్ఞమంగళం – శివశోభనచారిత్రమంగళం ॥పా॥ శ్రీసోమవాసమంగళం – రాజశేఖరశంకరమంగళం – కామితఫలదాతమంగళం – శైలకంఠకృపాకరమంగళం ॥పార్వతి॥

శ్లో॥ శ్రీమత్తారకసాంఖ్యయోగనిగమాంతార్థాదిజ్ఞానప్రదం
వైరాగ్యత్పరమార్థసర్వజనరక్షాదక్షదీక్షాకరం
శ్రీనీలంగిరిపట్టణాఖ్యాజననంవీరప్పయాచార్యద
నాన్నమాతత్పదపంకజంసతత చింతాహృద్విచారంభజే.
శ్లో॥ యదక్షరపదభ్రష్టం మాత్రాహీనంతుయద్భవేత్
తత్సర్వంక్షమ్యతాందేవ నారాయణనమోస్తుతే.

## గద్య

శ్రీవత్సకౌస్తుభ కటక కేయూరకిరీటకుండలగ్రైవేయక తారహారావళినందక కౌమోదక పాంచజన్య సుదర్శనాద్యాయుధదివ్యమంగళవిగ్రహుండునుగరుడధ్వజుండును వైకుంఠనిలయుండనునగు శ్రీవాసుదేవ పరబ్రహ్మ పాదారవింద సేవాధురీణుండును పరమ భాగవోత్తముండునునగు శ్రీమద్రాకమచర్ల నివాస వెంకట దాసార్యులవారి కీర్తనలు ప్రథమభాగంభగవదర్పితంబుగాను లిఖితాః.

రాకమచర్ల వెంకటదాసుగారి కీర్తనలు
సంపూర్ణము.